వేంకటసుబ్బరాయగుప్త, గ్రంధి

ధన్వంతరి వైద్యలహరి

వేటపాలెము, 1925

Record no. 422

Vēṅkaṭasubbarāyagupta, Grandhi

Dhanvantari vaidyalahari

Vēṭapālemu, 1925

Record no. 422

Bibliographic Record Target

వేంకటసుబ్బరాయగుప్త, గ్రంధి.

ధన్వంతరి వైద్యలహరి / గ్రంథకర్త గ్రంధి వేంకటసుబ్బరాయగుప్త.- వేటపాలెము : ఊటూకూరు వేంకటసుబ్బారావు శ్రేష్ఠి, 1925.

2, 10, 7, 207 p. :ports. ;21 cm.

Record no. 422

Vēṅkaṭasubbarāyagupta, Grandhi.

Dhanvantari vaidyalahari / granthakarta Grandhi Vēṅkaṭasubbarāyagupta.- Vēṭapālemu : Ūṭūkūru Vēṅkaṭasubbārāvu Śrēṣṭhi, 1925.

2, 10, 7, 207 p. :ports. ;21 cm.

Record no. 422

9469

9469

9469

9469

9469

9469

హెచ్చరిక:— ఈ సద్గ్రంథమును కొనువారు సారస్వతనికేతనమున కుచిత సహాయమును గావించినవారగుదురు.

సారస్వతనికేతన గ్రంథమాల. ప్రథమ కుసుమము ౧.

సంపాదకుండు:— ఈ. వేం. శాస్త్రి.

ఓమ్

ధన్వంతరి వైద్యలహరి.

గ్రంథకర్త:—

గ్రంధి వేంకట సుబ్బారాయగుప్త,

గుంటూరు: కన్యకా ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

1925

ఓం.

శ్రీసరస్వత్యైనమః

సారస్వత నికేతనము.

విజ్ఞాపనము.

శ్రీసరస్వతీదేవి సారస్వత సుస్వరూపమును దాల్చి వేటపాలెమునందు శాశ్వతనికేతనమును సుబ్బాయమహల్ సందేర్పరచుకొని గ్రంథాలయ పఠనాలయాంగములతో విరాజిల్లుచు యజ్ఞానుల శిరస్సులనియెడు లాంతరులలో జ్ఞానదీపంబుల వెలిగించి యజ్ఞానాంధకారమును బారద్రోలుచు సర్వజనామోదమునుబడసి యిప్పటికి కష్టవర్ష ప్రాయము గలిగిన బాలయై నయనానందకరముగ శోభిల్లుచున్నయది.

ఈ నికేతనము సమస్తజనాళి కందుబాటులో ... గ్రామవాసులు ప్రాంతీయగ్రామనివాసులు గ్రంథపఠనాసక్తులై నిత్య మర్చదెంచుచు సరస్వతీదేవి నారాధించుచుందురు. పాఠశాలలయందలి ... ల మనఃపాత్రములందభికరింపబడుచున్న జ్ఞానాంకురముల ... పజేయుట యందే గాక ప్రజలకుగల జాతీయవిద్యా దాహమును ... యందీ నికేతనమెంతయు శ్లాఘనీయంబగు కృషిసేయుచున్న ... ది. గ్రంథాలయములోని గ్రంథములందరికి నుచితముగా చదువ ... కీయబడుచున్నవి. స్త్రీల కొరకు ప్రత్యేక సంచార గ్రంథాలయ ... ము యేర్పరుప బడినది. పురాణాదిహరికథా కాలక్షేపములు ... కాలక్షేపములు జరుగుచున్నవి. సద్విషయముల గూర్చిన యుప ... ములద్వారా మాతృభాషాప్రచారము జరుగుచున్నది. ఇంకను ... మొనర్పవలసిన సర్వజనోపయోగకరములగు సత్కార్యము ... యువి. ధనాభావముచే వనుకాడవలసి వచ్చుచున్నయది.

[illegible]

సారస్వతనికేతనగ్రంథమాల. ప్రథమ కుసుమము ౧.

సంపాదకుఁడు :- ఊ. వేం. శ్రేష్ఠి.

ఓమ్

ధన్వంతరి వైద్యలహరి.

గ్రంథకర్త

గ్రంధి వేంకటసుబ్బరాయగుప్త,

(నంబూరు) గుంటూరు.

ప్రచురణకర్త,

ఊటుకూరు వేంకటసుబ్బారావు శ్రేష్ఠి

ప్రతిష్ఠాపకాధ్యక్షుఁడు,

సారస్వతనికేతనము,

"సుబ్బారాయమహల్"

వేటపాలెము.

1925

 [వెల **1-4-0.**

సారస్వతనికేతన గ్రంథమాల.

సుబ్రాయమహల్, వేటపాలెము.

గుంటూరు జిల్లా.

మాతృదేశోద్ధరణకు మూలము జాతీయత. జాతీయతాభివృద్ధి కాధారము జ్ఞానము; జ్ఞానాభివృద్ధికి సాధనము సారస్వతము. సారస్వతాభివృద్ధికి పునాదులు పాఠశాలలు, కళాశాలలు, గ్రంథాలయములు, గ్రంథమాలలు, వార్తాపత్రికలునై యున్నవి. ఎన్నియో సంవత్సరములనుండి కృశించి దైన్యమునంది యున్న మన యాంధ్రావనిని పునరుద్ధరించు సత్సంకల్పులై మన సోదరు లనేకు లాంధ్రవాఙ్మయాభివృద్ధిని గోరి భాషావిషయిక సంస్థాపనలను శాఖోపశాఖలుగ యనేకరూపములతో ననేకనామములతో ప్రతిష్ఠించి శక్తివంచనలేక భాషాయోషాలలామకు సేవజేయుచున్నారు. అట్టి సుప్రతిష్ఠా సంస్థలలో నొకటి యనందగు యీ సారస్వతనికేతన యాజమాన్యమున సద్గ్రంథప్రచురణశాఖ నొకదాని నేర్పరచి యందు వాఙ్మయాభ్యుదయమునకును, తన్మూలమున విజ్ఞానాభివృద్ధికిని, జాతీయతాభిప్రాయములను పెంపొందించుటకును, దేశసేవావ్రతమును ప్రజలహృదయసీమలందు వెదజల్లుటకును, భగవద్భక్తి, దేశభక్తి, మానవసేవ యిత్యాది బీజములను యువకుల హృదయక్షేత్రములందు నాటుటకును సాధనములై వివిధశాస్త్రములకు సంబంధించిన ముఖ్యగ్రంథములను రసవంతమగు ముద్దులొలుకు మృదుమధురభాషలో సుబోధకములుగ వ్రాయించి ప్రకటించుచుందుము. మనదేశమును ప్రస్తుతమాందోళన పరచుచున్న బానిసత్వమును నిర్మూలన మొనర్చుట కత్యంతావశ్యకమగు స్వరాజ్యసమస్యను పరిష్కరించుటకు ముఖ్యసాధనముగను, ఆయుధముగను, ఋషిపుంగవుడును, లోకోత్తరపురుషుడును, శాంతిదూతయు, అవతారమూర్తియు నగు మహాత్మగాంధిగా రుపక్రమించి దేశీయులెల్ల రనుష్ఠించుచున్న స్వరాజ్యోద్యమాంతర్గతమగు జాతీయవిద్యావిధాన నిర్మాణమును ప్రధానముగ గుర్తించి పౌరాణిక, వేద, వైదిక, వైద్య, జ్యోతిషాది ధర్మశాస్త్రములు, ఆర్థిక, చారిత్రక, వాణిజ్య, వ్యవసాయిక, పారిశ్రామికాది సమస్త గ్రంథములు పరిశుభ్రమైన గ్రాంథిక భాషలో దేటతెనుగున విద్యార్థులకు, యుపాధ్యాయులకు సామాన్యవిద్యాపరిచయముగల వారికిసహిత ముపయోగించునటుల పండితులచే వ్రాయించి ప్రచురించుచుండెదము. పూర్వులతి నిగూఢముగా దాచి యుంచిన ఆయుర్వేద వైద్యశాస్త్రమును సర్వసామాన్యులు గ్రహించు

నట్టి సరళభాషయందు వ్రాయబడిన "ధన్వంతరివైద్యలహరి" యను సద్గ్రంథము నీ గ్రంథమాల ప్రథమకుసుమముగా యస్మద్దేశీయుల కందఁజేయుచున్నాడను. వ్యాధి నిరూపణసూత్రములును, తత్ చికిత్సావిధానములును యీ గ్రంథమునం దతిసులభముగా వివరింపఁబడియున్నది. నారికేళ వైద్యపద్ధతులాదిగాఁగలవి నిందు బొందుపరుపబడినవి.

ఇటులే గుప్తముగా దాచి యుంచబడిన తదితర సకలశాస్త్రగ్రంథములు, నేటి తెనుఁగున పండితపామరులకు, విద్యార్థులకు, యుపాధ్యాయులకు నుపయోగించునటుల వ్రాయించి ప్రకటింపఁబడును. కాన మాతృదేశాభిమానులు, మాతృభాషాభిలాషులు నాకు చేయూతగా నుండి సహాయసంపత్తినొసంగ వినమ్రుడనై ప్రార్థించుచున్నాడ. ఈ గ్రంథమాలవలనవచ్చు నిక రాదాయమును సారస్వతనికేతనమున కుపయోగింపఁబడును.

ఇట్లు,
ఊ. వేం. శ్రేష్ఠి,
ప్రతిష్ఠాపకాధ్యక్షుఁడు.

శ్రీయుత ఊ. వేంకటసుబ్బారావు శ్రేష్ఠి గారు
గ్రంథ ప్రచురణకర్త.



Sjt. V. Venkata Subba Rao Sreshti Garu
President Founder, Saraswata Niketanam

A. P. Press, Madras

ఉపోద్ఘాతము.

అమృతము సర్వోత్కృష్టమైన పానీయము. దానిని పానముచేసినవారలు వజ్ర శరీరము గలవారలై ఆకలిదప్పులు జరామయములు లేక ముప్పది సంవత్సరముల వయస్సు గలవారై సుఖసంతోషములతో దులదూగుచు బహుకాలము జీవించియుందురు. అట్టి దానిని సంపాదింప సురాసురులు క్షీరసాగరమును మథింప నందుండి యమృతకలశమును జేబూని ధన్వంతరియను మహనీయుం డుద్భవిల్లె. మఱియు నందుండియే సమస్తౌషధులును జనియించె. అంతియగాక పృథుచక్రవర్తి గోరూపధారిణియగు భూదేవి వలన నోషధుల బిండెననియు బురాణగాథ గలదు. అట్టి యోషధులకుగల గుణములను ధన్వంతరి గనిపెట్టి వానివలన జనులకు కలుగు వ్యాధిబాధలను దొలగింపనెంచి వైద్యశాస్త్రములను నిర్మించి లోకమున కత్యంతోపకారమును జేసె. పిమ్మట మహాతపోధనులగు ఋషు లనేకు లనేకవిధముల వైద్య శాస్త్రముల నిర్మించిరి. అందు చరక సుశ్రుతాది గ్రంథము లత్యంతాదరణీయములై లోకంబున కుపకారము జేయుచుండె. అట్టి గ్రంథములలో ననేకములు కాలానుసరణిని నామమాత్రావశిష్టములయ్యె. ఆపీల బాహాటము మున్నగు గ్రంథములు గీర్వాణ భాషయందు వ్రాయబడి జనోపయోగమై యెగడుచుండె.

కాలక్రమమున మనదేశమునకు సంభవించిన దుర్దశచేత సంస్కృతభాషయు నత్యల్పమైన కతంబున నైన నుదహరించిన వైద్యగ్రంథముల యుపయోగ మంతగా లేదయ్యె. ఇటీవల బుద్ధిమంతులు కొందరు సంస్కృతవైద్యగ్రంథముల కాంధ్రమున నర్థము వ్రాసియు వచనకావ్యములుగా నొనర్చియు గొంతవరకు లోకోపకారు లైరి. ఐనను వైద్యశాస్త్రము నభ్యసించిన నెల్లరకు నాగ్రంథములు పద్యరూపమున నుండెనేని వానిని జ్ఞప్తియం దుంచుకొనుట కడుసులభము. అట్టి యుపయోగమును గనిపెట్టియే గాబోలు వెంకటసుబ్బరాయగుప్తగారు "ధన్వంతరివైద్యలహరి" యనునామముతో నీవైద్య గ్రంథమును పద్యకావ్యముగా రచియించిరి.

ఈ గ్రంథకర్త వైద్యగ్రంథముల నేకము బరిశీలించి మిక్కిలి శ్రమపడి యీగ్రంథమును లోకమునకు బ్రసాదించెనని యెల్లరు నొప్పుకొనక దప్పదు. ఇందు సాధారణముగ ప్రతి రోగమునకు పలయు చికిత్సల దెలియపరుపబడెను. సామాన్యముగా ప్రతిపద్యమును మిగుల సులభశైలిలో వ్రాయబడియెను. అనివార్యములగు కఠినపదముల కొఱకు పద్యములకడనే

యర్థమును వివరింపబడియె. ఈగ్రంథము ఆంధ్రలోకమున కత్యంతోపకారియనుట కేమాత్రమును సందియములేదు. ఇయ్యది వైద్యగ్రంథముగాని లక్ష్యగ్రంథము కాదుగనుక జనులెల్లరు గ్రంథముయొక్క ప్రయోజనమునే ముఖ్యోద్దేశముగా గొని గ్రంథము నాదరించి గ్రంథకర్తకు ప్రోత్సాహము గలిగింతురుగాక!

కె. నరకేసరిశాస్త్రి,
మ్యునిసిపల్ ఆయుర్వేద వైద్యశాల,
గుంటూరు.

తొలిపలుకు

శ్రీమద్భరతఖండమునం దార్యఋషులు విశాలహృదయులై సమస్తశాస్త్రముల నిర్మించి తదితరఖండములకు మార్గదర్శకులైరనుటకు సందేహము లేదు. శతఘ్నులు (ఫిరంగులు) అగ్నిగోళములు (బాంబులు) విమానములు నాగాగ్నేయబ్రహ్మాస్త్రాదుల ప్రయోగములందేమి వ్యూహములబన్నుటయందేమి బుద్ధిచాతుర్యముల ప్రదర్శించియున్నారు గణితాయుర్వేదజ్యోతిషములందు మిగుల ప్రావీణ్యత గడించియుండిరనుటకు తచ్ఛాస్త్రనిదర్శనములే దృష్టాంతములు. నీరచికిత్సలు ఆవిరిస్నానము (స్వేదకర్మ) ప్రకృతిచికిత్సలు కసేరుకా (వెన్నెముక) చికిత్స నిరాహార (లంఘనము) చికిత్స ఆతప (ఎండ) చికిత్స మృత్సికిత్స నారికేళాహారజీవనప్రాముఖ్యము మొదలగునవి పాశ్చాత్యులిపుడు కనుగొనినట్లు యూహింపుచున్నారు. కొంచెము దూరదృష్టితో గ్రంథములు శోధించిన ఏతద్విషయములు తెలియగలవు. తులసి వేపచెట్లులను ఆర్యులు దేవతలుగా బూజించుటను గూర్చి ఆంగ్లులు పరిహాసము జేయుచుండిరి. అట్టులే నాగులకు పర్వదులందు పాలుబోయుటకూడా పాశ్చాత్యు లాశ్చర్యమందుచుందురు. ఆర్యు లనేకయోషధుల్ల పరిశోధించి తద్గుణముల దెలిపియున్నారు సుశ్రుతాచార్యుని శారీరశాస్త్రము జూచిన శారీరవిజ్ఞానము గోచరించగలదు.

వేపచెట్టుయొక్క ప్రాముఖ్యత యిటీవల కనిపెట్టినదిగాదు. దానిగుణాతిశయమహిమనుబట్టి దేవతగానే భావించియున్నారు. ప్రతిగ్రామమునందును నింబవృక్షమును బెంచి పూజించుచుందురు దానియుపయోగము ఆర్యులకు దెలసినటుల పరులకిది దెలియనేరదని జెప్పిన అతిశయోక్తి గానేరదు అంటువ్యాధులు వ్యాపించినపుడు గృహద్వారములందును వీధులందును తోరణములు గట్టుచుండుటయేగాక స్ఫోటకాదులందు వేపమండలచే విసరుచుందురు. స్ఫోటకముపుండ్లకు వేపాకు కొంచెము పసపుతో నూరి నూనెలో గలపి లేపనము చేయుచుందురు. స్ఫోటకములందు కన్నులలో పూలువైచిన వేపకాయతొడిమయొక్క సొనకన్నులం దిడుచుందురు. ఇది మంచి ప్రక్రియ. వేపచెట్టు విషవాయువును పారదోలుటయందు విషమజ్వరముల హరింపజేయుటయందు దాని కదియే సాటి. కషాయములందు వేపబొడిమల్లు వేపచెక్కగూడ చేర్చుచుందురు. అన్నదోషము సంభవించినపుడు వేపయిగురు కొంచెము ఆవాలు అన్నమును పెంచుకలో వైచి మాడ్చి నీరువైచి దించి త్రాగించిన మిగుల గుణమిచ్చును దీనినే అగస్త్యకషాయమని వాడుచుందురు. దీనికల్లు మహామేహముల నణంచగలదు దీనిని దెలసినవారు వేపలనుండి దీయుచుందురు.

తులసినికూడా ప్రతివారు గృహావరణములో బెంచి నిత్యము బూజించుచుందురు. తులసీదళసారములో మిరియాలచూర్ణము జేర్చి త్రాపిన చలిజ్వరములబాధ దొలగించును. విషక్రిములను తొలగించుటలో మహాశక్తి దీనియందు గలదు. ఏతద్విషయము నెరింగిన వారొక దళమును తాంబూలమునందు భక్షించుచుందురు. తులసితీర్థము గాత్రపావన మొనర్చగలదు. తెల్లగజ్జెరువెల్లి వాసన నాసికారంధ్రములు బీల్చినంతనే కామిలావ్యాధి తొలంగుట గ్రహించియే వానితునకలఖండ నియమితవారమునందు పసుపు బూసి గూపాదు లొసంగి కంఠములందు ధరింపజేయుచున్నారు.

నాగుబాముల విషము (గరళము) మహాశీతాదుల నణచి ప్రాణదాన మొనంగునట్టి శక్తి యుండుటచే పర్వదులందు నాగులకు బుట్టలలో పాలు బోయుచున్నారు. గరళ ప్రయోగము (సింహావతిపాలన) వలన అంత్యమునందు మాటలు పడిపోయిన వారిని తెలివొసంగి మాటలాడించుటయు కొన్నిసమయములందు బ్రతికించుటయు కలదు. ఇట్టి మహాక్రియ నొసంగు పాముల కాహారమిడుట దోషమా? ఇట్టి యాచారము విదేశీయులకు పరిహాసముగా కనుపించినను వాటిగుణాతిశయముల గ్రహించినపుడు అబ్బురపడుచుందురు, భారతవిజ్ఞానము పాశ్చాత్యులకు బనికిరాదు. మజ్జిగ (తక్రము) ద్రాగుట ప్రథమమున యాక్షేపించినారు. అమెరికనులు కనుగొని మజ్జిగగుణము దెలపినపుడు విదేశీయులు వాడుచున్నారు. ఇప్పుడు కూనీ గనిపెట్టిన తొట్టివైద్యము (కటిస్నానము ప్రాతఃస్నానమునకు మించినదిగాదు. నీరగుణము గ్రహించియే తెల్లవారుఝామున నద్యాదులలో స్నానముచేయుట ఆరోగ్యముగా జెప్పియున్నారు. ఎప్పుడు కట్వామ్ల లవణముల విడచి సాత్వికాహారాదులగు ఫలభక్షకులగుచున్నారో యపుడే రుగ్మతలు దొలగి యారోగ్యము కలుగగలదు. తొట్టివైద్యముతో పనియేయుండదు. స్నానమునకు శీతజలమే అనుకూలమగుట గ్రహించి గంగానదిని యుత్తమముగా దెలపియున్నారు. దెబ్బతగిలినవెంటనే తడిగుడ్డ జుట్టి నీరుబోయుటయు శైత్యోన్మాదములందు నడుము నొప్పులందు యెత్తునుండి నీటిధార విడచుటయు మేహపోట్లయందు ఆయాఅంగములందు వెంపలియాకు గాని తంగేడాకు గాని గట్టి నీటిచే దడుపుచుండుటయు సనాతనాచారమేగాని నూతనముగాదు.

ఆవిరి (స్వేదకర్మ) ని గురించి యొకనీటియావిరినే కూని గనిపెట్టినాడుగాని ఆర్యులనేకయావిరుల గనిపెట్టియున్నారు. శైత్యభారములందు పాలు గాచి యావిరి బట్టుట నీరు గాచి పసపుజేర్చి యావిరిబట్టుట కంటికి దెబ్బ తగిలినను రెప్పలమీద కురుపులు లేచినను చేతివ్రేలు అరచేతిలో వేడిబుట్టునట్లు రుద్ది దానియావిరి బట్టుటయు

గుడ్డ నోటిలోబెట్టి బాగుగా నూది దానియావిరి బట్టుటయు తలనొప్పులందు వాతాదులందు వేడియన్నముతో గాచుటయు ఉప్పుగాని ఇసుక మట్టిగాని వెచ్చగావించి గాచుటయు మొదలగునవి పెక్కులు గలవు. కషాయాది యావిరులకూడా వివరించియున్నారు. కడుపునొప్పులందు వేడినీళ్ళతో గాచుటయు దెలసియేయున్నది.

ఆతపచికిత్స. "వృద్ధార్క హోమధూమశ్చ" సాయంకాలపుయెండ హోమ ధూమము శ్రేయస్కరమని శాస్త్రములు దెలుపుచుండుటచేతనే సాయంత్రము కించి దాతపములో వ్యాయామమొనర్చుచున్నారు. లేయెండ అనగా ప్రాతఃకాలపుయెండ పైత్యము గూర్చునని జెప్పుటయేగాక కొంచెముండిన వొడలు ద్రిప్పుచుండుటయు అనుభవమే. సూర్యపుటములకూడా గ్రహించియున్నారు.

కసేరుకాచికిత్స. వెన్నెముక చికిత్స కూడా ఆయుర్వేదమున క్రొత్తది గాదు. విషమజ్వరాదులందు గ్రంధి తగరము కటుకరోహిణి నాభి మొదలగునవి చనుబాలతో గాని తుమ్మిపూలసారముతో గాని అరుగదీసి పట్టువేయుటయు వెన్నుపూసలందు జ్వరము శేషించియుండుట గ్రహించి చికిత్సలు సలుపుచుందురు.

నిరాహారవిషయ మాలోచించవలసినదేలేదు. మాట్లాడిన లంఘనము జెప్పవలసిన పనియేలేదు. లంఘనములలో మూడువిధముల కనుగొనియుండుట గ్రంథముంజే తెలియగలదు. లంఘనమనిన ఆంగ్లవైద్యు లలక్ష్యముజేయుచు వచ్చిరి ఏపాశ్చాత్యుడో గనిపెట్టి దెలపినపుడు విశ్వసింపుచుందురు. "లంఘనం పరమౌషధం" జఠరాగ్ని మాంద్యము దొలగించుటలో నింతకుమించిన ప్రక్రియ వేరొకటి లేదు.

మృత్చికిత్స:— కందిరీగ కాళ్ళజెట్టి మొదలగు విషకాటులకు బురదమన్ను బూయుచుందురు. ఐతే కొన్ని చికిత్సలు గోప్యముగా నుంచుట రోగులు విశ్వసించుటకు కారణముగాన రహస్యప్రయోగములుగా నుంచియున్నారు. ఈ బురదబూయుటలో భార్యాభర్తలొక పేరులతో నున్నవారలచే బూయించుచుందురు. వాతాదులందు మట్టికాపులుకూడా యుండియున్నవి.

నారికేళాహారము:— నారికేళమును ఆర్యులు గౌరవించినట్లు మరెవ్వరొనరించరు. ఏతత్ఫలములేనిదే శుభకార్యము చేయజాలరు. కొబ్బరభక్షణయు దానికి బియ్యము విరుగుడయౌటయు ఆబాలవృద్ధులకు దెలసియున్నదేగాని దానియాహారమే ప్రాధాన్యముగా బెట్టికొనియుండలేదు. కొబ్బరియందు తైలము బుట్టకపూర్వము దాని నుపయోగిం

చుట మంచిదనియు భావించియున్నారు. లేతకొబ్బరిబొండమునీరు క్షయామలం దుపయోగించుట యిటీవల గనిపెట్టినదిగాదు. ప్రతి దేవతాకార్యములందు నారికేళఫలమునే నివేదించుచుందురు. అది లేకున్న కదళీఖర్జూరాదు లొసంగుచుందురు. అరటికాయ కూడా ఆహారమునకు శ్రేష్ఠమైనదని యిటీవల కనుగొని దెలపినారు. ఆర్యులు దానిజీర్ణ గుణ మెరింగియే గ్రహణ్యాదులలో పథ్యముగా దెలపియున్నారు.

హోమాపతి:— "పార్థివపదార్థ చికిత్సలు" దీనియుద్దేశము దేహమునందు లోహాదిపదార్థములు క్షీణించి వ్యాధులు జనించినపుడు ప్రత్యేకము తత్పదార్థములనే వాడక పదార్థలోపములను సవరించి పూర్తిగావించునట్టి శర్కరక్షీరగోధుమాదు లొసంగుట. ఆర్యులు ప్రత్యేకము లోహాలవణాదులనే యొసంగుచున్నను గాత్రపదార్థోత్పత్తి బలాదులకు జ్వరాదులందు సహా పాలు గోధుమజావ మొదలగునవి వాడుచు నేయున్నారు. జ్వరామలందుకూడా క్షీరప్రయోగములు వివరింపబడియున్నవి. సన్నిపాతాదులందు స్తన్యములు గాడిదపాలు ప్రాముఖ్యములుగా గ్రహించియుండుట సర్వక్షీరగుణంబుల గ్రహించినట్లు తెలియగలదు.

ఎనీమా లబ్బరుగొట్టమున ఉష్ణోదకమును గుదద్వారమున ప్రయోగించి విరేచనము గావించుట. ఈయంత్రమిప్పటి యాకారము. దీనివస్తియంత్రప్రయోగమునకు బోల్చవచ్చును. ఇందనువాసనవస్తి నిరూహవస్తి మొదలగు భేదములుగలవు. వస్తిప్రయోగకసాయాదుల దెలపియున్నారు. కంఠరోగములందు నోటిగుండా ఆహారము నడువనపుడు వస్తియంత్రముచే గుదముగుండా ఆహారాదుల ప్రయోగించుట ఆయుర్వేదజ్ఞులు దెలపియున్నారు. స్వేదకర్మకు హస్తి శుండికా యంత్రాదుల సూచించియున్నారు. ఈయంత్రాకారముల నాచే వ్రాయబడిన "స్త్రీబాలవైద్యసుధాబ్ధి" యను గ్రంథములో ప్రథమభాగమున జూపబడియున్నవి.

పిండికట్లు:— ఇవియు క్రొత్తవిధానములుగావు. బియ్యపుపిండి నీటితో నుడికించి దింపి కొంచెము ఆముదము జేర్చి బిసికి పుండ్లు తేలుటకు గట్టుచుందురు. తేలుటకు మఱ్ఱిపాలు జువ్విపాలు పట్టీలుకూడా మిగుల బనిజేయగలవు పుండ్లుపక్వమై పగిలిన తరువాత వెన్నపూసవత్తిగాని లేక పిచ్చికుసుమచెట్టు నూరి బిళ్లజేసి గట్టిగాని రసికలు బయలుపరతురు. మలాము లనేకములు గనిపెట్టినారు. పుండ్లు గడ్డగట్టిన బాలింతబోలు బియ్యపుగింజలు నీటితో నూరి వేయుచుందురు. రణపాలాకులు గాయపాకులు ఆముదములో వెచ్చజేసి గట్టుచుందురు. ఆకు లత్యద్భుతముగా బనిజేయగలవు. శస్త్రచికిత్స విధానములుకూడా విపులముగా గలవు.

కొన్నిక్రియలు గ్రంథస్థములయ్యును గ్రంథావలోకనము లేనివారి కనుభవవేద్యములుగాకయు గ్రంథస్థలములుగాని చిట్కాలు గురుపరంపరాగతములుగా నుండియుండుటబట్టియు కొన్ని దేశభేదములబట్టి యుండుటయు వైద్యులకు గష్టతరముగా నుండుననుటకు వేఱుతీయ నవసరములేదు. "ఉష్ణధార" అపుడు బితికిన యావుపాలు పొంగారకముందు దుర్బలబాలులకు ద్రాపుచుండుట యనుచారము. ఇది గ్రంథస్థముగాదని దలంచితిని గాని శార్ఙ్గధరసంహితలో "ధారోష్ణగా" జెప్పబడియుండుటే గాక పటికి బెల్లముపొడి జేర్చవలసినదిగా బోధించియున్నది. జాగ్రతగాజూచిన పరమహంసక్రియలుకూడా చాలాభాగము వైద్యగ్రంథములలో లభించగలవు. ఆయుర్వేదబోధనాలయములు లేకుండుటచే తచ్ఛాస్త్రముల గ్రహించి మహిమల ప్రదర్శించుటకు వీలుగాకయున్నది. ఈకొఱంత స్వర్గీయ పండిత డి. గోపాలాచార్యులవారు కొంతవరకు దీర్చియున్నారు. దేశీయు లింకా మేలుకొనవలసియున్నది.

ఆయుర్వేద గ్రంథములు దేశభాషలలో ముద్రింపబడని కొఱంతకూడా కొంత కలదు దీర్ఘదృష్టికి ఆచార్యులుగారు శ్రమపడినారుగాని చరక అష్టాంగసంగ్రహ బాహటాది గ్రంథములు వెలువడియుండలేదు. పెద్దగ్రంథము లార్జించి చూచుటకుకూడా కష్టతరముగానున్నది. కొన్నిగ్రంథములు ముఖ్యవిషయముల క్రోడీకరించి ముద్రించవలయునని దలంచి కొద్దివత్సరముల క్రిందట స్త్రీబాలవైద్యసుధాబ్ధి ప్రథమభాగము ముద్రించియుంటిని. వైద్యులు నాప్రయత్నమునకు తగినంత ప్రోద్బలము కలిగించలేదు. ఆప్రతు లింకా ఖర్చుపడియుండలేదు. గ్రంథములు కొందరు వచనరూపముగానుండవలయుననియు కొందరు పద్యరూపముగా నుండినగాని కంఠోక్తిచేయుటకు వీలుగానుండనేరదనియు అభిప్రాయము లొసంగియున్నారు. కంఠోక్తిచేయుటకు పద్యరూపముగా లేనియెడల సాధ్యపడనేరదని భావించి యారీతిగా గ్రంథము వ్రాసినాడను.

ఈగ్రంథము చాలావరకు సద్వైద్యజీవనమను గ్రంథమునకు భాషాంతరీకరణమని జెప్పినను బాలచికిత్సలు తమిళ (అరవ) గ్రంథములనుండి తీసికొనబడినవి. రసాయనాదులనేకగ్రంథములనుండి సులభములైనవి గ్రహించి దెలుపబడియున్నవి. గ్రంథవిస్తరభీతిచే తాత్పర్యము పూర్తిగా వ్రాయక చెలియనిస్థలములందు వివరింపబడియున్నది. తెలియని చోట్ల యిందుసూచించిన నైఘంటికమున జూచుకొనవలయును వైద్యములో తులామానము లాయాగ్రంథకర్త లొకదాని నొకరనుసరించియుండకపోవుటచే చాలా కష్టతరముగా నున్నది యిందుజేర్చిన రసాయనాదు లొకగ్రంథమందలివిగాకపోవుట వైద్యులు దూరమాలోచించవలసియుందురు.

"వైయాకరణ కిరాతా దపశబ్ద మృగాః క్వయాన్తి సంత్రస్తాః యదినటగణక చికి
త్సక వైతాళిక వదనకన్దరానస్యుః"

గాయకులు జ్యోతిష్కులు వైద్యులు వైతాళికులు వీనిముఖములనే గుహాలులేనిచో వ్యాక
రణపండితుడనే బోయవానికి భయపడిన అపశబ్దములనే మృగము లెక్కడికి వెళ్ళుచున్నవి.
అను నార్యోక్తిచే వైద్యగ్రంథములు నిర్దుష్టముగా నుండనేరవని స్పష్టపడుచున్నది. అందు
కించిజ్ఞుడనగు నాయం దింక నధికముగా నుండియుండవచ్చును. పండితులు మన్నించి
సవరించుటకు ప్రార్థితులు. సముద్రోదకములు మేఘములచే పరిశుభ్రములైనట్లు వైద్యవరు
లాదరణచే యీగ్రంథము పరిశుద్ధమగునని దలంచుచున్నాడను.

ఈపుస్తకము ముద్రించుటకు ధనసహాయ మొనర్చిన శ్రీయుత ఊటుకూరు వేంకట
సుబ్బరాయ శ్రేష్ఠిగారికి మదీయవందనము లర్పించుచున్నాడను. వారికి సర్వేశ్వరుడు
ఆయురారోగ్యైశ్వర్యము లొసంగుచు సకల శ్రేయస్సుల గూర్చుగాత.

ఇట్లు,

రాజవైద్య గ్రంథి వేంకటసుబ్బరాయగుప్త,

గ్రంథకర్త.

తూనికలు-కొల్తలు.

నిష్కము=మాడయెత్తు.
మాష=మినుపగింజ
వల్లప్రమాణం=౩ గురిగింజలు.
వల్లద్వయం=౪ గురిగింజలయెత్తు.
శాణము=౧౦ చిన్నములు.
పలం=పావుశేరు.

కర్షము=౪ మాడలు
కుడపం=౪ పలములు.
అక్షు=తానిగింజప్రమాణము.
బిడాలపతకం=పిల్లియడుగంత.
ప్రస్థమి=౪ శేర్లు లేక 16 పలములు.
సేరు=౪ పలములు.
ద్విపలం=చారెడు.



గ్రంథి వెంకటసుబ్బారాయుడుగారు
గ్రంథకర్త.



తాతయ్య,
గ్రంథి సుబ్బయ్య గారు
గ్రంథకర్త తాతగారు.

విషయసూచిక.



ఓమ్

శ్రీమద్ధన్వంత్ర్యై నమః

ధన్వంతరీ వైద్యలహరీ.

ప్రథమ వీచి.

శ్రీమహితాత్మజీవులను సృష్టియొనర్చుచు సార్వకాలమున్
బ్రేమను బెంచి రోగముల భీతినొకింతయు బొందకుండఁగన్
వేమరు నోషధీచయము భేషజపాళికి దెల్పుచుండు నా
స్వామిసమస్త భూతముల సాకునుగాత బలంబుమించఁగన్॥

ఉ॥ తీర్థములై చికిత్సలతి దృప్తినొసంగుచు మించి చుల్కగా
నర్థము గ్రాహ్యమై మనుజులందరు మెచ్చఁగ సౌఖ్యసంపదల్
వర్ధిల భక్తితో విజయవాడపురీశు లసద్దయన్ ధరన్
సార్థకమొందనే రచన సల్పుదు వైద్యజనంబు లారయన్॥

గీ॥ కనకదుర్గాంబపతి మల్లికార్జునునకు
యంకితంబిడ నాకింక శంకలేల
గల్గు కార్యంబు సఫలంబు గాకయున్నె
దోషజాలము లెల్లను దొలగి చనవె॥

ఆదిమవైద్యులు.

మ॥ పరమాత్మున్ బరమేష్ఠియింద్రులను సంపన్నాగ్నివేశున్ బరా
శరు జాబాలుల జాతుకర్ణు నకులున్ శాంతాత్ముడౌ జాబిలిన్
సరసున్ వాగ్భటు భావమిశ్రుని సదాచారున్ దివోదాసునిన్
వరమోరేశుని భట్టి శార్ఙ్గధరు సంభావింతు సద్భక్తితోన్॥

ధన్వంత్రీ ప్రార్థన.

ఉ॥ కాంతులతో సుధాఘటము గైకొని దుగ్ధపయోధిమధ్య వే
వింతగబుట్టి లోకమున వేకులనన్నిటిఁ జూప నోషధీ
సంతతిఁజూచి మేలుగను సౌఖ్యమొసంగుచు ఖ్యాతిగన్న ధ
న్వంతరి పాదపద్మములు భక్తినుతించెద గార్యసిద్ధికై

చం॥ కరధుని యశ్వనీసుతుల గాశినృపాధిపు భేడజార్యు భా
స్కరు యమరాజుపద్మభవు జాజిలిపైలుని సుశ్రుతార్యుని
ద్ధరసహదేవు హస్తిగురు దానవనాథుని యత్రిపైలునిన్
సరసు నగస్త్యమౌని గుణ శాలి బుధున్నతి జేతు నెమ్మదిన్॥

చం॥ ఆతులిత శృంగిశాపము ర యంబున దక్షకుడూని శ్రీపరి
క్షితినృపుజంపబోవుతరి జీవముబోసెదనంచు బల్కి దా
ధృతిగరువంగ పాదపము తీవ్రతమండుచు భస్మమైన న
ద్ది తరువుగా నొనర్చిన సుధీమణి కశ్యపవైద్యు నెంచెదన్॥

శా॥ మూలంబుల్గొని వైద్యశాస్త్రముల సంపూర్ణంబుగా వ్యాఖ్యలన్
దేలన్జూచియు నోషధీతతుల వే దివ్యంబుగా జేసి భూ
పాలుర్మెచ్చి బహూకరింపగనిలన్ భావజ్ఞశ్రీదివి గో
పాలాచార్యునోవర్తు ప్రార్థనములన్ భక్తిన్ హృదబ్జంబునన్॥

కం॥ రత్నకలానాథుని కవి
రత్నములోలంబరాజు రంజిల నాదౌ
నూత్నకుతూహల రచనా
యత్నంబున దలతు కామితార్థములందన్॥

శా॥ శూరున్మంత్రికులీను నాశరభరాజు న్వైద్యవిద్వత్కవిన్
పారున్మాధవరాయ ధర్మపరునిన్ ప్రార్థించి మోదాత్ము స
త్కారున్పండితవంశసంభవుని యేకామ్రేశునిన్ శైవబృం
దారాధ్యున్ హరభక్తపుంగవుని శ్రీయానందరాయాఖ్యు వే
డ్కారన్ డెందమునన్దలంతు ఘనతు ల్లౌరవంశసంజాతులన్॥

గురుప్రార్థన.

మ॥ గని ప్రేమన్ తొలియక్కరంబులగు యోంకారాదిబీజాక్షరా
ళిని పంచాక్షరి మంత్రముచ్చ్యలను హాళిన్దిద్దగాజేసి గ్ర
న్థన హల్లుల్గణితంబునేర్పి తెలివిన్ నాకిచ్చెనో వేడ్క నా
ఘను తాడేపలి జోగిరాజునతులన్ గావింతు క్షేమార్థినై॥

ఉ॥ శబ్దముల న్దెనుంగునను సంతతమున్ననుచున్న యంత ప్రా
రబ్ధము మంచిదై దనర యాఢిపరిశ్రమబూని యొందు రెం
డబ్దములన్ప్రియంబున ద యన్గని యుర్దునునేర్పగల్గెనా
యబ్దులజీజసాహెబు న యంబుగ నెంతు కరీముసాహెబున్॥

ఉ॥ సంగతులెన్నియో దెలసి సంతతమున్గనుచుండి భక్తి యు
ప్పొంగగ రామమూర్తి ఘన పూజలజన్మదినోత్సవంబులన్
మంగళముల్జెలంగ తన మందిరమందొనరించు నెవ్వడా
వంగల వీరభద్ర బుధ వర్యునుతింతు నితాంతభక్తితోన్॥

ధన్వంత్రీ వైద్యలహరీ ప్రథమ వీచి.

ఉ॥ విశ్వవిలాసు నెంచు ఘన వేదములెల్ల నియోగశాఖకున్
శాశ్వతమొప్ప శ్రౌతమును స్మార్తవిధానములెల్ల దెల్పుచున్
యీశ్వరపూజలర్చనము లింపుగజేసెడి కామరాజు కో
టీశ్వరశర్మశాస్త్రి నుతి యింతు గురూత్తముగా దలంచుచున్॥

మ॥ సరసీజాక్షుని బ్రీతిగా సవములన్ సద్భక్తితో జేసి యు
ర్వరభూతంబుల కెల్ల దృప్తినిడి సారంబొప్ప నామ్నాయభా
సుర గూఢార్థములెల్ల పండితులకున్ జూపింపడే యాత్మకూ
నరసింహాధ్వరి ప్రాడ్వివాకుడతనిన్ ధ్యానింతు మేలొందగన్॥

మ॥ ధర గౌండిన్యసగోత్రమ్మం దలరుచున్ దాతృత్వధర్మంబులన్
సరసుండై హితబంధుబృందములకున్ సాహాయ్యముజ్జేయుచున్
వర షౌరాణము జెప్ప శక్తిగనెనా ప్రాజ్ఞున్ మదీయాగ్రజున్
స్థిరతన్ గొల్చెద బున్నయాహ్వాయుని సచ్ఛ్రీయంబులన్బొందగన్

మ॥ అలరన్సర్వము వైశ్వదేవము లిలన్నాఘ్రానముల్జేసి వై
శ్యులలో దీక్షితనామమున్బడసెనో శోభిల్లనవ్వాని చి
క్కాలవంశోదధి పూర్ణచంద్రునియశంకన్ రాజగోపాలునిన్
లలితాత్మున్ తనుభూతిధారణుని సక్తా వీరయార్యాఖ్యు హృ
జ్జలజాతంబున నెంతు భక్తిమిగులన్ సత్కర్మలన్ దేలగన్॥

మ॥ దిటమౌ వ్యాకరణాదిశాస్త్రముల సందృప్తిన్విలోకించి స
త్పటిమన్ దాలిచి సంస్కృతాంగ్లములవేదంబుల్ శ్రుతుల్గాంచి కో
మటులన్గల్గిన లోపముల్దెలపె సంకోచింపకా గ్రంధి వెం
కటగోపాలు మదీయ గోత్రజుని సత్కారంబు గావించెదన్॥

చ॥ వినికిడివల్లనే స్వరము వేయుచు బల్లవిపాడి రాగము
ల్దనరగ తాళమానముల ధారణజేయుచు వేదపాఠముల్
దినమును వల్లెవేయుచును దృప్తినికర్మల నాచరించె నా
యనఘుని గ్రంధి రంగయ గుణాఢ్యునినెంతు మదీయ గోత్రజున్॥

మ॥ సరవిన్ హూణమునేర్చి పూర్ణముగ భాషాపాండితిన్దాల్చి సు
స్థిర నైఘంటికముల్ రచించి గురుసందేశంబులన్దెల్పుచున్
ధరణిన్ సత్యమతంబునిల్పి చనెనా ధర్మాత్ము పాలూరి శం
కరనారాయణు వైశ్యరత్నము సదా గావించెదన్ స్తోత్రమున్॥

ఉ॥ నీమముతోడ సంస్కృతము నేరిచి పూర్ణశతావధానముల్
వేమరుజేసి గాంచి దగు బేరును పండితరాయబిర్దు సు
క్షేమమొసంగు కర్మలను జేసెను సర్వము నేర్పుతోడ నా
మామిడి వెంకటార్యు బుధ మాన్యునుతింతు నితాంతభక్తితోన్॥

గీ॥ బిరుదులంది బియేబియల్ భేషజంబు
వదలి సాత్వికఫలకంద భక్షణంబు
బూనె తాపసివలె నట్టి తూనుగుంట్ల
వంశభవుని రామస్వామి భక్తినెంతు॥

గీ॥ గాంచె నాంధ్రాంగ్ల యుర్దుల గానమందు
న్యాయవాదిత్వమున పేరు నప్రభాష
ముం గలిమిచేత నెప్పెనా లింగమల్లు
సుందర వరదరాజుల సూరినెంతు॥

శా॥ ఆయుర్వేద చికిత్సలన్గొనక నా యాంగ్లేయవైద్యంబుచే
కాయంబుల్వెసనిల్చునంచు మదిలో గాంక్షించి యద్దానినే
సాయంబంచును వేలువందలిల నిస్వందేహాతన్ గూర్చి వా
లాయంబున్దగ సేవజేయుఘనులన్ లక్ష్యంబుగా జూతునా॥

మ॥ ఉరుబుద్ధిన్ ఋషిపుంగవుల్గనిరొ ఆయుర్వేదమే శ్రేష్ఠమై
బరగున్ వ్యాధులబాపు నౌషధతతుల్ ప్రాణంబులన్నిల్పునం
చరయన్నమ్ముచు చిత్తమందున సహాయంబేరుగావింతురో
దరికిన్జేరుచు వారిపాదములకున్ దండంబులర్పించెదన్॥

ఉ॥ శ్రీపరమేశు సత్కృపను చిన్నతనంబున నుర్దుభాషచ్ఛా
యా పటిమన్గ్రహించి తిరయంబున వైద్యము గ్రంథకల్పనన్
వ్యాపనమొందజేసితి సహాయములేకనె సర్వజేయుటల్
ప్రాపితమాయె నాగరము పాయముచేత కొరంతలన్నియున్॥

మ॥ బడిలో విద్యను నేర్చినట్టి హితులా స్వర్గంబునుంజేరి రె
క్కడగాన్పింతురు జ్ఞప్తివచ్చునెడ దుఃఖంబెంతయు న్గల్గెడిన్
మిడిమేలంబగు వ్యాధులన్ జనిరి సన్మిత్రుల్ భువిన్ వీడి యే
ర్పడి దేహంబులుమాయమౌను త్రుటిలో భాండంబులేకొంతమేల్॥

ధన్వంత్రీ వైద్యలహరి.

చ॥ ధర్మచికిత్స గేహముల ద్రావకములు ల్గొన నాంగ్లపద్ధతిన్
నిర్మల నాతపంబటుల నీరచికిత్సల నెన్నువైద్యమున్
మర్మములేక వేడ్కనుప వాస విధంబుల బూన నిద్ధరన్
కర్మవిపాకమొందనది గల్గదురోగహంబు శంకరా॥

గీ॥ జలచికిత్సలనావిరి స్నానములను
దగనిరాహార వైద్యవిధానములను

మున్నెనుపట్టిరార్యుల దిన్నదెబ్బ
జుట్టతడిగుడ్డనెప్పుడో జూపెఘనులు॥

గీ॥ భూరి భక్తిని దేవతా పూజలందు
నారికేళ ఫలములు తన్నీరములను
యెటుల భావించుచుండిరో యిప్పటికిని
చూడదగునార్య మందిర శుభములందు॥

ఉ॥ గర్వమెుకింతదాల్చ కను గన్గొని వస్తుగుణాదిపాఠముల్
సర్వరసాయనంబులను సల్పుచునాయనుపాన యుక్తులన్
నిర్వహణంబుజేయనిల నిర్మలమొందును రోగజాలముల్
శర్వసుపర్వవందితుని శక్తికొలందిని దల్పనెంతయున్॥

మ॥ ఉర్విన్నాచరకాదిసూత్రముల బాగొప్పంగ శారీరమున్
దుర్వారంబగు బాహటాదులను సంతుష్టిన్విలోకించుచున్
దుర్వారాది గణంబులన్విటపసందోహంబుల న్జూడనా
యుర్వేదంబె చికిత్సలన్దనరి సర్వోత్కృష్టతన్మించెడిన్॥

ఉ॥ దెల్పగనాడిచిహ్నముల దివ్యతరంబుగ రోగభేదముల్
గల్పగ శ్లేష్మపైత్యముల గంధవహంబును యొక్కపద్ధతిన్
సల్పగ రోగనాశనము సర్వరసాయనయోషధీతతిన్
నిల్పగజీవము [illegible]లనువు నిర్మలమొప్పగనార్యవైద్యమా

ఉ॥ పొంగి నదీప్రవాహముల పూర్ణతరంబుగ బారుచున్ననె
బ్బంగిని నాపగాదరము పట్టుగనడ్డము వైవ నిల్చునా
క్రుంగగనివ్వ మానవులను మిక్కిలితీవ్రము నందు రుగ్మతల్
భంగము జేసిజీవముల గాపుచువేరొక త్రోవద్రొక్కుచున్॥

చ॥ ద్రవమగనున్నసీరము [illegible] దావగదోషము బాపనెంతు వై
ద్యవరు [illegible] మందవహ్ని [illegible] ని దప్పకగూర్తురు లంఘనంబులన్
వివిధర [illegible] యసంబులను బెట్టికషాయము లివ్వనత్వరన్
నవిమెుటుజీర్ణమా దెలి [illegible] సాను విరేచనముల్బరంగెడిన్॥

ఉ॥ పుట్టిన వెంటనేజ్వరము బోయుచునుండుదు కుప్పెకట్టులన్
గిట్టునె కొన్నిదోషములు కేవలముప్పుడెగల్గవెందులన్
బుట్టును ముందటంచు రసముల్ ఘనయోషధులివ్వమాననే
పుట్టనుసర్పమున్నదని మోదినదండము బూని జచ్చునే॥

ఉ॥ నల్గురుభీతివెట్టగనే నమ్మియొసంగిన దివ్యయోషధుల్
దొల్గవు రుగ్మతల్వరచి దోషములెల్లను బాహ్యమొందుచున్
వెల్గనపారబాధలను జేర్మిచికిత్సల నప్పుడెంచనా
గల్గును రోగికిన్ సుఖము గాంతురు కీర్తిని వైద్యులెంతయున్॥

ఉ॥ అగ్గలమౌచు వాతము లహర్నిశము న్వరపించబాధలన్
తగ్గిన శ్లేష్మపైత్యముల తావులలేవగజేసిమూటినిన్
తగ్గును హెచ్చులన్నలప దారికి వచ్చును భేషజుల్గనన్
నిగ్గును రోగి పూర్వగతి నిర్మలభావము దాల్చిధాత్రిలోన్॥

చ॥ కలిగినకంఠరోగములు కష్టతరంబుగదా గనున్ గొనన్
జలములనైన ద్రావగన సాధ్యముతుత్తునణంచ నెట్టులా
దలపగవస్తియంత్రము గుదంబున జొన్పియునెక్కజేయంగా
దెలిపిరియోషధీచయము దివ్యతరంబగు బాహటాదులన్॥

గీ॥ ఘనతమించునాయుర్వేద మునను వైద్య
జనులుకర్మల మూడిట సరసగతిని
గనుగొనినతేట తెల్లమా కరముపూర్వ
మునుల సూత్రవిధానముల్ ముఖ్యవిధులు॥

కృతి ప్రోత్సాహకుని వంశాభివర్ణనము.

చ॥ లజపతిరాయి పూర్వము భలందుడు గాంధిమహాత్ముడెందు భూ
ప్రజలకు మేలుగూర్పగవి రాజిలె నెచ్చట బ్రహ్మగుప్తుడా
ద్విజపతి సౌమ్యులెందులను దివ్యవిలాసములొప్పబుట్టిరా
ద్విజులగు వైశ్యవర్ణమభి వృద్ధిని జెందెడి వేదకర్మలన్

చ॥ చక్షువున దేశభక్తులను సంతతమున్ననుచుండి భూరిసూ
చన్నలలరార ధర్మముల సల్పుచుకాలముగాంచి దివ్యకాం

చనమణిభూషల న్దనరి సంపదలందుచు ధాత్రిలోన కాం
చన ఋషిగోత్రజుల్వెలుగు సర్వవిధంబుల బేరుగాంచుచున్

ఉ॥ రంగుగ నాముని ప్రవరు రాజిలుగోత్రమునందు నిత్యమున్
రంగనిదివ్యపూజల నిరంతరము న్గురుభక్తి జేయుచున్
మంగళమొప్ప నాభరత మాత కుమారకులౌచు నూటుకూర్
వంగసమొప్పుదివ్యతర వాసిని గాంచుచు వైభవంబులన్॥

ఉ॥ పంకజలోచనున్బరమ పావనుపాపవినాశు విష్ణుని
శ్శంకమనంబునన్దలచి సల్పుచు బూజల భక్తిమీర మీ
నాంకవిలాసుడై విశదు లాంబుధిశీతమయూఖుడౌచు నా
వెంకటనర్సుకీర్తిగనె బెక్కులొనర్చి యుదారధర్మముల్॥

ఉ॥ రాముడుసీతభంగి గిరి రాజకుమారిని శంభుడట్టులన్
శ్రీమహాలక్ష్మిసుందరిని జేకొనిపుత్రులగాంచె వెంకట
స్వామిని తాతయార్యగుణ వంతుని మాన్యుని యల్లమందస
త్కోమలగాత్రులన్ సుఖము గోరుచు వెంకటనర్సుధాత్రిలోన్॥

ఉ॥ గ్రామము వేటపాలెమున గట్టుచు దేవళమాంజనేయస
త్స్వామిని నిల్పవేడ్కగను పత్తిన రాముని కిచ్చె భూమినిన్
బ్రేమను కేశవాలయము బెంపునొనర్చెను భక్తి వెంకట
స్వామియశంబుమించగను బావులచెర్వుల నేర్పరించుచున్॥

ఉ॥ రామలలోనరత్నముగ రంజిలి గాత్రరుచుల్దలంపసౌ
దామినిబోలి మేలగుని దానమున న్భూదేవిమించు యా
భామినిసుబ్బమాంబనిల భార్యగగైకొనిగాంచె వెంకట
స్వామి కుమారులన్ ఘనుల సౌమ్యులె సద్గుణధాములన్వెసన్॥

మ॥ వెలయ న్వెంకటనారసింహ ఘనుడే వేళన్నిదానంబునన్
చెలువంబుగ్గనె భూరిసద్గుణములన్ శ్రీరాములెంతేని భా
సిలెకార్యంబుల వన్నెగాంచుచుసదా శ్రీకోటిలింగంబువై

శ్యులలో వెంకటసుబ్బరావు మిగులన్ శోభిల్లి ధర్మంబులన్
కలిమిన్దాలిచె నాంజనేయుడపుడే గాంక్షించి బెంపొందగన్॥

గీ॥ తాతయార్యుడు మహాలక్ష్మి తరుణివలన
సంతుగనకను వెంకట స్వామి సుతుని
శోభితాత్ముని వెంకట సుబ్బరాయు
దత్తుగాగొనె గతులకు దారిజూప॥

ఉ॥ కాకరపర్తివంశమున గల్గిన సుబ్బయపుత్రికామణిన్
శ్రీకమలాంబభార్యగను జేకొనె సద్విభవంబులొప్పగన్
వీకపులోమజామణిని వేడుకనింద్రుడుగొన్నభంగి వి
ద్యాకలితుండు కీర్తిభరి తాత్ముడు వేంకటసుబ్బరావిలన్॥

గీ॥ సతత మభ్యాగతులపూజ సలుపుచుండి
పతినిదైవంబుగాజూచి పరమభక్తి
సేవలొనరించు నర్మిలి చిత్తమెరగి
సద్గుణకదంబ కమలాంబ చారుబింబ॥

గీ॥ రమ్యమైనట్టి శ్రీసుబ్బ రాయమహాలు
తనముపేరున వెలయించి దానియందు
విమలసారస్వతనికేత నమలరగనొ
నర్చె ధీయుతుడౌచు ఘనంబుమించ॥

మ॥ వినికర్ణంబులగాంధిబోధనములన్ విశ్వాసమున్జూపుచున్
ధనసాయంబును జేయుచున్నిధికసం దర్భంబులన్బట్టి వే
దనరన్ ఖద్దరుగట్టుచు న్విమలశ్రీ ధన్నెయుమగ్గంబులన్
జనముస్గూర్చి పరిశ్రమంబులను యోజన్ జేసెడి న్వేడ్కతోన్॥

సీ॥ ధర్మమార్గంబుల దారిద్రొల్గనియట్టి
ధన్యుడౌ తానీవ దారిమీరి
బాంధవపరివార వాత్సల్యములయందు
హుమయూను ధాత్రిశు క్రమముమించి

న్యాయమార్గముల న జేయుడై విలసిల్లు
పాదుషాయక్బరు ప్రజ్ఞగాంచి
పాదుషానేత యిబ్రాహిం కుతుబ్ శాహి
భాషాభిమానంబు బాటదాటి
గీ॥ ప్రజలహితమతి నేలిన బాబరునృపు
నెంతవాడనిదలచియ హీనగతిని
యలరు నాయూటుకూరు వంశాభివృద్ధి
కరుడు వెంకటసుబ్బరాడ్ఘనయశుండు॥

ఉ॥ వ్యాప్తిని జెందకెంతయును వర్తకమారసిజేయుచున్నదా
ప్రాప్తధనంబుకేమిగుల భావమునందున సంతసించుచున్
గుప్తముగాస్వధర్మముల గూర్చుచు వేంకటసుబ్బరావు సం
క్షిప్తములైనవాక్యముల సంతతమున్వచియించు నమ్రతన్॥

సీ॥ శీతజ్వరంబున జెడి దేహపుష్టిని
విశ్రాంతిగైకొన వేసవిదిన
ముల జాంగ్రడపేట లోగలిసిన యూటుకూ
ర్వేంకటేశ్వర పాక వేడ్కనుండి
గనకర్ణవీరనాగయమిత్రుకడకేగ
ప్రస్తావవశమున బలికెనిట్లు
కొండచేతనుగల్గి యుండి బుస్తకముద్రి
తము కీర్తివగవంగ ధర్మమేన
గీ॥ వైశ్యులందునబుట్టి దరిద్ర్యమునకోడువ
యంచు బలుకంగ గాదది మంచియెపుడు
దూరదృష్టినిబరికించ కారియమగు
ననుచు వచియించిదాపున నరయగలడు॥

చ॥ విని బరికించజిత్తమున వేయువిధంబులవేడ్కనిశ్చలం
బున ఘటికాత్రయంబపుడు పూర్ణతరంబుగ గోచరించెనా

యనఘుడు ? హాయటంచుసద యాత్ముడు వేంకటసుబ్బరావుగా
దనిన మరొక్కరెవ్వరిల నారయ గన్పడరే హితోత్తమా॥

చ॥ అనుచువచించగానె హితు డౌను గ్రహించితివీవు వెంటనే
జను మలపేటపాలెముకు సర్వముదెల్పుము కార్యసిద్ధియౌ
ధనముకు చింతమానుమిక దైవముతోడగు మంచికేయెడన్॥
చనువునమాటలాడెడు రసజ్ఞుడు వేంకటసుబ్బరావిలన్॥

ఉ॥ జ్ఞాపకమొచ్చె భాషణల జాలమొనర్చక మిత్రమా వెసన్
రేపటివేళబోయి యరరే ? యన బుస్తకమెల్లజూపి వి
జ్ఞాపనజేసి కార్యమును సత్ఫలరూప మొనర్చివచ్చెదన్
ప్రాపునజేరు వారలకు పస్పరికించును నాతడేయెడన్॥

మ॥ జనహర్మ్యంబుకు గాంచి బొంగిమదిలో సత్కారమున్ జేసివ
చ్చినకార్యంబునెరింగి బుస్తకము రా జిల్లంగ వేజూచి సా
ధన గావించితివీవు వైద్యమున పద్యంబుల్ధరన్ వ్రాయగన్
ధనసాయంబొనరింతు ముద్రితముసాంతంబొప్పగావింపుమీ॥

గీ॥ పలుకనిటులాత్మమెచ్చుచు బరపికొంత
వేళభోజనమొనరించి విశ్రమించి
సెలవుగొని జేరితావుకు సేమముగను
ముద్రితమొనర్చ బూనితి బుస్తకంబు॥

చ॥ గలరిలవడ్డికిచ్చుచును గైకొనలాభముకొందరెన్నగా
గలరు ధనీకులెల్లెడల కల్పనజేయగ వర్తకంబులన్
గలరొనరించ సేద్యమును కాలములన్నని యూరుజోత్తముల్
గలుగరు మిత్రసంతతులు గన్గొననిట్టుల నెల్లచోటులన్॥

కవివంశావళి

ఉ॥ ధన్యులుదారమానసులు ధర్మపరాయణులుత్తమోత్తముల్
మాన్యులు వైశ్యరత్నములు మాధవభక్తినిపూజసల్పు స

త్పుణ్యులు కీర్తికాములురు బుద్ధివిశాలురు మానివర్యకొం
డిన్యసగోత్రజుల్ధరణి డింభకవృద్ధవయస్కు లెంతయున్॥

ఉ॥ కంధి గభీరమున్గలిగి గౌరవమందుచు వైశ్యులందు గ
ర్వాంధుల లక్ష్యబెట్టక మహాయశమార్జనజేయుచున్వెసన్
గ్రంథములన్బఠించుచును గాథలదెల్పుచు శౌర్యధుర్యులై
గ్రంధిసువంశజుల్దనరు గౌరిమనోహరభక్తియుక్తులై॥

చ॥ అలరగ గ్రంధివంశమున హారమునన్మణిబోలికీర్తిచే
గలిగెను బాపయాఖ్యుడిల కర్మపరుండతిబుద్ధిశాలి ని
ర్మలగుణు డార్యసమత్ముడు మానధనాఢ్యుడు మోక్షకాముడు
జ్వల తనుభూతిధారణుడు బంధువిచారణ దక్షుడెంతయున్॥

ఉ॥ నాగకులీనభూషుడుమ నంబలరారగ గౌరియట్టులన్
నాగకులేంద్రతల్పుడుఘ నాఘనదేహుడు లక్ష్మిమాడ్కినా
నాగమ నాగవేణి మద నాగ తిరస్కరగామినీన్ధరన్
నాగరికాళిమెచ్చగ ఘనంబుగ బెండిలియాడె నిచ్చతోన్॥

ఉ॥ చంచలనేత్రి చారుమతి చందనగంధిని కోటమాంబనున్
పంచశరారిభూతపతి భక్తునిసజ్జను బస్వయాహ్వయున్
కాంచనగాత్రి రత్నమణి కల్పితభూషణి యాదెమాంబనున్
గాంచెను పుల్లయాహ్వయుని కాశ్యపిబాపయ గుప్తుడెంతయున్॥

చ॥ వసుధనుకంకిపాటివర వంశుడు తాతయగుప్తపుత్రినిన్
కుసుమవరాంగి చారుతర కోమలనేత్రిని హేమభూషణిన్
బసవయగుప్తు డార్యజన భక్తుడుగైకొనె సుబ్బమాంబనా
కుసుమ శిలీముఖుండు రతి గొన్నవిధంబున సంతసంబునన్॥

ఉ॥ శ్రీరమణీయమై సుజన శిష్టనికేతనపంక్తితోడ శృం
గారముమించి పల్లెలను గౌరవమందిన పొన్నెకల్లు నం
బేరమునన్ ప్రసిద్ధిగని పెద్దలు వాసముజేయుచుండ నం
బూరుకువచ్చెనా శ్వశురు భూరిదయన్గన నిశ్చలంబునన్॥

చ॥ సలుపుచువర్తకంబునతి శక్తినిలాభముగోరమిన్నగన్
గలుగు నదృష్టహీనులకు కష్టమునష్టములందువల్ల నే
నిలకడగల్గదొక్కడ వి నిర్మలమొప్పగనుండగాంచవే
దలపగ సేద్యమట్లుపుర ధామముల న్విడుపంగ జేసునా ?

క॥ పుత్రుల నిర్వుర ధరనొక
పుత్రియు సుబ్బాంబవలన బొడమిరిగాంచన్
పౌత్రులు బసవయగుప్తకు
గోత్రమునన్మౌక్తికములు కోవిదులెన్నన్॥

సీ॥ పండితులేతెంచ భక్తితో పూజించి
సన్మానమొనరించు సరసుడెవడు
భారతాదిగ్రంథ పరిచయంబునుగల్గి
వినుపించుగాథల వేడ్కనెవడు
ధర్మమార్గంబున తగవుల దీర్పగా
నేర్పువహించెనే నియతిపరుడు
పదుగురుమెచ్చగా పంచాయతీలందు
సారంబుదీయునే శక్తియుతుడు

గీ॥ మిత్రజనములుమెచ్చగ మెలగునెవడు
పలుకుబడిగల్గి పురిలోన బరగెనెవడు
పెద్దలకుసేవజేయుచు బెరిగెనెవడు
యతడుపున్నయగుప్తనా కగ్రజుండు॥

ఉ॥ బింకములేక గుర్వులను బెద్దలసేవ లొనర్చువాడని
శ్శంక మతంబులన్నిటిని సత్సహనంబున గాంచువాడ నా
తంకములేక రాట్నమున దారముదీసెడివాడ నేర్పునన్
వేంకటసుబ్బరాయుడని పేరువహించినవాడ నెంతయున్

ఉ॥ ప్రేమనుచన్నుబాలనిడి బిడ్డగనెంచుచు జిత్తమందునన్
వేమరు వెన్నమీగడలు బెర్గును నేతులు గల్పియన్నమున్

ధామమునందు బెట్టుచు స దా మురిపంబున గాంచి వేడ్క మా
తామహి సర్వమాంబ నను ధారుణి బెంచగ వృద్ధిజెందితిన్॥

గీ॥ బంధువితతులు మెచ్చగా భావములను
బుట్టినింటికినట్టుల మెట్టినింటి
కలరకీర్తిని దెచ్చెను యనవరతము
సద్గుణవిడంబ శేషాంబ చారుబింబ॥

గీ॥ వైశ్యులకు గుప్తనామము వైద్యులకును
జెల్లుచుండుట బట్టి యీ క్షితితలమున
సురుచిరంబుగ వేంకట సుబ్బరాయ
గుప్తనామము దాల్చితి నాప్తులెన్న॥

గీ॥ వసు శశాంక శూన్య బాణ సంఖ్యజెలంగు (౫౦౧౮)
కలి గతాబ్దములను ఘనతమీర
రచనపూర్తిజేసి రాజిల్ల బెజవాడ
శివుని కంకితంబు జేసినాడ॥

గీ॥ వాశిమీరుచు ధన్వంతిరి వైద్యలహరి
పేరుచేతను విలసిల్లి పృథ్విలోన
చంద్రసూర్యులు నక్షత్ర సమితియుండు
వరకునుపయోగమయ్యెడి వైద్యతతికి॥

వైద్యబిరుదులు.

గీ॥ దాస గుప్త సేన దత్త నామంబుల
దాల్చవచ్చు వైద్య ధన్యులెలమి
మున్ను మాధవాది ముఖ్యభేషజులిల
నట్టివాటినాఖ్యలందుగనిరి॥



ఓమ్

శ్రీమద్ధన్వంతయై నమః.

ధన్వంత్రీ వైద్యలహరీ.

ప్రథమ వీచి.

శ్రీ గౌరీ హృదయేశ్వర
సాగరతూణీర విమల ◆ సారసుభాషా
భోగీంద్ర దివ్యభూషా
వాగీశ్వరవినుత విజయ ◆ వాడపురీశా॥

గీ॥ నాడి రూపము శబ్దము ◆ నాల్క కండ్లు
స్పర్శ మూత్ర పురీషముల్ ◆ సర్వరోగ
ములను స్థానాష్టకంబుల ◆ ముఖ్యముగను
వైద్యజనములు జూడంగ ◆ వలయు దేవ॥

తా॥ నాడి, ఆకారము, స్వరము, నాలుక, కన్నులు, ఒడలుతాకిజూచుట, ఆత్మజలము, మలము, వీనిని సర్వవ్యాధులందు బరీక్షజేసి వైద్యుడు వ్యాధినిర్ణయ మొనర్చుకొనవలయును.

క॥ కరమూలంబుల రెండగు
చరణంబుల చూడవలయు ◆ చక్కగనాడిన్
తరుణులకు నెడమచేతుల
పురుషులకున్ కుడినజూడ ◆ బోలును శూలీ॥

తా॥ నాడిని చేతుల మొదటను, పాదములందు చీలమండలవద్దను పరీక్షజేయవలయును. స్త్రీలకెడమచేతులందు పురుషులకు కుడిచేతులందును చూడవలయును.

ఆశ్చర్యనాడి లక్షణము.

గీ॥ వాత పైత్యంబు లనుమించి ◆ వరుస శ్లేష్మ
నాడిచరియించి మధ్యను ◆ నడవమరల
దలపవలయును నాశ్చర్య ◆ ధమనిగాను
మల్లికార్జున బెజవాడ ◆ మందిరశివ॥

తా॥ శ్లేష్మనాడి పైత్యవాతములను మించి సంచరించి మధ్యజరించిన ఆశ్చర్య నాడిగా నెన్నవలయును.

వాతనాడి.

గీ॥ వక్రముగ కప్పమాదిరి ◆ బాలడోల
భంగి లావుకపిట్టగ ◆ పాముపలెను
జలగవలె నడుచుచుండిన ◆ సాధులరసి
వాతనాడిగ బల్కిరి ◆ వాసుదేవ॥

తా॥ వంకరగను మండూకము, ఉయ్యాల, లవుకపిట్ట, సర్పము, జలగవీనివలె నడుచుచుండిన వాయునాడిగా భావింపవలెను.

పైత్యనాడి.

గీ॥ చంచలంబుగ నెమలి పింఛంబుభంగి
పావురంబుగ హంసగ పైత్యనాడి
యాడుచుండును వైద్యులు జాడదెలియ
విజయవాడ పురాధీశ విశ్వనాథ॥

తా॥ నెమలి పింఛము, పావురము, హంస వీటివలె చంచలించి నడచిన పైత్య నాడి యని గ్రహించవలయును.

శ్లేష్మనాడి.

క॥ లకుముకి పావురములు పి
చ్చుకమాదిరి కోడివలెను ◆ శోధన జేయన్
నికరముగ నడచుచుండిన
సుకరంబగు శ్లేష్మనాడి ◆ సూడగభిషజుల్॥

తా॥ లకుముకి, పావురము పిచ్చుక కోడి వీనివలె వర్తించిన కఫనాడిగా నెన్న వలయును.

వాతపైత్యనాడి.

గీ॥ సర్పముగముందు నెమలిపిం ◆ ఛంబువలెను
పిమ్మటాడిన ద్వంద్వంబు ◆ పెద్దలెన్న
నికలావుకముగమద ◆ కేకిబర్హా
మాచునటియించ వాతపై ◆ త్యంబుదేవా॥

తా॥ ముందుపామువలెను తదుపరి నెమలిపింఛమువలె వర్తించిన ద్వంద్వనాడి లావుకపిట్ట వలెను నెమలిపింఛమువలెను జరియించ వాతపైత్యనాడిగా భావించవలయును.

వాతశ్లేష్మనాడి.

క॥ తొలుతను కోడిగ పిమ్మట
జలగవలెన్నాడి యాడ ◆ సరసులుదలచన్
నిలవాతకఫము లారయ
ఁయులకాపతిమిత్రి సంగ ◆ యబ్ధినిషంగా॥

తా॥ మొదట కోడివలెను పిమ్మట జలగవలె నడచిన వాతశ్లేష్మనాడిగా గుర్తెరుంగవలయును.

జీర్ణాజీర్ణసంగమ మలబద్ధకనాడులు.

గీ॥ నాగమట్టుల జీర్ణంపు ◆ నాడినడచు
బరగ నిద్రించుకాకంబు ◆ భంగి జీర్ణ
నాడి యట్టులెజరియించి ◆ నడుమపైన
తీవ్రముగ సంగమంబగు ◆ దిరుగహంస
వలెను మలబద్ధకంబగు ◆ వామదేవ॥

తా॥ మదపుటేనుగువలె నడచిన అజీర్ణమనియు నిద్రబోవుకాకమువలె జరించిన జీర్ణనాడియనియు జీణకనాడివలె యాడి యాడి పిమ్మట తీవ్రముగ నడచిన సంగమ నాడియనియు హంసవలె వర్తించిన మలబద్ధకమనియు గ్రహించవలయును.

సన్నిపాతనాడి.

గీ॥ చుంచు కట్టెలమోపున ◆ జొచ్చిదిరుగు
చందముగ సూక్ష్మమై వక్ర ◆ చంచలముల
మెల్లగానాడి యాడిన ◆ జెల్లుసన్ని
పాత నాడిగ భూతేశ ◆ భవవినాశ॥

తా॥ కట్టెలమోపులో దిరుగుచుంచువలె మెల్లగాను వంకరగను స్థిమితములేక నడచుచుండిన సన్నిపాతనాడి.

సంశయనాడి లక్షణము.

సీ॥ వంటకంబునుదిన్న వానికి స్నానము జేసినవానికి జెంది నిదుర
లేచినవానికి లేమనుగూడిన వానికి బడలినవాని కేడ్చు
వానికి నడచిన వానికిగంజాయి దాగినవానికి యోగసాధ
నమొనర్చువానికి క్రమముగా నుపవాస మున్న వానికి భుచి నెన్న కప్ప
కోడిమాంసాదుల, కుడిచినవానికి మద్యపానమొనర్చి మత్తునున్న

గీ॥ వానికడు వెఱ్ఱిబట్టిన వానికిలను। మూర్ఛరోగులకును జూడ ముఖ్యముగను
సహజముగ నాడినడవదు సర్వభూప। విమల గంగాజటాజూట వేదఘోట॥

గీ॥ గాన వైద్యులు నాడిస ♦ క్రమ మెఱింగి
జేయుకున్న చికిత్సలు ♦ జెందువాడు
రోగినరకంబు నంతయు ♦ రుద్రమూర్తి
గౌరిచిత్తాబ్జభృంగ సా ♦ గరనిషంగ॥

స్పర్శలక్షణము.

గీ॥ కొంచముష్ణము వాయువ ♦ గుణమునందు
మిగుల వేడిమిగానిచో ♦ మిగులశీత
మేనిగన్పడ పైత్యంబు ♦ గాన కొద్ది
చల్లనై యుండ శ్లేష్మము ♦ సకలరీతు
లొప్ప ద్వంద్వంబుగా జెల్లు ♦ నురగభూష॥

తా॥ వేడిమికొంచముగానున్న వాతమనియు మిక్కిలి యుష్ణముగాగాని కడు చల్లగాగాని యున్న పిత్తమనియు కొంచము చల్లగానున్నయెడ కఫమనియు యనేక రీతులనున్న ద్వంద్వమనియు దెలియనగును.

రూపలక్షణము.

గీ॥ గాత్రమంతయు నల్లగా ♦ గానుపించ
పవనమా పచ్చగానున్న ♦ పైత్యమగును
కలితమరుణంబుగానున్న ♦ కఫముదనరు
ద్వంద్వమునమిశ్రవర్ణవి ♦ వర్ణమొప్ప
సన్నిపాతంబు బెజవాడ ♦ సదనలింగ॥

తా॥ దేహమునల్లగానున్న వాతమనియు పచ్చగానున్న పిత్తమనియు ఎఱ్ఱగా నున్న శ్లేష్మమనియు మిశ్రమమై యున్న ద్వంద్వమనియు వివర్ణముగా నున్న సన్నిపాతమనియు గ్రహించనగును.

శబ్దలక్షణము.

గీ॥ సమముగాబల్కు వాతంబు ♦ క్రమము నవ్వు
వదరుచుండిన పైత్యంబు ♦ స్వరము హీన
మగుచునొప్పిన కఫమగు ♦ నరయమిశ్ర
వాక్యములు ద్వంద్వమందున ♦ భవవిదార॥

తా॥ క్రమముగా మాటలాడినవాతమనియు యధికప్రసంగములు నవ్వు యివిగలిగిన పైత్యమనియు గద్గదస్వరము కఫమనియు మిశ్రమభాష ద్వంద్వమనియు గ్రహించనగును.

నేత్రలక్షణము.

సీ॥ కన్ను లుబ్బుచు నీరు గారుచు నల్లగా నున్న వాతంబౌను నొప్పు పచ్చ
గను యెఱ్ఱగను పైత్య మున తెల్లగాగాని పుసికట్టి కఫమగు పొసగ పచ్చ
గా నరుణంబుగ గనుపించ సాన్నిక కామిలపీతము గానుదనరు
మలముబద్ధకమౌచు నలుపుగానుండిన పవనమా నెఱ్ఱగా పచ్చనైన

గీ॥ పైత్యమందురు తెల్లగా బంకగాను। నురుగుతోనున్న శ్లేష్మము బరగు సకల
వర్ణములుగాను ద్వంద్వంపు వ్యాధులందు। విజయవాడపురీధామ విజితకామ॥

తా॥ కన్నులుబ్బి నీరుగారుచునల్లగానున్న వాతమనియు పచ్చగాగాని యెఱ్ఱగాగాని యున్న పిత్తమనియు పుసిగట్టుచు తెల్లగానున్న శ్లేష్మమనియు పచ్చగాగాని యెఱ్ఱగాగాని నున్నయెడ సన్నియనియు పచ్చగానున్న కామిలయనియు తెలియనగును

మలము బద్ధకమై నల్లగా వెడలిన వాతమనియు పచ్చగాగాని యెఱ్ఱగాగాని నున్న పిత్తమనియు నురుగుతో తెల్లగాబంకగా వెడలిన కఫమనియు యనేక వన్నెలుగానున్న ద్వంద్వమనియు గ్రహించనగును.

మూత్రపరీక్ష.

గీ॥ మూత్ర మొప్పును మారుత ♦ మునను తెల్ల
గానరుణమైన పైత్యంబు ♦ గనిన నురుగు
గూడి తెల్లగనుండిన ♦ గుణము కఫము

దనరుపచ్చగ కామిల ♦ ద్వంద్వమగుచు
మిశ్రిమముగల్గి యుండిన ♦ మిత్రతేజ॥

తా॥ మూత్రము తెల్లగానున్న వాతమనియు యెర్రగానున్న పైత్యమనియు తెల్లగా నురుగుగల్గియున్న శ్లేష్మమనియు పచ్చగానున్న కామిలయనియు యనేకవిధము లుండినద్వంద్వమనియు దెలియవలయును.

జిహ్వాపరీక్ష.

సీ॥ పచ్చగాములు తాకి పగిలినట్లుగనున్న జిహ్వవాతంబౌను చెన్నుమీర
గలిగిద్రవంబును నలుపు వన్నెగ నెఱ్ఱ గానున్న పైత్యమౌ గాంచఘనులు
తెల్లగాద్రవముతో దీపింపనాలుక శ్లేష్మరోగం బౌను చెలువులేక
ద్రవమింతయుండక దగ్గుతో కంటక యుతమైన సన్నియౌ ధృతిదలంప
గీ॥ పెక్కురీతులుగనుపించ భేషజులకు ద్వంద్వరోగంబుగా దాని దలపనగును
దెలసి యెనిమిదితావుల దివ్యముగను వ్యాధినిర్ణయమొనరింప వలెనురుద్ర॥

తా॥ నాలుక ములు తాకిపగిలినట్లుగను పచ్చగ నున్న వాతముగాను నలుపుగా గాని యెర్రగాగాని ద్రవముగలిగియున్న పైత్యమనియు నీరుగలిగి తెల్లగానున్న కఫము గాను ఎండిముండ్లుగలిగి దగ్గుచే యొప్పిన సన్నిపాతమనియు యనేకవిధములుగానున్న ద్వంద్వమనియు గ్రహించనగును.

తైలబిందుపరీక్ష.

సీ॥ ఉదయకాలంబున నిదురలేచినతరి వెడలపుబొచ్చలో విడువజేసి
రోగి మూత్రంబును బాగుగా నందులో తైలబిందువువైవ తత్క్షణమున
చలియించి వ్యాపించ స్వాశనగుణంబగు మూత్ర మెఱ్ఱగనుండి ముఖ్యముగను
వ్యాప్తిజెందకయున్న పైత్యరోగంబగు నా తైలబిందువు నందు బుగ్గ
లుగలేచి పచ్చగా నగుపడ శ్లేష్మము రహి నూనెచుక్కత రంగములుగ
బరగుచు తెల్లగా నురుగుతోగూడిన సన్నిపాతకమగు సరసులెన్న
పచ్చగా నెఱ్ఱగా బరగిన మూత్రము తైలబిందువు కరి తమలపాకు
మానిసివలెనున్న మరియు తేలకయున్న నది యసాధ్యంబుగా వదలదగదు
బొట్టు తామరపువ్వు ముగ శంకుమాదిరి చక్రంబురీతిని జాడలున్న
గీ॥ వీణెసింహాసనంబుల వెలయుచున్న । మల్లెమొగ్గలివలెనున్న మనుజులెంచ
సాధ్యముగ దెలియనగు వి చారమునను।ధర విజయవాటనగరీశ దనుజనాశ॥

తా॥ బొచ్చ=మట్టిపెంచుక (పాత్ర) స్వాశనగుణము=వాతము, తరంగములు= అలలు (కరుళ్ళు) కరి=ఏనుగాకారము, శంకు=శంఖము. లక్కినది సులభము.

చతుర్విధాజీర్ణములు.

సీ॥ రహి నజీర్ణంబులు రసశేషవిస్పష్ట ధూమవిధూమముల్ దూరమరయ
విధములునాలుగు వివరింప తలనొప్పి గలిగిన రసశేష మలరదాన
నిద్రింపజేసిన నిర్మలమగుచుండు విస్పష్టమున తల వెతజనించు
నది నివారించుట కై పాదనరముల సంధులరక్తులు సలుపవలయు
బరగున జీర్ణంపు బాధలు త్రేనుపు లివి ధూమమందున దొలగజేయ
వమనముల్జేయించ వలయు విధూమము నందున త్రేనుపు లమరుదాని
గీ॥ బాపుటకు వైద్యజనములు పాలుద్రాప। వలయు దగిన చికిత్సలు వసుధలోన
వ్యాధి జాలమజీర్ణంబు వలనె గలుగు। విజయవాడపురీఖేల విశ్వపాల॥

తా॥ రసశేషము, విస్పష్టము, ధూమము, విధూమము అజీర్ణములు నాలుగు నిదురింపజేసిన మొదటిదెనివారణయగును. రెండవదానియందు తలనొప్పి గలుగును. పాద నరముల సంధులందు. రక్తులు వేయవలను. మూడవదానియందుత్రేనుపులుండును. వమన ములు చేయించవలెను నాల్గవదానియందుత్రేనుపులు మొదలైనవి యుండును, క్షీరపానము జేయించవలెను.

జ్వరస్వరూపము.

గీ॥ జ్వరముబుట్టెను దక్షయ ♦ జ్ఞమునుకోప
మునను బాడొన రించిన ♦ బురవిభేది
నిటలనేత్రిమునందున ♦ చటుల గతిని
వ్యాధులన్నిటి భూమిలో ♦ వ్యాపనంబు
జేసి మృత్యుసమానమై ♦ గాసిగూర్చు॥

తా॥ దక్షయాగ విధ్వంసమొనర్చిన ఈశ్వరుఫాలనేత్రమునందు జ్వరముబుట్టెను.

జ్వరవిభాగములు.

గీ॥ బరగుమారుత పిత్తక ♦ ఫంబు ద్వంద్వ
జమభిఘాత మజీర్ణభూ ♦ తములు సప్త
విధములౌచును వైద్యులు ♦ వెదకిజూడ
పార్వతీలోల మునిజాల ♦ భక్తపాల॥

తా॥ వాతపైత్య శ్లేష్మజ్వరములు ద్వంద్వజము అభిఘాతము అజీర్ణము భూత జ్వరము లేడువిధములు.

వాతజ్వరలక్షణము.

గీ॥ తరచుమాటలుబల్కుట ♦ దాహమగుట
దేహమొత్తినసెచ్చుట ♦ తివురుజలుబు
పులకమలబద్ధకంబులు ♦ ముఖమునల్ల
నగుచుకండూతిగల్గిన ♦ యట్టిదాని
బల్కెవాతజ్వరంబని ♦ ప్రాజ్ఞులెంచ॥

తా॥ కండూతి=జిల, దేహము=ఒడలు, తక్కినదితేటతెల్లము.

2 పైత్యజ్వరలక్షణము.

గీ॥ తాపమతినిద్రకల్లలు ♦ దాహమగును
ఛర్దిహిక్కలురక్తరే ♦ చనములగును
మూత్రమెఱ్ఱగవెడలును ♦ మూర్ఛలొదవి
నోరుచేదైన పైత్యంబు ♦ భూరితేజ॥

3 శ్లేష్మజ్వరలక్షణము.

గీ॥ రొమ్ముగొంతుకలందున ♦ గ్రమ్మినొప్పి
దాహమెక్కుల్లి నవ కాస ♦ దనరి యూర్ధ్వ
శ్వాస జృంభణ మరుచి యా ♦ స్యమ్ముతెల్ల
బడినశ్లేష్మజ్వరంబని ♦ బలుకనగును॥

4 అభిఘాతజ్వరకారణము.

క॥ పట్టుగ బనులొనరించియు
నట్టులదూరంబుబోయి ♦ యలసిన వేళన్
బుట్టునుయభిఘాతజ్వర
మట్టెయిక లక్షణంబు ♦ బారయ బెల్చెద॥

గీ॥ కల్లలాడుట దేహంబు ♦ చ[illegible]నగుట
దప్పి స్వేదాతిదాహము [illegible]ల్దగులుభోజ
నంబుపై[illegible]హాస యీలక్ష ♦ ణంబులున్న
దెలియగ నభిఘాతజ్వర ♦ మిలనురుద్ర॥

తాత్పర్యము॥ తేటతెల్లము.

5 అజీర్ణజ్వరలక్షణము.

గీ॥ ఆవలింతలు హిక్కలు ♦ యగ్నిదీప
నంబులేకుండుటయు ఫుల్ల ♦ నాచుగాని
యిలయథారీతిగా త్రేను ♦ పులుజెలంగ
నది యజీర్ణజ్వరంబగు ♦ నాదిదేవ॥ స్పష్టార్థము.

6 భూతజ్వరలక్షణము.

గీ॥ వైరివానిగనుండుట ♦ వికృతిమయిన
చూపు లుగ్రజ్వరంబును ♦ చూడభోజ
నంబుపై యాస నవ్వు దే ♦ హంబు గగురు
పాటు యాడుట మిక్కలి ♦ పాడుటయును
గలుగు భూతజ్వరంబున ♦ కామవైరి॥ స్పష్టార్థము.

7 వాతపిత్తజ్వరము. ద్వంద్వజములు.

క॥ మలబద్ధక నిద్రాధిక
ములు దేహమునొప్పి కృష్ణ ♦ ముగముఖమొప్పన్
బలికిన కల్లలు చెమ్మట
యిలమారుతపైత్యరూక్షు ♦ యిన శశినేత్రా॥

తా॥ మలము వెడలకుండుట. మిక్కలి నిద్దుర ఒడలునొప్పి ముఖమునల్లనగుట అబద్ధములాడుట స్వేదమొలుకుట యివిగలిగిన వాతపిత్తజ్వరము.

వాతశ్లేష్మజ్వరము.

క॥ అలసట యుబ్బిన కాసలు
తెలుపుగ మోముండుటయును ♦ దేహము కుతికల్
బలునొచ్చుట యివి గల్గిన
యిల వాతశ్లేష్మరూక్షు ♦ మెంచగ నభవా॥

తా॥ ఆయాసము మిక్కలిదగ్గు, మొగము తెల్లగానుండుట ఒడలు గొంతుక నొచ్చుట ఇవి గలిగిన వాతకఫజ్వరము.

పిత్తశ్లేష్మజ్వరము.

క॥ పులకలు తనుతాపము క
ల్లలు బల్కుట నిద్రబడుట ♦ లక్షణ వక్ష
స్థలమున నెచ్చుట దగ్గును
జెలగన్నీ జ్వరము పైత్య ♦ శ్లేష్మం బభవా॥

తా॥ పులకలింతలు తాపము వదరుచుండుట. నిద్దుర ఱొమ్ముయందు నొప్పి దగ్గు యివిగల్గిన పిత్తశ్లేష్మజ్వరము.

ఆహికజ్వరలక్షణము.

సీ॥ తలకన్నులను నొప్పి తనుయుదరంబులు పక్కలునొచ్చును పరగనిద్ర
తాపదాహంబులు దగ్గుగగుర్పాటు యాశగల్గునపథ్య మందుగాంచ
కన్నులుపచ్చనై కాళ్లుముఖంబులు కడుపుబ్బరించును గాత్రమెలమి
పాండురవర్ణమై బరగునఖంబులు కనురెప్పలందున గలుగురక్త
గీ॥ హీనముచరణహస్తము లూను మంట। లధికమందము జెందును యాహికజ్వ
రము దలంచగ గుణములు రజతశైల। వాసవరమందహాస భౌ వజవినాశ॥

స్పష్టార్థము. త్వగ్గతాదిజ్వరనామములు. (ఇదేచర్మగతము)

గీ॥ కరము చర్మగతం బస్థి ♦ గతము రక్త
గతము మాంసగతంబన ♦ గాంచ నాల్గు
విధములుగనుండు వాటిని ♦ విస్తరించు
లక్షణంబులు దెలియనా ♦ లలితదేహ॥

తా॥ చర్మగతము రక్తగతము మాంసగతము అస్థిగతములని జ్వరము నాలుగు విధములు.

ఆహికజ్వరనామములు.

గీ॥ ధరణి యేకాహికంబు ను ♦ ద్వ్యాహికంబు
త్ర్యాహిక చతుర్థపంచాహి ♦ కాదు లర్ధ
రాత్రమును పక్షమాసముల్ ♦ రహిని గలసి
యనిల పిత్తకఫంబులు ♦ దనరెనేని
యాహికజ్వరముగ నెంచ ♦ నగును రుద్ర॥

తా॥ ఏకాహికము ద్వ్యాహికము త్ర్యాహికము చాతురాహికము పంచాహికము అర్ధరాత్రము పక్షము మాసము లివి వాతపిత్తకఫములతో జేరేనేని ఆహికములని గ్రహించనగును.

త్వగ్గతజ్వరము.

గీ॥ జ్వరము కొంచము తలనొప్పి ♦ సన్నగాను
నుండు దాహంబు మందమై ♦ యొప్పునాడి
దీని భేషజవర్యాలు ♦ దెలియనగును
త్వగ్గతజ్వరముగా నగ ♦ ధాముభీమ॥

ఆస్తిగత జ్వరము.

గీ॥ చిక్కిదేహంబు తెల్లనౌ ♦ శీతమొప్పు
బాహ్యమున లోన తాపంబు ♦ బరగు కుటిల
జ్వరము నీచిహ్నములు గాంచ ♦ తిరముగాను
యస్థిగతమని దెలియంగ ♦ నగును దేవ॥

రక్తగతజ్వరము.

గీ॥ అలసట శరీరమునొప్పి ♦ యమరు తీవ్ర
జ్వరము మిక్కిలిదాహంబు ♦ చంచలంబు
గలుగ చిత్తంబునకు దీని ♦ గాంచ నగును
భూరి రక్తజ్వరంబుగా ♦ బురవిదారి॥

మాంసగత జ్వరము.

గీ॥ పులక తీవ్రజ్వరంబును ♦ మూర్ఛతంద్ర
దగ్గు పెదవులువాడుట ♦ తనువునొప్పి
తంద్రతాపంబు లొదవిన ♦ దనుజనాశ
యగును మాంసగతజ్వర ♦ మవనిలోన॥

మూర్ఛాజ్వరము.

సీ॥ దోషజ్వరంబుకు తుల్యంబుగానుండు నతిభయంకరముగా నరయ మూర్ఛ
జ్వరములు గలుగును జ్వరము విడిచినంత మూర్ఛ జెందుటయును ముఖ్యముగను
తనువునే శీతంబు తంద్రజనించుట యిది మృత్యుతుల్యమై యొదవు జీవి
తాంతమయ్యెడితరి తప్పదుమరణంబు మందులొసంగిన మానదెందు

గీ॥ దీని మూర్ఛాజ్వరంబుగా దెలియనగును । సలుపనగు ముఖ్యవశౌనళ్య ములు భిషజులు
కనకదుర్గాంబమానస కమలభృంగ । విజయవాడపురాధీశ వేదఘోష॥

సన్నిపాతజ్వరము.

సీ॥ నుదురుకంఠములందు నెదురుకొమ్మునగల్లు చనుటతొందర మన శ్చంచలంబు
తనువున తాపంబు తల కణతలనొప్పి కన్నులుమండుట గాంచ నెఱ్ర
గాగాని పచ్చనగా నుండుటయు దేహ మున నొప్పు లధికము మూర్ఛలాదవు
తరుచుమాటల నెచ్చు తగ్గుగా బల్కును ఒమ్మున నొచ్చుట రొప్పు దగ్గు

గీ॥ గుంభనంబును హిక్కలు గుణము నవ్వు । సరవి నిది సన్నిపాతక జ్వరముగాను
దెలసికొనదగు వైద్యులు స్థిమితముగను । విజయవాడపురీ ఖేల విమలశీల॥

సన్నిపాతనామములు.

గీ॥ ధర నభిన్యాస రక్తోష్ఠ ♦ తాంద్రికములు
చిత్తవిభ్రమ హృద్దాహ ♦ జింహ్వకములు
కర్ణిక ప్రలా పాంతక ♦ కంఠకుబ్జ
సంధికంబులు శీతాంగ ♦ సన్నిభగ్న
నేత్రములు పదమూడగు ♦ నిటలనయన
యేడసాధ్యము సాధ్యము ♦ లెంచనారు॥

తా॥ అభిన్యాససన్నిరక్తోష్ఠసన్ని తాంద్రికసన్ని చిత్తవిభ్రమసన్ని హృద్దాహసన్ని జిహ్వకసన్ని కర్ణికసన్ని ప్రలాపసన్ని అంతకసన్ని కంఠకుబ్జసన్ని సంధికసన్ని శీతాంగ సన్ని భగ్ననేత్రసన్ని ఇవి పదమూడు సన్నిపాతము. లిందే డసాధ్యములు. ఆరు సాధ్యములు.

అభిన్యాససన్ని.

గీ॥ మూడుదోషములేకమా ♦ ముఖమునున్న
బారు నతినిద్ర దాహతా ♦ పములు చెమట
తనువు వైకల్యమును హీన ♦ దార్ఢ్యతయును
దన రభిన్యాస సన్నిగా ♦ దలపవచ్చు॥

౨ రక్తోష్ఠసన్ని.

గీ॥ పగిలి నాలుక పెదవులు ♦ నగణితముగ
గారుచుండును నెత్తురు ♦ గాత్రశిరము

లందు వణకును ములుతొ కి ♦ నట్లు జిహ్వ
నల్లనై కాసగల్గిన ♦ నాగభూష
బరగు రక్తోష్ఠసన్నిగా ♦ వైద్యు లెన్న॥

౩ తాంద్రికసన్ని

గీ॥ కఠినమై నాల్కనల్లనై ♦ కంటముల
ద్రవములేకను వగరు రా ♦ దగిలియుండు
తరుచు మాటలు మిక్కిలి ♦ తాపమొందు
కండ్ల నీరొల్కు కండూతి ♦ గల్గి తీవ్ర
జ్వరము మిడిగుడ్లు జేయుట ♦ బరగుతాంద్రి
కంబటంచును దెలియనౌ ♦ నంబికేశ॥

తా॥ నాలుక నల్లబడి ఘట్టిగాను ముండ్లు గలిగి చమ్మలేక వగరుగలిగియుండును వదరుట మిక్కిలితాపము కన్నులనీరు జిల మిడిగుడ్లుజేయుట మిక్కిలి జ్వరము. ఇవి యుండిన తాంద్రికము

౪ చిత్తవిభ్రమసన్ని.

గీ॥ వాతపిత్త ప్రకోపము ♦ ల్వదరుటయును
గాత్ర వైకల్య మొందుట ♦ కన్నుబొమలు
ముడివడుట పాటలును యుల్కి ♦ పడుట యరిమి
చూచుటాడుట యుండిన ♦ శూలపాణి
చిత్తవిభ్రమసన్నిగా ♦ దెలుగు నవని॥

౫ హృద్దాహసన్ని.

గీ॥ కంఠవేదన తాపము ♦ కాస మైక
ములు తనువునొప్పి వాగుడు ♦ గళముపాడు
టయును చెమ్మట మాంద్యమా ♦ రయగ పెదవు
లెండ హృద్దాహసన్ని యు ♦ ఖండతేజ॥

౬ జిహ్వకసన్ని.

గీ॥ శ్వాసకాసలు బధిరము ♦ జడము మూగ
తనము నాలుక ముల్లుతా ♦ కినలు పగచు

తడియు లేకుండు తాపము ◆ దనరజిహ్వ
కమగును భుజగరాడ్భూష ◆ కలితగోవ॥

౭ కర్ణికసన్ని.

గీ॥ తరచు మాటలు తాపము ◆ దగ్గుగలుగు
వణకు చెవి తమ్మెలందున ◆ వాపు నాల్క
పగుల నిది కర్ణికంబని ◆ బలుకనగును
విపుల వాక్యశిరాఘాట ◆ వేదఘోట॥

౮ ప్రలాపసన్ని.

గీ॥ వాతశ్లేష్మ ప్రకోపము ◆ జ్వరముమిగుల
తాపమెక్కిళ్లు దగ్గుచు ◆ తరుచుమాట
లాడుచున్న ప్రలాపమా ◆ జాడదెలియ
నగణిత మునీంద్ర వేషశే ◆ షాహిభూష॥

అంతకసన్ని.

గీ॥ తాపమోహ ప్రలాపముల్ ◆ తలవణకును
ఛర్ది హిక్కలు దాహము ◆ జ్వరము దనర
వర్ణన మొనర్చ యెక్కంత ◆ వైద్యవరులు
యంతకంబగు నిల రజ ◆ తాద్రివాస॥

తా॥ తాపము భ్రమ వెర్రిమాటలు తలవణకు డోకు (వాంతి) ఎక్కిళ్లు పిపాస జ్వరము ఇవి గలిగిన అంతకసన్ని.

౧౦ కంఠకుబ్జసన్ని.

గీ॥ గళము కుబ్జత్వమొందుట ◆ గాత్రబాధ
తాపమును హిక్కమూర్ఛలు ◆ దగ్గు వాంతి
దాహగుంభన తలనొప్పి ◆ తలవిసరుట
బరగ నిది జెల్లు కంఠకు ◆ బ్జాబుగాను॥

తా॥ మెడవ్రంగుట ఒడలునొప్పులు తాపము ఎక్కిళ్లు మూర్ఛ కాసవమనములు (కక్కుట) దాహము తలయందు వణకు నొప్పి గుంభన యీ గుణములున్న కంఠకుబ్జ సన్ని.

౧౧ సంధికసన్ని.

గీ॥ గాత్రమెప్పటివలెనుండు ◆ కాసనిద్ర
శూలలొప్పుచు తాపము ◆ శోఫదనరి
నొచ్చుటీ లక్షణంబులు ◆ యిచ్చతలప
సంధికంబగు గౌరిహృ ◆ జ్జలజభృంగ॥

తా॥ శరీరము యధారీతిగానుండి దగ్గు నిద్ర కడుపునొప్పి తాపము ఒడలువాపు నొప్పి యివి గలిగిన సంధికసన్ని.

౧౨ శీతాంగసన్ని.

గీ॥ కీళ్ళనొప్పులు దగ్గు యె ◆ క్కిళ్ళు శ్వాస
వాంతులును మూర్ఛ తాపముల్ ◆ వణకు నొడలు
మిగుల చల్లగనుండుట ◆ దగవిరేచ
నములు గల్గిన శీతాంగ ◆ మమరు దేవ॥

౧౩ భగ్ననేత్రసన్ని.

గీ॥ పగిలినట్టుల కన్నులు ◆ బరగుటయును
చూపులేకుండు నీరొల్కు ◆ తేపతేప
కులికిపడుచుండు వణకును ◆ బలుకుడుండు
తరుచు నిది భగ్ననేత్రమా ◆ ధర్మశీల॥

సాధ్యసన్నిపాతములు.

గీ॥ చిత్తవిభ్రమతాంద్రిక ◆ జిహ్వకప్ర
లాపసంధిక కర్ణిక ◆ లోపి యారు
సన్నిపాతము లెంచగా ◆ సాధ్యములగు
విమల గంగ జటాజూట ◆ వేదఘోట॥

అసాధ్యసన్నిపాతములు.

గీ॥ అంతకము భగ్ననేత్రశీ ◆ తాంగ కంఠ
కుబ్జ రక్తోష్ఠ హృద్దాహ ◆ గురుతరాభి
న్యాస సన్నులు ఋషిసంఖ్య ◆ నమరగాంచ
నగు నసాధ్యంబు లెందుల ◆ నగనివాస॥

సన్నిపాతములకు కాలప్రమాణములు.

సీ॥ సంధి కాంతకముల సప్తదళంబులు హృద్దాహసన్నికి నిరువదిమరి
చిత్తవిభ్రమముకు శీతాంగమునకును యిరవదొక్కటిపది యేనుగనిన
దనరు నిరువదియైదు తాంద్రికమునకును లేకవాసరమగు ప్రాకటముగ
పదమూడు కంఠకుబ్జకు దివసాష్టముల్ భగ్ననేత్రంబుకు బరగుచుండు
రాజిల్ల దశకంబు రక్తోష్ఠసన్నికి లలి పదునాల్గు ప్రలాపమునకు

గీ॥ జిహ్వాకాఖ్యకు పదియారు జెలగుపతు । మాయభిన్యాససన్నికజేయమైన
కర్ణికకు మూడుమాసముల్ నిర్ణయంబు । యహికులేశ్వర భూషభ వాద్ధిశోష॥

సంధికసన్ని ౭	శీతాంగసన్ని ౧౫	రక్తోష్ఠసన్ని ౧౦
అంతకసన్ని ౧౦	తాంద్రికసన్ని ౨౫ లేక ౭	ప్రలాపసన్ని ౧౪
హృద్దాహసన్ని ౨౦	కంఠకుబ్జసన్ని ౧౩	జిహ్వకసన్ని ౧౬
చిత్తవిభ్రమసన్ని ౨౧	భగ్ననేత్రసన్ని ౮	అభిన్యాససన్ని ౧౫
		కర్ణికసన్ని ౯౦

సన్నిపాత దశావస్థలు.

గీ॥ ధరణి మొదటి యవస్థను ♦ దనరు వెఱ్ఱి
ప్రేతభాషణచయములు ♦ రెంటనటుల
నొనరు కల్లలు మూడట ♦ యూర్ధ్వశ్వాస
యొప్పు నాల్గిట నైదింట ♦ నూర్ధ్వదృష్టి
యచలగాత్రము నారిట ♦ యంగదాహ
మేడిటను స్పర్శమెనిమిది ♦ జూడ స్వేద
మొదవు తొమ్మిది మృత్యువు ♦ పదియవస్థ
లగును పుష్కరకేశ కృ ♦ తాంతనాశ॥

సన్నిపాతజ్వరనివారణ.

గీ॥ పదిట పదిరెంటనేని స ♦ ప్తమునసైన ♦
సన్నిపాతంబు ఘోరమై ♦ శాంతినేని
మరణమేనియు గూర్చును ♦ మహిని లేక
సరిగ నిరువదిరెంట ద్వి ♦ సప్తములను

జంపు నష్టాదశంబున ♦ శాంతినైన
గలుగజేయును సన్నుల ♦ గతులగాంచ॥

తా॥ ౧౦, ౧౨, ౭ దినములందు సన్నిపాతము తీవ్రమై శాంతినేని లేక మరణమేని గూర్చును. లేక ౨౨, ౧౪, ౧౮ దినములందు మేరమీరి శాంతినేనియు మరణమేనియు గూర్చును.

కం॥ ధీరత మిత్తిని ఢీకొని
పోరినవిధమునను ధాత్రి ♦ బోరలెడుసన్నుల్
వారధి నీదెడువిధమున
జేరి చికిత్సలనుబట్టి ♦ జేయగవలయున్॥

గీ॥ జీవములు కంఠమందున ♦ జేరువరకు
నింద్రియము లైదుజెడి నశి ♦ యించువరకు
నల్పవలయు చికిత్సల ♦ సర్వ మెదకి
దగ నుపేక్షింపనొప్పదు ♦ ధర్మమగును
కాలగతిని గ్రహించగా ♦ ఘనులకగునె॥

గీ॥ సన్ని పాతంబులందున ♦ సల్పవలయు
ముందుగ కఫచికిత్సల ♦ ముఖ్యముగను
పిదప హరియించు క్రమముగ ♦ పిత్తవాత
ములు తమంతటతామె వె ♦ తలు దొలంగ॥

జ్వరదోషోత్పత్తి.

గీ॥ రాజిలంగను తరుణ ♦ జ్వరంబుమధ్య
సల్పిన యపథ్యమునుబుట్టు ♦ సప్తదోష
ములు రసంబులచే నొప్పు ♦ బువ్వదిన్న
జలము ద్రావిన శైత్యోప ♦ చారమునను
స్త్రీరతియు కోపశోకముల్ ♦ చింతబడుట
దూరగమనము చేతను ♦ దోషము లొదవు॥

జ్వర విసర్జనములు.

గీ॥ గాఢవాయువు గలయిల్లు ◆ గంధపుష్ప
చయము పరిమళవస్తువుల్ ◆ చంద్రదర్శ
నంబు కస్తూరి విడియము ◆ నవ్యవస్త్ర
ములెరుపగువస్తువుల మర ◆ భోజనంబు
దూదిపరుపులు బెల్లము ◆ దుగ్ధతిలజ
ఘృతచయంబును దధియును ◆ సతుల గనుట
వీని వర్జింపవలయును ◆ బూసి జ్వరితు
డవనిలోపల జెజవాడ ◆ యద్రివాస॥

తా॥ మిక్కిలి గాలిగల యిల్లు గంధము పువ్వులు సువాసనవస్తువులు చంద్రుని జూచుట కస్తూరితాంబూలము క్రొత్తవలువలు ఎఱ్ఱనివస్తువులు అన్నముతినుట దూదిపరుపు బెల్లము పాలు నువ్వులనూనె నెయ్యి పెరుగు స్త్రీలనుజూచుట వీనిని జ్వరితులు విడువ వలయును.

అపథ్యదోషములు.

గీ॥ తంద్రమూర్ఛలుగలుగుట ◆ దప్పికగుట
భ్రమజనించుట కల్లలు ◆ బల్కుటయును
హృదయవేదన మివి గాంచ ◆ నిల నపథ్య
దోషచయములు నిగమసం ◆ దోహవినుత॥

౧ సంగమదోషలక్షణము.

గీ॥ తనువునొచ్చుట వణకుట ◆ దాహమగుట
కల్లలాడుట విభ్రమ ◆ గలుగుటయును
పాదహస్తంబు లతిచల్ల ◆ బడుట రొమ్ము
మంటగలుట లీజాడ ◆ లంటెజూడ
సంగదోషంబు పాపవి ◆ భంగలింగ॥

౨ విషమశీతదోషలక్షణము.

గీ॥ దినము కిరుమారు ముమ్మారు ◆ దనరుచలితొ
జ్వరము దగులుచు విడచుచు ◆ శిరమునొప్పి

చిత్తవిభ్రమదాహముల్ ◆ జిహ్వ కఠిన
మౌచు కంటకయుతమైన ◆ యవనివిషమ
శీతదోషముగా నెప్పు ◆ భూతనాథ॥

౩ విషమదోష లక్షణము.

చ॥ జ్వరము విదాహతాపములు ◆ చెమ్మట మూర్ఛలు నాడివక్రమై
బరగుట లోనమండుటయు ◆ ప్రాజ్ఞులు బల్కిరి వీనినెన్నుచున్
దురితమయంబుగా విషమ ◆ దోషమటంచని ధాత్రిలోన మే
దుర కరుణామయా త్రిపుర ◆ దుర్మదభేదన శిష్టపాలనా॥

౪ రక్తజిహ్వా దోషలక్షణము.

గీ॥ కంటకంబులతో దద్రవ ◆ కారియగుచు
యెఱ్ఱనై నాల్కబరగును ◆ హెచ్చుగాత్రి
తాపదాహ జ్వరంబులు ◆ దనరియున్న
రక్తజిహ్వాక దోషంబు ◆ రమ్యచరిత॥

౫ పీతజిహ్వాక దోషలక్షణము.

గీ॥ పగిలి తడిలేకనాలుక ◆ పచ్చనగుచు
ముల్లుతాకిన యట్లుండి ◆ మూర్ఛలు మరి
గుంభనభ్రమ హిక్కలు ◆ గూడరూక్ష
పీతజిహ్వాక దోషము ◆ భూతనాథ॥

౬ కృష్ణజిహ్వాక దోషలక్షణము.

గీ॥ కఠినమై కంటకంబులు ◆ గల్గి జిహ్వ
శ్యామవర్ణంబుగా నున్న ◆ చారుచెమట
తాప విభ్రమకాసలు ◆ దాహమున్న
కృష్ణజిహ్వాక దోషంబు ◆ గిరినివాస॥

తా॥ నాలుక ముళ్ళు గలిగి గట్టిగా నలుపువన్నె గలిగి స్వేదము తాపము భ్రమ దగ్గు పిపాస యివి గలిగిన కృష్ణజిహ్వాకదోషము.

౭ శ్వేతజిహ్వాక దోషలక్షణము.

గీ॥ భ్రమ వమనములు దేహము ◆ వణకుచుండు
చిత్తవైకల్య మతిసార ◆ స్వేదములిల

యుడికి గొంతుక తెల్లగా ♦ నున్న నాల్క
శ్వేతజిహ్వక దోషము ♦ శ్రీయుమేశ॥

దోషజ్వరకాల ప్రమాణములు.

క॥ ప్రాప్తంబౌ దోషంబుల
వ్యాప్తిని దివసంబులెన్న ♦ వైద్యులు దలచన్
సప్తదినంబులు గనసం
క్షిప్తము మరి పక్షమగును ♦ శ్రీగౌరీశా॥

జ్వరదిన చర్య.

సీ॥ జ్వరమంకురించిన వారంబునందున లంఘనంబుల బెట్టి లలితగతిని
మరునాడు సరిగ నిద్దురలేచి దంతధావనజేసి గీచి నాల్కను సుఖోష్ణ
జలముల మోమును చక్కగాగడిగియు తదుపరి వస్త్రంబు తలకుజుట్టి
కొని క్రిందుగాబెట్టి దనవామహస్తము పవళించి తొలియట్ల బరపిమూట
కాచి జలంబును గైకొని యావారి కతకగంధంబును గలపి దోష
హారముజేసియుపాన మాచరింపగజేసి దినమునాల్గిటనిదే తీరుసల్పి
మునుపటియట్ల లంఘనముంచి పంచమ దినమందు దగిన గంజినియొసంగి
యారవదినమునం దట్టులగావించి పైన నేడవరోజు బారజూచి
గండూష మొనరించి గంజినిత్రాగించి యౌషధంబునవాడ నగును మూడు
గీ॥ రోజులిట్టుల గావింప రూఢిగాను । దొలగు నాజ్వరమంతయు తొమ్మిదింట
పథ్యమును బెట్టి లఘువుగా పైన నివ్వ । దగు విరేచనమునకును ధర్మశీల॥

తా॥ కతకము=చిల్లగింజ (ఇండుపవిత్తు) తక్కినది సులభము.

జ్వరపాకప్రమాణములు.

గీ॥ వారసప్తకమగును ♦ సమీరమునకు
పైత్యమునకారు కఫమునకు ♦ బరగునవమ
రాత్రులు దశంబు ద్వంద్వ జ్వ ♦ రంబునకును
పక్వదినములహరియించు ♦ పైనవిడువ
కున్న నదిపురాణజ్వర ♦ మెన్నరుద్ర॥

తా॥ వాతజ్వరము ౭ రోజులకు పైత్యము ౬ శ్లేష్మము ౯ ద్వంద్వజ్వరము ౧౦ దినములకు పక్వమై హరించును. యీదినములందు విడువకున్న పురాణజ్వరమని భావించ వలెను.

గంజిత్రాగించుకాలము.

గీ॥ అనిలజజ్వరమునకు సా ♦ యంత్రిమునను
భాస్కరోదయమగు తరి ♦ పైత్యమునకు
కఫమునకు మట్టమధ్యాహ్న ♦ కాలమందు
గంజి పోయంగ వలయుచు ♦ కాలకంఠ॥

తా॥ సాయంకాలమందు వాతరోగులకును ఉదయకాలమున పైత్యవ్యాధులకును మధ్యాహ్నమునందు శ్లేష్మజాడ్యగ్రస్తులకును గంజినిబోయవలయును.

త్రివిధ లంఘనములు.

గీ॥ మూడు విధములు లంఘన ♦ ములు దలంప
పవన మునకుపవాసము ♦ బాగుమీరు
పొసగ పైత్యమునకు లఘు ♦ భోజనంబు
కఫమునకు వేడినీరగు ♦ కలుషనాశ॥

తా॥ వాతరోగులకు నిరాహారముగాను పైత్యరోగులకు జావ మొదలగు స్వల్పాహారముగాను కఫరోగులకు ఉష్ణోదకమునో సంగవలయును.

లంఘన దూరులు.

గీ॥ లలిత దూరంబు నడచి య ♦ లసినవారు
నేత్రరోగులు క్షయ గర్భి ♦ ణులు శిశువులు
గ్రహణులతి సారములవారు ♦ గాంచ వృద్ధ
జనులు లంఘనముల బూని ♦ సలుప దగదు॥

ఔషధ విభాగవిషయము.

గీ॥ సలపినట్టివంటి యౌషధ ♦ ములను బూచ
వలెను ధన్వంతిమిత్ర స ♦ ద్వైద్యధర్మ
ములకు నాలుగుభాగము ♦ లిలనొనర్చ
కున్న వర్థ్యంబులగునవి ♦ యురగభూష॥

పచ్యమాన జ్వరలక్షణము.

గీ॥ ఓకరింతలు దాహంబు ♦ యొడలుద్రిప్పు
జ్వరము తీవ్రముగానుండు ♦ బలుకుతారు
మారునిట్టూర్పునిగుడించు ♦ మలముస్వల్ప

మగను వెడలిన లక్షణ ◆ ములు దలంప
పచ్యమాన జ్వరంబుగా ◆ బలుకనగును॥

పక్వ జ్వరలక్షణము.

గీ॥ చులకగా నవయవంబులు ◆ బలువులేక
నుండివాతాదిదోషము ◆ లొప్పసడలి
జ్వరము కొంచమునాకలి ◆ బరగు నష్ట
రాత్రములు చన పక్వజ్వ ◆ రము మహేశ॥

తా॥ సర్వావయవములు తేలికగానుండి వాతపైత్యాది దోషములు పట్టువదలి జ్వరమువ్యాపన మొక్కింతగలిగి ఆకలిబుట్టి ఎనిమిదిరాత్రములు గడచిన పక్వజ్వరముగా నెంచవలయును.

సాధ్య జ్వరలక్షణము.

క॥ బలయుతులగుమానవులకు
గలయ కకాసాదులెలమి ◆ గాఢములేకా
నిల సంచయదోషంబులు
కలిగిన యాజ్వరము సాధ్య ◆ కారి మహేశా॥

తా॥ వాతజ్వరము మొదలగువాటియందు దగ్గు మొదలగునవి గలియక యుండిన ఆవ్యాధిసాధ్యమని దెలియవలెను.

జ్వరోపద్రవములు.

క॥ క్రమ మూర్ఛారుచి మలబం
ధము లెనుభేదనము కాస ◆ దప్పక నతిసా
రము హిక్కలు ఛర్దిశ్వా
సము లెన్నగ బాధలగును ◆ జ్వరమున దలచన్॥

తా॥ జ్వరములందు మైకము అరుచి విరేచనము కట్టువడుట ఒడలుపగులగొట్టి నట్లుండుట దగ్గు అతిసారము ఎక్కిళ్లు వాంతులు (డోకు) ఆయాసము యివి ఉపద్రవములుగా దలచవలయును.

అసాధ్య జ్వరలక్షణము.

గీ॥ బలయుతంబైన కారణ ◆ ములను బట్టి
జ్వరము బహులక్షణంబుల ◆ బరగి యింద్రి

యదశకము విషయములందు ◆ బోదలనీయ
కను నశింపగ జేసిన ◆ గననసాధ్య
మగుచు ప్రాణాంతకంబగు ◆ నహివిభూష॥

జ్వరవిముక్త పూర్వరూపము.

గీ॥ కాయమున ప్రజ్ఞలేక దు ◆ ర్గంధ మగుట
స్ఫుటముగాకుండ మాట లా ◆ డుటపురీష
భేదనము దప్పి తాపముల్ ◆ స్వేదకంప
ములు జనించు జ్వరమువిడు ◆ పునకు ముందు॥

తా॥ ఒడలు తెలియకుండుట దుర్వాసనకలుగుట తేలికగామాట్లాడుట విరేచనములు దాహము తాపము చెమట వణకు ఇది జ్వరము విడుచుటకు ముందుకనబడును.

జ్వరవిముక్త లక్షణము.

గీ॥ అన్నమందాస నోరు పు ◆ డగుట చెమట
బట్టి శీర్షంబునను నవ ◆ బుట్టుటయును
తనువు తేలికగానుండి ◆ దనరతుమ్ము
లుకలుష జ్వరము విడుపు ◆ నకు నమరును॥

ఉ॥ సదమల వైద్యపుంగవుడు ◆ చక్కగనాడి నిదానరూపముల్
మొదటను గాంచి బిమ్మటను ◆ పూర్ణముగా బుజబట్టి హేతువున్
పదిలముగా నెరింగి గుణ ◆ భావము సాధ్య మసాధ్యమోధరన్
తుదిగని సంచరించవలె ◆ దోషములన్నిటి బాపనోహరా॥

సద్వైద్య లక్షణము.

మ॥ గురుదేవాగ్ని బుధప్రపూజ శుచివా◆ క్శుద్ధత్వమున్ దక్షతల్
వరశీలంబును శాస్త్రశోధనము ◆ భావవ్యక్తితేజంబునే
ర్పరి వేదంబుల గ్రంధ సంచయములన్ ◆ ప్రజ్ఞాన చాతుర్యమున్
ధరనిష్పాపి సుధాకరుండు సుగుణో ◆ దారుండు సద్వైద్యుడా॥

కువైద్య లక్షణము.

మ॥ సరిగా పక్వ మపక్వముల్దెలసి దో ◆ షంబుల్దగన్ బాపగన్
ధరణిన్బూనిన వారెవైద్యులగునా ◆ దారిన్ గనన్ జ్ఞానమే

తరిలేకుండియు భేషజాఖ్యలను సా ♦ ధ్యంబుచు నూహించు వా
రరయ న్తస్కరులౌదు రెంచులనుగో ♦ త్రాధీశ సంపూజితా॥

గీ॥ తెలియకనపక్వదోషం బు ♦ దృష్టిమీర
జాపబుజ యత్నపడునట్టి ♦ వారిపక్వ
మరసి పైన నుపేక్షించు ♦ నట్టివైద్య
జనులు నిర్వార క్షమముగా ♦ గనుటమేలు॥

దగ్ధహస్తులు.

సీ॥ కుష్టాంగహీనులు కుత్సితబధిరులు కఠినులు విశ్వాస ఘాతకులును
స్నానంబుసంధ్యయు జపతపంబులులేని వాడు మూర్ఖుడు శుష్కవాది గ్రుడ్డి
బంధువిద్వేషియు బహుకోపిదుర్జని కుడుమిధ్యవచనుండు క్రూరవాది
వామహస్తమువాడు బహుళదురూక్తుల బలుకుచుండెడివాడు మలిన వస్త్ర
మును ధరించెడివాడు బుద్ధిమాంద్యుడు బిత్రుశ్రాద్ధమై యాచన సల్పువాడు
గీ॥ అజరవిథుడును కుటిలుడు హస్తమందు । కృష్ణరేఖలుగలవాడు కీర్తిలేని
వాడు కల్మషచిత్తుడు వాక్యములను । తుంపురులులేచువాడును దుష్టుడెంచ
దగ్ధహస్తులు పార్వతీ ధవ మహేశ॥

గీ॥ వైద్యయాజ్ఞిక జ్యోతిష ♦ వర్తకములు
శాస్త్రపరిచయమునులేక ♦ సలుపగూడ
దటులజేసిన పాతక ♦ మగును శాస్త్ర
ములు బఠించగవలె వైద్య ♦ ముఖ్యలెందు॥

వైద్యోపదేష్ట గురులక్షణము.

సీ॥ఘనత నాయుర్వేద మును నభ్యసించిన వాడును సుజ్ఞాన వంతుడిలను
సూత్రచికిత్సల శోభిల్లగాజేయు నట్టిసమర్థుడు నమలమతియు
సత్యసంధుడు నాడి చందంబుదెలసిన వాడు జితక్రోధి వ్యాధివేద
నముల బాపెడివాడు క్రమతనాత్మారామ ధ్యానైకచిత్తుండు ధర్మబుద్ధి
గీ॥ మంత్రసిద్ధుడు బ్రహ్మైక్య మానసుండు । సకలభూతదయాళుడు శాస్త్రవేత్త
ధీరచిత్తుడె వైద్యోప దేశమునకు । తగినవాడగు భూతేశ దనుజనాశ॥

మూఢవైద్యనిషేధము.

గీ॥ పథ్య మెరిగిన రోగికి ♦ పరగనౌష
ధంబు లేదిలమించగ ♦ నంబికేశ

పథ్య మెఱుగని రోగికి ♦ పరగనౌష
ధమురుగుణకారియై హార ♦ దనరదెందు॥

చ॥ తొలి పతితోడ సంగమము ♦ తొయ్యలి కెక్కువ కష్టమై దినం
బులు గడు వంగ నెక్కుడుగ ♦ బొందును సౌఖ్యము నత్తెరంగునన్
తొలుత చికిత్సలౌషధుల ♦ దాటిరిలిరోగికి కష్టముల్గడున్
గలుగును కాలము న్గడువ ♦ గా సుఖమెంతయు సర్పభూషణా॥

క॥ కర్పూర తుల్యదేహా
సర్పాంతక వాహవినుత ♦ సకలార్తిహరా
సర్పకులీన విభూషా
దర్పాంతక విజయవాడ ♦ ధామగిరీశా॥

బింబవృత్తము

భూరిగుణా ! వారధిసా ! కారఫణీ ! హారశివా॥

ప్రగుణావృత్తము.

జగదాధారా ! నిగమస్తుత్యా ! నగచాపాప ! న్నగసద్భూషా॥

మాలిని॥ రవిశశియరదాంగా ♦ రమ్యభావప్రసంగా
ప్రవిమల గుణదీపా ♦ పాండు వర్ణ స్వరూపా
దివిజ వినుతపాదా ♦ దీనపాలాత్మమోదా
భవహరగిరిగేహా ♦ భవ్యగోరాజ వాహా॥

గద్య

ఇయ్యది వైశ్యకుల క్షీరసాగర సుధాకర శత్రువర్గభీకర కౌండిన్యస
గోత్ర పవిత్ర బసవయ సుబ్బమాంబా ప్రియపుత్ర కంకిపాటి
తాతయార్యసరమాంబా దుహిత్ర సుజనమిత్రబంధుజనాప్త
వెంకట సుబ్బరాయ గుప్త ప్రణీత ధన్వంత్రీ వైద్యలహరి
ప్రథమ వీచి.

ఓమ్

శ్రీమద్ధన్వంత్ర్యై నమః

ధన్వంత్రీవైద్యలహరి

ద్వితీయ వీచి.

క॥ భుజగేంద్రభూషదీపిత
గజచర్మాంబర గిరీశ ♦ గానవిలోలా
కుజనాటవీకుఠారా
బెజవాడ పురీనివేశ ♦ విశ్వాధీశా॥

చికిత్సలు.

గీ॥ దివ్యమౌ రెండుములకలు ♦ దేవదారు
చెక్కధనియాలు నీటిలో ♦ జేర్చిగాచి
వడియబోయుచు ద్రావిన ♦ జ్వరము పక్వ
మగును భుజగాభరణ ♦ కమలారి ధరణ॥

తా॥ చిన్నములక పెద్దములక దేవదారుపట్ట ధనియాలు వీని కషాయమొసంగిన జ్వరము పండబారును.

వాతజ్వర చికిత్సలు.

గీ॥ తుంగగడ్డలు శొంఠి యా ♦ దురదగొండి
తిప్పతీగెల క్వాథంబు ♦ దృప్తిగాచి
ద్రాపవాత జ్వరంబులు ♦ దగ్ధమగును
భాస్కరాబ్జరథాంగకు ♦ భాంగలింగ॥

తా॥ తుంగముస్థలు శొంఠి దూలగోవెలవేళ్లు తిప్పతీగ వీని కషాయమొసంగిన వాతజ్వరము హరించును.

గీ॥ అమరు ములకద్వయంబు ము ♦ య్యాకుపొన్న
సోమలత తుంగగడ్డలు ♦ శొంఠి వట్టి
వేళ్ళు భూనింబ పల్లేరు ♦ విమలనక్క
తోక పొన్నలక్వాథంబు ♦ తుష్టినొసగ
ననిలజ జ్వరము లణగు ♦ నంబికేశ॥

తా॥ చిన్నములక పెద్దములక ముయ్యాకుపొన్న (అత్తప్రత్తియనివాడుక) తిప్పతీగ తుంగముస్థలు శొంఠి వట్టివేళ్లు నేలవేము పల్లేరు నక్కతోకపొన్న వీనిగాచియొసగిన వాతజ్వరము హరించును.

గీ॥ యొప్పుగా శొంఠి మోడియు ♦ తిప్పతీగె
గలపి జలముల క్వాథంబు ♦ గాచియొసగ
దొలగు వాతజ్వరంబులు ♦ సులభముగను
సర్పరాడ్భూష మునివేష ♦ సాధుపోష॥

తా॥ శొంఠి మోడి తిప్పతీగ వీనికషాయముగాచి యొసంగిన వాతజ్వరము నివారణయగును.

పైత్యజ్వర చికిత్సలు.

గీ॥ కటుకరోహిణి పర్పాట ♦ కంబు నేల
వేము ముస్థలు దూలగో ♦ వెలసమములు
వీని క్వాథంబుగాగాచి ♦ వేడ్కనొసగ
దీరు పైత్యజ్వరంబులు ♦ దీనపోష॥

గీ॥ రక్తచందన శొంఠి ప ♦ ర్పాటకములు
వట్టివేరులుజేరిచి ♦ వారియందు
గాచి క్వాథంబుగా నివ్వ ♦ కడకు దొల్గు
వేగ పిత్తజ్వరంబులు ♦ విశ్వనాథ॥

క॥ రేణుక్వాథమొసంగిన
బూనిన పిత్తజ్వరమును ♦ బోరిగొనకున్నే

కాననమున ఫణివినతా
సూనునిగని బారకున్నె ♦ సుందరమూర్తీ॥

తా॥ పర్పాటక కషాయమొసంగిన పిత్తజ్వరము హరియించును.

గీ॥ కరకచెక్కలు పర్పాట ♦ కంబుతిప్ప
తీగె వీని కషాయంబు ♦ దృప్తినివ్వ
పైత్యములు బాయుచుండగ ♦ పలువిధముల
క్వాథములతోడ బనియేమి ♦ కాలకంఠ॥

శ్లేష్మజ్వర చికిత్సలు.

గీ॥ తుంగగడ్డలు దగుశొంఠి ♦ దురదగొండి
యడ్డసరములుగొని కషా ♦ యముగగాచి
యొసగ శ్లేష్మజ్వరంబులు ♦ భసితమొందు
విమలసురనిమ్నగా జూట ♦ వేదఘోట॥

వాతపిత్తజ్వర చికిత్సలు.

గీ॥ సోమలత తుంగగడ్డలు ♦ శొంఠి నేల
వేము పర్పాటకంబులు ♦ విమలముగను
గాచి క్వాథంబుద్రాపిన ♦ గడియలోన
వాతపిత్తజ్వరంబులు ♦ బాయకున్నె॥

తా॥ తిప్పతీగె తుంగముస్థలు శొంఠి నేలవేము పర్పాటకము వీనికషాయమొసంగిన వాతపైత్యజ్వరము లణగును.

గీ॥ దెచ్చి లఘుపంచమూలముల్ ♦ తిప్పతీగె
శొంఠి ముస్థలు నిలవేము ♦ జూచిసమము
దగ కషాయము నొనరించి ♦ ద్రాపిరేని
వాతపిత్తజ్వరంబులు ♦ వాయురుద్రి॥

పిత్తశ్లేష్మ జ్వరచికిత్సలు.

గీ॥ ధాన్యపద్మకరక్తచం ♦ దనము వేప
తిప్పతీగెల గాచుచు ♦ దృప్తినొసగ

లఘుపంచమూలములు, చిన్నములక, పెద్దములక, కోలపొన్న, నేలపొన్న, పల్లేరువేళ్ళు.

పైత్య శ్లేష్మ జ్వరంబులు ♦ బాయు నవని
దాహ తాపంబులారు సం ♦ దేహమేల॥

తా॥ ధనియాలు పద్మకము ఎఱ్ఱచందనము వేపచక్క తిప్పతీగె వీనిని క్వాథము గాచి యొసంగిన పైత్యశ్లేష్మము లణగును.

పైత్యమునకు శరీరలేపనచికిత్స.

గీ॥ వేపచిగురు రసంబును ♦ వేగజిలికి
నురుగు వంటికి బులిమిన ♦ తరుణివేశ్య
సంగమంబున ధనికుని ♦ సర్వధనము
లవని హరియించు మాడ్కి పై ♦ త్యాదు లణచు॥

శ్వాసకాసయుత శ్లేష్మజ్వరచికిత్సలు.

గీ॥ తృప్తి బిప్పళ్లు గుమ్మడు ♦ తేకుకరక
పుష్వ పుష్కర మూలము ♦ బొడుమొనర్చి
తేనెతో నివ్వకాసలు ♦ ద్రెళ్లు కఫజ
జ్వరము హరియించు నిస్సంగ ♦ భావలింగ॥

కామజ్వర చికిత్స

క॥ సుందరవనితాజనముల
బొందినకామజ్వరంబు ♦ బొలుపడగు స్త్రీ
గంధము హిమకర్పురసమ
గంధముపన్నీటసాది ♦ గలయనలదనా॥

తా॥ శ్రీగంధము మంచు కర్పూరము వట్టివేళ్ళు యివి పన్నీటితోచాది ఒడలకు బూసిన కామజ్వరముహరించును.

జ్వరములకుసాధారణ చికిత్సలు. షడంగకషాయము.

గీ॥ రక్తచందన రజము ప ♦ ర్పాటకంబు
వట్టి వేరులుకురువేరు ♦ వారివాహ
నాగరంబుల క్వాథంబు ♦ వేగనొసగ
జ్వరము దాహంబులారును ♦ చంద్రమకుట॥

తా॥ ఎఱ్ఱచందనము పర్పాటకము వట్టివేళ్ళు కురువేరు తుంగముస్థలు శొంఠి వీనికషాయమొసంగిన దాహజ్వరములు హరించును.

గీ॥ గంటుభారజి శొంఠి బా ◆ ష్కరకణములు
తిప్పలత తుంగగడ్డలు ◆ దేవదారు
పెద్దలముకల వీనిని ◆ బెట్టిక్వాథ
మొసగ నుబ్బసములు దీరు ◆ భసితమౌను
జ్వరము లరుచులు సురనదీ ◆ ధరబురారి॥

గీ॥ కటుకరోహిణి క్వాథంబు ◆ గాచిద్రాప
నోటియరుచుల బాపును ◆ బూటకంబు
గాదు భేషజ జనములు ◆ గనినదీని
వందితామర సందోహ ◆ నందివాహ॥

గీ॥ కరకపిందెలు పువ్వులు ◆ గంటుభార్గి
దారుముస్థలు పౌష్కర ◆ ధాన్యకముల
రెల్లు పర్పాటకము వస ◆ శృంగిబేర
ములను గొని గాచియింగువ ◆ గలపి యొసగ
కంఠ పీడలు శ్వాసలు ◆ కాసలార్చు
జ్వరములెల్లను దొలగించు ◆ చంద్రమకుట॥

తా॥ కరకపిందెలుం (బాలహరడాలు) కరకపువ్వు గంటుభారంగి దేవదారు తుంగగడ్డలు పుష్కరమూలము ధనియాలు రెల్లువేర్లు పర్పాటకము వస శొంఠి యివి గాచి యింగువగలపి పానము జేయించవలయును.

అష్టగుడ మండము.

గీ॥ తైల మింగువలనుగాచి ◆ దానిలోన
పెసలు ఫలమును రెట్టింపు ◆ బియ్యము ధని
యాలు సైంధవమును మిరి ◆ యాలు శొంఠి
పిప్పళులగొట్టి జేరిచి ◆ బెట్టిప్రియ్యి
నీరుపదహారు భాగముల్ ◆ నియతిగాచి
యొసగ వాతాది దోషము ◆ లృసితమగును
రక్తవృద్ధిని జేసి జ్వ ◆ రంబులణచు
నష్టగుడ మండమిది రజి ◆ తాద్రివాస॥

పంచమూలికా క్షీరపాకము.

గీ॥ పంచమూలంబు లెనిమిది ◆ పాళ్లపాలు
నాలుగింతలనీరును ◆ పాలకుద్ది
గలపి నీరింకువరకును ◆ గాచియొసగ
సకల జీర్ణజ్వరంబులు ◆ చనవె శూలి॥

క॥ ఇల సైంధవ ఘృతమాదీ
ఫలకేసరములను గొనుచు ◆ భక్షించినచో
బలునోటి కంపులెల్లను
దొలగవె సాగరనిషంగ ◆ దుష్టవిభంగా॥

తా॥ సైంధలవణము నెయ్యి మాధీఫలకేసరములు ఇవి దినిన నోటికంపులు హరియించును.

క॥ పాదుగను సైంధలవణము
మాదీఫలకేసరముల ◆ మహిభక్షింపన్
లేదా దాడిమ గింజలు
మోదముతో దిన్నయరుచి ◆ మూలకు దొలగున్॥

దాహమూర్ఛ శోషాదులకు.

గీ॥ కరకచెక్కలు పర్పాట ◆ కంబు దాిత్తు
కటుకరోహిణి ముస్థలు ◆ కర్ణికార
ములసమంబుల క్వాథము ◆ బుచ్చుకొనిన
దాహమూర్ఛాది శోషలు ◆ దగ్ధమగును॥

తా॥ కరకఫలముల వొలుపు పర్పాటకము దాిత్తు కటుకరోహిణి తుంగగడ్డలు రేలవేళ్ళు వీటిని కషాయముగాచి త్రాగవలయును.

గీ॥ దూలగోవెల యతివస ◆ నేలవేము
కటుకరోహిణిపర్పాట ◆ కంబులడ్డ
సరములనుగాచి గల్పిశ ◆ ర్కరనొకింత
దాిపగా దప్పితాపముల్ ◆ తల్లడిల్లు॥

గీ॥ జేర్చి ధనియాలు నీట ని ♦ శీథియందు
మంచులోనుంచి ప్రొద్దున ♦ గాంచి తేట
గొనుచు శర్కరబడవైచి ♦ గ్రోలనాంత
రంగ దాహంబులారును ♦ లింగమూర్తి॥

తా॥ ధనియాలు నీటిలోవైచి రాత్రిపూట మంచులోనుంచి ఉదయం తేటనీరు గొని పంచదారగలపి పానముజేయవలయును. దీనినే శీతకషాయమందురు.

సన్నిపాత జ్వరచికిత్సలు.

సీ॥ గుంటగల్గరమోడి గుమ్ముడుతేకును వాయువిడంగముల్ వావిలాకు
చిత్రమూలము శొంఠి చెవ్యము బిప్పళ్ళు విషబొద్దివస నేల వేముయోామ
ములు సన్నరాస్నము పుష్కరమూలంబు ములకలురెండు గుగ్గిలము కరక
కాయలచెక్కలు గంటుభారఙ్గియు సురదారుకాటజ మరిచములివి
పావుతులంబులు బడవైచి నీటిలో క్వాథంబుగాదించి వైద్యులొసగ

గీ॥ శూలకడుపుబ్బరంబులు సూతికలును । స్వేదవిదధిసన్నులు శీతలములు
వాతకఫబుద్ధిచంచల వ్యాధులెల్ల । ఘడియలోన హరించును కాలకంఠ॥

తా॥ విషబొద్ది=అగరుశొంఠి, సురదారు=దేవదారు, కాటజ=కొడిశవిత్తులు, మరిచములు = మిరియాలు, తక్కినది సులభము.

పంచకోల కషాయము.

గీ॥ చిత్రమూలము పిప్పళ్ళు ♦ చెవ్యనాగ
రములు మోడియు ♦ పంచకోలములు దనరు
వీని గాచికషాయంబు ♦ వేగనివ్వ
సన్నిపాతంబు లారు ని ♦ స్సంశయముగ॥

తా॥ చిత్రమూలము పిప్పళ్ళు చెవ్యము శొంఠి మోడి యివి పంచకోలములు వీని కషాయము మొసంగిన సన్నిపాతముహరించును.

అర్కాది కషాయం.

గీ॥ దారుతక్కలి జిల్లేడు ♦ వేరుపట్ట
నేలవేమును వసపంచ ♦ కోలములను
గుంటకల్గరయు దురద ♦ గొండిమునగ
చెక్క రాస్నము వావిలి ♦ జేర్చి నీట

గాచియొసగధ నుర్వాత ♦ కాసచయము
సన్నిపాతాది సూతికల్ ♦ సమయుటరుద॥

తా॥ దేవదారు తక్కలివేళ్ళు జిల్లేడువేరుచక్క నేలవేము వస పైనదెలపిన పంచకోలములు గుంటకల్గర దురదగొండివేళ్ళు మునగచెక్క దుంపరాస్నము వావిలాకు వీని కషాయమొసంగవలయును.

సీ॥ కరకచెక్కలుకటు క్రానుగుపర్పాట కముసన్నరాస్నము కటుకరోణి
గంటుభారంగిపుష్కరమూలమునుతిప్ప తీగె కచూరము దేవదారు
దూలగోవెల శొంఠి నేలవేమును నేల ములకసమంబులు సలిలములను
జేర్చికషాయము సెగపైనగావించి పానంబుజేయించ పగటినిద్ర

గీ॥ రాత్రి నిదురించకుండుట ధాత్రిదొల్గు । కాసతాపత్రి దోషము ల్గండడంగు
దీరుముఖశోషచయములు శీఘ్రగతిని । విజయవాడ పురీఖేల విబుధపాల॥

కర్ణమూల చికిత్సలు.

సీ॥ సన్నిపాతముల న సాధ్యమౌవాపు జనించునుచెవిక్రింద నంచితముగ
జ్వరమున కదిముందు సంభవించినయెడ సాధ్యముగాదు యేచ్చందమునను
కష్టసాధ్యము మధ్య గల్గిన యది తుద బుట్టినసాధ్యమౌ బుధులుగాంచ
చిన్నరాస్నము శొంఠి చిత్రకతక్కోల మాధీఫలమువేర్లు మ్రానిపసపు

గీ॥ జేర్చి నీరంబులందున చిక్కగాను । గాచి చెవివాపుబరికించి గలియబూయ
వాపుపోట్లుహరించును వాస్తవముగ । గౌరిహృదయాబ్జభృంగ సాగరనిషంగ॥

తా॥ సీమదుంపరాస్నము (కళింగరాస్నము) శొంఠి చిత్రమూలము తక్కోలములు మాధీఫలమూలములు మ్రానిపసపు వీనికషాయము చిక్కగాగాచి వాపునకులేపన మొనర్పవలయును.

గీ॥ జలగనంటించి వాపుకు ♦ చక్కగాను
రక్తపానము జేయించి ♦ రహిఘృతంబు
ద్రావగా చెవుల వాపులు ♦ దగ్ధమగును
విజయవాడనగ నిలయ ♦ భుజగవలయ॥

విషమజ్వర చికిత్సలు (మలేరియ)

గీ॥ తులసిస్వారంబులో గాని ♦ తుమ్మిపూల
రసములోనైన మరిచ చూ ♦ ర్ణమునుగలపి

ద్రాప విషమజ్వరంబులు ♦ దగ్ధమగును
భక్తజనపాల గుణజాల ♦ భవ్యశీల॥

తా॥ మిరియాల చూర్ణమును తులసియాకురసముతోగాని తుమ్మిపూలరసముతోగాని యొసగవలయును.

గుడూచ్యాది కషాయము.

గీ॥ ధాన్య పద్మకరక్త చం ♦ దనము వేము
తిప్పలతవీని క్వాథంబు ♦ దృప్తిగాచి
యొసగ సర్వజ్వరంబులు ♦ భసితమౌను
పన్నగకులేంద్రభూష స ♦ ద్భక్తపోష॥

తా॥ ధనియాలు పద్మకము ఎఱ్ఱచందనము నేలవేము తిప్పతీగె వీని కషాయము బెట్టి యొసగిన సకలజ్వరములు నివారించును.

గీ॥ ధాన్యజల ధరరక్తచం ♦ దనము వట్టి
వేళ్ళు సాగరముల వీని ♦ వేగగాచి
తేనె శర్కరలను జేర్చి ♦ పానమున కొ
సంగ నా హికములుమాను ♦ జ్వరములారు॥

తా॥ ధనియాలు తుంగగడ్డలు ఎఱ్ఱచందనము వట్టివేళ్ళు శొంఠి వీనికషాయములో తేనె పంచదార కలిపి పానము జేయించవలయును.

గీ॥ ఇంగువను ప్రాతనేతిలో ♦ పొంగజేసి
దాని చూర్ణించి మెత్తగా ♦ బూని వైద్యు
లెలమి నశ్యముజేసిన ♦ కలతజెంది
దొలగు చాతుర్థికజ్వర ♦ ములు మహేశ॥

క॥ అవిశాకు రసము గైకొని
లవమాత్రము నశ్యమెలమి ♦ లలి జేసినచో
నవచాతుర్థికములు ధర
ప్రవిమలమౌ భక్తపోష ♦ పన్నగభూషా॥

గీ॥ అడ్డసరపాకు సురదారు ♦ నగరుశొంఠి
కరకఫలములు శొంఠి యు ♦ సిరకవరుగు
వీని క్వాథంబు శర్కర ♦ తేనెలొసగ
దొలగు చాతుర్థికంబులు ♦ దోషనాశ॥

తా॥ అడ్డసరపాకుయీనెలు దేవదారు అగరుశొంఠి కరకాయచెక్కలు శొంఠి యుసిరకవరుగు వీని కషాయముగాచి అందు శర్కర తేనె యివి గలపి యొసగవలయును.

శీతజ్వరహర కషాయములు.

క॥ మిరియాలు శొంఠి బిప్పలి
సరిచూర్ణముజేసి ద్రాప ♦ చల్లతొ గాసీ
మరి కల్లునైన శీత
జ్వరములు హరియించు నంది ♦ వాహగిరీశా॥

గీ॥ గుంటగల్గర వావిలి ♦ కొడిశపాల
శొంఠి తగరపువిత్తులు ♦ సోమవల్లి
చిన్నములక యజామోద ♦ శ్వేతకంద
సమితిక్వాథంబు ద్రాపిన ♦ జంపునవని
ఘోరశీతజ్వరంబుల ♦ మారవైరి॥

తా॥ శ్వేతకందే=అతివస, సోమలత=తిప్పతీగె.

గీ॥ సోమలత తుంగగడ్డలు ♦ శొంఠి నేల
ములక కరకఫలంబులు ♦ జలముతోడ
గాచి పిప్పలిచూర్ణంబు ♦ గలపి ద్రాప
దొలగు శీతజ్వరంబులు ♦ దుష్టనాశ॥

గీ॥ ముస్థలుసిరకలును నేల ♦ ములక తిప్ప
తీగె శొంఠి సమంబులు ♦ దృప్తిగాచి
గలపి బిప్పలి మాక్షిక ♦ ములను ద్రాప
విమలమొందును శీతజ్వ ♦ రములు దేవ॥

క॥ ఇలమేలగు వెల్లుల్లియు,
కలకముతో తైలమొసగ ♦ గాల్చెడివాతం
బులు శీతజ్వరవితతులు
దొలగును దివ్యౌషధముల ♦ తోడగునెందున్॥

చ॥ సలపి ఫలత్రయంబులను ♦ చక్కగచూర్ణము బెల్లమందులో
గలపుచు వండి లేహ్యముగ ♦ గచ్చఫలంబులరీతి నిచ్చినన్
విలసిత జీలకర్రయును ♦ బెల్లము మర్దనజేసి వాడినన్
దొలగువిషజ్వరంబులిల ♦ దుష్టవినాశన శిష్టపాలనా॥

తా॥ బెల్లము పాకుబట్టి దానిలో కరకచెక్కలు తాడికాయ ఉశిరకవరుగు వీని చూర్ణముగలపి లేహపక్వముదింపి యొసంగినను జీలకర్ర బెల్లమునూరి భక్షింపజేసినను శీతజ్వరములు హరియించును.

క॥ కరకఫలంబుల చూర్ణము
యిరవగు పూదేనెగలపి ♦ యిచ్చినమానున్
త్వరగతి శీతజ్వరములు
బురహరణాభూతనాధ ♦ భుజగాభరణా॥

గీ॥ కటుకరోహిణి ముస్థలు ♦ కరకబెరడు
మధుకతిప్పపటోలముల్ ♦ విధినిగాచి
యొసగ విషమజ్వరంబులు ♦ భసితమగును
వ్యాఘ్రచర్మాంబరాధర ♦ వ్యాళభూష॥

తా॥ కటుకరోహిణి తుంగగడ్డలు కరకచెక్కలు యష్టిమధుకము తిప్పతీగ పొట్ల యివి కషాయముగాచి యొసగవలయును.

గీ॥ కౌటజంబులు నేలము ♦ ల్కయు గుడూచి
వేము తిక్తపటోలముల్ ♦ విమలముగను
గాచి క్వాథంబుగా నివ్వ ♦ వేచునట్టి
ఘోర విషమజ్వరంబులు ♦ గూలు రుద్ర॥

తా॥ కొడిశవిత్తులు నేలములక తిప్పతీగ వేపచెక్క చేదుపొట్ల వీని కషాయము పానముజేయించవలయును.

గీ॥ మేలుగా చిట్టివేళ్లను ♦ మెదగనూరి
బిళ్లగావించి శిరమున ♦ బెట్టి కట్ట
వేగ విషమజ్వరంబులు ♦ విమలమగును
అమరగణపోష దివ్య శ్రీ ♦ షాహిభూష॥

గీ॥ విమలమా చంద్రవల్లియు ♦ వేపచక్క
ధాత్రిఫలముల క్వాథంబు ♦ దగనొనర్చి
గలపి మాక్షికమును ద్రాప ♦ గాను విషమ
జ్వరములెల్లను హరియించు ♦ చంద్రమౌళి॥

తా॥ తిప్పతీగ వేపపట్ట ఉసిరకపప్పుకషాయములో తేనెజేర్చి యొసగవలయును.

గీ॥ పరగ ముస్థలు యుసిరక ♦ పప్పు తిప్ప
తీగె వీని కషాయంబు ♦ దృప్తిగాచి
తేనెతో ద్రాప వేగమే ♦ మాను విషమ
జ్వరములెల్లను వృషభేంద్ర ♦ వాహలింగ॥

గీ॥ సర్పి వస యవలును లక్క ♦ సర్షపములు
కరకఫలముల బెరడు చెం ♦ గల్వ కోష్టు
వేముదళ ధూమపానము ♦ వేనొనర్చ
విమలమా నెల్లవిషమజ్వ ♦ రములు దేవ॥

తా॥ నెయ్యి వస యవలు లక్క ఆవాలు కరకచెక్కలు చెంగల్వకోష్టు వేపాకు వీని పొగమ్రింగిన విషమజ్వరములు నివారణయగును.

గీ॥ కటుకరోహిణి పర్పాట ♦ కంబు వట్టి
వేళ్లు ముత్తువపుంగము ♦ విమలధాన్య
ముస్థ లివిగొని క్వాథంబు ♦ బుచ్చుకొనిన
వదలి పలుమారువచ్చెడి ♦ జ్వరము లణగు॥

సీ॥ నేలముల్క సుగంధి పాలపిప్పలి నేల యుసిరక విషబొద్ది యుసిరకలును
కటుకరోహిణి ద్రాక్షకౌటజంబులురక్త చందన తుంగము స్థలును వట్టి
వేరులాయతివస మారేడుబిందెలు వస వీనిసమములు పెస కషాయ
మునుగాచి యొసగుచు తనువు కలందిన విషమజ్వరంబులు విడుచుటరుదె

గీ॥ తీయల్లు తలపోట్లు వాంతి శోషలుహరించు।పార్శ్వశూలలు యరుచులుభసితమగును
సంధిగత వాయువులు దొల్గిసమయు నష్ట। వాయువులు పూర్ణసద్భావ వామదేవ॥

తా॥ విషబొద్ది=అగరుశొంఠి, కౌటజములు=కొడిశవిత్తులు, తక్కినది సులభము.

అష్టవిధజ్వరములకు వృద్ధక్షుద్రాదికషాయము.

గీ॥ వాకుడద్ద సరంబులు ◆ వారివాహ
పొట్ల పద్మకములు చేదు ◆ పొట్ల శొంఠి
వేము చందనములు నేల ◆ వేము కోష్టు
దూలగోవెల పుష్కర ◆ మూలములను
వేగిసజటామాంసియల ◆ వేసనమ్మ
భార్గీ యమృతలతలను ◆ క్వాథముగను
బెట్టియొసగ త్రిదోషముల్ ◆ బెట్టు దగ్గు
దొలగు నష్ట విధజ్వర ◆ ములు బురారి॥

తా॥ వారివాహ=తుంగగడ్డలు, కోష్టు=చెంగల్వకోష్టు, భార్గీ=గంటుభారంగి, అమృతలత=తిప్పతీగె తక్కినది సులభము.

ధారకములు.

గీ॥ కొఱ్ఱులుల్వలు నోమము ◆ గనుగులెలమి
ద్రాక్షమధు నాగరంబులు ◆ ధారకంబు
లగును లంఘనములవైద్యు ◆ లరయధరణి
వ్యాళకులహార దారుకా ◆ వనవిహార॥

తా॥ కొఱ్ఱులు-ఉలవలు ఓమము గునుగులు ద్రాక్ష తేనె శొంఠి యివిధారకములు

గీ॥ జ్వరవిముక్తుడునేనియు ◆ జ్వరసహితుడు
గాని సాయంత్రమగుటయు ◆ గాంచి చులక
గాను భుజియింపగాదగు ◆ గరళకంఠ
చిన్మయాకార పార్వతీ ◆ చిత్తచోర॥

కలికప్రయోగములు.

గీ॥ త్రికటుకలవంగములు గొని ◆ దెచ్చి శుభ్ర
రామఠంబును వేపాకు ◆ రసము తుమ్మి
సారమున నూరి కణికలు ◆ సల్పి కనుల
బెట్ట దోషంబు లణగును ◆ విశ్వనాథ॥

తా॥ శొంఠి పిప్పళ్ళు మిరియాలు లవంగములు యింగువ యివిసమములు వేపాకు తుమ్మి వీని రసములచే మర్దించవలయును.

గీ॥ ఘన లవంగము లింగువ ◆ గారగుజ్జు
త్రికటుకంబులు సమముగా ◆ దెచ్చి మేక
చేదు జేరిచి యాగలి ◆ జేరుకాక
ర గజనిమ్మకుంకుడ్లనీ ◆ రముల నూరి
యక్షులం దిడ సకలదో ◆ షాళినణచు.

తా॥ లవంగములు యింగువ గారమైనము శొంఠి పిప్పళ్ళు మిరియాలు యివి సమములు మేకచేదు గలిజేరువేళ్లరసము కాకరాకుపసరు గజనిమ్మపులుసు కుంకుడు గుజ్జు వీటిచే మర్దించవలయును.

గండూషములు.

గీ॥ అతిమధురకోష్టుటంకణ ◆ మకలకర్ర
రత్నరుద్రాక్ష పగడముల్ ◆ రమ్యశొంఠి
పండునిమ్మల రసమున ◆ దొండకాయ
నీట గంధముదీసియు ◆ నోటియందు
సల్ప గండూషమును నాల్క ◆ చెమ్మగిల్లు॥

తా॥ అతిమధురము చెంగల్వకోష్టు పొంగించిన వెలిగారము అక్కలకర్ర రత్నము రుద్రాక్ష పగడము శొంఠి వీనిని నిమ్మపులుసుతోగాని దొండపండురసమునగాని సాది నాలుకకుబూసి బంగారపుతీగెతోగాని వేపపుల్లబద్దతోగాని గీచిన జిహ్వయందు చెమ్మగలుగును. ఇది సర్వత్రవాడుకలోనున్న ప్రక్రియ.

గీ॥ మధుక జీరక కోష్టులు ◆ మాక్షికంబు
శొంఠి టంకణములు వీని ◆ జూచి నిమ్మ
పులుసునను సాది గంధము ◆ చులకగాను
సలుప గండూషమును నాల్క ◆ గలుగు చెమ్మ॥

తా॥ ముష్టిమధుకము జీలకర్ర చెంగల్వకోష్టు శొంఠి పొంగించినవెలిగారము యివి నిమ్మపులుసుతోసాది తేనె గలపి గండూష మొనర్చవలయును.

గీ॥ అమలసైంధవలవణంబు ◆ నకలకర్ర
శొంఠి చెంగల్వకోష్టుల ◆ జూచి నిమ్మ
పులుసుతో సాది గండూష ◆ మును సలపిన
జిహ్వాదోషంబులారును ◆ చిన్మయేశ॥

మాడుపట్టుదినుసులు.

గీ॥ నాభి యింగువ సాంబ్రాణి ◆ నల్లమందు
నల ముసాంబర మివి పావు ◆ తులము లేసి
కటుకరోహిణి మాడెత్తు ◆ గలపి సర్ష
పములు రెట్టింపు వెల్లుల్లి ◆ పాయరసము
నైన నిమ్మరసంబుచే ◆ నైన నూరి
మాడుఁగీయించి పట్టిడ ◆ మాను సర్వ
దోషములు మాను సన్నులు ◆ దూలిచనును
మైకములు మాయమౌ దేవ ◆ మన్మథారి॥

తా॥ సర్షపములు=ఆవాలు,తక్కినది సులభము మాడునపట్టువేసినపుడు కణతలకు వేయుటయు దానిచే వెన్నునబూయుటయుకలదు. పట్టువేసిన బిమ్మట పసుపుమెత్తవలెను. చల్లగానున్నపుడు పట్టువేయగూడదు. మధ్యాహ్నమువేయుట మంచిది.

గీ॥ స్వల్ప దోషంబులకు నూరి ◆ సర్షపముల
మంచిగంధముతోఁ పట్టు ◆ మాడుపైన
వేయగా మానుదోషము ◆ ల్విమలనాభి
నిమ్మపులుసున సాదుచు ◆ గ్రమ్మమేలు॥

జ్వరాతిసార చికిత్సలు.

గీ॥ కౌటజములు గుడూచి నా ◆ గరము నేల
వేము ముస్థలు నతివస ◆ వీనిక్వాథ
మొసగ యతిసారరోగులు ◆ భసితమగును
గౌరిచిత్తాబ్జభృంగ సా ◆ గరనిషంగ॥

తా॥ కొడిశపాల తిప్పతీగ శొంఠి నేలవేము తుంగగడ్డలు అతివస వీనిని కషాయముగాచి త్రాగించవలయును.

సీ॥ కొడిశవిత్తనములు కురువేరుయతివస వట్టివేరులు నల్లవట్టివేర్లు
విమబొద్దిముస్థలు బిల్వఫలంబులు తామరతూడులు ధాన్యకంబు
సోమవల్లియు నేలవేము నాగరముల గాచికషాయంబు గలపితేనె
త్రాగించ వాంతులు దాహంబులారును యరుచివికారముల్ జ్వరములెల్ల
గీ॥ జిహ్వాదోషంబులనుమాన్పు శీఘ్రగతిని। గ్రహణియతిసార బుజలను గట్టజేయు
ద్రుంచుపైత్యంబులను బట్టి పంచబాణ। మదవిభంగసురార్చిత సదమలాత్మ॥

తా॥ ధాన్యకము=ధనియాలు, సోమవల్లి= తిప్పతీగె, నాగర= శొంఠి, తక్కినది సులభము.

గీ॥ తండులంబులు పాఠ ము ◆ స్థలు నతివస
మరిచ చందనములు దారు ◆ సరిగజేర్చి
గాచి క్వాథంబుగా నివ్వ ◆ ఘనులుబూని
దొలగు శోషాతిసారముల్ ◆ దుష్టనాశ॥

తా॥ వాయువిడంగములు చిరుబొద్ది తుంగగడ్డలు అతివస మిరియాలు చందనము దేవదారు వీటి కషాయ మొసంగవలయును.

ధాన్యపంచక కషాయము.

గీ॥ వట్టివేరులు నాగర ◆ వారివాహ
బిల్వఫలములు ధనియాలు ◆ బేర్మిగాచి
ద్రావ నతిసారములుమాను ◆ తత్క్షణమున
ధాన్యపంచకక్వాథంబు ◆ ధర్మశీల॥

తా॥ నాగర=శొంఠి, వారివాహ=తుంగగడ్డలు, బిల్వఫలములు=మారేడుబండ్లు, తక్కినది సులభము.

గీ॥ బిల్వఫలములు నావట్టి ◆ వేరు తుంగ
గడ్డ లెలమి కషాయంబు ◆ గాచియొసగ
దొలగు పైత్యాదిసారముల్ ◆ దుష్టనాశ
విగత భవపాశ కోటి ర ◆ వి ప్రకాశ॥

గీ॥ కౌటజంబులు మారేడు ◆ కాయ శొంఠి
మోచరసమును లొద్దుగ ◆ ముస్థలారె
పుష్పములు వీని సమములు ◆ పొడి యొనర్చి
జేర్చిబెల్లము చల్లతో ◆ శీఘ్రముగను
ద్రావ నతిసారములు మాను ◆ ధన్యచరిత॥

తా॥ కొడిశపాల మారేడుగుజ్జు శొంఠి బూరుగబంక లొద్దుగపట్ట తుంగగడ్డలు ఆరెపువ్వులు వీని చూర్ణము బెల్లము చల్లలో గలపి పానముజేయించవలయును.

గీ॥ మోచనిర్యాసమును నారె ♦ పువ్వు లోమ
ములను శొంఠినిజేరిచి ♦ సలపి చూర
మజ్జిగతో గల్పి గోగికి ♦ మానకొసగ
దృంచు నతిసారవేకుల ♦ పంచశీర్ష॥

తా॥ బూరుగబంక ఆరెపువ్వు ఓమము శొంఠి వీని చూర్ణము మజ్జిగతో ద్రాపవలయును.

గీ॥ వసుధ నతివస వహ్నుల ♦ వంగపత్రి
సమములుగ జూచి చూర్ణించి ♦ చల్లలోన
గలపి యొసగిన నతిసార ♦ ములను బాపు
అంగజమదాబ్ధిశోషభు ♦ జంగభూష॥

తా॥ అతివస చిత్రమూలము లవంగపత్రి వీని చూర్ణము చల్లతో ద్రాపవలయును.

ఆమాతిసార చికిత్సలు.

గీ॥ విమల కుట జాతివస కురు ♦ వేరు తుంగ
ముస్థలను బిల్వఫలములు ♦ ముఖ్యముగను
దగ కషాయంబుగాచియు ♦ ద్రాపిరేని
బంకరక్తము పోటుల ♦ బింకమణచు॥

తా॥ కొడిశపాల అతివస కురువేరు తుంగగడ్డలు మారేడుగుజ్జు వీని కషాయము పానముజేయించవలయును.

గంగాధరచూర్ణము.

గీ॥ ఆరెపుష్పంబు లుసిరక ♦ యగరుశొంఠి
వారిధర మధుక మీాశ్వరి ♦ వేరు శొంఠి
యతివసలు బిల్వ చూతఫ ♦ లాస్థి జంబు
బీజ కౌటజ షేల్కురు ♦ వేరు లోధ్ర
సమములుగ చూర్ణమొనరించి ♦ సరసులొసగ
సర్వజీర్ణాతిసారముల్ ♦ చక్కబడును
ఆమమునుబాపిసౌఖ్యము ♦ నమరనిచ్చు
విమలగంగాధరాఖ్య చూ ♦ ర్ణము గిరీశ॥

తా॥ ఆరెపువ్వులు ఉసిరకపప్పు చిరుబొద్ది తుంగగడ్డలు యష్టిమధుకము యీాశ్వరిమూలము శొంఠి అతివస మారేడుగుజ్జు మామిడిపప్పు నేరేడువిత్తులు కొడిశపాల కురువేరు లొద్దుగపట్ట వీని చూర్ణము జేసి భక్షింపవలెను.

రక్తాతిసార చికిత్సలు.

క॥ దానిమ్మ కొడిశపట్టలు
వీని సమంబులుగ గాచి ♦ వెజ్జులొసగినన్
మానును సత్వరబాధలు
బూనిన రక్తాతిసార ♦ ములు దూరంబా॥

గీ॥ తండులజలంబులోన చం ♦ దనముజేర్చి
పచన మొనరించి యందులో ♦ పంచదార
మాక్షికంబులజేరిచి ♦ మానకొసగ
దాహ రక్తాతిసారముల్ ♦ తాపమణగు॥

తా॥ బియ్యపుకడుగులో చందనచూర్ణము జేర్చి వండి తేనెబోసి పంచదారజేర్చి కలియబెట్టి లేహపక్వముగ దింపుకొనవలయును.

క॥ మారేడుపండు చూర్ణము
జేరిచి బెల్లమును దినిన ♦ శీఘ్రమె శూలల్
దీరును వే శోణితయతి
సారంబుల బాపు పంచ ♦ సాయకవైరీ॥

జాతీఫలాది చూర్ణము.

గీ॥ నాగరంబును జాకాయ ♦ నల్లమందు
పండు ఖర్జూరములు నర ♦ భాగములుగ
యడవి పిడకల భస్మము ♦ నమర రెండు
పాళ్లు మర్దించి బియ్యపు ♦ నీళ్లతోడ
నొసగ రక్తము పోటులు ♦ మసల కరుగు॥

తా॥ నాగరము=శొంఠి తక్కినది సులభము.

గ్రహణీరోగము.

గీ॥ గ్రహణిరోగంబులందున ♦ గాంచ నగ్ని
మాంద్యమే ముఖ్యముగ నుండు ♦ మరియు మొదట

నొసగ దీపనపాచన ♦ యోషధులను
మేలు హైమవతీ నాథ ♦ ఫాలనేత్ర॥

ఉ॥ అల్లముకొమ్మునం వైద్యవరు ♦ లారసి గైకొని నారసంబుచే
చిల్లులువైచి మాత్రలుగ ♦ జేయుచు మేలగు నల్లమందునుం
మెల్లగ జొన్పి వస్త్రమును ♦ పెండను మెత్తుచు యగ్ని జేర్చుచుం
చల్లబడంగనూరి యిడ ♦ సంగ్రహణుల్ హరియించునో శివా॥

తా॥ అల్లముకొమ్మకు రంధ్రములుజేసి అందునల్లమందు కూరి పైన తడిగుడ్డజుట్టి పెండపాదిగి పుటముబెట్టి దీసి మర్దనజేసి మాత్రలు గట్టి వాడవలయును.

గీ॥ దారదంబును మేలు క ♦ ర్పూరములను
జేర్చి సాంబ్రాణి మర్దన ♦ జేసి బిట్టు
మైనమగు దాని వాడిన ♦ మాను నెల్ల
గ్రహణు లుష్ణంబులెంచగా ♦ కాలవైరి॥

తా॥ శుద్ధిజేసిన యింగిలీకము హారతికర్పూరము గవ్వపలుకు సాంబ్రాణి యివి మర్దనజేసిన మైనమగును. దీనిమాత్ర లొసంగవలయును.

గీ॥ పాలికనుజేర్చి యోమము ♦ పావకమున
యేడుసారులు వేయించి ♦ యేడుమార్లు
మర్దనముజేయుచును దాని ♦ మాత్రలివ్వ
గ్రహణులెల్లను మానును ♦ గౌరినాథ॥

తా॥ ఓమము పెంచుకలోజేర్చి వేయించి నూరి యిటుల నేడుసార్లుజేయమైన పాకముగాదిగును దీనిమాత్రలొసగవలయును.

చ॥ కతకముసాది గంధమున ♦ గల్పుచు శర్కరగ్రోల నొక్కటా
మితముగ నాజిలేబిగొని ♦ మెక్కుటవేడిది యొక్కటౌను స
మ్మతిగను చింతవిత్తులను ♦ మర్దన శర్కరతోడ నొక్కటౌ
నతులిత నాగజెమ్ముఫల ♦ మందున సారముద్రావ నొక్కటౌ॥

తా॥ కతకము=చిల్లగింజ, శర్కర=పంచదార, తక్కినది సులభము.

గీ॥ చింతగింజలచర్మము ♦ చిల్లవిత్త
నముల తంగేడువేరును ♦ క్రమముగాను

నూరి గల్పుచు నాపంచ ♦ దారవేగ
నొసగ సంగ్రహణులు మాను ♦ భసితగాత్ర॥

క॥ ఇంగువ నేతిలొ జేర్చియు
పొంగించియు గొనుట యొకటి ♦ భువిమేల్ శొంఠిం
గంగతొ నూరుచు శర్కర
నింగలమున పాకుబట్టి ♦ యిడ ఘృతమొకటౌ॥

తా॥ నేతిలో పొంగించిన యింగువ భక్షించిన వాతగ్రహణులు మానును. శొంఠి నీటితోనూరి పంచదారజేర్చి యుడికించి నేయిజేర్చి కలిపి మాత్రలొసంగిన అజీర్ణగ్రహణులు హరించును.

గీ॥ కరకమారేడుపిందెలు ♦ గాన్గుచెక్క
చిత్రమూలము తెల్లగ ♦ జ్జేరువేరు
శొంఠి మిర్యాలు వెంపలి ♦ జూచి సమము
క్వాథమొసగిన గ్రహణులు ♦ కట్టువడును॥

దీపనపాచనములకు.

గీ॥ ముస్థలతివస శ్రీఫల ♦ ములును యగరు
శొంఠి ధనియాలు యోమము ♦ శొంఠి వట్టి
వేళ్ళు సమములు చూర్ణించి ♦ వేడ్కగొనిన
గలుగు దీపనపాచన ♦ ములు మహేశ॥

తా॥ తుంగగడ్డలు అతివస మారేడుపండు విషబొద్ది ధనియాలు వాము శొంఠి వట్టివేళ్ళు వీని చూర్ణము సేవించవలయును.

గీ॥ శొంఠి యతివస ముస్థలు ♦ సోమవల్లి
గాచి యొసగిన గ్రహణిరో ♦ గములు గుదురు
శొంఠి కల్కము నేతిలో ♦ జొనిపి గ్రోల
ప్లీహ వాతాది గ్రహణుల ♦ బెంపడంగు॥

పాఠాది చూర్ణము.

గీ॥ కొడిశవిత్తులు ముస్థలు ♦ కొడిశపట్ట
యతివస రసాంజనంబులు ♦ యగరుశొంఠి

కటుకరోహిణి మారేడు ♦ కాయ లారె
పుష్పములు శొంఠి వీనిని ♦ పొడియొనర్చి
తేనె బియ్యపు కడుగుల దృష్టిద్రావ
గ్రహణిరోగంబులార్చుచు ♦ ఘనతమించు
సట్టిపాఠాది చూర్ణమా ♦ నంబికేశ
ఫాలనేత్రవియత్కేశ ♦ భవవినాశ॥

సీ॥ క్షారయుగంబును సైంధవలవణము జీలకఱ్ఱయు మోడి చిత్రకంబు
రామఠ సౌవర్చ లవణబిడాలవ ణములు పిప్పళి నాగ రములు మరిచ
ములు నజామోదము బలుసోపుచెవ్యము బాగుగాచూర్ణించి పావుతులము
బదరీఫలంబుల, క్వాథంబుతో గాని తండులోదకములు తక్రమేని

గీ॥ వేడినీటితోనైనను విడువకొసగ । కడుపుబల్లలు గ్రహణిరోగములమాన్పు
నామములబట్టు శూలల నణగగొట్టు । దీపనముగల్గజేయును త్రిపురనాశ॥

తా॥ సజ్జక్షారము యవక్షారము సైంధవలవణము జీలకఱ్ఱ మోడి చిత్రమూలము యింగువ సౌవర్చలవణము బిడాలవణము పిప్పళ్ళు శొంఠి మిరియాలు అజామోదము సోపు చెవ్యము వీనిని చూర్ణ మొనర్చవలెను.

గీ॥ పంచలవణంబు లింగువ ♦ పాఠకంబు
క్షారయోమ త్రికటుకముల్ ♦ సరసమోడి
బదరి దాడిమ ఫలముల ♦ బరగు మాతు
లుంగరసముల నూరి యొ ♦ సంగ మాను
గ్రహణి మందాగ్నులెల్లను ♦ గరళకంఠ॥

తా॥ సౌవర్చలవణము సైంధవము కాచలవణము (గాజుప్పు) బిడాలవణము సముద్రలవణము చిత్రమూలము సజ్జక్షారము యవక్షారము శొంఠి పిప్పళ్ళు మిర్యాలు మోడి ఇవి చూర్ణించి రేగు దానిమ్మ మాదీఫలముల రసముతో మర్దించవలెను.

గీ॥ చెవ్య బిల్వఫలంబులు ♦ చిత్రకంబు
శొంఠి వీని సమంబులు ♦ చూరజేసి
తక్రమున గల్పి మెల్లగా ♦ ద్రావిరేని
గ్రహణిసంతతులనుబట్టు ♦ గానలోల॥

తా॥ చెవ్యము మారేడుపండు చిత్రమూలము శొంఠి యివి సమములు చూర్ణమొనరించి యొసగవలెను.

గీ॥ లలితమిర్యాలు సౌవర్చ ♦ లవణ చిత్ర
మూల మివిగొని బాగుగా ♦ పొడియొనర్చి
చల్లతో నివ్వ గ్రహణులు ♦ సకలగుల్మ
తతులు ప్లీహంబులారును ♦ దక్షశిక్ష॥

గీ॥ చిల్లిబొడచియు నేకవె ♦ ల్లుల్లిపాయ
బెట్టి యాభీరుమాత్రను ♦ పెండబొదవి
పుటము బెట్టుచు గొనవలె ♦ నటుల జేయ
నగును నీరుల్లిపాయను ♦ మిగులవేచు
గ్రహణులెల్లను మానును ♦ కాలకంఠ॥

తా॥ ఏకరెబ్బ వెల్లుల్లిపాయకు రంధ్రమొనర్చి అందు నల్లమందుజేర్చి పైనగుడ్డ జుట్టి పెండబూసి పుటముబెట్టి దీసి నూరి మాత్రలొసంగిన వాతగ్రహణులు మానును యటులనే నీరుల్లిపాయ నొనర్చిన ఉష్ణగ్రహణులు నివారించును.

క॥ కరివేపాకుల నుప్పును
మరిచంబుల నూరిమాత్ర ♦ మజ్జిగ నివ్వన్
హరియించు నజీర్ణంబులు
త్వరగ విరేచనములెల్ల ♦ బట్టుమహేశా॥

ఖర్జూరగ్రహణి.

ఉ॥ సారపు జాజికాయలు గ ♦ సాలును దాల్చినపట్ట నూరి ఖ
ర్జూరము లందుగూరి దగ ♦ జొన్పియు సర్ధము నల్లమందు వే
సారక పాత్రమాక్షికము ♦ సర్వము జేరిచి గాచి మెల్లగా
నూరి యొసంగ మాత్రలన ♦ హా గురు సంగ్రహణుల్హరించవే॥

తా॥ జాజికాయలు భా ౧ గసగసాలు భా ౧ దాచినచెక్క భా ౧ నల్లమందు భాం ౪ వీని పొడి ఖర్జూరఫలములోనిడి పింగాణిగిన్నెలో వైచి తేనెబోసి యుడికించి తీసి నూరి మాత్రల గట్టవలయును.

రసగ్రహణి.

మ॥ పొడి యాభీరుయుగంబువైచి రసక ♦ ర్పూరంబు నాల్గించుచున్
వడిఖర్జూరములందు గూరుచును బు ♦ వ్వన్నందు వేళన్దగన్
యుడుకున్నట్టగ జేర్చి దింపగనె పై ♦ ద్యుత్వేగ మర్దించుచున్
కుడువన్ జేసిన వాతసంగ్రహణులన్ ♦ గొట్టున్ యుమావల్లభా॥

తా॥ నల్లమందు భా ౧ రసకర్పూరం భా ౪ యివి ఖర్జూరఫలములలో గూరి తడిగుడ్డ జుట్టి అన్నము యుడుకుచున్నపుడు పైనబెట్టి అన్నము దింపినమీదగొని మర్దన జేసి మాత్రిల గట్టవలయును.

శ్వాసకాసచికిత్సలు.

గీ॥ కరకఫలముల బెరడు నా ♦ గరము తుంగ
గడ్డలివి చూరగావించి ♦ గలపి గుడము
భాగములు రెండు మాత్రిలు ♦ బరపి నోట
నుంచి రసమును మింగుచు ♦ నున్న దగ్గు
లుబ్బసంబులు హరియించు ♦ నురగభూష॥

ఆర్ద్రికలేహ్యము.

గీ॥ అరతులంబులు బెల్లము ♦ నార్ద్రికంబు
ధాన్యఘనజీరలోహ ము ♦ స్థలును గగన
భస్మము లవంగపట్ట ల ♦ వంగపత్రి
యేలకులు రెండు తులముల ♦ నేర్పరంచి
లేహ్యముగ వండ నార్ద్రిక ♦ లేహ్యమగును
గొనిన శ్వాసలు కాసలు ♦ గుల్మవితతి
క్షయలు రాత్రులు పడిశముల్ ♦ జచ్చునవని
భూతనాయక గౌరీశ ♦ బురవినాశ॥

తా॥ బెల్లము అల్లము ధనియాలు జీలకర్ర లోహభస్మము తుంగగడ్డలు అభ్రక భస్మము లవంగచెక్క లవంగపత్రి ఇవి అరభాగములు ఏలకులు రెండుభాగములు చూర్ణించి బెల్లము పాకుబట్టి లేహ్యపక్వముగా వండి దింపికొనవలయును.

గీ॥ పూర్తిగా నెండబెట్టిన ♦ బూతుపిల్లి
వృషణమును నీటితో సాది ♦ బిడ్డకొసగ
కాసలెల్లను హరియించు ♦ గల్గువేడి
బాయు వాతజ్వరంబులు ♦ ఫాలనేత్ర॥

తా॥ దీనిని విశాఖపట్టణ ప్రాంతంబున బూతుపిల్లిగడ్డయని వాడుట కలదు.

చింతామణిచూర్ణము.

గీ॥ త్రికటుకంబులు రాస్నము ♦ త్రిఫలములను
తండులములు బలా దేవ ♦ దారు పద్మ
కాష్ఠములు వీని చూర్ణము ♦ గలపి తేనె
భక్షణముజేయ దగ్గుల ♦ బాధమాను॥

తా॥ మిరియాలు శొంఠి పిప్పళ్ళు కళింగరాస్నము కరకతాడి ఉసిరకలు వాయువిడంగములు ముత్తవపులగము దేవదారు పద్మకాష్ఠము వీనిచూర్ణము తేనెతో సేవించవలయును.

గీ॥ భార్గీ ధనియాలు పిప్పళ్ళు ♦ పసపు యడ్డ
సరపుయీనెలు వాకుడు ♦ చంద్రవల్లి
గాచి మిరియాలపొడిగల్పి ♦ కరమొసంగ
శ్వాసకాసలు హరియించు ♦ శమనవైరి॥

తా॥ భార్గీ= గంటుభారంగి, చంద్రవల్లి = తిప్పతీగె, తక్కినది సులభము.

గీ॥ మరిచములు తానికాయల ♦ బెరడు నల ల
వంగములు తుమ్మచెక్కల ♦ క్వాథమునను
నల్పి మర్దన బావన ♦ చంద్రచెక్క
తోడ నటునల్పి మాత్రల ♦ నీడనార
బెట్టి పుక్కిటనిడికొన ♦ బెదరి దగ్గు
లెల్లరొప్పులు మాను న ♦ హీంద్రభూష॥

క॥ మేలగు శొంఠి కషాయము
గోలిన వడిరొమ్మునొప్పి ♦ గుణమగుకాసల్

సోలు ధర నుబ్బసంబులు
ఫాలవిలోచనశుభాంగ ◆ పాపవిభంగా॥

గీ॥ మరిచ చూర్ణము తేనె ◆ శర్కరలగ్రోల
కాసలెల్లను హరియించు ◆ కాలకంఠ
పెద్దములక కషాయంబు ◆ బిప్పలిరజ
ములను గ్రోలినకాసలు ◆ మూలకరుగు॥

గీ॥ పిప్పలీమూలములు శొంఠి ◆ బిప్పలియును
తానికాయలచూర్ణము ◆ బూనిచేసి
తేనెతోఁగొనదగ్గులు ◆ మానుటరుద
నిగమసంచయనుత జల ◆ నిధినిషంగ॥

క॥ అసమాన తానికాయల
రస ముబ్బసములను మాన్పు ◆ రాజిల కాసల్
భసితమగు రెండుఘడియల
కుసుమాయుధవైరి రజిత ◆ కుధరనివాసా॥

క॥ మేలగు నాగరభార్గీన్
మూలముల న్గొనుచు క్వాథ ◆ ముగగాచియు నే
లీలను ద్రాపిన మాన్పగ
జాలును కాసాళినెల్ల ◆ జన్మవిరహితా॥

క॥ ధరలోన తానికాయల
బెరడును నాగరము మోడి ◆ బెట్టి సమంబుల్
సరవిని చూర్ణ మొనర్చియు
త్వరగతిసేవించ తేనె ◆ దగ్గులు మానున్॥

క॥ మిరియాలును బిప్పలి నా
గరముల చూర్ణంబుజేసి ◆ గలపి ఘృతంబున్
ధర బుచ్చుకొన్న దగ్గులు
హరియించును శూలపాణి ◆ హైమవతీశా॥

క॥ సల్లలితమాక్షికంబును
యల్లపురసమందుశేర్చి ◆ యప్పుడె గ్రోలన్
ద్రెళ్ళును కాస చయంబులు
కల్లగ దలచంగరాదు ◆ గజదనుజహరా॥

క॥ బాయక నడ్డసరంబు క
షాయముగా గాచి దాని ◆ చక్కగ నివ్వన్
హాయి నొసంగును దగ్గుల
ధీయుత కనకాద్రిచాప ◆ దివ్యకలాపా॥

గీ॥ త్రిఫలవాయువిడంగముల్ ◆ త్రికటుకములు
రాస్న వహ్ని గుడూచుల ◆ రజమొనర్చి
సమము శర్కర ఘటియించి ◆ సరవి గొనిన
శ్వాసలెల్లను హరియించు ◆ కాలకంఠ॥

తా॥ వహ్ని= చిత్రమూలము, గుడూచి= తిప్పతీగె, తక్కినది సులభము.

చ॥ పగడపుభస్మమున్ ఘృతము ◆ పానముజేయుట జూడ నొక్కటౌ
దగ రవి మూల చర్మమును ◆ తమ్మలపాకును మెక్కనెక్కటెం
చగ బలురక్కసిన్ నటుల ◆ సల్పుట కస్తురి తుమ్మకాయ నిం
పుగసిడి నోటసారమును ◆ బుచ్చుకొనన్ దగు దగ్గులందునన్॥

తా॥ ఘృతము= నెయ్యి, రవిమూలచర్మము= జిల్లేడువేరుచెక్క, ఘృతమన ఆవు నెయ్యిని యుపయోగించవలయు తెల్లజిల్లేడు శ్లేష్మము తక్కినది సులభము.

ఉ॥ హాయిగ చక్రికేళిఫల ◆ మందున మిర్యపుచూరజేర్చుచున్
జేయుట భక్షణంబొకటి ◆ చెల్వగు కల్లున దింపినట్టిసా
రాయము గ్రోలుటొండు నిక ◆ రంబగు వేసిన సల్లమందునా
చాయన దొల్లు దగ్గులిల ◆ చారుగుణాకర వైరి భీకరా॥

ఆమవాతచికిత్సలు.

క॥ హాయిగే దశమూలముల క
షాయంబునగాని శొంఠి ◆ సారమునైనన్

బాయక నాముదమునఁగొన
వాయువ శూలలు హరించు ♦ వందితదేవా॥

గీ॥ తిప్పలత సన్నరాస్నము ♦ దేవదారు
కుటజ దశమూలముల శొంఠి ♦ గూర్చి సమము
క్వాథమున నాముదంబును ♦ గలపిగొనిన
ఆమవాతచయంబులు ♦ హరణమగును॥

క॥ పూనిక శొంఠి గుడూచుల
నూనముగా గాచి ద్రావ ♦ నోట నొకింతన్
మానును వేగమె ధర పవ
మానగుణంబులు మహేశ ♦ మందవికాసా॥

తా॥ శొంఠి తిప్పతీగె వీనికషాయమొసంగిన వాయువులు హరించును.

నేత్రరోగచికిత్సలు.

క॥ మునగాకు రసము మాక్షిక
మును వీనిని గల్పి నేత్ర ♦ ములనిడ వేగన్
జను వాతపిత్తకఫముల
దనరిన ఋజలెల్ల శైల ♦ ధామ మహేశా॥

క॥ మానుగ శర్కర సాగర
ఫేనము పొడిజేసి బాగ ♦ భిషజజనంబుల్
పూనిక లోచనములనిడ
మానును కండూతినీరు ♦ మహినరుణంబుల్॥

తా॥ పంచదార సముద్రపు నురుగు యివి చూర్ణమొనరించి కన్నులలోవేసిన నీరుగారుట జిల ఎరుపులు హరించును.

క॥ ధేనుమయంబున బిప్పలి
మానుగ నుడికించి సెగను ♦ మహిగంధంబున్
సానపై దీసివేసిన
మానును రేజీకటులు ర ♦ మాపతివినుతా॥

తా॥ ఆవుపెండలో బిప్పళ్ళనుడికించి గంధముదీసి కన్నులలో వైచిన రేజీక

క॥ ఘనతర కాంచన మాక్షిక
మును మాక్షికమునను సాది ♦ ముఖ్యముగాలో
చనములనిడ పువ్వులు వే
చను పన్నగరాజభూష ♦ చారుసుభాషా॥

తా॥ హేమమాక్షికమును శుద్ధిజేసి తేనెతో రంగరించి కన్నులలో వైచిన పువ్వులు హరించును.

గీ॥ త్రిఫలములు భాగసమముగా ♦ దెచ్చి చూర
జేసి మాక్షికఘృతముల ♦ సేవజేయ
రాత్రులందున హరియించు ♦ రహిని సర్వ
దృష్టిరోగంబు లెల్లను ♦ వృషభవాహ॥

తా॥ కరకతాడి యుసిరకలు సమములు చూర్ణమొనరించి తేనె నెయ్యి వీనిని గలపి రాత్రిపూట భక్షించుచుండిన నేత్రరోగములు హరించును.

గీ॥ పానకముజేసి బెల్లము ♦ పాయమునను
నేత్రములబోయు టొక్కటి ♦ నెమ్మదిగను
కనకటిత్తులచూర్ణము ♦ కనులబెట్ట
రెండు కలకల మాన్పు న ♦ ఖండతేజ॥

గీ॥ హస్తమందున తుమ్మాకు ♦ నలరరుద్ది
చన్నుబాలను జేరిచి ♦ సాది దాని
నయనముల నిడ మంటలు ♦ నయముగావె
యమరవందిత చరణ భ ♦ వాబ్ధితరణ॥

క॥ కలుబందజేసి ముక్కలు
జలముల నిడి గడగి బాగ ♦ చక్కని పటికిన్
గలపుచు మూటనుదగ క
న్నులనద్దగ నెఱుపుమాను ♦ నుతవిబుధేశా॥

ఉ॥ మానక నందివర్ధన సు ♦ మంబుల కన్నులగట్టు టొక్కటా
ధేనుఘృతంబు రుద్రజడ ♦ దివ్యదళంబుల వెచ్చజేయుచున్

ఇంకా కొన్ని అంజనములు శ్రీబాలవైద్యసుధాబ్ధిలో చూడనగును.

పూనికగట్ట రెండు మరి ♦ మొగ్గలదీసి లవంగమొప్పగా
తేనెతో సాది నేత్రముల ♦ దృష్టినిడన్ హరియించు నుష్ణముల్॥

కామిలారోగచికిత్సలు.

గీ॥ త్రిఫలములు మానిపసపును ♦ తిప్పతీగె
కటుకరోహిణి భూవేము ♦ గనుచు నడ్డ
సరకషాయంబునను తేనె ♦ సరవిజేర్చి
యొసగ కామిలపాండువు ♦ ల్భసితమగును॥

గీ॥ దృష్టిగా వైద్యజనములు ♦ దేవతాళ
ఫలరసంబును నశ్యము ♦ సలుప వేగ
కామిలాపాండురోగముల్ ♦ కానకరుగు
సాధుజనపాల సామజ ♦ చర్మచేల॥

క॥ భువి నాగర చూర్ణంబును
గవిదుగ్ధంబులనుజేర్చి ♦ గాచి యొసంగన్
రవికిన్ జీకటులు హరిం
చువిధమున కామిలలువెర ♦ చున్గన రుద్రా॥

తా॥ శొంఠిచూర్ణము ఆవుపాలతో ద్రాగిన కామిలారోగములు హరించును.

ఉ॥ పెంచుకజేర్చి టంకణముపేల్చుచు ♦ నగ్గిని చింతపండుమ
ర్దించియు గల్విమాత్రలిడ ♦ తీవ్రముగా హరియించు కామిలల్
మించకనావుపాలగొని ♦ మేలగు నా గలిజేరువేళ్ళ ను
డ్కించియు సాది కన్నులనో ♦ కింతయుబెట్టిన మాను కామిలల్॥

తా॥ వెలిగారము పెంచుకలో పొంగించి చింతపండులో జేర్చి మర్దించి మాత్రలొసంగవలయును తక్కినది సులభము.

క॥ వృషభేంద్రవాహ శూలీ
విషధరరాడ్భూష మాని ♦ వేష పురారీ
ఋషికులవందితపద వి
ద్విషమదకానన కుఠార ♦ విశ్వాధారా॥

నందావృత్తము.

ధీరామునిమం ! దారా జగదా ! ధారా రిపుసం ! హారా వరదా॥

సురలతావృత్తము.

ఘనతరశీలా ! మునిజనపాలా ! వనధినిషంగా ! దనుజవిభంగా॥

తోటకము॥ నగరాజకుమారిక ♦ నాయకప
న్నగభూషణరాక్షస ♦ నాశహరా
నగవైరినుతాంఘ్రిస ♦ నాతన స
జ్జగధీశపురారి వి ♦ చారబుధా॥

గద్యం.

ఇయ్యాది వైశ్యకుల క్షీరసాగర సుధాకర శత్రువర్గభీకర కౌండిన్యస
గోత్ర పవిత్ర బసవయ సుబ్బమాంబా ప్రియపుత్ర కంకిపాటి
తాతయార్య సిరమాంబా దుహిత్ర సుజనమిత్ర బంధుజనాప్త
వెంకట సుబ్బరాయ గుప్త ప్రణీత ధన్వంత్రీవైద్యలహరీ
ద్వితీయ వీచి.



ఓమ్

శ్రీమద్ధన్వంతర్యై నమః.

ధన్వంత్రీవైద్యలహరీ.

తృతీయ వీచి.

శ్రీగౌరీహృదయేశ్వర
సాగరతూణీర విమల • సారసుభాషా
భోగీంద్ర దివ్యభూషా
వాగీశ్వర వినుత విజయ • వాడపురీశా॥

స్త్రీరోగ చికిత్సలు.

గీ॥ వేము పేరండవిత్తుల • వేప పసరు
తోడ మర్దించి గుడ్డకు • దొడరిబూసి
జుట్టి వత్తిగ యోనిలో • బెట్టియుంచ
శూలలెల్లను హరియించు • శూలపాణి॥

తా॥ వేపవిత్తులపప్పు ఆముదపుపప్పు యివి వేపాకురసముతోనూరి గుడ్డకుబట్టించి జుట్టి యోనియందుబెట్ట శూలలు మానును.

గీ॥ విమలమా మేకనేతిలో • వెఱ్ఱిపుచ్చ
వేరు నుడికించి మెత్తగా • నూరి యోని
పైన బూసిన శూలలు • మాను నిజము
కలిత భస్మాంగలింగ సా • గరనివంగ॥

గీ॥ కటుకరోహిణి శొంఠి సు • గంధపాల
చాగ విషబొద్ది వేముల • చంద్రవల్లి
దారు నిలవేము కుటజ ము • స్థలు సమములు
క్వాథముగ గాచి యొసగిన • కాంతలకును
స్తన్యదుష్టంబులెల్లను • చక్కబడును॥

తా॥ కటుకరోహిణి శొంఠి సుగంధపాల చాగగడ్డ అగరుశొంఠి వేపచక్క తిప్పతీగె దేవదారు నేలవేము కొడిశవిత్తులు తుంగగడ్డలు యివి సమముకషాయము బెట్టవలయును.

ప్రదర (కుసుమ) రోగచికిత్సలు.

క॥ ఈరాడక్కా చూర్ణము
జేరిచి శర్కరకు సమము • చెలుల కొసంగన్
మీరక రక్త ప్రదరము
లారును కనకాద్రి చాప • యబ్ధినివంగా॥

గీ॥ అడ్డసరపాకు తిలలు ర • సాంజనంబు
దార్విసిశి ముస్థ లిలవేము • దగిన జీడి
గింజల కషాయమునను మా • క్షికము జేర్చి
యొసగ ప్రదరంబులారును • యురగ భూష॥

తా॥ అడ్డసరయాకెలు నువ్వులు రసాంజనము మ్రానిపసపు తుంగగడ్డలు నేలవేము జీడిగింజలు యివి కషాయముబెట్టి ద్రాపవలయును.

గీ॥ చెలువగు రసాంజనంబును • చిఱ్ఱివేళ్లు
వీనితండుల వారితో • బూనివండి
పదిదినంబులు తేనెతో • పరగనివ్వ
కుసుమరోగంబులెల్లను • గూలు నభవ॥

తా॥ తండులవారి=బియ్యపుకడుగు తక్కినది సులభము.

క॥ దగ వెఱ్ఱిపుచ్చవేరును
భగమందుంచంగ ముట్లు • పణతులుగారా
రొుగిసిట్లుసల్ప గర్భము
ధెగి పాతముగల్గు దేవ • దేవ మహేశా॥

గీ॥ మధుక మాక్షిక నేతులు ◆ మాతులుంగ
వేరు మర్దించి మాత్రలు ◆ వేడ్కసల్పి
యారబెట్టియొసంగిన ◆ నతివలకును
ప్రసవ సుఖమిచ్చు నీశ్వర ◆ ప్రమథనాథ॥

తా॥ యష్టిమధుకము మాదీఫలమువేరు యివి నేతితోను తేనెతోను మర్దించి మాత్రలగట్టి ఆరబెట్టవలయును.

గీ॥ ఖండశర్కర ధనియాలు ◆ కల్వమందు
నూరి బియ్యపుకడుగుతో ◆ సారెకొసగ
గర్భిణుల వాంతు లణగును ◆ గల్గుసుఖము
నిగమనుత మేరుచాప ఫ ◆ ణీకలాప॥

సీ॥ అతివస ధనియాలు నగరును కురువేరు వట్టివేరులు సోమ వల్లి తుంగ
ముస్థలు ముత్తువ పులగము పర్పాటకము దూలగోవెల సమముగాను
దంచినీటిలోరాత్రి యుంచి ప్రొద్దునదీసి వడియగట్టుకగాని క్వాథముగను
గాచిగానియుదాని గైకొని ఫలమును సేవించగర్భిణీ స్త్రీజ్వరంబు
గీ॥ శోణితస్రావమాగును సుఖమొసంగు, గట్టునామాతి సారముల్ పట్టుదప్పి
జ్వరములను మాన్పనెయ్యెడ వైద్యులెన్న, సింధుతూణీరగౌరీశ చిన్మయేశ॥

గీ॥ మెట్టతమిదెల జావను ◆ మెలతలకును
ద్రాప మజ్జిగతో మేలు ◆ దగునొసంగ
నరవి మామిడి చెక్కర ◆ సంబుపంచ
దారనిడి ద్రాప కుసుమము ◆ లీమ్రగలవె॥

గర్భభయ నివారణ.

సీ॥ అలరజలగల కషా యముగాచి యొసగిన కలుగదుగర్భము కాంతలకును
గావించి మసిచీని గలుపుచు వెన్నలో భక్షింప గర్భంపు భయములేదు
వస గోపి చంద్రము పసపునిమ్మపులుసు ఋతుమతి ద్రావిన గతిని దప్పు
నుప్పు కాసరదుంప లొప్పుకొబ్బరిమెక్క గర్భధారణగాదు కామినులకు॥
గీ॥ గారపప్పునివ్వ గడువు మీరునుయట్లు తిలలువేడ్క మీర దిన్నరాదు
భ్రూణహత్యగాను పూర్వులుబల్కిరి సామదైత్యనాశ సాధుపోష॥

బాలాతిసారచికిత్సలు.

గీ॥ బిల్వ గజకణములు వట్టి ◆ వేళ్ళు నారె
పువ్వు లొద్దుగచెక్కల ◆ ప్రొయ్యిసెగను
గాచి క్వాథంబుగా తేనె ◆ గలపి యొసగ
శిశువిరేచనములు గట్టు ◆ శీఘ్రగతిని॥

తా॥ మారేడుకాయగుజ్జు గజపిప్పళ్ళు వట్టివేళ్లు ఆరెపువ్వులు లొద్దుగచెక్క యివి కషాయముగాచి ద్రాపవలయును.

గీ॥ కరము లొద్దుగ చక్క సు ◆ గంధిపాల
లాజలారెసుమంబులు ◆ లలిత చూర
జేసి పాతికతులము మా ◆ క్షికముతోడ
నొసగ శిశురేచనంబులు ◆ భసితమగును॥

తా॥ లొద్దుగపట్ట సుగంధిపాల వరిపేలములు ఆరెపువ్వులు వీనిచూర్ణముతేనెతో నాకించవలయును.

గీ॥ కరక పువ్వులు మంజిష్టి ◆ కణవలాహ
కముల చూర్ణముగావించి ◆ గలపి తేనె
యొసగ బాలులకాసలు ◆ యుబ్బసములు
జ్వరము లతిసార వాంతులు ◆ సమయుటరుదె॥

తా॥ కరకపువ్వు మంజిష్టి పిప్పళ్ళు తుంగగడ్డలు వీనిచూర్ణము తేనెతో నాకించవలయును.

గీ॥ పాలు గుడుచునట్టి ◆ బాలుల కెందును
నల్లమందువైవ ◆ నయముగావె
గ్రహణులెల్ల మేలు ◆ గలుగగజేయుచు
బాలవృద్ధులకును ◆ ఫాలనేత్ర॥

గీ॥ ముస్థ లతివసయు కరక ◆ పువ్వుసమము
చూర్ణమొనరించి తేనెలో ◆ జొనిపి యొసగ
కూనలకు వాంతి కాస ల ◆ గుణమునిచ్చు
జ్వరములెల్లహరించును ◆ చంద్రమకుట॥

క॥ అతివసచూర్ణము తేనెతోఁ
క్షితి బిడ్డలకిన్న జ్వరము ◆ శీఘ్రమణంగున్
యతిసారంబులుఁగట్టును
మతిమంతులు మెచ్చ చంద్ర ◆ మకుటబురారీ॥

ఉ॥ గూరిచి మంచిజిట్టవర ◆ గోఁగు లవంగము బిప్పళు ల్దగన్
సారపురాస్న శొంఠి వస ◆ చక్కని బొక్కెనయాకు లేలకుల్
జేరిచి మాడ్చి నూరుచును ◆ చెల్వగు వస్త్రమునందు రుద్దివే
సారకొకింతపాలనిడ ◆ సర్వబుజుల్మాదియించు మాంద్యముల్.

తా॥ జిట్టవరగోఁగు లవంగములు పిప్పళ్ళు దుంపరాస్నము శొంఠి వస బొక్కెనాకు ఏలకులు ఇవివేయించి పొడుముజేసి చన్నుబాలలోఁగలపి త్రాపిన బిడ్డలకుసమస్త రోగములు హరించును.

క్షయరోగ చికిత్సలు.

క॥ వాసాక్వాథము గానీ
వాసాసారంబుగాని ◆ వైద్యులొసంగన్
గాసిల్లు రాజయక్ష్మల
దోసములెల్లను హరించు ◆ దుష్టవినాశా॥

తా॥ అడ్డసర కషాయముగాని దీనిరసముగాని పుచ్చుకొనిన క్షయలు హరించును.

గీ॥ తేనె శర్కర వెన్నల ◆ వీనినొకటి
జేసి సేవించ దొల్గును ◆ శీఘ్రగతిని
క్షయగుణంబులు దుష్టరా ◆ క్షసవిభంగ
గౌరిహృదయాబ్జరోలంబ ◆ కామభంగ॥

వ్రణచికిత్సలు.

గీ॥ త్రిఫలముల నీటజేరిచి ◆ దృప్తిగాచి
గలపి గుగ్గుల చూర్ణము ◆ సలలితముగ
ంయందు ◆ వదలక దిన
వ్రణములెల్లను మానును ◆ వ్యాళభూష॥

కురుపులు.

క॥ బియ్యపుపిండిని నీటితో
బ్రొయ్యి సెగన్నామిదంబు ◆ బోయుచు పక్వం
బయ్యెడ జేయుచు గట్టిన
చయ్యన దేలుచును బగిలి ◆ జంపుచు బాధల్॥

గీ॥ పుంకులేచినవెంటనె ◆ పిండికట్లు
గట్టదేలును నొక్కెడ ◆ కరగి యణగు
మఱ్ఱిపాలతొనైనను ◆ మరియ జువ్వి
పాలవత్తులువేసిన ◆ బగులుదేలి॥

గీ॥ కర్పురంబును సాంబ్రాణి ◆ గలపి యింగి
లీకముల నూరి మైనపు ◆ పాకమలర
పట్టివేసిన గాయము ◆ బగులుదేలి
తరణిచంద్రరథాంగ సా ◆ గరనిషంగ॥

గీ॥ వెన్నగోడకుగొట్టుచు ◆ వేయువత్తి
పగిలినటువంటి కురుపుల ◆ బాధబాపి
రసికగారగజేయు ని ◆ ర్మలినముగను
పిచ్చికుసుమసమూలము ◆ బిట్టునూరి
బిళ్ళగట్టిన చీముచు ◆ వెడలగొట్టు॥

గీ॥ శ్లేష్మవా పిడకకచ్చిక ◆ జేర్చి యాము
దమున మర్దించివైచిన ◆ విమలమగును
నాగజెమ్ముబువ్వుల మర్ద ◆ నమొనరించి
బూయ కురుపులు మానును ◆ బురవిదారి॥

క॥ రణపాలాకులు యాముద
మును భూసియుగాచి కట్ట ◆ పుండులుమానున్
చను బిళ్ళలన్ని ◆ గరగుచు
కనకాచలచాప గరళ ◆ కంఠమహేశా॥

గీ॥ తుమ్మచెక్క కషాయంబు ♦ తోడ కురుపు
గడుగమలినము దొల్గుచు ♦ కంపులణగు
బట్టి బఱ్ఱింకి పాలను ♦ పట్టివైవ
బిళ్ళలెల్ల హరించును ♦ మల్లికేశ॥

మేదోరోగచికిత్స.

గీ॥ పరగ వడగండ్లలో గాని ♦ పాచినీట
నైన మాక్షికమును జేర్చి ♦ యువనిగ్రోల
స్థూలదేహముగలవారు ♦ శుష్కమొందు
విఘ్నరాజైన జిక్కును ♦ విధినిగన్న॥

క్రిమిచికిత్సలు.

గీ॥ త్రికటుకంబులు త్రివృత ♦ త్రిఫల కొడిశ
విత్తనంబులు వస చండ్రి ♦ వేపచక్క
లివిసమంబులు క్వాథంబు ♦ దవిలికాచి
ధేను మూత్రంబుతోనివ్వ ♦ ద్రెళ్ళు క్రిములు॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు తెల్లతెగడ కొడిశవిత్తులు వస చంద్రపట్ట వేప చెక్క వీని కషాయము ద్రాపవలయును.

క॥ ఎలుక చెవియాకు దెచ్చియు
గలపుచు తాలింపువండి ♦ గైకొనజచ్చున్
బలుక్రిములెల్ల విడంగము
లిలగాచి యొసంగ మేలు ♦ నిచ్చు మహేశా॥

గీ॥ బాగుమీరెడి చన్నుల ♦ పాలనైన
సలలితంబగు బియ్యపు ♦ జావనైన
నూగు కాయను జేరిచి ♦ వేగమొసగ
క్రిములు హరియించునో దేవ ♦ క్రమముగాను॥

ముఖపాక చికిత్స.

గీ॥ తిప్పలత దూలగోవెల ♦ త్రిఫలములను
ద్రాక్షజాజి దళంబులు ♦ దార్విసిళియు

వీని గాచి కషాయంబు ♦ తేనె గలిపి
గ్రోల నాలుక గుల్లలు ♦ దూలుపుండ్లు॥

నాలుకపూతకు.

గీ॥ చెలగ రససింధురము తవా ♦ క్షీరి యాల
కులు పటికిబెల్లమును నూరి ♦ గలిపి వెన్న
భక్షణము జేయ పూతలు ♦ బాగుపడును
దొలగు నుష్ణంబులెల్లను ♦ దోషనాశ॥

క॥ రససింధూరము తేనెతో
వెసనాదియు బూయనాల్క ♦ విమలముగాదె
పసగల్గు మేకపాలను
పసిబాలుల నోటబిండ ♦ బాయును పూతల్॥

ప్రమేహ చికిత్సలు.

క॥ ఉసిరక వరుగూ కషాయము
పసపును సుమరసము వీని ♦ పానమొనర్చన్
భసితంబు నొందు మేహము
లసమ విలోచన శుభాంగ ♦ యాగవిభంగా॥

క॥ తిప్పరసంబున మాక్షిక
మొప్పగ మిశ్రమము జేసి ♦ యొగిద్రాపినచో
ద్రిప్పును మేహగుణంబుల
నప్పుడె హేమాద్రిచాప ♦ యమల సురూపా॥

సుమరసము=తేనె మాక్షికము=తేనె తక్కినదిసులభము.

రక్తపైత్యమునకు.

క॥ సోమలత సారమున చి
ట్లాముదమును జేర్చివేగ ♦ నార్యులొసంగన్
భూమినిశోణిత పైత్యము
నామముజెడు నందివాహా ♦ నగసద్గేహా॥

గీ॥ కరము మంజిష్టి తెల్లసు ♦ గంధిపాల
తేనెమైనము గుగ్గుల ♦ మానిసమము
తైలమందున పచియించి ♦ దద్దురులకు
బూయ పుండ్లకు మానును ♦ బురవిదారి॥

గీ॥ అడ్డసర తిప్పతీగెల ♦ నాముదంపు
వేరు వీనిసమంబులు ♦ వేగగాచి
జేర్చి హేరండతైలము ♦ శీఘ్రగతిని
గ్రోల శోణితపైత్యపు ♦ గుణముఁగుదురు॥

పైత్యదద్దుర్లకు.

గీ॥ గాత్రమున భూతిబులిమియు ♦ గప్పమేలు
గొంగళిని చింతపండున ♦ గూర్చి జీర
నలపి దినుపించ నావెల ♦ గల చిగురున
జీరపచియించి బిందుక ♦ సారముగొన
పైత్యదద్దురులను బాపు ♦ ఫాలనేత్ర॥

క॥ వాసాదళరసమేనియు
జేసి కషాయమునుగాని ♦ శీఘ్రమొసంగన్
గాసిల్లు రక్తపిత్తపు
దోసంబులు బాసిచనును ♦ దుష్టవినాశా॥

శోష. త్రిదోషజనిత వాంతులకు.

గీ॥ యష్టిమధుకము చెంగల్వ ♦ కోష్టు మజ్జి
చిగురు లాజలు ముస్థలు ♦ జేసి చూర
తేనెలో జేర్చి మాత్రల ♦ పూనిజేసి
గొనిన దాహంబు వాంతులు ♦ గుదురుపడవె॥

గీ॥ నాగకేసర ముస్థలు ♦ రేగుపల్కు
చారపప్పును గంధపు ♦ చూర యేల
కులును పేలాలు ద్రాక్షబి ♦ ప్పలి లవంగ

ముల సమంబుల చూర్ణించి ♦ గలపి దాన
ఖండశర్కర తేనెతో ♦ క్రమమొసంగ
శోషలెల్లహరించును ♦ శేషభూష॥

తా॥ లాజలు=వరిపేలాలు ఖండశర్కర=పంచదార తక్కినది సులభము.

ఎక్కిళ్ళకు.

క॥ కణధాత్రి నాగరంబుల
దనరిన చూర్ణంబు పంచ ♦ దారయు తేనెన్
గొన హిక్కలు మానవె ధర
దిననాయక శశిరధాంగ ♦ ధీరశుభాంగా॥

మయూరభస్మము.

ఉ॥ ఏలకికాయలు న్నెమలి ♦ యీకెలు నక్కలకట్ట బిప్పళుల్
మేలగు శొంఠి వోమములు ♦ వెల్గలపత్రియు జీలకఱ్ఱలన్
వీలుగ పట్టుగుడ్డనిడి ♦ వేచుకభస్మమొనర్చి తేనెతో
గ్రోలిన ఛర్ది హిక్కలిల ♦ గూలును శైలశరాసనా భవా॥

కాలిన పుండ్లకు.

గీ॥ నీరుసున్నము తేటలో ♦ నారికేళ
తైలమును జేర్చి జిలుకుచు ♦ బులిమిరేని
కాలినటువంటి బాధల ♦ మేలొసంగు
దీని నవనీతమందురు ♦ దీనపోష॥

విషూచి (కలరా) చికిత్సలు.

గీ॥ శుద్ధబలిజీర బిప్పలి ♦ శొంఠి మరిచ
సైంధవంబులు వెల్లుల్లి ♦ చక్కనైన
రామఠంబులు పిచుమంద ♦ రసముగాని
మాతులుంగ రసంబున ♦ మర్దనంబు
జేసి మాత్ర లొసంగిన ♦ శీఘ్రగతిని
వాంతిరేచన శూలలు ♦ బాగుపడును॥

తా॥ శుద్ధిజేసిన గంధకము జీలకఱ్ఱ పిప్పళ్ళు శొంఠి మిరియాలు సైంధలవణము

వెల్లుల్లి మంచియింగువ యివి వేపచక్కరసముతోగాని మాదీఫల రసముతోగానిమర్దించి మాత్రలగట్టవలయును.

గీ॥ మిరపవిత్తులు యింగువ ♦ మిరియములను
సమములర్ధము యోమము ♦ ర్ధమగు నార్ద్ర
కర్పురమునందు సగమగు ♦ గలపి నల్ల
మందు కస్తురిచిన్నంబు ♦ మర్దనంబు
సలపి యల్లపురసముచే ♦ గుళిక లెలమి
గొన విషూచుల జీర్ణముల్ ♦ గుదురుపడవే॥

గీ॥ లలిత యింగువ వస బిడా ♦ లవణ నాగ
రంబు లోమము బిందెక ♦ రకలునొకటి
రెండు వరుసగ భాగము ♦ లుండజేసి
చూర్ణమను పానములగొన ♦ సోలుకలర॥

తీటగజ్జి రొంటిగజ్జి (పామ) చికిత్సలు.

గీ॥ మరిచ కస్తూరిపసపులు ♦ మణిశిల బలి
పసపు జీరద్వయంబును ♦ పాదరసము
గంగసింధూరమివి గొట్టి ♦ గరిటలోన
జేర్చి నేతిని వైచియు ♦ చెలువుమీర
సర్వతీటలు మానును ♦ సర్పభూష॥

తా॥ మిరియాలు కస్తూరిపసపు మణిశిల గంధకము పసపు జీలకర్ర నల్లజీలకర్ర పాదరసము గంగసింధూరము యివి నేతిలోజేర్చి యినుముతో మర్దించవలయును ముందు గంధకము పాదరసము నూరవలయును మరియుదీనిలో తగరపువిత్తులు హారిదళముతంగేడు విత్తులు జేర్చిన మేలు.

క॥ తిరమగు దంగేడాకును
బెరుగును రుబ్బుచును బూయ ♦ బిడ్డల కొప్పుల్
మరి గుంటగల్గరాకుప
సరు నలదగ మానుపామ ♦ సర్వవిభూషా॥

గీ॥ బలిరసంబులు దుత్తూర ♦ వారితోడ
నూరి తైలంబునను జేర్చి ♦ సారెసారె

కలద పామలు హరియించు ♦ జిలలుమాను
విమల కరిచర్మచేల శో ♦ భితకపాల॥

తా॥ గంధకము రసము యివి ఉమ్మెత్తాకు రసముతోనూరి నూనెలోగలపి లేపన మొనర్చవలయును.

క॥ నీరుడు గింజల పప్పును
జేరిచి పులిచల్లలోన ♦ క్షితినూరుచు వే
సారక బూసిన మాను శ
రీరమునం గల్గు జిలలు ♦ శ్రీగిరిజేశా॥

క॥ జిల్లేడు బాలు బూసిన
బల్లిదపామలు హరించు ♦ బాగుగనట్లే
చల్లను జిల్కిన కవ్వము
మెల్లగ గీకుచును బూయ ♦ మేలగు నెందున్॥

చ॥ క్రమముగ నాముదంబునను ♦ గల్పుచు సున్నము నూరిబూయనా
నమరును నాగమల్లెరస ♦ మట్టులొనర్పగ మూరుకొండప
త్రములను నూరి బూసినను ♦ తప్పక మేలగు గజ్జితీటలున్
స్థిమితముగా నలందదగు తీటల ♦ కుక్కపుగాకు సారమున్॥

ఎంగిలిచిరుగుడు (ఇది పల్లెకలుగాలేచి జిలపుట్టును.)

క॥ చిగిరింత పసరుబూసిన
దగు నుదయము పాచియుమ్మి ♦ తలపగ రుద్రా
యొగిబెల్లమలద నెంగిలి
చిగురుడు లెల్లం దొలంగు ♦ శీఘ్రమె రుద్రా॥

మూలవ్యాధి చికిత్స.

గీ॥ తిలలు కరకలు జీడిగిం ♦ జలు సమములు
ప్రాత బెల్లము యిబ్బడి ♦ బండపైన
మర్దనము జేసి సేవించ ♦ మాత్రిలెలమి
కడుపుబల్లలు మూలరో ♦ గములు జ్వరము
పాండువులు మేహదగ్గులు ♦ బాగుపడును॥

గీ॥ కంద ముల్లంగి గడ్డలు ♦ గాంచ నడవి
కంద మూలంబులను ద్రెంచి ♦ గ్రిందుపరచు
రావి వేపచిగుళ్ళను ♦ రాతిపైన
నూరి గుదమున గట్టిన ♦ మీరవెందు॥

కాళ్ళు చేతులు పగిలినందుకు.

గీ॥ మైనమును గుగ్గిలంబును ♦ తేనె గుడము
సైంధవంబును మేలగు ♦ సర్పి కావి
రాయిసమములు కరిగించి ♦ బూయ కాళ్ళ
పగుళులెల్లను మానును ♦ పార్వతీశ॥

తా॥ మైనము గుగ్గిలము బెల్లము యివి కరగించి నెయ్యి తేనెలు బోసి అందు సైంధలవణము కావిరాయి యివి నూరి కలుపవలయును.

గండమాలలకు.

గీ॥ దంతివేరులు బెల్లము ♦ తండులములు
నగ్ని భల్లాతకిఫలంబు ♦ లన్నభేది
నూరి జిల్లేడుబాలతో ♦ మీరిబూయ
గండమాలలు మానును ♦ కాలకంఠ॥

తా॥ దంతివేళ్ళు బెల్లము వాయువిడంగములు చిత్రమూలము జీడిగింజలు అన్నభేది యివిజిల్లేడుబాలతో మర్దించవలయును.

కంఠరోగ చికిత్స.

గీ॥ కటుకరోహిణి చిరుబొద్ది ♦ కౌటజములు
యతివస గుడూచి ముస్థలు ♦ స్థితినొకటిగ
గాచి క్వాథంబు దాసిలో ♦ గలపి తేనె
ధేనుపంచితముల ద్రాప ♦ మాను కంఠ
రోగములు దీనజనపోష ♦ భోగిభూష॥

తా॥ కటుకరోహిణి అగరుశొంఠి కొడిశపాలవిత్తులు అతివస తిప్పతీగ తుంగగడ్డలు యివి కషాయముగాచి తేనెతోగాని ఆవుపంచితముతోగాని యొసంగవలయును.

అమ్లపైత్య చికిత్సలు.

గీ॥ అబ్జలత భృంగి త్రిఫలము ♦ లడ్డసరము
వేము పర్పాటకము నేల ♦ వేము చేదు

పొట్ల వీని సమంబులు ♦ పొసగగాచి
తేనెజేరిచి గ్రోలిన ♦ మాను నామ్ల
పిత్తములు కల్మష వినాశ ♦ కృత్తివాస॥

తా॥ తిప్పతీగె గుంటకల్గర కరకతాడి యుసిరకలు అడ్డసరము వేపచెక్క పర్పాటకము నేలవేము చేదుపొట్ల యివి కషాయము బెట్టవలెను.

క॥ అతులిత తిప్పరసంబును
సిత నవనీతజము లరసి ♦ జేర్చి వైద్యుల్
సతతంబు ద్రాప పైత్యపు
వెతలెల్లను దీరు వేగ ♦ విశ్వాధీశా॥

క॥ తిప్పరసంబున మాక్షిక
మొప్పగమిశ్రమ మొనర్చి ♦ యోపికనివ్వ
గుప్పునుగూలును శ్లేష్మము
లప్పా పైత్యంబులణగు ♦ నబ్ధినిషంగా॥

నారికేళ ఖండం.

సీ॥ ఇరువుగా పచ్చికొబ్బరితునకలెన్మిది, ఫలములు ప్రస్థంబు పంచదార
నారికేళపుఫల నీరంబుప్రస్థంబు, నావునే యెన్నగా నైదుఫలము
లును నాగరపుచూర్ణ మును నొక్కకుడుపంబు,ప్రస్థార్థమునుతేనె బాననుంచి
సన్నపు సెగపైన తిన్నగాగాచియు, త్రిఫల ముస్థాఫల త్రికటుకములు
జీలకఱ్ఱయు నల్ల జీలకర్రయు చతు, ర్జాతకంబులును విఖ్యాతిధనియ
ములు రెండుకర్షక ములుగాగ వేర్వేరు, పొడిజేసి యందులో బోసి లేహ్య

గీ॥ పక్వముగ వండి తుల మెత్తు ప్రతిదినంబు । గ్రోల శూలామ్లపిత్త హృ ద్రోగరక్త
పైత్యములు మాను గుఱ్ఱము పగిది బలియు । గాంచనిది నారికేళాఖ్య ఖండమనఘ॥
(శరభరాజీయము)

తుయలకు.

గీ॥ కొంతపేల్చినట్టి ♦ కొంతపేల్చక నున్న
పటికిసమము జేర్చి ♦ పట్టుగాను
వెన్నవలెను నూరి ♦ సున్నపుతేటతో
గుళికలెలమిజేసి ♦ గొనినమేలు॥

గీ॥ పటికిపొడిని మంచి ♦ పానీయముల ద్రాప
క్షయలబాపి వేగ ♦ సంతసంబు
గూర్చుజీవములను ♦ గురుసత్వసంపద
ఫాలనేత్ర దివ్య ♦ వ్యాళసూత్ర॥

ఉ॥ గూరిచి శర్కరన్ విమల ♦ కుంకుమపువ్వును కర్పురంబు క
స్తూరిని పాకుబట్టుచును ♦ తోయములందున నింబపత్రముల్
జేరిచి వండి దింపి యవి ♦ చేతులనొక్కటి దీసి పాకునన్
దారసి ముంచి దేసకది ♦ యారగబెట్టి క్రిమేణ హెచ్చగన్
వారక గొన్న కుష్ఠములు ♦ బాయును దేహము శుభ్రమౌ శివా॥

అశ్మరీమూత్రకృచ్ఛ్ర చికిత్సలు.

గీ॥ దూలగోవెల యుసిరక ♦ రేలపట్ట
కాచవేళ్ళును పల్లేరు ♦ గాయలందు
దగిన పాషాణ భేదియు ♦ దర్భవేళ్ళు
గాచి మాక్షికమున నివ్వ ♦ గా హరించు
మూత్రకృచ్ఛంబు లెల్లను ♦ భూతనాథ॥

తా॥ దురదగొండివేళ్ళు ఉసిరకవరుగు రేలచెక్క కామంచివేళ్ళు పల్లేరు గాయలు కొండపిండివేళ్ళు దర్భవేళ్ళు తక్కినది సులభము.

గీ॥ కణశిలాజితు లేలకి ♦ క్వాయవిత్త
నములు పాషాణభేదియు ♦ సమముచూర
జేసి బెల్లముగల్పుచు ♦ శీఘ్రముగతిని
త్రాగ బియ్యపు కడుగుతో ♦ దగ్ధమగును
మూత్రకృచ్ఛంబు లెల్లను ♦ భూతనాథ॥

సీ॥ క్షారద్వయంబును సైంధవంబును మోడి, ఖండలవణము నాగరము మంచి
చెవ్యంబు మిర్యాలు చిత్రమూలము వస, పెన్నేరు పిప్పళ్ళు పెద్దసోపు
కచ్చూరములు తాని కాయలు యింగువ, తామరదుంపలు ధాన్యకంబు.
పుల్లప్రబ్బలియజామోదముకరకలు, చింతాకు యాపాఠ జీలకర్ర
సౌవర్చలవణము సమములుచూర్ణించి, గ్రోల, నశ్మరిజాతి గుణముమాను

గీ॥ పాండుశూలలు ఛర్దులు బాగుపడును, హిక్కమలబద్ధకంబులు స్రుక్కిచనును
నిండుగళరోగ ప్లీహము లండవృద్ధి, లెల్లహరియించు ఘనవృష భేంద్రవాహ॥

తా॥ క్షారద్వయము=యవక్షారము సజ్జక్షారము ఖండలవణము= బిడాలవణము నాగర=శొంఠి, ధాన్యకము=ధనియాలు, పాఠ=చిరుబొద్ది, తక్కినది సులభము.

గీ॥ దూలగోవెల మూలముల్ ♦ రేలవేళ్లు
కరకపల్లేరుగాయలు ♦ గాంచి కొండ
పిండివేరుల క్వాథంబు ♦ బెట్టి తేనె
గలపి త్రాగిన కుఛ్రిముల్ ♦ దొలగు రుద్ర॥

అగ్నిమాంద్య చికిత్సలు.

గీ॥ నిమ్మఫలసార మల్లపు ♦ నిజరసంబు
సమము గూరిచి దానిలో ♦ సైంధవంబు
గలపి భోజనపూర్వము ♦ ఘనులు ద్రాప
నగ్నిదీపనమిచ్చు భ ♦ వాబ్ధిశోష॥

గీ॥ అమల రామఠ జీరద్వ ♦ యంబు త్రికటు
కము లజామోద మిందుప్పు ♦ సమము లరసి
చూర్ణమొనరించి నేతితో ♦ జొనపి భోజ
నముకు ముందుగ సేవించ ♦ విమలమాను
భూరిమందాగ్ను లెల్లను ♦ భోగిభూష॥

తా॥ మంచి యింగువ జీలకర్ర నల్లజీలకర్ర శొంఠి పిప్పళ్ళు మిర్యాలు అజామోదము యిందుప్పు యివి చూర్ణమొనరించి నేతితో సేవించవలయును.

గీ॥ చిత్రమూలము యోమము ♦ చింతపండు
త్రికటుకంబులు కరకబిం ♦ దెలును రెండు
జీలకర్రల జామోద ♦ సింధుజబిడ
రుచక తండులముల చూర ♦ రుచినొసంగి
శూలమందాగ్నులను మాన్పు ♦ శూలపాణి॥

తా॥ సింధుజ=సైంధలవణము, బిడ=బిడాలవణము, రుచక=సౌవర్చలవణము, తండులములు=వాయువిడంగములు. తక్కినది సులభము.

గీ॥ దివ్య సైంధవ బర్బర ♦ దీప్యకములు
మాగధీ నాగరంబులు ♦ భాగవృద్ధి
కరకలివిపాళ్ళు పదునైన ♦ బరగు చూర
గొనిన మందాగ్ని శూలలు ♦ గూలురుద్ర॥

తా॥ సైంధలవణము భా ౧ అజామోదము ౨ ధనియాలు ౪ పిప్పళ్ళు ౮ శొంఠి ౧౬ కరక్కాయలు భా ౧గి వీనిని చూర్ణమొనరించవలయును.

క॥ పేలంబులుగా మేలా
వాలను వేయించి మట్టి ♦ పాత్రను నీరుఁ
కాలము బుచ్చుకబో యుచు
గ్రోలి నజీర్ణములుదూలు ♦ కుధరనివాసా॥

ఉ॥ జీరయు నీరుసున్నమును ♦ జేరిచి హస్తమునందు రుద్దుచుఁ
నీరము వెచ్చజేసిగొన ♦ నిర్మలమందునజీర్ణ పైత్యముల్
కోరిక మేలు శొంఠినొన ♦ గూరిచి పెంచుక సైంధవంబు జం
బీరరసంబులఁ వయిచి ♦ బెట్టిపొయిఁ రసమింకగాంచి వే
సారక చూరగొన్న హర ♦ సర్వయజీర్ణములారు పైత్యముల్॥

గీ॥ ఉప్పు కరివేము మిర్యము ♦ లొప్పనూరి
చల్లతోగొన మందాగ్ను ♦ లెల్లదొల్గు
కుమ్ములోబెట్టి శొంఠిన ♦ గూర్చి యుప్పు
నల్పి చూర్ణము భోజన, ♦ సమయమునను
గొనిన మందాగ్ని పైత్యముల్ ♦ గూలు రుద్ర॥

గీ॥ వైచి గోక్షీరముల రాత్రి ♦ వంటకంబు
శొంఠి లవణపు చూరల ♦ శుభ్రముగను
తోడు బెట్టుచు నుదయంబు ♦ వేడుకలర
గుడువ మందాగ్నులెల్లను ♦ గూలు నభవ॥

విద్రధి చికిత్స.

గీ॥ మంచియోమము యులిమిడి ♦ మానిపసపు
రాత్రి శాలవ చర్మము ♦ రావిపట్ట

గాచి దగజోళచూర్ణము ♦ గలపి ద్రాప
కడుపుబల్లలు ప్లీహముల్ ♦ కడకు దొల్గు॥

తా॥ ఓమము యులిమిడిచక్క మ్రానిపసపు పసపు మునగపట్ట రావిచెక్క వీని కషాయములో శుద్ధిజేసిన బోళచూర్ణము జేర్చవలయును.

హృద్రోగ చికిత్స.

క॥ క్షితి మద్దిపట్టరసమున
ఘృతముఁ జేరిచి యొసంగ ♦ గుణమగునెందుఁ
సతతము హృద్రోగంబుల
వెతలందున దేవదేవ ♦ విశ్వాధీశా॥

దంతరోగ చికిత్సలు.

క॥ తమిపొగడ పట్టబాగుగ
నమలిన చలనంబు యుడిగి ♦ నయమగు నెందుఁ
క్రమమొప్పగట్టి వడు దం
తములెల్లను పాపనాశ ♦ దనుజ వినాశా॥

ఉ॥ దండిగ మజ్జిపాలగొని ♦ దంతములెల్లను రుద్ద మేలగుఁ
దుండిగవేరుచే సరిగ ♦ దోమ నచంచలమా రదంబువే
ఖండిత దుగ్ధవృక్షముల ♦ కాష్ఠములట్టుల గాన్గ పుల్లచే
మండలమైన దోమినను ♦ మానును రక్తము పోట్లు సర్వముఁ॥

గీ॥ జీరనాగర కరకలు ♦ జేర్చి బాగు
పొడిని లవణంబు నూరుచు ♦ బోసిబుడ్డి
దంతములు దోముచున్న పై ♦ త్యంబులణచు
నోటికారోగ్యమగు వేద ♦ ఘోటశూలి॥

ఊరుస్తంభ చికిత్సలు.

గీ॥ జీడి విత్తులు తెల్లగ ♦ జ్జేరు వేళ్ళు
తిప్పలత పిందె కరకలు ♦ దేవదారు
గాచి దిశమూలముల చూర ♦ గలపి ద్రాప
దలగు నూరువులందు వా ♦ తంబులెల్ల॥

చిత్తచాంచల్యమునకు.

క॥ భువి దురదగొండి వ్రేళ్లను
రవులకొనఁ బ్రోయ్యిసెగను • రహిఁగాచియు నా
గవి సర్పి జేర్చియొసగిన
దవిలిన మతి విభ్రమంబు • దారిదొలంగుఁ॥

క॥ నిమ్మరసమంటి నెత్తిన
నెమ్మదిగా నీటి ధార • నియతినిబోయఁ
దిమ్మదిరుంగును పిచ్చుల
ముమ్మాటికి వాస్తవంబు • మునినుత చరణా॥

మొటిమలు.

సీ॥ మఱ్ఱియూడలకొన లమ్మంజిష్టిలొద్దుగ, శ్రీగంధమతివస చిరుశనగల
పిండి బూరుగముండ్లు బెంపొందు చెంగల్వ కోష్టు వీనిని సరి గూర్చిధేను
క్షీరంబులను వైచి జేసిమర్దనమును మోమునకల దిన మొటిమలెల్ల
హరియించు వేగమె మరిగారగుజ్జును నీరంబుతో జేయ నిర్మలమగు

గీ॥ దగినవస లొధ్రి పట్టయు ధాన్యకముల । నీటితోనూరి ముఖమును నేర్పునలద
మొటిమలెల్లను హరియించి పూర్ణచంద్ర । వదన మొప్పును వృషభేంద్రవాహ దేవ॥

క॥ విసరి దగ సున్నిపిండిని
పొసగఁ సరిగాను బుడ్డ • బుడుసాకును సం
తసమంద నలుగుబెట్టిన
వెసమంగులు మొటిమలెల్ల • విమలముగావే॥

వాపులకు.

సీ॥ తెల్లనివస శొంఠి దేవదారతివస గుమ్మడు,రాస్నము గూర్చిసమము
కల్కముగావించి గలపి సరస్వతి, యాకురసంబును నష్టభాగ
ములు పాళ్ళునాలుగు సలిలంబులనుగల్పి, నూనియజేరిచి మైనపక్వ
ముగ గాచి లేపన మును జేసి నను మరి, కటుకరోహిణిశొంఠి గలపి నేల
వేము చూర్ణముజేసి విమలోష్ణజలమున, పానంబుజేయనా పసపు పెద్ద
ములక చెవ్యము చిత్ర మూలము పిప్పళ్ళు,ముస్తలు నాగర మోడి జీల
కఱ్ఱ యగరుశొంఠి గలపి సమంబులు చూర్ణంబుగావించి సొంపుమీర

గీ॥ వేడినీళ్లతొ ద్రాపిన వేగవాపు । లెల్లహరియించువాతముల్ దుల్లిపడును
జీర్ణకోశంబు చక్కనౌ చిన్మయహర । వ్యాఘ్రచర్మాంబరాధర వ్యాళభూష॥

తలపోట్లు కర్ణరోగములు.

సీ॥ తంగేడువిత్తులు చంగల్వకోష్టును శిగ్రుమూలంబును చేతిపొట్ల
విషబొద్దినాగర విమలాముదపువేరు పులికడుగుననూరి తలకుగట్ట
పోట్లు హరించును బూసినేతినిపండు జిల్లేడుయాకుకు సెగనుగాచి
పిండి రసమొకింత యుండగ నుష్ణము చెవిలోనబండిన శీఘ్రగతిని

గీ॥ పోట్లుహరియించునింగువ పొడినిశొంఠి । సైంధవంబును వెల్లుల్లి సారమైన
నూనెలోజేర్చి గాచియు వీనులందు । విడువ పోట్లు హరించును విశ్వనాథ॥

క॥ మిరియాల చూర నేతిని
వర తులసీదళరసంబు • వైచి యొసంగఁ
హరి తన భక్తుల దోషము
హరియించినభంగి వాత • హరణమొనర్చుఁ॥

ఉ॥ బెట్టైన మాడుసఁ తురక • వేపదళంబుల పైత్యమారదే
గట్టిన వావిలాకుతల • గల్గిన వాతపు పోట్లుమానవా
పట్టుగ నల్పివామిట ను • పాయముగా శిరమందునుంచినఁ
మట్టుగ సర్షపంబుల స • మంబుగ దూసరవేరు సాదుచుఁ
పట్టునువైవగా ముఖము ప్రక్కల • శీర్షమునందు మేలగుఁ॥

గీ॥ వేడిసాదంబుతోనైన • వెచ్చజేసి
నట్టిలవణంబుతోగాని • పట్టుగాచ
నణగు జిల్లేడు పుప్వల • నవుడు తైల
మునను వేయించి గాచిన • యణగు పోట్లు॥

కామవృద్ధి చికిత్సలు

గీ॥ మద్యపానము బువ్వుల • మాలలను ధ
రించుట విలాసవతుల లా • లించుటయును
ఉపవనంబుల దిరుగుట • యొప్పు మృదుల

గాన మాలించుటయు తృప్తి ♦ గా భుజించు
టయు విడియ మాడి చెవులు ♦ నయము దేవ॥

మదనోపదేశికమునకు.

క॥ స్పష్టమగు తేనె నేతుల
యష్టిక చూర్ణమును జేర్చి ♦ యార్యులొసంగన్
పుష్టిని జెందుచు వనితల
కష్టము లేకెందు గెలచు ♦ గౌరీనాథా॥

మాషాది మోదకము.

సీ॥ పరిశుభ్ర మినుముల పప్పుగోధుమ యవలు కణతండులములొక్కొక్క ఫలములు
జేసి చూర్ణము నెయ్యి జేర్చి సగంబుగా శర్కరసమము మిశ్రమ మొనర్చి
ఫలము లిర్వది నీరు గలపి పాకముబట్టి చూర్ణంబువైచుచు శుభ్రముగను
గలియబెట్టుచు దింపి ఫలము మోదకముల నొనరించి రేపు మాపులను దినుచు
గీ॥ నాలుగుఫలంబులుగ నావు పాలుద్రావి। పులుసు కారము విడచిన పురుషు లెలమి
పెక్కువనితల సంతోష బెట్టగలుగు। పూర్ణతరమగు మాషాది మోదకములు॥

తా॥ కణ=పిప్పళ్ళు తండులములు=వాయువిడంగములు తక్కినది సులభము.

గీ॥ సమము యష్టికకణములు ♦ చల్లపిల్లి
గడ్డలును నేలగుమ్ముడు ♦ గడ్డలరసి
జేర్చి వెదురుప్పు చూర్ణము ♦ సితయుతముగ
నొసగ ముదుసలికైనను ♦ కుసుమబాణ
ములను దాకుచు రతిగోరు ♦ బురవిదార॥

తా॥ యష్టిక=యష్టిమధుకము కణ=పిప్పళ్ళు తక్కినది సులభము.

గీ॥ సన్నపల్లేరు గాయల ♦ సమ మమలక
వరుగు జేరిచి చూర్ణము ♦ సరిగ జేసి
సర్పి శర్కరలా తిప్ప ♦ సత్తు వైచి
గోల పురుషత్వ మమరును ♦ ఫాలనేత్ర॥

తా॥ అమలకవరుగు = ఉసిరకపప్పు, సర్పి = నెయ్యి, శర్కర= పంచదార,
తక్కినది సులభము.

చ॥ ధరణి బిదారి చూర్ణమును ♦ దానిరసంబున యిర్వదొక్కటిన్
నరయుచు భావనల్మరియు ♦ నట్టులె మర్దన జేసి యారని
చ్చిరహితులంబు నర్ధమును ♦ జేరిచి తేనె ఘృతంబు రెట్టిగా
సరణిని గ్రోల వృద్ధియగు ♦ చక్కగ వీర్యము పార్వతీధవా॥
తా॥ బిదారి = నేలగుమ్మడి గడ్డలు, ఘృతము=తేనె, తక్కినది సులభము

గీ॥ నేలగుమ్మడి చూర్ణము ♦ నెయ్యి తులము
తేనె యర్ధతులంబును ♦ పూనిగల్పి
యనుదినంబును నత్తిపం ♦ డుతదినిన
దనరు ముదుసలికైన య ♦ వ్వనము రుద్ర॥

గీ॥ ఖాండివేయించి మినుముల ♦ పిండిజేసి
కల్లుబెల్లము జేరిచి ♦ గవిఘృతంబు
ముద్దలను జేసి ప్రతిదిన ♦ మునను గొనిన
బలము గల్గును మిక్కిలి ♦ ఫణివిభూష॥

గీ॥ పది ఫలంబులు మేల్దోస ♦ పప్పు జీల
కఱ్ఱ పల్లేరు గాయల ♦ కాస్సి కాహు
బూడ్దబావిలి విత్తులు ♦ బోసి ధాన్య
కముల మూడేసి ఫలములో ♦ క్కపడి నీరు
వైచి సారము బింకుక ♦ బంచదార
సమము జేరిచి పాకము ♦ సల్పిగొనిన
మూత్రకృచ్ఛము లశ్మరుల్ ♦ మూత్రబంధ
నములు మేహములెల్లను ♦ నయముగా వె॥

గీ॥ అయిదు ఫలములు నీటిలో ♦ నగిశవిత్తు
లన్నిఫలములు జేరిచి ♦ యర్ధముగను
గాచి శర్కర షర్బతు ♦ గాను దింపి
గొనిన మేహములశ్మరుల్ ♦ గూలు నభవ॥

ఉ॥ చక్కగ శుక్రవృద్ధికి ర ♦ సాయన చూర్ణము లేహ్యపాకముల్
లెక్కకు మించి గన్పడిన ♦ లేవు యథాస్థితి బారజూచినన్

చక్కెర నెయ్యి పాలకు ర ♦ సంబులు నీడగు నట్టి వెవ్వియుఁ
నిక్కము వైద్యవర్యులిది ♦ నెమ్మదిగాదలపోసి చూడనౌ॥

స్త్రీల వ్యాధులు.

సీ॥ కర్పూర శిలభూతి గైరికంబునుపూట కారుమావలయెత్తు నీరములతొ
కలకండ పెన్నేరు గడ్డలచూర్ణము గలపిపూటకుతుల ఖిలను గొనిన
మావంతునతుమ్మ బంకరుసూత్ తెల్ల గుగ్గిలంబును నొన గూర్చి సార్ధ
ద్వయము పోకలను మర్ధనజేసి బిళ్లల సల్పిదానిమ్మ క షాయమునను
గీ॥ పానమునుజేయ కుసుమము ల్బాయుటురుద । పంచదారయు కస్తూరి పసపుధాత్రి
చూర్ణమున తెల్పు నెరుపులు చురుకు లెల్ల । మానునంబర కేశయు మామహేశ॥

అనుపానములు.

సీ॥ శూలకింగువసర్పి శోభిల్లుజీర్ణజ్వ రమును బిప్పలితేనె లమరువాత
ములకు తెల్లని గడ్డ లలిసర్పిశ్వాసకు త్రికటుకంబులు తేనె సుకరమగును
తలవేకులకు జెల్లు తమలపాకులు మిరి యాలు మేహములకు జాలుత్రిఫల
ఖండశర్కరతతి క్రమమగుదోమత్ర యములకు నల్లము సుమరసంబు
జ్వరమును ముస్థలు పర్పాటకంబును గ్రహాణికి తేనె తక్రములు విషము
నకు హేమభస్మము సకలవాంతులకగు వరిపేలములపేయ వైద్యులెలమి
గీ॥ కొడిశయతిసార బుజలకు గుణము నిచ్చు । నవనిశోణితపైత్యము కడ్డసరము
క్రిములకును తండులంబులు మిమలజీడి । పిత్తులొమూల రుజలకు కృత్తివాస॥

తా॥ సుమరసము=తేనె తక్రములు=చల్ల హేమభస్మము=బంగారుభస్మము తండులములు=వాయువిడంగములు తక్కినదిసులభము.

నారికురుపులకు పరమౌషధిక్రియలు.

ఉ॥ మేలగు కేకిచంద్రికము ♦ బేర్మిని గైకొని వైద్యులెంతయుఁ
గాలిచి జేసిభస్మమును ♦ గల్పుచు వెన్నను లోనికివ్వగా
గూలగ నారులన్వెలికి ♦ గొబ్బునదీయును పుండుమాన్పునా
వేళనె సూ? రహస్యమగు ♦ వేదతురంగవిరించిసన్నుతా॥

తా॥ కేకిచంద్రికము=నెమలియీకెనందుగల మధ్యభాగము.

చ॥ దిరిసెనపాకు నాముదము ♦ దిన్నగనల్పుచు కట్టుగట్ట సం
త్వరగతిబట్టి నారులను ♦ బాపుచు జీవము నెట్టుబెట్టికిఁ

బరగెడు మెరదిుండిగపు ♦ పచ్చివియాకులనూరి వండి సు
స్థిరముగగట్టమాను వడి ♦ సింధుసిమంగపురారి శంకరా॥

గీ॥ వానపాముల ♦ చల్లలోనానబెట్టి
దీసి బెల్లముతోనల్పి ♦ దినుచు మూడు
దినములందున గుళికల ♦ దృప్తిపాలు
యన్నమునగొన నారులు ♦ సన్నగిల్లు॥

గీ॥ సబ్బునీరుల్లిపాయల ♦ సన్నగాను
తరిగి జేరిచి మేలగు ♦ తైలమందు
గాచి సీసానుబట్టియు ♦ జూచియభిని
సాది పట్టిని వేయంగ ♦ సాధ్యమగును॥

గీ॥ సార్ధపావుసేరు ♦ సర్పిని కుండలో
జీడిగింజలెలమి ♦ జేసి తునక
లమర నాల్గుతులము ♦ లగ్గిపైగాచియు
సబ్బుగల్పిబూయ ♦ సాధ్యమగును॥

క॥ వెల్లుల్లి మూడుతులములు
సల్లలితపుమేకక్రొవ్వు ♦ సార్ధముగొనుచుఁ
మెల్లగనూరుచుబూసిన
చిల్లినివెడలంగతావు ♦ చించును రుద్రా॥

క॥ తెగనీకనారి కడుచ
ల్లగ పుల్లకు జుట్టుచుండ ♦ లాభముదేవా
తెగినయెడ కష్ట బెట్టును
దగు జాగ్రతగానుచూడ ♦ ధర్మము వైద్యుల్॥

క॥ సాలీడుగ్రుడ్డు వెతకియు
తైలమునఁ జేర్చి గాచి ♦ దానిచెవులలో
వీలుగ బిండినమానును
శూలలు నిముషంబులోన ♦ శోభితగాత్రా॥

క॥ ఫాలవిలోచన సురముని
పాలాబుధవినుత పాత్ర ♦ పాండురగాత్రా
బాలేందుమకుట దీపిత
శూలాయుధ విజయవాడ ♦ సుందరగేహా॥

మాలినీ॥ ఫణికుల పతి హారా ♦ పార్వతీ చిత్తచోరా
దనుజ మదవిభంగా ♦ ధర్మమార్గానుషంగా
దినకరశశినేత్రా ♦ దిక్పతిస్తోత్రపాత్రా
ముని హృదయ వికాసా ♦ భూతనాథాద్రివాసా॥

వసుధావృత్తము.

కనకాద్రి శరా, సనకామహరా, వనజారి కిరీటనగారినుతా॥

కుమారలలితా వృత్తము.

స్మశాననిలయా యం కుశారిపుమదేభా
వశీకరణభూతా విశాలహృదయేశా॥

గద్య.

ఇయ్యది వైశ్యకుల క్షీరసాగర సుధాకర శత్రువర్గభీకర కౌండిన్యస గోత్ర పవిత్ర బసవయ సుబ్బమాంబా ప్రియపుత్ర కంకిపాటి తాతయార్యసరమాంబా దుహిత్రి సుజనమిత్రిబంధుజనాప్త వెంకట సుబ్బరాయ గుప్త ప్రణీత ధన్వంత్రి వైద్యలహరీ.

తృతీయవీచి.

ఓమ్.
శ్రీమద్ధన్వంత్ర్యై నమః

ధన్వంత్రీ వైద్యలహరీ.

చతుర్థవీచి.

శ్రీకాత్యాయని హృదయ వ
శీకర కనకాద్రిచాప ♦ చిన్మయ దీపా
కాకోదర రాడ్భూషణ ని
శాకర మౌళీశనుత ది ♦ శాంపతి శర్వా॥

బాలరోగ చికిత్సలు.

వాతగుణోత్పత్తి.

గీ॥ అనుములుద్దులు కందులు ♦ యెనుముపాలు
పుల్లమజ్జిగ శనగలు ♦ బెల్ల మరటి
నెయ్యి టెంకాయ చేపలు ♦ నిసువు తల్లి
దినిన వింశతివాతముల్ ♦ దనరుచుండు॥

తా॥ అనుములు అలచందలు కందులు బఱ్ఱెపాలు పులిమజ్జిగ శనగపప్పు బెల్లము అరటికాయలు నెయ్యి కొబ్బరి మత్స్యములు ఇవిబిడ్డతల్లులు భక్షించిన ఇరువదివాతములు బుట్టుచుండును.

వాతగుణకారణములు.

గీ॥ తెల్లగను చల్లగను తేట ♦ నీళ్ళవలెను
యున్నదుర్గంధములచేత ♦ నొప్పుభేది
కాళ్ళుచేతులు చల్లనౌ ♦ కనులుగుంట

లగును నాలుకచమ్మారు ♦ మొగము తెల్ల
బడును మైకము వాంతులు ♦ పాలుద్రావ
కుండు నుష్ణము మాంద్యము ♦ కొప్పు నభవ॥

తా॥ చెడువాసనగలిగి చల్లగను తెల్లగను నీటివలె విరేచనములగును కరపాదశీతలము కనులులోనికీడ్చును నాలుకయెండును మొగము తెల్లబడును భ్రిమగలుగును కక్కులు చన్నుగుడువక యుష్ణము మాంద్యములు ఇవి వాతమునకు ముఖ్యహేతువులు.

వాతమాంద్యము.

గీ॥ చెమట కడుపుబ్బరంబులు ♦ చేతులందు
నిల్వకను రోదనంబును ♦ నిసువొనర్చు
నావలింతలు ముక్కుపుం ♦ డగును వాత
మాంద్యగుణమున బెజవాడ ♦ మందిరశివ॥

పైత్యమాంద్యము.

గీ॥ వాంతిభేదులు మూర్ఛలు ♦ బరగుచుండు
శీతమగు గాత్రమెల్లను ♦ స్వేదమొలుకు
హీనకంఠముగల్గును ♦ దీనిపిత్త
మాంద్యగుణముగ వైద్యులు ♦ మదిదలంత్రు॥

శ్లేష్మమాంద్యము.

గీ॥ కఫముచేరొమ్ముబిగబట్టు ♦ గాత్రమందు
శీతమొదవుచు వణకును ♦ జిహ్వ తెల్ల
బడును కడుపుబ్బుచుండును ♦ పారుచుండు
శ్లేష్మమాంద్యగుణంబున ♦ శ్రీయుమేశ॥

తా॥ రొమ్ముకఫముచే బిగబట్టును ఒడలు చల్లబడును కంపముగలిగి నాలుక తెల్లబడును కడుపుబ్బురము భేదులు గనుపించిన శ్లేష్మమాంద్యము.

గీ॥ అడ్డసర దుష్టుపాకుల ♦ నటుల బొక్కె
నాకు వావిలి సమములు ♦ జోకగూర్చి
వాడ్చి యావిరిచే బండి ♦ వైద్యులొసగ
వాత కఫ పిత్త మాంద్యముల్ ♦ బాసిచనును॥

తా॥ అడ్డసరపాకు దుష్టుపాకు బొక్కెనాకు వావిలాకు ఇవి నీటియావిరిచే వాడ్చి రసము బిండి యొసంగిన కఫము పైత్యము వాతములు నయమగును.

క॥ వెల్లుల్లి రెబ్బలలి పి
ప్పళ్ళును యానాగవల్లి ♦ పత్రరసంబుగ్
మెల్లగగాచి యొసంగిన
త్రెళ్ళును మాంద్యంబు లెల్ల ♦ త్రిపురవినాశా॥

తా॥ వెల్లిపాయరెబ్బలు పిప్పళ్ళు తమలపాకులు వీని కషాయమొసంగిన బాలుల మాంద్యములుమానును.

గీ॥ త్రికటుకంబులు యోమము ♦ తెల్లయుల్లి
వస్త్రమునగట్టి నీటిలో ♦ వైచిగాచి
తగిన కొలది యొసంగిన ♦ దలగకున్నె
త్రివిధమాంద్యగుణంబులు ♦ దివ్యతేజ॥

తా॥ శొంఠి పిప్పళ్ళు మిర్యాలు ఓమము వెల్లుల్లి ఇవి మూటగట్టి నీటిలోవైచి గాచి ప్రమాణముగా త్రాపిన మాంద్యములు హరించును.

గీ॥ కమఠ పృష్ఠము చిటిముటి ♦ గల్పి వసయు
భస్మమొనరించి వెలగాకు ♦ వాడ్చి రసము
బిండియొసగిన మానును ♦ బిడ్డలకును
మాంద్యగుణములు బెజవాడ ♦ మందిరశివ॥

తా॥ తాబేలుపెంకు చిటిముటి వస యివి భస్మముజేసి వెలగాకు వాడ్చి రసము బిండికొని యొసగవలయును.

గీ॥ అలరు కుప్పింటి దుష్టువు ♦ యవిశె బొక్కె
నాకు వామిట పత్రిముల్ ♦ యగ్గిపైన
వాడ్చి గైకొని రసమును ♦ వసయు నోమ
కమఠ పృష్ఠంబులను మాడ్చి ♦ గల్పి మసిని
యొసగ మాంద్యగుణంబులు ♦ భసితమగును॥

తా॥ కుప్పింటాకు దుష్టుపాకు అవిశెయాకు బొక్కెనాకు వామిటాకు ఇవివాడ్చి రసముదీసి తాబేలు పెంకు వస యోమము వీటి భస్మముగలపి యొసంగవలయును.

ఉ॥ మెంతులు తెల్లగడ్డ వస ♦ మేలగువామిటి శొంఠి యోమముల్
చింత దొలంగి మానినులు ♦ జేరిచి పెంచుకనందు మాడ్చియొ
క్కింత జలంబు వైచి కద ♦ లించక దింపి కషాయమివ్వగా
సంతతమేచు రోగములు ♦ శక్తియుడుంగుచు బాయుమాంద్యముల్.

తా॥ మెంతులు వెల్లుల్లి వస వామిటాకు శొంఠి వాము యివిపెంచుకలోజేర్చి మాడ్చి కొంచెమునీరు పోసి దింపి వంచుకొని యివ్వవలయును.

గీ॥ మునుగ వామిటి దుష్టువు ♦ బొక్కెనాకు
అడ్డసర వావిలాకుల ♦ నలరుయీనె
లను జలంబున జేరిచి ♦ దనరు యోమ
త్రికటుకంబులు వసగుడ్డ ♦ నెకటిగట్టి
గాచి యొసగిన వాతముల్ ♦ వేచగలవె॥

తా॥ మునగ వామిట దుష్టువు బొక్కెన అడ్డసరము వావిలి వీటియీనెల కషాయము బెట్టి వాము శొంఠి పిప్పళ్ళు మిరియాలు వస గుడ్డగట్టి పైకషాయమునవైచి గాచి యివ్వవలయును.

ఊరుమాంద్యము.

గీ॥ త్రేపులరచును కడుపూను ♦ భేదులుండు
జ్వరము వాంతులు దనరును ♦ బరగు గొంతు
నొప్పియొక్కింత నెంచగా ♦ నొప్పు నూరు
మాంద్యగుణమగు మల్లేశ ♦ మానిపోవ॥

ఉ॥ మామిడి చింత వావిలియు ♦ మద్దిదళంబులయీనె లుల్లియున్
యోమము దుష్టుపాకులు స ♦ యుక్తము పిప్పలి బొక్కెనాకులన్
నీమముతో కషాయమును ♦ నిర్మలమొప్పగ జేసిబోసినన్
భీమ యజీర్ణవాయువులు ♦ భీతినడంచును చంద్రశేఖరా॥

తా॥ మామిడి చింత వావిలి మద్ది వీనియీనెలు వెల్లుల్లి యోమము దుష్టుపాకు పిప్పళ్ళు బొక్కెనాకు ఇవి కషాయముగాచి త్రాపవలయును.

గీ॥ కటుకరోహిణి కరిజీర ♦ కములజూచి
భాగములు టంకణం బర ♦ భాగమొప్పు

మర్దనముజేసి చనుబాల ♦ మాత్రలొసగ
వేడినీళ్లతో మాంద్యముల్ ♦ వేగదొల్గు॥

తా॥ కటుకరోహిణి ౧ నల్లజీలకర్ర ౧ వెలిగారము ఇవి చనుబాలలో నూరి మాత్రలొనరించి వేడినీళ్లతో నివ్వవలయును.

గీ॥ మంచిగోరోజనంబ తి ♦ మధుర ముల్లి
పిప్పలి సమంబులుగ గొని ♦ పేర్మి కోడి
గ్రుడ్డుతెల్లనిజొన కొంత ♦ గూర్చి నూరి
యొసగ చనుబాల మాంద్యముల్ ♦ భసితమగును॥

తా॥ గోరోజనము అతిమధురము పిప్పళ్ళు యివి సమములు కోడిగ్రుడ్ల తెల్లని జొనతో మర్దనజేసి మాత్రలగట్టి ఇవ్వవలయును.

గీ॥ కటుకరోహిణి మేల్ జీల ♦ కర్రిసమము
మ్మర్దనముజేసి చనుబాల ♦ మాత్రిలెలమి
ఆవిరినివాడ్చి యా దుష్టు ♦ పాకురసము
దీసియొసగిన మాంద్యముల్ ♦ తిరిగి చనవె॥

తా॥ కటుకరోహిణి జీలకర్ర ఇవిచనుబాలతో మర్దించి మాత్రలగట్టి దుష్టుపాకు వాడ్చి తీసిన రసానుపానముతో నివ్వవలయును.

నీటిమాంద్యము.

గీ॥ గలిగి కంఠూతివాచును ♦ కాయమెలమి
వేడిగాకొద్ది కొద్దిగ ♦ భేదులగును
పాలుత్రాగకనుండును ♦ వాంతులలరు
నిదురమేల్కాంచి నవ్వును ♦ నీరు నోట
వెడలు కడుపుబ్బుచుండును ♦ వివరమరయ
నీటిమాంద్యగుణంబగు ♦ నిర్మలాత్మ॥

గీ॥ అటికమామిడి వెల్లుల్లి ♦ పటురసముల
నాముద్దంబునగాచియు ♦ నీమముగను
యొసగ జలమాంద్యచయములు ♦ భసితమగును
సుజనమునిగణపోషయో ♦ భుజగభూష॥

తా॥ ఆముదములో వెల్లుల్లి అటికమామిడియాకుల రసమువైచి పక్వమొనర్చి వాడిన నీటిమాంద్యము హరించును.

ఉ॥ వామిటి మూరుకొండ దగు ♦ వావిలి యడ్డసరంబు తుమ్మియున్
భూమలు వాడ్చి సారమును ♦ బాగుకగైకొని యుల్లి సద్వసల్
యోమము వెచ్చజేసి పొడి ♦ నొప్పుగ మిశ్రముజేసి త్రాపగన్
భీమపువాత మాంద్యముల ♦ భీతిదొలంగును సర్పభూషణా॥

తా॥ వామిటాకు కుప్పింటాకు వావిలి అడ్డసరము తుమ్మి వీటియాకులు వాడ్చి రసముబిండి వెల్లుల్లి వస యోమము వీనివేయించి పొడిచేసి కొంచముగలపి యొసగవలయును.

గీ॥ నీలివేరును చవ్యంబు ♦ నియతిగూర్చి
నలియగొట్టుచుజేరిచి ♦ జలమునందు
దగ కషాయముగాచియు ♦ త్రాపగాను
నీటిమాంద్యగుణంబులు ♦ నిర్మలమగు॥

తా॥ నీలివేరు చెవ్యము కషాయముబెట్టి త్రాపిన జలమాంద్యము హరించును.

విషమాంద్యము.

గీ॥ చేతులను నిల్వకుండును ♦ జిక్కిపోవు
కాళ్ళుచల్లగనుండును ♦ కడుపునొచ్చు
వాంతిభేదులు గల్గును ♦ జ్వరముదనరు
దలచవిషమాంద్య గుణమగు ♦ దర్పకారి॥

గీ॥ ఉల్లి వస బొక్కెనాకులు ♦ యోమమటుల
విమల వావిలి వామిటి ♦ వేళ్ల మద్ది
చెక్క నలియగ గొట్టుచు ♦ చేసి క్వాధ
మొసగ విషమాంద్యగుణములు ♦ భసితమగును॥

తా॥ వెల్లుల్లి వస బొక్కెనాకు యోమము వావిలి వామిటి వీనివేళ్ల చెక్కల కషాయము త్రాపవలయును.

పోరు మాంద్యగుణము.

గీ॥ తనువు తెలియకనుండును ♦ దాహమగును
వాంతి భేదులు దేహము ♦ వాడియుండి

తలను త్రిప్పును నాలుక ♦ తడియుడుగును
నరము లీడ్చును నెత్తిన ♦ నరయగాను
పోరు మాంద్యగుణంబగు ♦ భోగిభూష॥

గీ॥ వేచి యోమము పొడిజేసి ♦ వేడినీళ్ళ
నైన చనుబాలతోనైన ♦ పూనియొసగ
పోరు మాంద్యగుణంబులు ♦ మూలకరుగు
విజయవాడ పురీఖేల ♦ విశ్వపాల॥

తా॥ ఓమము వేయించి చూర్ణమొనరించి కొంచము వేడినీటితోగాని చనుబాలతోగాని యొసగవలయును.

ఉ॥ ఉప్పును పెంకునందిడుచు ♦ నొప్పుగ వేచియు వైచిభూమిపై
గప్పుచు నాగవల్లిదళ ♦ కంటకవృక్షము దుష్టుపాకులన్
ఖిప్పిగ బిండుచున్ కమఠ ♦ పృష్ఠము మేల్వస భస్మమిచ్చినన్
తప్పక పోరు మాంద్యములు ♦ దప్పిచనున్ పసికూనబాయుచున్.

తా॥ ఉప్పువేయించి నేలపైగ్రుమ్మరించి తమలపాకు తుమ్మ దుష్టుపాకులు గప్పి రసము బిండుకొని వస తాబేలుపెంకుతోజేసిన మసి గలపి యొసగవలయును.

గీ॥ తగిన వావిలి దుష్టువు ♦ తమలపాకు
బొక్కెనాకుల రసమున ♦ బోసి తెల్ల
గడ్డ లోమము వస లవం ♦ గములు కూర్మ
పృష్ఠమును వైచి క్వాథము ♦ నిష్ఠనొసగ
పోరు మాంద్యగుణంబులు ♦ బోకయున్నె॥

తా॥ వావిలాకు దుష్టుపాకు తమలపాకు బొక్కెనాకు వీనిరసములగైకొని అందులో వెల్లుల్లి వాము వస లవంగాలు తాబేలుపెంకుజేర్చి కషాయముగాచి ఇవ్వవలయును.

గీ॥ వేపవిత్తనములు చేదు ♦ బీరవేరు
జీలకఱ్ఱ లవంగముల్ ♦ జేర్చి నెమలి
కన్నువస బూదులను జేర్చి ♦ చన్నుబాల
నూరి యొసగిన మాంద్యముల్ ♦ పోరులణగు॥

తా॥ వేపవిత్తులు చేదుబీరవేరుపట్ట జీలకఱ్ఱ లవంగాలు నెమలియీకెభస్మము ఇవి చనుబాలతో నూరి మాత్రలగట్టి ఇవ్వవలయును.

క్షీరమాంద్యము.

గీ॥ చెవులు దిబ్బడిపడు కాళ్ళు ♦ చేతులందు
శీతమొప్పును కడుపుబ్బు ♦ శ్లేష్మమమరు
గలుగు వాసనభేదుల ♦ కనులు గుంట
లగును వాంతులు క్షీరమాం ♦ ద్యగుణముర్వి॥

గీ॥ గాంచి యిందుప్పు బొక్కిన ♦ కాయ తెల్ల
గడ్డ వస మిరియాలును ♦ గల్పిసమము
నిప్పుపైనను వేయించి ♦ నీరుబోసి
యొసగగా దుగ్ధమాంద్యము ♦ ల్భసితమగును॥

తా॥ ఇందుప్పు బొక్కినకాయలు వెల్లుల్లి వస మిరియాలు ఇవి వేయించి నీరు బోసి దింపి వంచుకొని ఇవ్వవలయును.

అజీర్ణ మాంద్యగుణము.

గీ॥ కడుపు నొప్పియు తలనొప్పి ♦ గల్గు జ్వరము
పిండి గల్పిన యట్టులు ♦ భేదులగును
చొక్కియుండుండి వాపోవు ♦ చూడ నిది య
జీర్ణమాంద్యపు గుణమగు ♦ శ్రీయుమేశ॥

గీ॥ దివ్యమైన జటామాంసి ♦ త్రికటుకములు
తెల్లగడ్డలు నోమము ♦ నల్లజీల
కఱ్ఱ వస కూర్మ పుచ్ఛము ♦ గాల్చి నీరు
బోసి దించుక యొసగిన ♦ భోగిభూష
ద్రాప మాంద్యపు నరకవల్ ♦ దగ్ధమగును॥

తా॥ జటామాంసి శొంఠి పిప్పళ్ళు మిర్యాలు వెల్లుల్లి వాము నల్లజీలకఱ్ఱ వస తాబేలుపెంకు ఇవి మసిజేసి నీరుబోసి దించి వడియబోసి యొసగవలయును.

చ॥ వస మిరియాలు నుల్లి సమ ♦ భాగములన్నణియించి వేచిసం
తసమున నూరి మాత్రల య ♦ థావిధి గట్టుచు దుష్టుపాకుల౯

రసమును వాడ్చి బిండియు తి ♦ రంబగు మందునుగల్పి కొద్దిగా
పసగల నేతిబొట్టిడుచు ♦ పానముకిచ్చిన మాను మాంద్యముల్.

తా॥ వస మిరియాలు వెల్లుల్లి ఇవివెచ్చజేసినూరి మాత్రలగట్టి వాడ్చిబిండిన దుష్టుపాకు రసముతో మాత్రనివ్వవలయును.

క॥ అల్లము పెదతుమ్మాకును
మెల్లగ మర్దించి గేదె ♦ వెన్నను నిడుచు౯
చల్లగనుడికించియుధర
బిల్లల కిచ్చినను మాంద్య ♦ వేకులు దొల్గున్॥

తా॥ అల్లము పెద్దతుమ్మఆకు ఇవినూరి బఱ్ఱెవెన్నసుజేర్చి పక్వముజేసి దినుపించవలయును.

క॥ వస యోమము కోష్ఠంబులు
వసుధ కషాయంబుగాచి ♦ వైద్యులొసంగన్
పసికూనల మాంద్యంబులు
భసితంబగు విజయవాడ ♦ వాస గిరీశ॥

తా॥ వస ఓమము చెంగల్వకోష్టు వీని కషాయము ద్రాపవలయును.

కట్టు మాంద్యము.

గీ॥ మైకమున సొక్కియుండును ♦ మాంద్యమునను
ప్రేవులరచును బంధించి ♦ భేదియగును
చన్ను గుడుచును కొంచము ♦ జ్వరముగల్గి
మాటి మాటికి నేడ్చు చె ♦ మ్మటతనువున
దగ్గు తలనొప్పి యావలిం ♦ తలుగలిగిన
కట్టు మాంద్యగుణంబగు ♦ కాలకంఠ॥

గీ॥ కటుక రోహిణి తిప్ప నా ♦ గరము గొంటు
వక్క కరకలు తెగడ స ♦ ద్భాగసమము
జేర్చి నీరంబులనుగాచి ♦ శిశువుకొసగ
కట్టు మాంద్యగుణంబులు ♦ పట్టుమాను॥

తా॥ కటుకరోహిణి తిప్పతీగె శొంఠి గొంటువక్క కరకచెక్కలు తెల్లతెగడ వీని కషాయముగాచి పానము జేయించవలయును.

గీ॥ బోసి యాముదమును మంచి ◆ బొంతజెముడు
పాలు మేకలపాల్పావు ◆ పడులుగల్పి
తెల్లతెగడ త్రిఫలములు ◆ దెచ్చి తులము
పొడముజేసియు పచియించి ◆ బొట్టెకివ్వ
కట్టుమాంద్యంబులెల్లను ◆ కలతనొందు॥

తా॥ ఆముదము బొంతజెముడుపాలు మేకపాలు ఇవి పాతికడులు కరక చెక్కలు తాడికాయవొల్పు ఉసిరకపప్పు తెల్లతెగడ వీనిపొడుము నాలుగుతులములు గలపి గాచి యొసగవలయును.

తలమాద.

గీ॥ గాత్రమూదును కడుపుబ్బ ◆ గలు నొప్పి
త్రుళ్ళిపడి లేచుచుండును ◆ కాళ్ళుచేతు
లధిక శీతము తేరినుపు ◆ లావలింత
లవని శీతజ్వరంబును ◆ దవిలి ముక్కు
నీరుగారిన తలమీాద ◆ నియతిగుణము॥

గీ॥ దుష్టుపును పెద్దతుమ్మవె ◆ దుప్పడక్కి
గొలిమి టాకులవాడ్చియు ◆ గొనుచురసము
పిప్పలీమూలమును వస ◆ పిప్పళులను
తెల్లపాయలు శతపుష్పి ◆ దెచ్చి సమము
మర్దనమొనర్చి బాగుగా ◆ మాత్రలొసగ
మానుసీశ్వర శిశుతల ◆ మాదగుణము॥

తా॥ పిప్పలికట్టె వస పిప్పళ్ళు వెల్లుల్లి శతపుష్పి ఇవి సమములు దుష్టుపు పెద్ద తుమ్మ వెదుప్పడక్కి గొలిమిడి వీని యాకులు వాడ్చి తీసినరసముతో మర్దించి గళిక లొనర్చవలయును. శతపుష్పి సదాప యనికొందరిమతము.

శిరో మాంద్యము.

గీ॥ గద్దరించును ముఖమున ◆ గారుచెమమట
కాళ్లుచేతులనీడ్చును ◆ గల్గినొప్పి
యులికిపడుచుండు నావలిం ◆ తలనుగల్గి
శీర్ష మాంద్యగుణంబగు ◆ శ్రీయుమేశ॥

క॥ ఘనతర వైద్యజనంబులు
గనికల్వ మంచితెల్ల ◆ గంటెనవేరుఁ
దనరగ మర్దనజేయుచు
చనుబాలను గల్పి ద్రాప ◆ చయ్యనమానుఁ॥

తా॥ తెల్లగంటెనవేరు నూరి చనుబాలలోకలపి యొసగ శిరోమాంద్యము హరించును.

చ॥ వస కటుకత్రయంబులును ◆ వామిటి యాముగ బుడ్డకాకరల్
పసగల యాముదంబునను ◆ భాగసమంబులు వైచి గాచుచుఁ
నిసువుకొకింతబోయగవి ◆ నిర్మలమాదగు లేపసంబునఁ
మసలక శీఘ్రమేగు తల ◆ మాంద్యగుణంబులు చంద్రశేఖరా॥

తా॥ వస శొంఠి పిప్పళ్ళు మిరియాలు వామిటివేరు యాముగమువేరు బుడ్డకాకర ఇవి సమములు ఆముదములోవైచి గాచి శిశువుకుబెట్టవలయును.

సుడి మాంద్యము.

గీ॥ వాంతి హిక్కాజ్వరంబులు ◆ బరగుచుండు
చన్ను గుడువకయుండును ◆ శ్వాసగల్గు
నిద్రబట్టకయుండును ◆ నిసువుకెపుడు
మహిని దలచగ నిది సుడి ◆ మాంద్యగుణము॥

గీ॥ స్వచ్ఛమా యుల్లిగడ్డల ◆ సారమిండి
రసము నాముదముల జేర్చి ◆ రాజిలంగ
పక్వమొనరించి యిచ్చిన ◆ బాలులకును
మానకుండునె ధర సుడి ◆ మాంద్యగుణము॥

తా॥ వుల్లిగడ్డలు యిండి వీనిరసములు ఆముదములో వైచి గాచి బాలులకు బోయవలయును.

వాపు మాంద్యము.

గీ॥ చెవులకమ్మలువాచును ◆ జింహాయందు
రణముగల్గును మిగుల జ్వ ◆ రమునవొచ్చు
కరపదంబులు సాదము ◆ గనకనుండు
వాపుమాంద్యగుణంబున ◆ వామదేవ॥

గీ॥ సత్తిసారణివేరులు ♦ చాగగడ్డ
మునగయాకులు వాయింటి ♦ ముండ్లముష్టి
గొబ్బివల్లారి యానీరు ♦ గొబ్బి శొంఠి
చిన్నగురువింద నల్లని ♦ జీలకర్ర
తిప్ప కుప్పింటి యోమము ♦ నుప్పిపట్ట
తులసి మెల్లంగరావియు ♦ దూచి సమము
దగ కషాయంబుగాగాచి ♦ ద్రాపిరేని
వాపుమాంద్యగుణంబులు ♦ బాసిచనవె॥

తా॥ సత్తివేరు సారణివేరు చాగగడ్డ మునగయాకులు వాయింటివేరు ముండ్లముష్టి గొబ్బి సరస్వతియాకు నీరుగొబ్బి శొంఠి చిన్నగురువింద నల్లజీలకర్ర తిప్పతీగ మూరుకొండ వాము ఉప్పిచెక్క తులసి గంగరావి వీనికషాయ మొసగవలయును.

ముక్కు మాంద్యము.

గీ॥ దాహమొందును చిక్కును ♦ దేహము కుడి
కాలు వాచును జ్వరముండు ♦ కష్టముగను
భేదియగుచుండు చల్లగా ♦ బిడ్డలకును
ముక్కుమాంద్యగుణంబగు ♦ భూతనాథ॥

గీ॥ ఉల్లి తాబేలుపెంకు పి ♦ ప్పళ్ళ సోమ
మరిచములు వీని సమముగా ♦ మంచిగుడ్డ
ముడిచి నీటిని జేరిచి ♦ యుడకబెట్టి
వస్తువులదీసి మర్దించి ♦ వైద్యులొసగ
ముక్కుమాంద్యగుణంబులు ♦ మూలకరుగు॥

తా॥ వెల్లుల్లి తాబేలుపెంకు పిప్పళ్ళు శొంఠి మిరియాలు ఇవి సమములు గుడ్డను మూటగట్టి నీటిలోబడవైచిగాచి వస్తువులదీసి నూరి మాత్రలుగట్టి యొసగవలయును.

బాలమాంద్యము.

గీ॥ దేహమెల్లను కుశియించి ♦ తెల్లబారి
చూడ కష్టంబుగానుండు ♦ యీడుపుమొద
లగు గుణంబులు గన్పడు ♦ నిగమవేద్య
బాలమాంద్యగుణంబని ♦ బలుకవచ్చు॥

సీ॥ గాడిదెగడపాకు కాచివామిటిగచ్చ గజ్జెరు నీలిమేల్తులసి వీని
విమల దళంబుల సమముగాగైకొని నూరిబాగుగ దానిసారముగొని
గవిసర్పి జేరిచి కస్తూరి పసపును కరిజీరకోష్ఠము కటుకరోణి
పొడిజేసి కొద్దిగా బోసి పక్వమొనర్చి రేపుమాపునొసంగ బాపునుగజ

గీ॥ మాంద్యగుణములు సర్వము మాను ధాత్రి। పుష్టిగల్గును తనువుకు తుష్టిగాను
మిగులగుణమగు దీనిచే మిత్తిగొంగ। రవిశశి రథాంగ బెజవాడ రమ్యలింగ॥
స్పష్టార్థము

నులి మాంద్యము.

గీ॥ మూత్రమలములు బంధించి ♦ మూల్గుచుండు
కడుపునొప్పిచె భయపడు ♦ కనులచూపు
చన్నుగుడువకనేడ్చును ♦ సారె సారె
కిలను నులిమాంద్యగుణమగు ♦ నెంచనీశ॥

గీ॥ ద్వివిధజీరలు యింగువ ♦ తెల్లగడ్డ
తగిన యెర్రలు వస నార ♦ దబ్బవేరు
దూలగోవెల సమములు ♦ దూచి నూరి
కలపి యాముదమున దాసి ♦ గాచి దించి
యొసగ నులిమాంద్య గుణములు ♦ భసితమగును॥

తా॥ తెల్లజీలకర్ర నల్లజీలకర్ర వెల్లుల్లి యెర్రలు వస నారదబ్బవేరు దురదగొండివేరు యివి సమములు ఆముదమునగాచి యొసగవలయును. ఉప్పుపులుసు వర్జితములు.

గీ॥ అడ్డసర ముప్పిరేగడి ♦ యగ్నిమూల
ములును యిందుప్పు నింగువ ♦ గలపి కాన్గు
పట్ట నీరంబులోవైచి ♦ పావకమున
గాచి యొసగిన మాంద్యముల్ ♦ కార్శ్యమణగు॥

తా॥ అడ్డసర యాకులు వుప్పిపట్ట రేగడి చిత్రమూలము యిందుప్పు యింగువ కానుగచెక్క వీటి కషాయ మొసంగవలయును.

అక్షుర మాంద్యము.

గీ॥ శల్యగతమాచు నుష్ణము ◆ సన్నగిల్లు
తనవుపెదవులు బగులు శీ ◆ తజ్వరంబు
భేదులగుచుండు నారయ ◆ బిడ్డకెలమి
మారమదభంగ యక్షుర ◆ మాంద్యగుణము॥

గీ॥ ఆముదంబున కలుబంద ◆ యవిశె నుల్లి
కాచి రసముల గలపుచు ◆ వేచినట్టి
మెంతులు బలసతుత్తురు ◆ మేలుమూల
చర్మముల జేర్చి పక్వము ◆ సల్పియొసగ
దలగు నక్షురమాంద్యముల్ ◆ దనుజభంగ॥

తా॥ ఆముదము కలుబందగుజ్జు అవిశెయాకురసము వెల్లుల్లి కాచి యాకురసములు వేయించిన మెంతులు బలసతుత్తురువేళ్ల చర్మముజేర్చి గాచి యొసగవలయును.

క॥ వెల్లుల్లి కోడిగుడ్డుల
తెల్లని జొన మునుగపట్ట ◆ దెచ్చిసమంబుల్
సల్లలిత నింబతైలము
మెల్లగ పచియించి బూయ ◆ మేలగుధాత్రీ॥

తా॥ వేపనూనెలో వెల్లుల్లి కోడిగుడ్డుతెల్లజొన మునగచెక్క యివి సమములు జేరిచి గాచి లేపన మొనర్చవలయును.

గీ॥ బుడ్డకాకర వెల్లుల్లి ◆ ప్రొయ్యిసెగను
నీటిపైవాడ్చి సారము ◆ నియతిగొనుచు
నొసగ కొంచము దోషముల్ ◆ భసితమగును
కుసుమసాయకమదభంగ ◆ కోటిలింగ॥ స్పష్టార్థము.

గీ॥ జీలకర శొంఠి వస మిరి ◆ యాలు వెలగ
మేలువెల్లుల్లి తాబేలు ◆ పెంకు దుష్టు
పాకు లోమ జటామాంసి ◆ ప్రాకటముగ
గాచియొసగిన మాంద్యముల్ ◆ కదలిచనవె॥ స్పష్టార్థము.

గీ॥ దుష్టుపాకులసారము ◆ దోడుపరచి
సమముగా వస యోమముల్ ◆ చక్కగాను

రసమునింకగగాచి మ ◆ ర్దనమొనర్చి
పొడియొసంగిన కొంచము ◆ బొట్టయుబ్బు
రములు మాంద్యములణగును ◆ రమ్యచరిత॥ అర్థము స్పష్టము.

క॥ కుప్పింటి వేరు బెరడును
యొప్పుగ వేయించినట్టి ◆ యోమమొకింతన్
నిప్పునగాచి కషాయము
తప్పక ద్రాగించ మాంద్య ◆ తతులు హరించున్॥

తా॥ మూరుకొండవేరుచక్క వేయించినవాము జేర్చి కషాయముగాచి యొసంగవలయును.

గీ॥ చక్కెనా త్రికటుకంబులు ◆ చప్పిడి వస
తులము తులము గైకొని ◆ దుష్టుపాకు
రెండుతులముల జేరిచి ◆ బండపైని
నూరి మాత్రిల దుష్టుపు ◆ సారమునను
యొసగ కడుపుబ్బు మాంద్యముల్ ◆ భసితమగును॥

తా॥ శొంఠి పిప్పళ్ళు మిర్యాలు గోరోజనము వస ఇవితులములు దుష్టుపాకు రెండుతులములు ఇవి నూరి మాత్రలగట్టి యొసంగవలయును.

సీ॥ తక్కోలములు శొంఠి తానికాయలు పోస్తు కాయలు పిప్పళ్ళు గంటుభార్గిన్
కటుకరోహిణి లవంగములేలకులు మంచి వాయువిడంగముల్ బారజూచి
చల్వమిర్యాలును సమములుగైకొని నీరంబులందున నియతిజేర్చి
సన్ననిసెగను కషాయంబుగా గాచి ద్రాపగా జ్వరములు దగ్ధమగును
గీ॥ పైత్యకామిల మాంద్యముల్ భసితమగును।గ్రహణి విషదోషచయములు గండడంగు
హరణమొందును పాండువుల్ హరపురారి।విమలభస్మాంగ నిస్సంగ మిత్తిగొంగ॥
స్పష్టార్థకము.

సీ॥ చందనమేలకుల్ చప్పిడిపిప్పళ్ళు దివ్యాతిమధురము దేవదారు
కస్తూరి వస జీల కర్రి కోష్టంబులు కటుకరోహిణి మాచి కాయ శొంఠి
మెంతులు నాపచ్చి వెదురుచర్మంబును వెల్లుల్లిసమముల వేచిపొడిని
పీసంగిరసమున పేర్మినిమథియించి పడియాముదంబున బాగుగాను
గీ॥ గాచియొసగిన మాంద్యముల్ గణచయంబు। దాహకడుపుబ్బురములు శీతజ్వరములు
పక్షి దోషంబులెల్లను బాసిచనును।మాత్రకుఛ్రింబులన్నియు మూలకరుగు॥
అర్థము గ్రాహ్యము.

గీ॥ తల్లి చనుబాల వలన మాం ◆ ద్యముజనించు
గల్గు గణదోషములు గర్భ ◆ కాక చేత
దంపతీభోగసంభవ ◆ దారుణమున
బుట్టు తక్కిన రోగముల్ ◆ భోగిభూష॥

తా॥ బిడ్డలకు చనుబాలదోషము వలన మాంద్యములు గర్భోత్పన్నముచే గణదోషములు సంపర్కమువలన తక్కినవ్యాధులు జనించును.

అరుణ గ్రంధి.

గీ॥ మూత్రమలములు బంధించి ◆ మూల్గు బిల్లి
కూతవలె గొంతు బిగుసును ◆ కొద్దిగాను
గల్గు కడుపుబ్బు నెఱ్ఱనౌ ◆ కాళ్ళుచేతు
లరయగా నరుణగ్రంధి ◆ యౌ పురారి॥

గీ॥ సాది గోరోజనము కొంత ◆ చన్నుబాల
నొసగ నగునట్లు కాదేని ◆ యుల్లిగడ్డ
తమలపాకులు గురువింద ◆ దళములెంచి
రసము ద్రాపిన గుణమిచ్చు ◆ రమ్యశీల॥

గీ॥ వెచ్చజేసియు మునుగాకు ◆ పిండి రసము
గ్రోల నొసగిన గుణమగు ◆ గొబ్బియాకు
నీటిలో వైచిగాచుచు ◆ నిసువుపైన
బోయుచుండిన మేలగు ◆ బురవిదారి॥

శ్యామ గ్రంధి.

గీ॥ ఏడ్చు నుండుండి నాలుక ◆ యెండు పాలు
గుడువకుండును బిగియును ◆ గొంతు కనులు
మూతబడు నుబ్బురంబును ◆ మూర్ఛగల్గు
నల్లనౌ కాళ్ళచేతులు ◆ నాగభూష
గాంచగా నిది శ్యామల ◆ గ్రంధిసూవె॥

గీ॥ నిద్దమౌ నల్లగాడిదె ◆ లద్దె నీలి
యాకు రసముల నంత చి ◆ ట్టాముదంబు

జేర్చి వస యుల్లిగడ్డల ◆ సెగనుగాచి
ద్రాపగుణమగు బిడ్డకు ◆ దర్పకారి॥

తా॥ చిట్టాముదములో గాడిదలద్దె నీలిరసము వసపొడి యుల్లిగడ్డలు ఇవి జేర్చి పక్వముజేసి యొసగవలయును.

గీ॥ తైలఘృతములు చిట్టాము ◆ దంబు నుప్పి
దళరసంబుల వరకటు ◆ త్రయపుచూర
జేర్చిరవిపుట మిడి దాని ◆ శిశువుకిచ్చి
యొడల నలదిన గుణమగు ◆ నురగభూష॥

తా॥ నూనె నెయ్యి చిట్టాముదము ఉప్పియాకురసము శొంఠి పిప్పళ్ళు మిర్యాల చూర్ణము ఇవిజేర్చి యెండలోపుటమిడి పానమునకు పూతకు ఉపయోగించవలయును.

గీ॥ సమము టెంకాయపాలు దా ◆ సానిరసము
లాముదంబును గాచియు ◆ నార్చి దాన
త్రికటుకంబులు యేలకుల్ ◆ దేవసుమము
లు రసకర్పూరముల చూర ◆ సరిగ బేడ
వంతునను జేర్చి బిడ్డకు ◆ వాడ శూల
లెల్ల హరియించు గ్రంధులు ◆ ద్రెల్లు రుద్ర॥

తా॥ పచ్చికొబ్బరిరసము దాసానిరసము ఆముదము యివిగాచి చల్లార్చి శొంఠి పిప్పళ్ళు మిరియాలు ఏలకులు లవంగములు రసకర్పూరముపొడి యివి రెండుఅణాల వంతునజేర్చి ద్రాపవలయును.

గీ॥ మంచికస్తూరి పిప్పళ్ల ◆ నెంచిసమము
తమలపాకుల రసముతో ◆ ద్రాపిరేని
చెందుకరపాదములగల్గు ◆ శీతములను
కడుపు నొప్పులనెల్లను ◆ కాలకంఠ॥

గీ॥ గంటుభారంగి పొన్న చెం ◆ గల్వకోష్టు
సమము మర్దించి గాచియు ◆ చక్కగాను
కడుపుపైబూయ బిడ్డకు ◆ కడుపునొప్పి
మాను మలబంధమును దొల్గు ◆ దీనపాల॥

క॥ అతిమధురము శర్కరనా
గతిజూచియు నూరినేయి ♦ గల్పియుడకగన్
ధృతినొసగ కడుపునొప్పులు
సతతము మలబద్ధకముల ♦ చక్కగమాన్పున్॥

తా॥ అతిమధురము పంచదార యివి సమము మర్దించి నేతితోయుడికించి యొసగవలయును.

గీ॥ ఎలుకపెంటలు దోస వి ♦ త్తులు సమంబు
బిడ్డ పొట్టకుబూసియు ♦ వేల్చిన వెలి
గారమును చనుబాలలో ♦ గలపిద్రాప
మూత్రబంధనములు బాయు ♦ ముఖ్యముగను॥

తా॥ ఎలుకపెంటికలు దోసవిత్తులు నూరి పొట్టపైబూసి పొంగించిన వెలిగారము చనుబాలలోగలపి పానము జేయించవలయును.

గీ॥ కటుకరోహిణి పిప్పళ్లు ♦ గాని గంటు
భార్గి పిప్పళ్ల చూర్ణముల్ ♦ బాగుమీరు
స్తనములకు తేనెతోగాని ♦ సర్పినైన
బూసి పాలివ్వ హిక్కలు ♦ బాసిపోవె॥

తా॥ కటుకరోహిణి పిప్పళ్ళచూర్ణమును తేనెతోగాని నేతితోగాని గంటుభారంగి పిప్పళ్లచూర్ణము నేయి తేనెతోగాని చన్నులకుబూసి పాలు గుడపవలయును.

క॥ వెల్లుల్లి యోమముల దగు
చల్లనికవ్వాధంబు ద్రాప ♦ చక్కగమాన్చున్
బిల్లలు కక్కుటలెల్లను
మల్లీశ్వర సర్పభూష ♦ మంజులవేషా॥ స్పష్టము.

క॥ దనరగ నతిమధురంబును
చనుబాలతో సాదిబూసి ♦ చన్నులగుడుపన్
ఘనతర కక్కులుమానును
దినకరశశివహ్నినేత్ర ♦ దివిజస్తోత్రా॥ అర్థము తెల్లము.

క॥ నూరుచు భూనాగంబును
క్షీరంబుల పెద్దగుళిక ♦ జేసి యొసంగన్
నారీమణులకు ధేను
క్షీరంబుల పాలుబడును ♦ శ్రీమల్లేశా॥

తా॥ పాలతో భూనాగము నూరి పెద్దమాత్రజేసి ఆవుపాలతో స్త్రీలకొసంగ స్తన్యములు వృద్ధిజెందును.

గీ॥ నేలయుసిరక పాదిరి ♦ మూలములను
దేనినైనను మర్దించి ♦ పానమునకు
పాలతో నిచ్చిరేనియు ♦ పాలుబడును
శీతనగసుతహృదయేశ ♦ చిత్ప్రకాశ॥

తా॥ నేలయుసిరక పాదిరివేళ్ళు వీనిలో దేనినైనను నూరి ద్రాపిన వనితలకు చన్నుబాలుపడును.

పక్షిదోషము.

గీ॥ పాలుత్రాగక నీరుగా ♦ పారుచుండు
నేడ్పు భయమును శోషము ♦ నెత్తుచుండు
కనులుగుంటలుపడి పుసి ♦ కట్టుచుండు
హీనరోదనమును గల్గు ♦ దీనపోష॥

చ॥ కోమలకాచివేరు నటు ♦ గూర్చుచు నుల్లిని పిచ్చివేరు చి
ట్టాముదమందు జేర్చి దగు ♦ నాతపమందున బెట్టిదీసుకన్
నీమముతోడ బిడ్డకిడి ♦ నెత్తిని బూయుచునుండిరేనియున్
యీమహి పక్షిదోషములు ♦ హీనములైచను ఫాలలోచనా॥

తా॥ కాచివేరు వెల్లుల్లి పిచ్చివేరు ఇవి చిట్టాముదమందుజేర్చి ఎండలోనుంచి తీసి మాడున బెట్టుచుండవలయును.

పులుగుదోషము.

గీ॥ కక్కులుండును తెల్లగా ♦ కన్నులొప్పు
తనువువేడిమి గల్గుచు ♦ ఘనతనొచ్చు
వాపు గలుగును మిక్కిలి ♦ శ్వాసదనరు

మూడు కన్నులు గుంటలౌ ◆ మాటిమాటి
కేడ్పు వాంతులు నాలుక ◆ యెండుచుండు
పులుగుదోషముగానెంత్రు ◆ భోగిభూష॥

గీ॥ పూరివేరుల్లిగడ్డలు ◆ జీలకఱ్ఱ
తెలమి సమములుగాగొని ◆ జలమునందు
జేర్చి గాచియు వైద్యులు ◆ శిశువుకొసగ
పులుగుదోషంబులెల్లను ◆ దొలగుటకుదే॥

అక్షిదోషము.

గీ॥ గాత్రమెండును వేడిమి ◆ కంపుగల్గు
కనులుపుసిగట్టు కొద్దిగా ◆ గల్గు వాంతి
పదరి యేడ్చును మైకము ◆ పాలుగొనక
యుండునది యక్షిదోషము ◆ ఖండతేజ॥

ఉ॥ జేరిచి బిల్వపత్రముల ◆ జీరయునీరములందు గాచి యిం
పారగ కూనకిచ్చిన ర ◆ యంబునబాపును నేత్రదోషముల్
వేరుగ జేర్చి నీరము ◆ బిల్వకపిద్ధదళంబు లగ్నినిం
డారగగాచి బోయనగు ◆ నక్షిగుణంబుల బాపనెందులన్॥

తా॥ మారేడాకులు జీలకఱ్ఱ యివి కషాయముబెట్టి యొసగవలయును. మారేడాకులు వెలగాకు ఇవినీటిలో వైచిగాచి పైకిబోయవలయును.

మేలుపులుగు.

గీ॥ తుడుచుకొనుచుండు మోము చే ◆ తులతొ గుంట
పడునుమాడున భేదులు ◆ పాలనలెను
పసపుగాగాని వాంతులు ◆ బరగు జిహ్వ
యెండమేల్పులుగు దోషము ◆ ఖండతేజ॥

గీ॥ అతివస వస కరకపిందె ◆ లతిమధురము
పసపు ముస్థలు సురదారు ◆ భాగసమము
బొక్కెనాకు రసంబును ◆ బోసినూరి

గుళికలొనరించినను బాల ◆ గ్రోలినివ్వ
మేలుపులుగు గుణంబులు ◆ తాళగలవె॥

తా॥ అతివస వస కరకపిందెలు అతిమధురము పసపు తుంగగడ్డలు దేవదారు యివి సమములు బొక్కెనాకు రసముతో మర్దించి మాత్రలు గట్టవలయును.

కునుకు పులుగు.

గీ॥ మేను తెలియక నిద్రించి ◆ మేలుకొనును
కేక వేయును కన్నులు ◆ చీకటులగు
పండ్లు కొరకును మూడున ◆ పడునుగుంట
వాంతిభేదులు దాహము ◆ బరగు కునుకు
పులుగుదోషగుణంబగు ◆ భోగిభూష॥

గీ॥ వేపబాడిమెలు వస నేల ◆ వేము పసపు
నోమ మేలకులను జేర్చి ◆ యొప్పుగాను
గాచి గోరోజనము సాది ◆ జూచియొసగ
కునుకు పులుగు గుణంబులు ◆ గూలును హర॥

తా॥ వేపబాడిమెలు వస నేలవేము పసపు వాము ఏలకులు యివి కషాయము గాచి చప్పిడిగలపి యొసగవలయును. యీదినుసులే నూరి వొడలకు బూయవలయును.

వెలుగుకంటి పులుగు.

గీ॥ కాయమురయగ పలుమారు ◆ గ్రాగుచుండు
పాలు కుడువడు కుడిచిన ◆ వాంతులగును
ఆవలింతలచే సోలు ◆ దేవవలుగు
కంటిపులుగు గుణంబులు ◆ ఘనులు దలచ॥

గీ॥ చిన్నవస నేలవెలగల ◆ జేర్చి నూరి
బూసి స్నానము జేయించి ◆ పొసగ వాని
కరములను కంఠమందున ◆ గట్టవలయు
వెలుగుకంటి గుణంబులు ◆ వేగమణగు॥ అర్థము స్పష్టము.

వెలికంటి పులుగు.

గీ॥ క్రాగుచుండును గాత్రము ◆ కడుపునందు
ప్రేగులరచును తెల్లగా ◆ భేదులణగు

పడును యొక్కింత యుదరపు ♦ బాధనిసువు
సరగ వెలికంటిపుల్గుదో ♦ సము దలంచ॥

క॥ కలబందగుజ్జున కరక
ఫలముల పొడిచల్లి బిసికి ♦ బట్టి బిడుచుకర్
గలుపుచు బిప్పలి రజమును
వెలికన్నుల పులుగుబాపు ♦ బిడ్డకిడంగర్॥

తా॥ కరక్కాయలచూర్ణము కలబంద గుజ్జు బిసికి రసము బిండుకొని పిప్పలి చూర్ణము గలపి త్రాగించవలయును.

గరుడకంటి పులుగు.

గీ॥ కనులు సొక్కును పుసిగట్టు ♦ గారు నోట
నీరు వాంతులు బరగును ♦ సారెసారె
కు రమణబుధులుగాంచిన ♦ గరుడకంటి
పులుగు గుణములు భోగీంద్ర ♦ భూమరుద్ర॥

క॥ కణమధురములాగోరో, జనసమములు బాగనూరి ♦ స్తన్యంబులతో
పనివడి ద్రావిసజనవే, మునిహితయాగరుడకంఠి ♦ పులుగుణంబుల్॥

తా॥ పిప్పళ్ళు అతిమధురము చప్పిడి యివి నూరి చనుబాలతో నివ్వవలయును.

చెంగంటి పులుగు.

గీ॥ శిరము చల్లగనుండును ♦ చేతులెత్తి
మోము రాచుచునుండును ♦ భూమిబండు
కేరి యేడ్చును కొద్దిగ ♦ నీరుగ్రమ్మి
కన్నులెఱ్ఱగనున్న చెం ♦ గంటిపులుగు
దోషగుణమగు భీమేశ ♦ దుష్టనాశ॥

సీ॥ జాజిఫలంబులు జాపత్రితుంగము స్థలులవంగములు చెం గలువలెంచ
నేలకల్మధురము జీలకర్రలవంగ పట్టలొక్కొక్కటి పావుతులము
ములు దోసచితికూర పొన్నగంటియు తిప్పవేరును తంగేడు వేరుఫలము
వంతున జేరిచివైచి చిట్టాముదమును రెండుపళ్ళుగా ఘనతనుల్లి

గీ॥ గడ్డరసమును పడిపావు గల్పికాచి । వడియగట్టుచు బిడ్డకు గుడిపిరేని
బలిమిదగ్గుచు చెంగంటి పులుగుదోస । గుణములెల్లను హరియించు గురువిలాస॥

తా॥ జాజికాయలు జాపత్రి తుంగగడ్డలు లవంగాలు చెంగల్వ ఏలకులు అతిమధురము జీలకర్ర దాల్చినచెక్క ఇవి పావుతులములు చూర్ణముజేసి ములుదోస చిట్టి పొన్నగంటి తిప్పవేరు తంగేడువేరు ఇవి మూడేసితులములు చిట్టాముదము రెండు పళ్ళు వెల్లుల్లిగడ్డరసము పావుపడి యివి గల్పి రసము లింకువరకు గాచి వడియగట్టి యొసగవలయును.

రేపులుగు.

గీ॥ దేహ ముష్ణము జెందుచు ♦ తెల్ల బడును
పాలు గ్రక్కుచు నుండును ♦ పదకరములు
చల్లనగు నీడ్చు నరములు ♦ సరణిగాంచ
రేపులుగు దోసగుణములు ♦ వృషభవాహ॥

చ॥ వస ధరణీకపిద్ధముల ♦ వావిలిరేవలచిన్ని వేపయుర్
పసగల యుల్లి తిప్పలను ♦ బాగుగ నూరుచు పైకి పూయగర్
నిసువుకు పాదకంఠముల ♦ నిర్మలమానసులౌచుగట్టిగర్
నసమవినేత్ర రేపులుగు ♦ నంటుగుణంబులు దూరమయ్యెడిన్॥

తా॥ వస నేలవెలగ వావిలి రేవలచిన్ని వేపయిగురు ఉల్లిపాయ తిప్పతీగె యివి నూరి బిడ్డకు పూయవలయును.

నీటి పులుగు.

గీ॥ పాలు త్రాగక నుండును ♦ పగలు కేవి
రోదనము జేయుచుండును ♦ రొమ్ముజిక్కు
కనులు గుంటలు పడి తెల్ల ♦ గాను దనరు
శ్వాసవిడచును చెమ్మట ♦ బరగు తనవు
దుష్టమగు నీటిపులుగుల ♦ దోషగుణము॥

క॥ జేరిచి విష్ణుక్రాంతను
జీరయు నీరములగాచి ♦ శిశువు కొసంగన్
ధారుణి వైద్యజనంబులు
దూరములౌ నీటిపులుగు ♦ దోసగుణంబుల్॥

తా॥ విష్ణుక్రాంత జీలకర్ర ఇవి కషాయముగాచి యొసగిన నీటిపులుగు దోషములు హరించును.

కాటిపులుగు.

గీ॥ ప్రమానుపము గాత్ర మత్తులు ♦ మూడు కృంగి
చనును దాహము మిక్కిలి ♦ చన్ను బాలు
గ్రక్కుచుండును పచ్చగా ♦ నృక్కి పక్షి
కూతవలె నేడ్చుచుండును ♦ కూనకాటి
పులుగు దోసగుణంబున ♦ బురవినాశ॥

గీ॥ చలువమిర్యాలు శొంఠి మెం ♦ తులు విడదల
వేరు లొంటిదా మెరయును ♦ నీరములను
గాచి క్వాథంబు ద్రావిన ♦ కాటిపుల్గు
దోసగుణములు హరియించు ♦ దష్టనాశ॥ అర్థము స్పష్టము.

ముట్టు దోసము.

గీ॥ వాంతులగుచుండి గాత్రము ♦ వాడిజిక్కి
నల్లనగు నాలుకెంతయు ♦ నయనయుగము
మూడు గుంటలు పడు నిల ♦ జూచిదీని
ముట్టుదోసగుణంబగు ♦ ముఖ్యమగును॥

గీ॥ సమము త్రికటుకె మైరోజ ♦ నములు జీల
కర్రలను గాచి బాగుగా ♦ క్వాథమెలమి
ద్రావుచుండిన మేలగు ♦ తక్షణమున
ముట్టుదోసగుణంబుల ♦ భూతనాథ॥

తా॥ శొంఠి పిప్పళ్లు మిరియాలు మైరోజనము జీలకర్ర యివి కషాయము గాచి యొసగ వలయును.

గర్భిణి దోషము.

గీ॥ స్వేదమొలకును మిశ్రము ♦ భేదులగును
మిగుల వేడిమిచే దాహ ♦ మగును మూడు
కనులు గుంటలు పడు వాంతి ♦ గలుగుచుండు
కనుల నీరముగారును ♦ కాళ్ళు వాచు
గర్భవతి దోషమగు జిక్క ♦ కాలకంఠ॥

గీ॥ వేప వస సోపు నానేల ♦ వెలగ శొంఠి
పసపు మర్దన గావించి ♦ బట్టితల్లి
నిసువులకు బూసి యాపైన ♦ నీటదిరిశె
నాకు జేరిచిగాచియు ♦ ప్రాకటముగ
స్నానమాడింపవలెబూని ♦ సర్పభూష॥ స్పష్టార్థము.

గీ॥ గాంచి ఫలముల గనుచల్ల ♦ గడ్డ పొన్న
గంటి పాలసుగంధుల ♦ కాన్తిలెలమి
జీరమాగధులారసి ♦ జేర్చిఫలము
దగును ఘృతమర్థపడి దాని ♦ సగము తైల
ములను జేరిచి పచియించి ♦ మొనసిద్రావ
సకల దోషంబులెల్లను ♦ సమసిపోవె॥

తా॥ చల్లగడ్డలు పొన్నగంటియాకు సుగంధిపాలపెల్ల సూర్యకాంత, సూర్యకాంత, చంద్రకాంత జీలకర్ర పిప్పళ్ళు అర్థపడినేయి పావుపడి నువ్వులనూనె యివి గాచి వడియబోసి ద్రావవలయును.

గీ॥ వేపచిగురు మశైతుంగి ♦ వేపు శొంఠి
వస మిరియములు సమములు ♦ బరగనాము
దమునగాచియు వడచుక ♦ ద్రావగాను
గర్భవతి దోషములు దొల్గు ♦ కాలకంఠ॥

తా॥ మశైతుంగి వేరు ఇదిఅరవశబ్దము దీనికి తెనుగు తెలియకున్నది.

గర్భస్రావము.

గీ॥ గాత్రమెరుపెక్కి జిక్కుచు ♦ కంపు దనరు
కాళ్లు తడబడు భేదులు ♦ గల్గు రొమ్ము
యుబ్బికన్నులు సొక్కును ♦ ప్రబ్బుమురికి
పాణి పదముల పరమేశ ♦ పార్వతీశ
దుష్ట కరము గర్భస్రావ ♦ దోసగుణము॥

గీ॥ ఖరపురీషపు రసమును ♦ గల్పి ప్రత్తి
వేరుమర్దించి యొసగనా ♦ విమలతాళ

గుడము నీరసమున గల్పి ♦ గోళిలనివ్వ
నగును భోగీంద్రభూషణ ♦ నగనివేశ॥

తా॥ గాడిదెలద్దిరసముచే ప్రత్తివేరు మర్దించి మాత్ర నొసగవలయును తాటి బెల్లము గాడిదలద్దిరస మివ్వవలయును.

నురుగుకప్పగుణము.

గీ॥ వక్షు నయనము లుబ్బును ♦ వాడి తెల్ల
బడును గాత్రము కరములు ♦ పదము లెండి
కుంటియగు నాల్క బీకును ♦ గొంతుహీన
మగును మలబంధనంబును ♦ మొగముసొక్క
నురుగు కప్పగుణంబుల ♦ నురగభూష॥

సీ॥ పొన్నగంటినిచిరు పుల్లుడు చిరికూర నీటియారెయు మంచి నీరుగొబ్బి
వీని సమూలముల్ వేయుచు గజ్జేరు నేలగుమ్మడిగడ్డ నీలిబుడ్డ
కాకరడవిమల్లె గైకొని వేరుల సమముగా మర్దించి సలిలమందు
వైచికషాయంబు వహ్నిపైగాచియు మాగధి పిప్పలి మరిచమధుర
ములను పాతికఫల ములవంతునను జూచి గల్పిదుగ్ధంబుల గవిఘృతంబు
గీ॥ పాకముగ గాచి వైద్యులు పారజూచి। యొసగ గర్భిణి దోసముల్ పెసనడంచు
నురుగు కప్పగుణంబుల నులిమివైచు। చంద్రశేఖర బెజవాడ సదనలింగ॥

తా॥ మాగధి ఏలకులు, తక్కినది సులభము.

వాతపైత్యశ్లేష్మగుణములు.

సీ॥ స్థూల దేహంబగు నాలుకయెండును జ్వరమాంద్యభేదులు శ్వాసదనరు
కాసమూత్రంబున కడనొప్పిగల్గును వాతగుణంబున వామదేవ
తెలివిదప్పుచునుండు దేహంబునమంట తలత్రిప్పుచుండును దవడనాల్క
లను రణంబగు పచ్చగను విరేచనములు జ్వరమున్న పైత్యమా బురవిదారి
గీ॥ పెదవులందున పుండ్లగు పదకరముల। నీరుగనుపించుకండూతి నోరుకంపు
కాకమిక్కిలి యుష్ణము గజ్జికఫము। దనరశ్లేష్మగుణంబగు దానవారి॥

గీ॥ కరకఫలములు నాతెల్ల ♦ గడ్డ నీలి
బిల్వముల నాముదంబున ♦ బేర్మిజేర్చి

పచన మొనరించి యొసగిన ♦ బాలులకును
వాతశ్లేష్మాది గుణములు ♦ బాసి చనవె॥

తా॥ బిల్వము=మారేడు తక్కినది సులభము.

గీ॥ చిన్నపుల్లుడు మేల్గచ్చ ♦ చిగురు నీలి
బిల్వముల నాముదంబున ♦ బేర్మిజేర్చి
పచనమొనరించి యొసగిన ♦ బాలులకును
వాతశ్లేష్మాది గుణములు ♦ బాసిచనవె
పైత్యబాధలు దొల్గును ♦ ఫాలనేత్ర॥

గీ॥ నేలగుమ్ముడు వెల్లుల్లి ♦ నీలి కోష్టు
కటుకరోహిణితో లవం ♦ గములు వెలగ
తైల ఘృతముల జేర్చి ♦ దంచి బాగ
గాచి యొసగిన మేలగు ♦ కాలకంఠ॥

గణమాంద్యము.

గీ॥ పాచివలె భేదులగుచుండు ♦ వాంతులమరు
కనులుతిరుగును చిక్కును ♦ కాయమెలమి
చమ్మ యుండదు నాల్కపై ♦ శక్తి దప్పు
ప్రేవులరచును గణమాంద్య ♦ విధమునందు॥

గీ॥ బాగుమీరెడి వావిలి ♦ నూగుదోస
తులసి పత్రంబులను వాడ్చి ♦ నలచిబిండి
నట్టి రసమును వాడిన ♦ మిట్టిపడెడి
మాంద్యగుణములు సర్వము ♦ మాను రుద్ర॥

సీ॥ కానుగు వావిలి కరివేపదుష్టువు, గ్రంధి తగరము చింత గాంచినార
దబ్బ సంగిని నీలిదళములనీసెల, బొక్కనాకులసమము బ్రోవుచేసి
చట్టిలోజేరిచి సలిలంబులనువైచి, యిండుప్పు నోమము పొందుమీరు
కటుకరోహిణిమూట గట్టి వస్త్రంబున, పైపాత్రజేరిచి బాగుమీర
గీ॥ గాచి నీరింకగాసెగ, గట్టినట్టి। వస్తువులగొని మర్దించి, వైద్యులెలమి
మాత్రలొనరించి వాడిన, మానుమాంద్య। చయముల్లెల్లను బెజవాడ, సదనలింగ॥

ఊదుమాంద్యము.

గీ॥ తేలిపోవును పదములు ♦ దేహము కుడి
కాలువాచును జ్వరమధి ♦ కముగనుండు
నాల్కపుండ్లగు నన్నపా ♦ నములు జొరవు
ఊదుమాంద్యంబునను శ్వాస ♦ ముండుదేవ॥

గీ॥ మేలురసమును కుక్కవా ♦ మింటివేరు
గుంటగల్జేరు రసముల ♦ గూర్చి నూరి
వెలది చన్నులపాలతో ♦ గలపి యొసగ
నూదుమాంద్యములణగును ♦ యురగభూష॥

తా॥ చనుబాల యుడికించి శుద్ధిజేసిన రసకర్పూరము కుక్కవామింటవేరు ఇవి గుంటగల్జేరు రసముతో మర్దించి మాత్రల గట్టి చనుబాలతో ద్రాపవలయును.

ఉ॥ గాలిచి నీరుగొబ్బి మసి ♦ గా నొనరించియు దాని వైద్యధీ
శాలులు గుంటగల్గర ర♦ సంబున గల్పుచు దేహమందునన్
వేళకుబూసి భాస్కరుని ♦ వేడిమిదగ్గిన మీద నెంతయున్
జాలములేకబోయనగు ♦ చక్కగ నుష్ణజలంబు లీశ్వరా॥

బలగణమాంద్యము.

గీ॥ పేర్వులరచును కడుపుబ్బి ♦ భేదియగును
నీరుగారును ముక్కున ♦ నిసువు తనువు
కనులు సొక్కును దన్నును ♦ కాళ్ళ జ్వరము
మైకముండును బలగణ ♦ మాంద్యమునను॥

గీ॥ వట్టివేరులు చప్పిడి ♦ మధుర శస్త్ర
భేది కోష్టము మేల్నిమ్మ ♦ వేరు మాచి
పత్రి చెంగల్వ యేలకుల్ ♦ పరగ నారె
దొండరసమున మర్దించి ♦ యుండనొసగ
చన్నుబాలతో మాంద్యముల్ ♦ సమయు టరుదె॥

తా॥ వట్టివేళ్ళు గోరోజనము అతిమధురము శస్త్రభేది చెంగల్వకోష్టు నిమ్మవేరు మాచిపత్రి చెంగలువ ఏలకులు ఇవి ఆరెదొండవేరు రసమున మర్దించి మాత్రలజేసి చనుబాలతో నొసగవలయును.

శృంగిమాంద్యము.

గీ॥ ఉదరమున నుష్ణమధికమై ♦ హృదయమెల్ల
రణమగును సర్వగాత్రము ♦ యనలమట్లు
మండుచును జిక్కి సొక్కును ♦ శ్వాసమమరు
శృంగిమాంద్యగుణంబున ♦ శ్రీయుమేశ॥

గీ॥ సంపెగ లవంగపుష్పముల్ ♦ శస్త్రభేది
మధురమేలక కోష్టముల్ ♦ మాచికాయ
పరగ చప్పిడి సమములు ♦ వట్టివేరు
మర్దన తులసి జంబీర ♦ మాచిపత్రి
సారములచేత నొనరించి ♦ సరవి మాచి
పత్రి క్వాథంబుతో నివ్వ ♦ బాగుపడును॥

జలగణము.

గీ॥ స్వేదదాహంబు లధికము ♦ జిహ్వ పగులు
జ్వరము పలుసార్లువచ్చును ♦ కరపదములు
చల్లగానుండు భేదులు ♦ సలిలమట్లు
వెడలు కన్నులుగుంటలు ♦ కడుపునొప్పి
గలుగ జలగణగుణమగు ♦ గానలోల॥

గీ॥ కటుకములు మూడు బొక్కిన ♦ కాయ జీల
కర తులసి మేలు సారణ ♦ కాయ లటిక
మామిడి ఫలంబుగాచియు ♦ ప్రేమమీర
నొసగ జలగణగుణములు ♦ భసితమగును॥

తా॥ శొంఠి పిప్పళ్ళు మిరియాలు బొక్కినకాయలు జీలకర్ర తులసి సారణకాయ అటికమామిడి యివి కషాయము బెట్టవలయును.

శోషగణము.

సీ॥ తేలకన్నులుబడు దేహమునొచ్చును, శ్వాసకాసలతోటి శ్రమమునొందు
గొంతు నాలుకలందు గుండెనురంబుల, వేడిచేపుండగు వివరమరయ
పాలుగుడవరుక పాలముగుంటగు, జ్వరముశీతంబుతో బరగుచుండు
కడుపుబ్బురంబుండు కాళ్ళుచేతులుచల్ల, గానుండుమైకము గానుపించు

గీ॥ కఫము వెడలుచు నుండును, గలుగువాంతి। చవ్మిలేకుండు నాలుక, శక్తియుడుగు
ముఖము పసిమిని జెందును, ముఖ్యముగను। శోషగణగుణమందున, శూలపాణి॥

గీ॥ కటుకరోహిణి పిప్పళ్లు ♦ కరకపువ్వు
ముండ్లముష్టియు నానేల ♦ ములక తిప్ప
గొబ్బి యతివస జీరలు ♦ గొనుచు నాగు
దోస మారేడుగాయను ♦ దూచి సమము
గాచి యొసగిన శోషలు ♦ గండడంగు॥ స్పష్టము.

శూలగణము.

గీ॥ శ్వాసదనరును ముఖము దు ♦ ర్వాసనమరి
చన్నుగుడువరు కడుపుబ్బు ♦ శ్వాసము రొమ్ము
గొంతు నాలుక పుండగు ♦ గుణముగాంచ
శూలగుణగణమగు ధాత్రి ♦ శూలపాణి॥

గీ॥ తులసి నేలతులసి కుక్క ♦ తులసి మాచి
పత్రి వెల్లుల్లి మారేడు ♦ పట్టదెచ్చి
సారమున యాముదంబును ♦ జేరిచిదగ
త్రికటుకంబుల రజమును ♦ తేనెవైచి
పక్వముగగాచి యొసగిన ♦ బాసిచనును
శూలగణగుణవితతులు ♦ శుభ్రదేహ॥

తా॥ తులసి భూతులసి కుక్కతులసి వీనివేరులు మాచిపత్రి వెల్లుల్లి మారేడు వేరుచెక్క వీటిరసముదీసి ఆముదముగలపి శొంఠి పిప్పళ్ళు మిరియాల చూర్ణముజేరిచి తేనెబోసి రసమింకువరకుగాచి వాడవలెను.

మహాగణము.

గీ॥ గాత్ర ముష్ణంబుగానుండు ♦ కనులు తెల్ల
బడును పెదవులు పుండగు ♦ బలముదగ్గ
జెందు మిసమిస ముఖము మో ♦ చెయ్యి కాలు
ధర మహాగణగుణమగు ♦ దనుజభంగ॥

గీ॥ తిప్పతీగ యడ్డసరము వె ♦ దుప్పడక్కి
చిత్రి నేలయుసిరికలు ♦ చిన్నపిల్లి

పెసర మేలు హరిక్రాంత ♦ వీని సమము
పెంచుకను యెఱ్ఱగావేచి ♦ నించి నీరు
క్వాథమొనరించి యొసగిన ♦ వ్యాధిదగ్గు॥

తా॥ తిప్పతీగె అడ్డసరయాకులు వెదుప్పడక్కి చిత్రివేళ్ళు పిన్నపిల్లిపెసర విష్ణుక్రాంత నేలయుసిరక ఇవిపెంచుకజేర్చి వేయించి నీరుబోసి దింపుకొనవలయును.

ప్లుతగణము.

గీ॥ అదరిపడి యేడ్చుచుండును ♦ యుదరముబ్బి
త్రేనుపులు భేదులగుచుండు ♦ తెల్లగాను
మూల్గుచుండును నీరొల్కు ♦ ముక్కులందు
గొంతుయెండును స్తన్యముల్ ♦ గొనకయుండు
ప్లుతగణగుణమునందున ♦ భూతనాథ॥

గీ॥ మేటి చిట్టాముదముపడి ♦ యేటిపుచ్చ
ఫల రసంబును రెండగు ♦ పళ్ళజేర్చి
పరకతులముల కస్తూరి ♦ పసపు నుల్లి
గడ్డలును నల్లజీరలు ♦ కటుకరోణి
పావుతులముచు పొడిజేసి ♦ పక్వముగను
గాచియొసగుచు నావేడి ♦ గంజిద్రాప
ప్లుతగణగుణంబులన్నిటి ♦ హతమొనర్చు
యిందుధరగుణసందోహ ♦ నందివాహ॥ స్పష్టార్థము.

పరగణము.

గీ॥ భేది పచ్చగ నిరిగిన ♦ పెరుగు వలెను
వెడలు కన్నులు సొక్కును ♦ కడుపు బిఱ్ఱు
గలిగి చనుబాలు ద్రాగిన ♦ గ్రక్కుచుండు
జ్వరము కరపాదశీతము ♦ శిరము ద్రిప్పు
పరగణగుణము బురజైత్ర ♦ ఫాలనేత్ర॥

గీ॥ కోడిచిక్కుడు వామిట ♦ కుక్కతులసి
తుడతిబీరలు చిరుపిల్లి ♦ యడుగుభేకి
పర్ణ జానకిగడ్డల ♦ నిర్ణయించి

సారమును యాముదమున మి ♦ శ్రీమ మొనర్చి
తెల్లగడ్డలు నింగువ ♦ నల్లజీల
కఱ్ఱ వస లరతులముల ♦ గలపిగాచి
మూడుదినము లోసంగిన ♦ ముఖ్యముగను
పరగణగుణంబు లెల్లను ♦ భసితమగును॥

తా॥ కోడిచిక్కుడుకాయ అనియెరుంగవలయును తక్కినదిస్పష్టము,

దాహగణము.

గీ॥ పసిమి తెలుపును ముండ్లును ♦ పరగనాల్క
మధ్య మూడుపగుళ్లగు ♦ మైకముండు
గాత్రముడుకగు నిద్రాధి ♦ కమ్ము జలుబు
గద్దరించును ముఖమెల్ల ♦ కాసరొమ్ము
కొట్టుకొన దాహగణగుణ ♦ మట్టి దభవ॥

గీ॥ జీలకఱ్ఱలు రెండును ♦ నేలములక
గడసుగడ్డలు వసచల్ల ♦ గడ్డ కాచి
ముండ్లముష్టియు నాగొబ్బి ♦ బొంతజెముడు
వేరు లానూగుదోసయు ♦ వెల్లిపాయ
సమము లాముదమునగల్పి ♦ చక్కగాను
పక్వమొనరించి లేపన ♦ పానములకు
వాడ దాహగుణంబుల ♦ వన్నెదగ్గు
వ్యాళకులహార దారుకా ♦ వనవిహార॥

తా॥ నల్లజీలకర్ర తెల్లజీలకర్ర నేలములక చిఱుగడదుంప వస చల్లగడ్డ కామంచి వేళ్ళు ముండ్లముష్టి గొబ్బివేళ్ళు బొంతజెముడువేరుచెక్క నూగుదోస వెల్లిపాయ ఇవి సమములు ఆముదములోవైచి పాకముజేయవలయును.

ఉష్ణగణము.

గీ॥ స్వేదమొదవును మిక్కిలి ♦ శీతమునను
కనులు తెల్లన తలనొప్పి ♦ గానుపించు
గొంతు పొంగారు వక్షంబు ♦ సంతతంబు
వేడి యుష్ణగణంబగు ♦ విశ్వనాథ॥

సీ॥ పాతికపడి నిమ్మ ఫలరసమేరండ, తైలమునంతియ దగును రేగు
యుల్లిరసంబులు నల్లజీలకరనా, కలబందగుజ్జును ఫలముసగము
పచనంబు నెత్తిగా బారజూచుకదింపి, వడియగట్టుచు దాని వైద్యులెలమి
ఉదయసాయంత్రము లొప్పగాపాతిక, తులమువంతునవాడ తొలగిచనును

గీ॥ పదియు నెనిమిది గణములు, పైత్యబుజలు । నుష్ణమేహజ్వరంబులు, తీక్ష్ణమడగు
బిన్నపెద్దల కెల్లను, ప్రియముగాదె । త్రిపురసంహార ఫణిహార, దీనపాల॥

తా॥ ఏరండతైలము=ఆముదము తక్కినది స్పష్టము.

అంధగణము.

గీ॥ మెదడులోజేరి వేడిమి ♦ మిసమిసముఖ
మలరు హారిద్రవర్ణము ♦ తెలుపుగాను
కన్నులుండును నాలుక ♦ గడుసుజెందు
అంధగణగుణ మగునిది ♦ యంధకారి॥

తా॥ హారిద్రవర్ణము=పసుపువన్నె తక్కినది సులభము.

ఉ॥ గూరిచి పొన్నగంటి చిరు ♦ కూరల కిచ్చిలిగడ్డ నీలిమేల్
వేరులు చిల్లగింజలు న ♦ వీన హరీతకి పాళ్లు వెన్నలో
జేరిచి వండిదింపుకొని ♦ శీతలమొప్ప దినత్రయంబు నిం
పారగలోని కివ్వగ భ ♦ యంపడి యంధగణంబు లారవే॥

తా॥ పొన్నగంటికూర చిత్తికూర కిచ్చిలిగడ్డ నీలివేళ్ళు చిల్లగింజలు కరక్కాయ చక్కలు ఇవి వెన్నలోవైచిపాకముజేసి దింపి చల్లార్చి మూడుదినము లివ్వవలయును.

క॥ చనుబాలతో నీవస్తువు
లను మర్దనజేసిబాలు ♦ లకు శీర్షమునన్
నొనరించ లేపనంబును
చను నంధక గణగుణంబు ♦ చంద్రధరేశా॥

మందారగణము

క॥ జ్వరముండు మైకముండును
బరగును కడు పూదు రొప్పు ♦ బాధజనించన్
ధర మందార గణంబుగ
స్థిరపరచెను వైద్యవరులు ♦ శ్రీగౌరీశా॥

గీ॥ త్రిఫలములు తెల్లగడ్డలు ♦ త్రికటుకములు
ఫలము లొప్పను మండూక ♦ పర్ణి నేల
ములక దామార్గ తుమ్మి వా♦విలియు భృంగి
యారుతులములు నొకపడి ♦ యాముదంబు
వస లవంగసుమంబులు ♦ మాడయెత్తు
పక్వమొనరించి వాడిన ♦ బాగుపడును॥

తా॥ కరకచెక్కలు ఫ ౧ తాడికాయవొలుపు ఫ ౧ ఉసిరికవరుగు ఫ ౧ తెల్లగడ్డ ఫ ౧ శొంఠి ఫ ౧ పిప్పళ్ళు ఫ ౧ మిర్యాలు ఫ ౧ మండూకపర్ణి ఫ ౨ నేలములక ఫ ౨ ఉత్తరేణి ఫ ౨ తుమ్మితు ౨ వావిలి ఫ౨ గుంటగలగర ఫ ౨ ఆముదము పడి వస మాడ ౧ లవంగపుష్పములు మా ౧ యివి పాక మొనర్చవలయును.

జ్వాలాగణము.

గీ॥ దనరుమంటలు సర్వగా ♦ త్రంబునందు
అదరిపడి యేడ్చుచుండును ♦ నిదురలేదు
శ్వాసమిడుచును నోటిలో ♦ శ క్తిదగ్గి
జొల్లువిడును మిక్కిలి ♦ జూచిరేని
ధరణి జ్వాలాగణంబగు ♦ దనుజభంగ॥

తా॥ ఔషధము అసందర్భముగానుండుటచే వివరింపబడలేదు.

నామగణము.

గీ॥ నాసికము వృద్ధిజెందును ♦ శ్వాసదనరు
క్రాగుచుండును దేహము ♦ కన్నుబొమలు
సుడివడును చిక్కదేహము ♦ సోలినేత్ర
ములను తెరవకనుండు నా ♦ కలిగలుగదు
ప్రేవులరచును కడుపుబ్బు ♦ భేదులగును
కాళ్లుచల్లన దాహంబు ♦ గానుపించు
శీతగణమగు దీనినే ♦ క్షితితలమున
నామగణమని యెంతురు ♦ నందివాహ॥

గీ॥ చెలగ దుష్టువు బొక్కిన ♦ చిలకముక్కు
కోడి చిక్కుడు దళములు ♦ గూర్చి బొంత
జెముడు తెగడలవేరులు ♦ విమల యుల్లి

కటుకరోహిణి వస జీల ♦ కరరి నల్ల
ఓలకర వెల్గబంకలు ♦ జేర్చి మూడు
తులము లాముద మజ దుగ్ధ ♦ ములనువైచి
పక్వమొనరించి గైకొని ♦ పణతిచనుల
బూసి గుడిపించ నయమగు ♦ భోగిభూష॥

తా॥ చిలకముక్కు=చిలకముక్కుకూరకోడిచిక్కుడుకూర అజదుగ్ధములు=మేక పాలు తక్కినది సులభము.

జలామగణము.

గీ॥ పలచగా శీతలంబుగ ♦ పసపువలెను
భేదులగుచుండు కన్నుల ♦ వెడలునీరు
గట్టుచుండును పుసి నొప్పి ♦ గల్గియుండు
అమరు మైకము మిగుల జ ♦ లామగణము॥

గీ॥ నిమ్మకాయంత గోనవ ♦ నీతమునను
కాలతుల మంత మేలగు ♦ కాచియాకు
గలపి పక్వమొనర్చుచు ♦ కాసుయెత్తు
నైదు దినములొసంగిన ♦ భయముదొల్గు॥

తా॥ ఆవువెన్న నిమ్మకాయంత కామంచియాకు పావుతులము గలపి కాచి దింపుకొని రూకెత్తు యొసగవలయును.

బృహదామగణము.

గీ॥ గలుగు కడుపుబ్బు భేదులు ♦ కర పదములు
చలువగ్రమ్మును మిక్కిలి ♦ జ్వరముగల్గు
పాలుగుడువకనుండును ♦ వాంతులగును
అదరిపడిచూచు భయముతో ♦ నన్నదుగ్ధ
ములను ముట్టకయుండును ♦ ముఖ్యముగను
గాంచ బృహదామగణమగు ♦ కాలకంఠ॥

గీ॥ దూచిబొక్కిన కిచ్చిలి ♦ తుమ్మివేళ్ళ
సైంధలవణము యోమము ♦ సరవి జీల

కర్రి పిప్పలి సమములు ♦ గలపి ధేను
తక్రముల పక్వమొనరించి ♦ ద్రాపిరేని
దొలగు బృహదామగణములు ♦ దుష్టనాశ॥

మూలుగుగణము.

గీ॥ జ్వరము తలనొప్పి వాంతులు ♦ బరగువణకు
నల్లబడు దేహమంతయు ♦ నాల్కపైన
చెమ్మయుండదు యుష్ణంబు ♦ చేరియుంట
పాలుగుడువకనుండును ♦ బడును మలము
రక్తమందునవే గుద ♦ భ్రంశ మగును
దీని మూలుగు గణమంచు ♦ దెలియనగును॥

గీ॥ కడగి కలబందగుజ్జు స ♦ క్రిమముగాను
నిమ్మపులుసును మెంతులు ♦ నియతి జేర్చి
కాచియొసగిన మూలుగు ♦ గణములారు
కామమదభంగలింగ సా ♦ గరనివంగ॥

గుదభ్రంశము.

గీ॥ ఆసనముపోటు వాతపై ♦ త్యంబులుండు
ప్రేవులరచును జ్వరముండు ♦ భేదులందు
శీతరక్తము వెడలును ♦ శిరమునొప్పి
మొగము నల్లగ నెర్రగా ♦ నగును దాని
లో గుదభ్రంశమగు మది ♦ లోదలంచ
సాగరనివంగ నిస్సంగ ♦ సవవిభంగ॥

గీ॥ పాచిమూలంబుతో మేక ♦ పాలజేర్చి
పక్వమొనరించి దానిని ♦ వడియగట్టి
నిమ్మఫలసారమును జేర్చి ♦ నియతినొసగ
మూలగణములు నయమగు ♦ మునిసుపోష॥

గీ॥ మధుర మేలకులును పెద్ద ♦ మానుచెక్క
జీలకర్రల సమముల ♦ జేర్చి తుమ్మ

పట్ట మేలుకషాయంబు ♦ బాగనూరి
మేకపాలతో ద్రాపిన ♦ మేలుగల్గు॥

తా॥ అతిమధురము ఏలకులు పెద్దమానుచెక్క జీలకర్ర ఇవి సమపాళ్ళుగైకొని తుమ్మచెక్క కషాయముతోనూరి మాత్రలగట్టి మేకపాలతో నొసగవలయును.

సీ॥ కుంకుమ కుసుమము గోరోజనంబును, జాపత్రి కస్తూరి జాజికాయ
కరకపువ్వులు జీల కర్రకురాసాని, రసకర్పూరంబును రాతినార
కటుకరోహిణి లవంగములవంగపుపత్రి, యతివసచెవ్యము లకలకర్ర
కరిజీలకర్రమే ల్కణ విభీతకలను, సమములుగొనుచు కల్వమున నునిచి
జేరిచిగుంట గల్జేరు నల్లంబుల, సారంబులనుమీద నారదబ్బ

గీ॥ రసములనువైచి మిగులమ, ర్దనమొనర్చి। మూడుజాములుమర్దించి, ముద్గరప్ర
మాణమాత్రల గట్టుచు, మగువపాల । నొసగ గణమాంద్యములు దొల్గు, నసమనేత్ర॥

తా॥ కుంకుమకుసుమము=కుంకుమపువ్వు,కరిజీలకర్ర=నల్లజీలకర్ర,కణ=పిప్పళ్ళు విభీతక=తానికాయలు ముద్గరప్రమాణము=పెసలంతమాత్రలు తక్కినది సులభము.

సీ॥ వావిలిమండూక పర్ణి రసంబులు, గుంటగల్గరతుమ్మ గూర్చిముండ్ల
ముష్టిసారము నేల ములక్క ధామార్గము, చిట్టాముదంబును జేర్చిసమము
మేలగుశొంఠిమి ర్యాలు పిప్పళ్ళను, యుసిరకకరకలు వసయుతాడి
కాయలువెల్లుల్లి గైకొని దగురీతి, గొట్టినీరంబుల గూర్చిపాత్ర

గీ॥ క్వాథముగ గాచి యొకచిన్న, గరిటనొసగ । మాంద్యగణములుదగ్గులు, మాయమగును
యుబ్బరంబుల మాన్పును, యురగభూష । దివ్యమౌనీంద్రపోషసం, దీప్తవేష॥

దామార్గ = ఉత్తరేణి.

ఉ॥ రూకసమంబు లాకటుక ♦ రోహిణి చప్పిడి పాలతుద్ధముల్
జేకొని కల్వమందిడుచు ♦ చెల్వగుకిచ్చిలి టంకణంబులన్
హాకరకంత మేలగిశ ♦ యాకు రసంబున నూరి మాత్రలన్
ప్రాకట లీలగట్టిచను ♦ బాలనొసంగిన మాను రోగముల్॥

ఉ॥ మెల్లగ నాలపాల దగు ♦ మెంతులు జేరిచి గాచిదింపుచున్
బెల్లము నెయ్యి గల్పుచును ♦ మెత్తగజేసి యొసంగబిడ్డకున్
ఘెల్లున రక్తభేది గుణ ♦ భీతినడంచును వైద్యులార మీ
యుల్లమునందు దీనినొక ♦ యొప్పగు సత్క్రియయంచు దాచుడీ॥

ఉ॥ కొబ్బరిపువ్వు లేతదిగ ♦ గూరిచి సారము బిండి దంచుచున్
గొబ్బునఁ జేర్చి మేల్పెరుగు ♦ కొంతతిరంబగు నిమ్మపుల్సునున్
యుబ్బుచు దాఁపనౌనుదర ♦ ముష్ణగుణంబు లణంగు శీఘ్రమే
అబ్బుర మందసేల హృద ♦ యంబుల పుల్సును మానివైచినన్॥

గీ॥ నిమ్మపులుసున మెంతులు ♦ నియతిఁ జేర్చి
పచన మొనరించి భక్షించ ♦ బాధదొలగు
గ్రహణి శూలలు మానును ♦ కాలకంఠ
పార్వతీ ధవ భూతేశ ♦ ఫాలనేత్ర॥

గీ॥ జాజికాయలు ప్రత్తి గిం ♦ జలు సుగంధ
పాలముత్తువ పుల్గము ♦ జీలకరల
వంగముల పాళ్ళు సమముగ ♦ బారఁజూచి
రహినిచినపిల్లి యడుగు సా ♦ రమున గల్పి
పక్వ మొనరించి యొసగిన ♦ బాగుపడును
నామనొప్పులు సర్వేశ ♦ కామహరణ॥

క॥ సల్లలిత వెలగబంకను
యుల్లిని మర్దన మొనర్చి ♦ యొసగిన మేలౌ
మల్లీశ్వర వృషవాహా
బల్లిదమైనట్టి యామ ♦ బాధలణంగున్॥

గీ॥ మంచి గోరోజనంబును ♦ మాచికాయ
కణలవంగములా జాజి ♦ కాయ బూది
కాయ జీరల చనుబాలు ♦ గల్పినూరి
యొసగ మాంద్యంబులెల్లను ♦ భసిత మగును
రక్తమూలంబులారును ♦ భక్తపోష॥

తా॥ చప్పిడి మాచికాయ పిప్పళ్లు లవంగములు జాజికాయ బూదిఫలము జీలకఱ్ఱ ఇవి చనుబాలతో మర్దించి మాత్రలగట్టవలయును.

గుదభ్రింశమునకు.

గీ॥ ఉల్లిరెబ్బలు నిరువది ♦ యొక్కటన్ని
మిరియములు మంచి గంజావి ♦ సరిగ తులము

మర్దనము జేసి గుంజెత్తు ♦ మాత్ర సల్పి
దాడిమిఫల రసమున ♦ దగును ద్రాప
ప్రత్తియాకుల రసమైన ♦ బనికివచ్చు॥ తాత్పర్యము సుబోధము

గీ॥ చర్మమును బాపి యల్లము ♦ చక్కగాను
తొలచి యింగువ గ్రుక్కుచు ♦ వలువఁజుట్టి
పక్వ మొనరించి పెరుగున ♦ భక్తినూరి
శుభ్రదధిచే నొసంగనౌ ♦ శూలపాణి॥

గీ॥ మెత్తనౌ పంచదారను ♦ యుత్తరేణి
పత్రములు మంచి కలబంద ♦ బారజూచి
గలపి తైలంబునందు ప ♦ క్వము నొనర్చి
గ్రహణులందివ్వ చక్కనౌ ♦ కాలకంఠ

కరపాణులు.

గీ॥ కాయమందున నొప్పులు ♦ గలుగు దురద
కాళ్లుచేతులు గజ్జలు ♦ కడుపు నొడలు
వాడి పుండైన దీనిని ♦ వైద్యులు విష
వాత కరపాణియందురు ♦ వామదేవ॥

గీ॥ సరిగ వస తెల్లగడ్డలు ♦ మరిచము లర
తులము పిడికెడువంతుల ♦ గలపిబూతి
ఘట్టి యుల్లియు నుసిరక ♦ గంగరావి
కుసుమములు గొబ్బితైలము ♦ గూర్చి కాచి
బాగుగా పూయనౌ కర ♦ పాణిదొల్గు॥

గీ॥ గంధకము చిత్రమూలము ♦ గలపినూరి
తైలమందున పచియించి ♦ తనువుకలది
గడపి యామద్వయంబు శీ ♦ కాయనీట
స్నానమొనరించ గజ్జిమా ♦ నదె యుమేశ॥

తా॥ గంధకము చిత్రమూలము మర్దించి నూనెలోఁజేరిచి గాచి దేహమునకుబూసి రెండుఝాములుంచి శీకాయనీటితో స్నానము జేయించిన గజ్జినిస్సంశయముగామానును

గీ॥ సైంధలవణము నూరి గో ♦ సర్పి జేర్చి
సూర్యపుటమిడి బూయుచు ♦ జూచి మరు ది
నమున స్నానము జేయించ ♦ నయముగా దె
గడియలోనేచు నేనుగు ♦ గజ్జి నెల్ల॥

తా॥ సైంధలవణము ఆవునేతితోనూరి ఎండలోబెట్టి ఒడలకుబూసి మరుదినము స్నానముజేయించ యేనుగుగజ్జి మానును.

సీ॥ వనజీరయేలకుల్ భావంచివిత్తులు, కస్తూరి పసపును కరకకాయ
నీరుడువిత్తులు జేరిచిసమములు, చూర్ణించిదానికి జూచిదీటు
మిరియాలుపొడియు నుమ్మెత్తకాయలోగూరి, పిడకలు రెంటిచే బెట్టిపుటము
చల్లార్చిదానిని చక్కనికొబ్బరి, తైలంబుననుగల్పి తరణిపుటము

గీ॥ మూడుదినములు బెట్టుచు, బూసిరేని । గజ్జికండూతి యేనుగు, గజ్జిమాను
కాంతిగల్గునుమిక్కిలి, కాయమునకు । భవ్యరజితాద్రి సద్గేహ, భసితదేహ॥

తా॥ వనజీర=అడవిజీలకర్ర, కొబ్బరితైలము=కొబ్బరినూనె తరణిపుటము=సూర్య పుటము అనగా ఎండలో బెట్టుట తక్కినదిసులభము.

క॥ నీరుడివిత్తులు చందన
మారసిసమపాళ్లుగాన ♦ యంబగుభంగిన్
నూరుచు కల్కమునందిడి
సారెకు బూయంగ గజ్జి ♦ చక్కగమానున్॥

క॥ బలితుత్థంబులుమేల్గు
గ్గిల మాముదమునను నూరి ♦ గీరుచుబూయన్
దొలగించు పుండ్లగజ్జిని
జలజోద్భవవినుత సూర్య ♦ చంద్రరథాంగా॥

తా॥గంధకము మైలతుత్థము గుగ్గిలము ఇవి ఆముదముతో మర్దించి గజ్జిపుండ్లనుగీరి బూయవలయును.

మ॥ బలుచక్రాంగము పాలుగానిడుచు నే ♦ పాళంబు లల్లేదగున్
నిలగోరోజనమెల్ల వస్తువులకున్ నే ♦ ర్పాటుగావించుచున్
శిలపైనింతుల పాలమర్దనము వా ♦ శింజేయుచున్ జిన్నమా
త్రలనివ్వన్ననుపానభేదములబా ♦ ధల్మానుదోషంబులన్॥

తా॥ కటుకరోహిణి భా ౧ శుద్ధిజేసిన నేపాళపప్పు భా ౧ గోరోజనము భా౧ ఇవి చనుబాలతోనూరి మాత్రలగట్టి అను పానములతో నొసంగవలయును.

గీ॥ త్రిఫలములు మంచికస్తూరి ♦ త్రికటుకములు
గూర్చి రససింధురంబు కుం ♦ కుమసుమంబు
లేలకులు మేలుచప్పిడి ♦ పాలు పాలు
పాతిక లవంగములు బండ ♦ పైన నల్ల
వావిలి రసంబుచే నూరి ♦ వాడతులసి
సారమున వాంతి కడుపుబ్బు ♦ లారు రుద్ర॥

తా॥ త్రిఫలములు=కరకకాయలు తాడికాయలు ఉసిరకవరుగు త్రికటుకములు= శొంఠి పిప్పళ్ళు మిర్యాలు కుంకుమసుమము=కుంకుమపువ్వు తక్కినది సులభము.

గీ॥ మంచి యేలకులును జటా ♦ మాంసి శొంఠి
జీలకర కటుక రోహిణి ♦ చిన్ననాగ
పువ్వులు విమల పచ్చ క ♦ ర్పూర లుంగ
చలువమిర్యాలు పాతిక ♦ తులములగును
బరగు తులములు రెండునే ♦ పాళమలరు
గుంటగల్గర బొక్కిన ♦ లంటురసము
మర్దన మొనర్చి చనుబాల ♦ మాత్రలొసగ
మాను మాంద్యజ్వరంబులు ♦ మదనవైరి॥

వరుసజ్వరములకు.

గీ॥ తుంగ ముస్థలు శొంఠిల ♦ వంగమేల
కు లతిమధురము చెంగల్వ ♦ కోష్టు జీల
కఱ్ఱ సంపెంగ మొగ్గలు ♦ గాంచి సమము
వేచి చూర్ణించి శర్కర ♦ విధినిజేర్చి
గొనిన వంతు జ్వరంబులు ♦ గూలు దేవ॥

జ్వరాతిసారములకు

క॥ అతివస చూర్ణమొనర్చియు
గతిమించక జూచి తేనె ♦ గలపి యొసంగన్

సతతము కష్టము బెట్టెడి
యతిసారము లెల్లమాను ♦ నబ్ధినిషంగా॥

గీ॥ వరజటా మాంసి మధురము ♦ వడ్లపేల
ములుసమంబులు నీలి వే ♦ రులచు వైచి
జేసి పొడి తేనె శర్కర ♦ జేర్చినూరి
యొసగ కాసాతి సారముల్ ♦ భసితమగును॥

గీ॥ మేలు పిప్పలి పెన్నేరు ♦ నేలములక
విత్తనంబులు చూర్ణించి ♦ బత్తినొసగ
వాంతి హిక్కలు కాసలు ♦ జ్వరములణగు
నిగమ సంచయ వినుత ము ♦ నీంద్రప్రణుత॥

చలి జ్వరములు.

క॥ సలిలములందున త్రికటుక
ములజేర్చియు గాచిదాన ♦ పుష్పరసంబుగ
గలపి యొకింత నొసంగిన
చలితో బాధించునట్టి ♦ జ్వరము లణంగున్॥

తా॥ శొంఠి పిప్పళ్ళు మిరియాలు కషాయముగాచి చల్లార్చి తేనెవైచి పానము జేయించవలయును.

సీ॥ విమలముస్తలు లవంగములేలకులు వట్టి, వేళ్ల తిమధురము వెలగవేరు
తాళిసపత్రియా వాలుజటామాంసి, దేవదారును మంచి తీగముంత
మామిడిఫలములు పాలసుగంధిగో, రోజనముకటుక రోహిణికణ
చందనమిప్ప పువ్వంబులు మరినేల, తాడిగడ్డలుపాళ్ళు దగునుసమము
చనుబాల యెళనీట సంధించినూరుచు, గురిగింజలంతటి గుళికలెంచి
గీ॥ వెలదిపాలతో నిచ్చిన విడువనట్టి । జ్వరములెల్లను మానును, సన్నిపాత
ములుహరించు నజీర్ణముల్, ముఖ్యముగను । విమల సద్గుణసందోహ, నందివాహ॥

తా॥ ఎళనీరు= కొబ్బరిబొండమునీరు వెలదిపాలు=చనుబాలు

చ॥ అతివస పిప్పళుల్ సమము ♦ లారసి చూర్ణమొనర్చి యందు స
మ్మతిదగ శృంగిభస్మమిడి ♦ మాద్విని జేర్చియొసంగ హిక్కలున్

సతతము కష్టబెట్టె నతి ♦ సారము వాంతుల శ్వాసకాసలన్
వెతలను బాపునెంతయు భు ♦ విన్ ఫణిభూషణ వైరిశోషణా॥

గీ॥ గాడ్దెగడపాకు వేరుల ♦ గల్గుపట్ట
సమముగా కారువాపట్ట ♦ చక్కజేర్చి
రజమొనర్చియు జంబీర ♦ రసముతోడ
మర్దనమొనర్చి గట్టుచు ♦ మాత్రలెలమి
వాడ సకల జ్వరంబులు ♦ బాయు రుద్ర॥

గీ॥ తులము లమర విష్ణుక్రాంత ♦ తోకమిరియ
ములు కరకఫలములు శొంఠి ♦ జలముజేర్చి
క్వాథమొనరించి పైమాత్ర ♦ గలపియొసగ
మానుసర్వజ్వరంబులు ♦ మారవైరి॥

గీ॥ విమలకస్తూరి కుంకుమ ♦ సుమము చాగ
వృద్ధి గోరోజనంబంత ♦ విడచిచన్ను
బాల మర్దించి గుంజెత్తు ♦ బారజూచి
మాత్రలొనరించి యొసగిన ♦ మాను పైత్య
వాంతులల సన్నిపాతముల్ ♦ వైరినాశ॥

గీ॥ మేలుగోరోజనము నల్ల ♦ జీలకఱ్ఱ
లమర పిప్పలి కోష్టము ♦ లకలకఱ్ఱ
మాచికాయలు సమములు ♦ మర్దనంబు
చన్నుబాలను బాగుగా ♦ సలపియొసగ
మాంద్యగణ సన్నిపాతముల్ ♦ మానుశూలి॥

గీ॥ కటుకరోహిణి పసపు త్రి ♦ కటుకములు ల
వంగ మేలకులును నాభి ♦ బరగు జాజి
కాయ సమములు నానిమ్మ ♦ కాయనీట
మర్దనమొనర్చి పెసలంత ♦ మాత్రగట్టి

మాచిపత్రి కషాయంబు ♦ మానకొసగ
విషమసంధులు శీతముల్ ♦ విమలమగును॥

గీ॥ తెల్లదింటెనవేరులు ♦ నల్లజీల
కఱ్ఱ యోమము వస లవం ♦ గములు జాజి
కాయ కస్తూరిపసపు నా ♦ గరకణములు
యింగువ సమంబులనుజేర్చి ♦ యెలమి వేడి
నీటమర్దించి యొసగిన ♦ నిశ్చయముగ
వాంతి విషమజ్వరమ్ములు ♦ బరగుజలుబు
సన్నిపాతంబు లీడ్పులు ♦ సర్వకడుపు
యుబ్బరంబులు మానును ♦ యురగభూష॥
తా॥ నాగర=శొంఠి, కణ=పిప్పళ్ళు తక్కినది సులభము.

గీ॥ కాచు గోరోజనము జీల ♦ కఱ్ఱ గొంటు
వక్కసమములు జంబీర ♦ వారితోడ
నూరి చనుబాలలోగల్పి ♦ ధీరులొసగ
మాంద్యభేదుల కష్టముల్ ♦ మానుదేవ॥
తా॥ జంబీరవారి=నిమ్మపులుసు తక్కినది సులభము.

క॥ ఆగమవేద్య మహేశా
రాగద్వేషాదిరహిత ♦ రమ్యచరిత్రా
నాగకులాధిప కంకణ
నాగాసురమదవిభంగ ♦ నారదవంద్యా॥

మాణవకవృత్తము.
అంబికనాధా పురనా। శాంబరకేశావరదా।
త్ర్యంబకశూలాయుధది। వ్యాంబరధారీశహరా॥

హలముఖీవృత్తము.
శ్రీమహేశ్వర ఫణిధరా। సోమశేఖర పురహరా।
కామనాశన గుణయుతా। భీమవిక్రమ రిపుహంతా॥

తోటకవృత్తము.
దివిజాధిపవందిత, దివ్యపదా। రవిచంద్రవిలోచన రక్షశివా।
భవదోషవినాశన బాణనుతా। సవభంగగిరీశ్వర సాధుహితా॥

గద్య.
ఇయ్యది వైశ్యకుల క్షీరసాగర సుధాకర శత్రువర్గ భీకర
కౌండిన్యసగోత్రపవిత్ర బసవయ సుబ్బమాంబా
ప్రియపుత్ర కంకిపాటి తాతయార్య సరమాంబా
దుహిత్ర సుజనమిత్ర బంధుజనాప్త
వెంకటసుబ్బరాయ గుప్త ప్రణీత
ధన్వంత్రీ వైద్యలహరీ
చతుర్థ వీచి.



ఓమ్.

శ్రీమద్ధన్వంతైరి నమః.

ధన్వంతీ్రి వైద్యలహరీ.

పంచమ వీచి.

శ్రీ పద్మోద్భవవినుతా
దీపిత భుజగేంద్రహార ♦ దీనవిచారా
తాపసవందిత పదయుగ
పాపౌఘవినాశలోక ♦ పావనశుభదా॥

నాగరమురబ్బా.

సీ॥ పరిశుభ్రమా శుంఠి భాండమందునచేర్చి, నిండించి యిసుకను నీరములను
బోయుచు నిరువది పూర్ణ దినములుంచి, గైకొని శుభ్రము గానొనర్చి
రంధ్రములొండినా రసమునగావించి, జేసిపక్వంబు మా క్షీకజలముల
పాకంబులోశొంఠి బడవైచిదింపుక, గాజుపాత్రలోవైచి ఖండములను

గీ॥ భక్షణమొనర్ప కఫముల, బట్టిద్రుంచు । బలమొసంగి నజీర్ణంపు, బాధలణచు
మూత్రబంధనములబాపి, మోదమొసగు । నిలనుశొంఠి మురబ్బగి, రీశలింగ॥

తా॥ మంచి శొంఠిని కుండలో జేర్చి యిసుకబోసి నీరుజేర్చి యిరువది దినము లూరబెట్టి దీసి వెండికడ్డితో బెజ్జములు బొడిచి నీరు తేనె పాకముబట్టి శొంఠిముక్కలు వైచి దింపి సీసాలో పదిలపరచవలయును. ఊరబెట్టునపుడు ప్రతిదినము క్రొత్తనీరు బోయుచుండవలయును.

అల్లముమురబ్బా,

గీ॥ పొట్టుదీయుచు నల్లము ♦ బొడచి రంధ్ర
ములను జలముల నుడికించి ♦ గలపి తేనె
పంచదారల పాకంబు ♦ బట్టిజేర్చ
నల్లము మురబ్బ పైత్యాదు ♦ లణచుదేవ॥

తా॥ అల్లము శుభ్రముజేసి చిల్లులుబొడచి నీళ్ళలోవైచి యుడికించి ముక్కలు దీసి పంచదార తేనె యివిపాకముబట్టి అల్లము జేర్చి దింపవలయును,

అల్లము లేహ్యము.

సీ॥ అల్లము పల్లేరు ముల్లంగిగడ్డలు, నిమ్మఫలంబులు నేలములక
సారముల్పడిపడి క్షీరములర్ధము, యేలకుల్పిప్పలి జీలకర్ర
మరిచలవంగ నా గరములుతాళిస, పత్రి విడంగముల్ పదివరాల
వంతుల చూర్ణము ఫలచతుర్థముచీని, తేనె నేతులుపాల తీరుగల్పి

గీ॥ పచన మొనరించి భక్షించ, పైత్యవాత । శూలలణగును వాంతులు, దూలిచనును
యరుచు లుబ్బరముల నొప్పు, లణగు వెంట । జెల్లునల్లపు లేహ్యమై, శ్రీయుమేశ॥

తా॥ అల్లమురసం పడి ౧ ముల్లంగిగడ్డలరసం ఫ౧ నేల ములక వేళ్ళరసం ఫ౧ ఆవుపాలు పం౪ ఇవి కుండలోబోసి ఏలకులువరహాలు ౧౦ పిప్పళ్లు వ౧౦ జీలకర్ర వ౧౦ మిరియాలు వ౧౦ లవంగములు వ౧౦ శొంఠి వ౧౦ తాళిసపత్రి వ౧౦ వాయులవంగములు వ ౧౦ వీని చూర్ణము గలపి పంచదార ఫలములు ౪ తేనె పం౪ నెయ్యి పం ౪ గలపి లేహ్యపాకముగా వండి దింపుకొనవలయును.

పూర్ణాది లేహ్యము.

సీ॥ గసగసాలును మంచి గంజావియాకు ల, వంగముల్ సోపు లవంగపట్ట
నాగకేసరములు నాగర మధురము, లేలకుల్ పిప్పలి జీలకర్ర
దగు లవంగపుపత్రి తాళిసపత్రి రా, స్నముపైదు ఫలములు సరిగజేర్చి
జాజిఫలంబులు జాపత్రిసార్ధద్వ, యముమాద్వి మరిచద శేములుసర్పి
వింశతి శర్కర వెలయుపత్రుంబుగ, జంబీరరసముల చక్కగాను

గీ॥ పక్వమొనరించి యొసగిన, బాపు బుజల । మాంద్యము లజీర్ణ భేదులు, మానుప్రేవు
లుబ్బరంబులుకూతలు, నిబ్బరముగ । బరగు పూర్ణాది లేహ్యమై, ఫాలనేత్ర॥

తా॥ గసగసాలు గంజావి లవంగములు సోపు లవంగపట్ట నాగకేసరములు శొంఠి అతిమధురము ఏలకులు పిప్పళ్ళు జీలకర్ర లవంగపత్రి తాళిసపత్రి దుంపరాస్నము ఇవి

ఫ ౯ జాజికాయలు జాపత్రి యివి ఫ ౨¼ తేనె ఫ ౯ మిరియాలు ఫ ౯ నెయ్యి ఫ౨౦
పంచదార ఫ ౧౯ నిమ్మపులుసు ఇవిలేహ్యాపాకముగ దింపవలయును.

కూష్మాండ లేహ్యము.

సీ॥ ముదిభూతి కూశ్మాండ మును చర్మమును బాపి, తునకలుగావించి దూచినూరు
ఫలములునీరంబు తులములురెండుగా, జేరిచిసగముగా నీరుతగ్గు
నటుగాచి వడచుక చిటిగుడ్డలోవైచి, పిడిచికొంచముగాను యెండబెట్టి
గంటముచే తూట్లు గావించి ముక్కల, ఫలములెన్మిది రాగి పాత్రయందు
బోసిఘృతంబున ముక్కలవేయించి, వానినీపైయుంచి వడియగట్టి
నట్టిక్వాథంబును బట్టిపాకము నూరు, ఫలముల శర్కర ఫలయుగములు
జీర పిప్పలి శొంఠి చూరను జేరిచి, పత్రిలవంగపు పట్టి లేల
కులు ధాన్యమరిచముల్ ఫలములర్ధమువైచి, ఫలచతుష్కము తేనె గలపిదింపి
గొనశోషదప్పులు ఘనరక్త పిత్తముల్, శ్వాసకాసక్షయ ల్వాంతులణగు

గీ॥ జ్వరములనుమాన్పు, మిక్కిలి,బలముగూర్చు । బాలవృద్ధులకును మంచి, మేలొసంగు
ధాతువృద్ధినిగావించి, బ్రీతినిచ్చు । లేమలకును కూష్మాండావ, లేహ్యమభవ॥

అమృత భల్లాతకి.

సీ॥ జేసిశుద్ధినిన్నల్ల జీడిగింజలుద్రోణ, మును రెండుముక్కల,గనుయొసర్చి
పానీయములునాల్గు పాళ్ళుబోయుచుగాచి, పాదావశేషంబు బరగునటుల
గని దింపి వడెబోసి గవిదుగ్ధములునాల్గు, భాగంబులనువైచి బాగగాచి
వైచిఘృతంబును వారింకగాజేసి, పదహారుఫలముల పంచదార
గలపి దింపుచుదాని గట్టికుండనుదాచి, దగనేడు దివసముల్ ధాన్యపుటము

గీ॥ బెట్టి సేవించమూలముల్, బిట్టుజెడును । బెరుగునాయువు నల్లగా, కురులుదనరు
చక్కగాగల్గు సంభోగ, శక్తిమిగుల । జెల్లునమృతభల్లాతకి, క్షితినిదేవ॥

తా॥ ఇటుకపొడిచే రుద్ది కడిగి యెండించిన నల్లజీడిగింజలు ద్రోణము నీరునాలుగు రెట్లుబోసి నాల్గవపాలు మిగులునట్లుగాచి వడియగట్టి చల్లారిన పిదప పాలునాల్గుపాళ్ళు ఆవునెయ్యి ద్రోణముఇవిజేర్చి ద్రవమింకువరకుగాచి 16 ఫలములచక్కెరగలపి దింపి కుండలోబెట్టి 7 దినములు ధాన్యపుటముబెట్టి బలానుగుణ్యముగా భక్షించవలయును.

నరసింహ చూర్ణము.

సీ॥ ప్రస్థమొక్కొక్కటి పల్లేరుకాయల, రజను శతావరి రజము తిలలు
నేలగుమ్మడుగడ్డ నియతి ముప్పదిరెండు, జీడివిత్తులుపది చిత్రకంబు

త్రికటుకలెనిమిది తేనె ముప్పదియైదు, తేనెకర్ధముసర్పి తిప్పతీగె
పంచవింశతిగాను బరగును వారాహి, వింశతిచక్కెర వెలయడెబ్బ
ది ఫలముల్వీనిని దృప్తిగానేతితో, మాగినకుండలో మరగుపరచి
భుజియించమాసము ముదిమి మేహంబులు, మూత్రకృఛ్రంబులు మూలకరుగు
సన్నిపాతములు కాసలు హలీమకములు, క్షయలు కుష్ఠంబులు చక్కబడును

గీ॥ సింహవిక్రమమమరును, చెలగుదృష్టి । కాంతిహెచ్చును పుత్రుల, గనునుపుష్టి
దృష్టిగల్గునుమిక్కిలి. పుష్టినొసగు । నిర్ణయంబుగ నరసింహ, చూర్ణమగును॥

తా॥ పల్లేరుకాయలచూర్ణము ప్రస్థము ౧ శతావరిచూర్ణము ప్ర ౧ నువ్వులు ప్ర౧ నేలగుమ్మడుగడ్డ పొడుము ప్ర ౧ శొంఠి పిప్పళ్ళు మిరియాలు మొత్తముఫలములు ౮ జీడివిత్తులు ఫ ౩౨ చిత్రమూలము ఫ ౧౦ తేనె ఫ ౩౯ నెయ్యి ఫ ౧౭¼ తిప్పతీగె చూర్ణము ఫ ౨౯ నేలతాడిగడ్డల రజము ఫ ౨౦ పంచదార ఫ ౭౦ ఇవి నేతికుండలో భద్రపరచి భక్షించవలయును.

శిలాజత్వాది వటిక.

గీ॥ సరిశిలాజతు లోహాభ్ర ♦ స్వర్ణభస్మ
ములను మహిసాక్షి గుగ్గిల ♦ ము వెలిగార
ములను భృంగ రసంబున ♦ గలపినూర
బరగు నిది శిలాజత్వాది ♦ వటిగ నీశ॥

తా॥ శిలాజతు తు ౧ లోహభస్మము తు ౧ అభ్రకభస్మము తు ౧ బంగారు భస్మము తు ౧ మహిసాక్షి తు ౧ గుగ్గిలము తు ౧ వెలిగారము తు ౧ ఇవి గుంటగల్గరాకురసమునమర్దించవలయును ఇదిపొచితీగెనీటితో సేవించిన శుక్లమేహమణంగును.

గండభేరుండరసము.

ఉ॥ దండిగ నాభి రోహిణులు ♦ దారదమున్గొని వైద్యులెంచుచుక్
నొంఠును బాణయుగ్మముల ♦ నొప్పగ నల్లము చిత్రమూలముక్
మెండుగ నిమ్మసారముల ♦ మెత్తగ మర్దనజేయ గండ భే
రుండరసంబు గానగును ♦ రూఢిగ వాంతులు హిక్కలార్చెడిన్॥

తా॥ నాభి ౨ కటుకరోహిణి ౯ ఇంగిలీకము ౨ ఇవి అల్లము చిత్రమూలము నిమ్మకాయలు వీనిరసములతో మర్దించి మాత్రలగట్టవలయును.

చిత్తానందభైరవి.

గీ॥ శుద్ధనేపాళములు పరి ♦ శుద్ధనాభి
దరద టంకణ త్రికటుకల్ ♦ దగుసమములు
నిమ్మపులుసున మర్దించ ♦ నేర్పుమీఱ
పరగు ధరణి చిత్తానంద ♦ భైరవముగ
సన్నిపాతంబులను గూల్చు ♦ చంద్రమకుట॥

తా॥ శుద్ధిజేసిన నేపాళములు ౧ నాభి ౧ ఇంగిలీకము ౧ పొంగించిన వెలిగారము ౧ శొంఠి ౧ పిప్పళ్ళు ౧ మిరియాలు ౧ ఇవి నిమ్మపులుసుతో మర్దించవలయును.

రసానందభైరవి.

గీ॥ పాళ్ళుపదియారు నాభి పి ♦ ప్పళ్ళు మూడు
నాల్గులగు నింగిలీకము ♦ నాల్గు రెండు
నాలుగులు వెలిగారము ♦ నాల్గుఝాము
లల్లపు రసంబుతోనూర ♦ జెల్లుధాత్రి
హార రసానందభైరవ ♦ మగును మించి॥

తా॥ నాభి ౧౬ పిప్పళ్ళు ౧౨ యింగిలీకము ౮ వెలిగారము ౪ ఇవి అల్లపురసముతో నాలుగుజాములు మర్దించవలయును.

చిత్రకాది రసాయనము.

ఉ॥ ఐదగుచిత్రమూల మిక ♦ నంతకు యిబ్బడి జీడిగింజలా
పాదరసంబు గంధకము ♦ బర్బర మర్కటి నేలవేము లెం
తేదగు నొక్కటొక్కటిగ ♦ తేనెయుతంబుగ నిమ్మపుల్సునన్
మేదిని నూరగావలెను ♦ మీ ? జ్వలనాది రసాయనంబగున్॥

తా॥ చిత్రమూలము పా ౫ నల్లజీడివిత్తులు ౧౦ పాదరసం ౧ గంధకం ౧ కురంజివాము ౧ కురాసాని ౧ నేలవేము ౧ ఇవి నిమ్మపులుసు తేనె వీటితో మర్దించి ఆవపచ్చడి అనుపానముతో దినవలయును.

విడంగాది రసాయనము.

సీ॥ వాయువిడంగల వంగముల్పసపు చి, త్రకకోష్ఠు దార్వినొక్కొకటి జీడి
విత్తులుజెల్లును వీనికి సమముగ, పారద మిరుపాళ్ళు బారజూచి
బెల్లమన్నిటికుద్ది బెట్టిభల్లాతకి, రసములముందు మర్దనముజేసి

తదుపరి ద్రొక్కుచు తక్కినవన్నియు, వైచిమాత్రలనోరు పట్లుబట్టు
వరకు నొసంగ స వాలెల్లమానును,సర్వసవామేహ జాతులణగు

గీ॥ కోడిమాంసము వంగగోం, గూరలావ। నూనెగుమ్మడికాయలు, మీనచయము
బనికివచ్చునుబెల్లము, పాలుదగవు। శమన హారవిళంగాదిర, సాయనంబు॥

తా॥ పాదరసము ౨ జీడివిత్తులు ౫ ఇవి ముందు మర్దించి వాయులవంగాలు ౧ లవంగములు ౧ పసపు ౧ చిత్రమూలము ౧ దేవదారు ౧ వీని చూర్ణముజేర్చి బెల్లము ౧౨ వైచి బాగుగానూరి కుంకుడువిత్తు ప్రమాణము నోరుపట్లుబట్టువరకు ఆవకాయ మాటుతో భక్షించవలయును.

నారికేళ రసాయనము.

సీ॥ కొబ్బరిమేల్పాలు గూర్చి ముప్పదిరెండు, కలకండ టెంకాయ జలమురెట్టి
శోడశతులములు శొంఠివింశతి సర్పి, వీనిభాండంబున వేగజేర్చి
పచియించి మెల్లగా పైన త్రిఫలములు, నాగరముస్థలు నాగకేస
రము లాకుపత్రి జీర గజకణంబులు, దాచినచెక్కయు ధాన్యకమ్ము
పిప్పలి యేలకులొప్పు తవాక్షురీ, తులములు ముప్పది తులములగును
తేనెజేరిచిగల్పి దినభోజనము, తుష్టిగానొనరించును గల్గు తృప్తి

గీ॥ శూలలన్నియు పరిణామ, శూలలణచు । ఛర్దిహృద్రోగములబాపు, శక్తినిచ్చు
వీర్యపుష్టిబలంబుల, వేగమొసగు । నారికేళరసాయన, మో పరశివ॥

తా॥ పచ్చికొబ్బరి పాలు ౩౨ · కలకండ ౬౪ శొంఠి ౧౬ నెయ్యి ౨౦ ఇవి కుండలోజేర్చి పాకముబట్టి కరక్కాయ ౧ తాడికాయ ౧ వుసిరకవరుగు ౧ నాగరముస్థలు ౧ నాగకేసరములు ౧ ఆకుపత్రి ౧ జీలకర్ర ౧ గజపిప్పళ్ళు ౧ దాల్చినపట్ట ౧ ధనియాలు ౧ పిప్పళ్ళు ౧ ఏలకులు ౧ తవాక్షురి ౧ వీనిచూర్ణముజేర్చి తేనె ౩౦ బోసి కలియబెట్టి దింపుకొనవలయును.

గుడభల్లాతకి రసాయనము.

సీ॥ జీడిగింజలుపావు శేరు కొబ్బరి సవా, శేరు కొబ్బరిసరి జేర్చిగుడము
మర్దించి మరిచ యో మము చిత్రమూలము, తెల్లజిల్లేడు పి ప్పళ్ళకట్టె
పిప్పళ్ళు సమములు తప్పకచూర్ణించి, తేనెపాకముబట్టి పూనివస్తు
వులనెల్లబాగుగా గలపిలేహ్యంబుగా, పాకమొనర్చియు వ్యాధిజూచి

గీ॥ వాడ తగు నర్ధతులమాది, వైద్యులెలమి। తులమువరకును పత్యంబు, సలుపసర్వ।
విధ సవాజాతులెల్లను, విమలమగును। ధారుణిగుడభల్లాతకి, భూరిరసము॥

తా॥ జీడివిత్తులు శే ౦। కొబ్బరి శె ౧। ౹ప్రాతబెల్లము శె ౧। ఇవి బాగుగా మర్దించి మిరియాలు ౬ వోమము ౬ తెల్లజిల్లేడువేరు చెక్క ౬ పిప్పళ్ళకట్టె ౬ పిప్పళ్ళు ౬ వీనిచూర్ణము గలపి ౹త్రొక్కివాడవలయును.

పురాణగుడ రసాయనము.

సీ॥ ౹ప్రాతబెల్లము నాల్గు భాగము లుక్కురుడి కొ, బ్బరి కురాసాని యోమములుమంచి
వెల్లుల్లిమూడగు విమలగంధక మర, పావుతులంబులు పాదరసము
చేర్చి యోమము నల్ల జీడిగింజలు రెండు,భాగంబులుగ నెల్ల బారజూచి
తేనెతో రెండగు దినములుమర్దించి, కుంకుడుగింజంత గొనినపూట

గీ॥ పూటకు సవాలుమానును, పొక్కుకురుపు। లన్నిహరియించు దేహంబు, తిన్ననగును
దొలగుచిట్లుఫిరంగి దు, ర్దోషచయము। సరవిగన పురాణగుడర, సాయనంబు॥

తా॥ ౹ప్రాతబెల్లము పా ౮ కురుడికొబ్బరి 3 కురాసానివాము 3 వెల్లుల్లి 3 గంధకము పా ౪ పాదరసము ౦। వాము పా ౨ జీడిగింజలు పా ౨ ఇవి తేనెలో రెండు దినములు మర్దించి కుంకుడువిత్తనమంతటి మాత్రలు గట్టవలయును. ముందుగంధకము పాదరసమునూరి పిమ్మట తక్కినవస్తువుల చేర్చుకొనవలయును.

తాళిస చూర్ణము.

సీ॥ తగిన తాళిసపత్రి దశభాగములుగూర్చి, ౹త్రికటుక ౹త్రిఫలము లొకటియొకటి
యోమ కురాసాని యోమంబు లేలకుల్,జాపత్రి ధనియాలు జాజికాయ
చంగల్వకోష్టు ల వంగపత్రి లవంగ, ములు సోపు కేసర ములు మధురము
చలువమిర్యంబుల క్కలకట్ట గసగసా, ల్జీరభాగంబులు జేర్చి చూర్ణ

గీ॥ మొసగ పైత్యాతిసారము, లుష్ణవాత। చయము వాంతులణంగును, జఠరదీప్తి
గలుగు నోటికి హితమగు, కడుపుమంట। దగ్గు తాళిసచూర్ణము, దైత్యనాశ॥

తా॥ తాళిసపత్రి ౧౦ కరక్కాయచెక్కలు ౧ తాడికాయచెక్కలు ౧ వుసిరకపప్పు ౧ శొంఠి ౧ పిప్పళ్ళు ౧ మిర్యాలు ౧ వాము ౧ కురాసానివాము ౧ ఏలకులు ౧ జాపత్రి ౧ ధనియాలు ౧ జాజికాయ ౧ చెంగల్వకోష్టు ౧ లవంగపత్రి ౧ లవంగములు ౧ సోపు ౧ నాగకేసరము ౧ అతిమధురము ౧ చలువమిర్యాలు ౧ అక్కలకర్ర ౧ గసగసాలు ౧ జీలకర్ర ౧ ఇవి చూర్ణమొనర్చి పంచదారతో సేవించవలయును

నమ్మకస్సలేమాన్.

సీ॥ పాలుపాలుగగొని పంచలవణములు, క్షారత్రయంబామ్ల సారగంధ
కము టంకణము సురా కార ౹త్రికటుకముల్,సముద్రాపతము నవా సాగరంబు
భాగద్వయంబుగా బారజూచియు కలు, బందగుజ్జు చెఱకు పానకంబు

జంబీర యల్లపు సారంబులిరువది, పాళ్లవంతున గాజు పాత్రజేర్చి
బిగియించి మూతిని బిట్టుగా నెండలో, నిరువదొక్కదినంబు లెంచినిలపి
విప్పి మూతినిబాగ వింశతిదివసము, ల్సూర్యపుటంబిడ శుభ్రమగును

గీ॥ జిహ్వాబుచినిచ్చు మిక్కిలి, జీర్ణమొసగు। బలముగలిగించు వేగదీ, పనమొనర్చు
వాతబుగ్మతులను సర్వ, బాధలణచు। దివ్యనమ్మకస్సలేమాను, దేవదేవ॥

తా॥ సౌవర్చలవణము ౧ సైంధలవణము ౧ బిడాలవణము ౧ కాచలవణము ౧ సముద్రలవణము ౧ సర్జక్షారము ౨ యవక్షారము ౨ టంకణక్షారము ౨ ఆమ్లసారగంధకము ౨ వెలిగారము ౨ సురాకారము ౨ శొంఠి ౨ పిప్పళ్ళు ౨ మిర్యాలు ౨ మంచియింగువ ౨ నవాసాగరము ౨ కలుబందగుజ్జు ౨ చెఱకురసము ౨ నిమ్మపులుసు ౨౦ అల్లపురసము ౨౦ ఇవి గాజుపాత్రలోజేర్చి మూతిబిగియించి ౨౧ దినములెండలో బెట్టి మూతిబిరడాదీసి ఇరువది దినములు సూర్యపుటము బెట్టవలయును.

అగ్నిముఖలవణము.

సీ॥ త్రిఫల చిత్రకములు తెగడ పొష్కరములు, నేపాళమూలముల్ నియతచూర్ణ
ములుజేసి సైంధవ మునుగల్పిసమముగ, బొంతజెముడుపాలు బోసియూర
బెట్టి చూర్ణమునుపై పట్టలోజుట్టుచు, బురదబూసియు దాని పుటముబెట్టి
గొని మందుచూర్ణము గురిగింజలైదెత్తు, వేడినీరనుద్రాగ విమలమగును

గీ॥ పార్శ్వశూలలు మలమూత్ర, బద్ధకములు। ప్లీహగుల్మంబులెల్లను, బెదరిచనును
అగ్నిదీపన మొనరించు, నరుచిబాపు। నగ్నిముఖలవణము పుర, హరగిరీశ॥

తా॥ కరక్కాయచెక్కలు ౧ తాడికాయవొల్పు ౧ వుసిరకపప్పు ౧ చిత్రమూలము ౧ తెగడ ౧ పుష్కరమూలము ౧ నేపాళవేరు ౧ సైంధలవణము 3 బొంతజెముడు బాలతోనూరబెట్టి బొంతజెముడుపట్టలోజుట్టి చీలమన్నిచ్చి పుటముబెట్టి చూర్ణమెత్తుకొని ౧౬ గురిగింజలు వేడినీటితో త్రాగవలయును.

భాస్కరలవణము.

సీ॥ తులములు రెండేల కులు లవంగపుపట్ట, నాలుగుశొంఠి మిర్యాలు జీల
కర్రలెన్మిదియగు కటు ధాన్యకంబులు, పుల్లప్రబ్బలిమోడి నల్లజీల
కర్ర తాళిసపత్రి ఖండలవణము సైం, ధవ కేసరంబులు దగనిరువది
సౌవర్చలవణము చక్కని దానిమ్మయిగురులు నలుబది యగునులవణ
మివి చూర్ణమొనరించి భువిగొన నమృతమై, గుణమిచ్చిరోగముల్ కుదురుపరచు
మీగడ్డ మజ్జిగ బియ్యపుకడుగుల, ననుపానముగజేర్చ నగును వేడ్క

గీ॥ నగ్నిదీపనమొనరించు, నామదోష। ములును కుష్టు భగందర, మూలపాండు
వ్యాధులన్నియుబాపును, శ్వాసలణచు। నవిరళంబుగ భాస్కర, లవణమభవ॥

తా॥ ఏలకులు తు ౨ లవంగపట్ట ర శొంఠి మిర్యాలు జీలకఱ్ఱ ౮ పిప్పళ్ళు ధనియాలు పుల్లప్రబ్బలి వోడి నల్లజీలకఱ్ఱ తాళిసపత్రి బిడాలవణము సైంధలవణము నాగకేసరములు ౨౦ సౌవర్చలవణము దానిమ్మయిగురులు ఉప్పు ౪౦ ఇవి జూర్ణమొనరించి భక్షించిన అమృతమువలె సర్వరోగముల మాన్పును.

చ్యవనప్రాశము.

సీ। పొదిరిగుమ్ముడు పల్లేరు మారేడు, ములకద్వయము తుంగ ముస్త లడవి
మినుములు గజ్జేరు మేదలు రెండడ్డ, సరము రలుక తెల్ల చందనంబు
నేలగుమ్ముడుకూర నెల్లి కృష్ణాగరు,కాకోళి కలలము కరకపువ్వు
ఋషభ జీవకములు ఋద్ధివృద్ధులు కర, క్కాయ లడవిపెస ల్కాకిదొండ
యేలకు ల్పుష్కర మూలము పిప్పళ్ళు, నేలయుసిరకమంచి నేలపొన్న
క్షీరకాకోళి క చోరముల్ ద్రాక్ష చి, ట్టాముట్టి జీవంతి సోమలతల
ఫలములుగైకొని నలియగొట్టుచుభాండ, మందునజేరిచి వందలైదు
యుసిరకఫలముల నుదకముపూరించి, ద్రోణమష్టాంశము గానుగాచి
ఫలములపైగుజ్జు ఫలములేదును నెయ్యి, వైచి మందాగ్నిని వండిపిదప
పైకషాయముగల్పి బడవైచిశర్కర, నర్ధతులముపాక మైనమీద
ఫలములురెండు పి ప్పలి చూరనాలుగు, వెదురుప్పుదినుసుకు వేయవలయు
మూడుశాణంబులు జూడనేలకులగు, పత్రి లవంగాల పట్టనాగ
కేసరములచూర్ణ బోసి ఫలములారు, తేనెచక్కగ వండి దింపిగొనిన
వాతపిత్తంబులు శ్వాసకాసలుదప్పి, వాతరక్తంబును బాపువేగ

గీ॥ ధాతునష్టము మాన్పును, తనువుపుష్టి । నొసగుధీస్మృతిబలముల, నుచితరముగ
శుక్రవృద్ధినిగావించు, విక్రమంబు । చ్యవనప్రాశావలేహ్యము, చంద్రమకుట॥

సుఖభేదిమాత్రలు.

ఉ॥ మాగధి శొంఠి మిర్యము లు ♦ మాధవులోచన సంఖ్యలెంచుచున్
బాగుగ పిప్పళు ల్వెలగ ♦ బంకలజేరిచి రెండురెండుగా
భోగివిభూషణున్ దలచి ♦ బోసిజలంబును నూరి మెత్తగా
వేగమొసంగ మాత్ర సుఖ ♦ భేదియగున్ గిరిజామనోహరా॥

తా॥ శొంఠి 3 మిర్యములు 3 ఏలకులు 3 పిప్పళ్ళు ౨ వెలగబంక ౨ ఇవి నీళ్లతో నూరి మాత్రలగట్టవలయును.

ఆసవారిష్ట వివరము.

సీ॥ దనరిన ద్రవపదార్థములు నీరాదు లో, షధుల భాండమున మి శ్రిమముజేసి
బెట్టి మూతనుబాగ చుట్టుమన్నునుమెత్తి, పక్షమైనను లేక మాసమైన
కుదురుగానుంచిన నదిమంచియౌషధం, బగు రెండువిధములు జగతిదనరు
పాకముజేయక పానీయమందున, యోషధులనుజేర్చ నొప్పునాస
వము కషాయముగాచి వస్తువులనుజేర్చి, చీరమన్నిచ్చియు చెలువుమీర
గావించ పైరీతి గా యరిష్టంబగు, ఫలమువంతున దిన ఫలముగల్గు

గీ। వివరమెచ్చట లేకున్న, ద్రవపదార్థ । ము లొక ద్రోణము బెల్లము, తులముదీని
కర్ధమగు తేనె పంచభా, గాళి మధువు । కలయుతక్కువ చూర్ణంబు, గలుపవలయు॥

రోజాగుల్కంద.

మ॥ గని రోజాకుసుమంబు లొక్కటిగ ము ♦ క్కజ్జేయుచున్ కత్తితో
దనరన్వాడిచి యొక్కరోజు సితమున్ ♦ దానిబ్బడిన్ జేర్చుచున్
ఘనతన్ బిస్కుచు నెండలో నిడిన గు ♦ ల్కందంము భావించనా
యనుకూలంబగు పైత్యరోగముల మం ♦ దాగ్నుల్దరన్ బాపగన్

తా॥ రోజాపువ్వుల తరగి ఒకదిదమునీడలో నారబెట్టి పంచదార యిబ్బడిగా బోసి బిసికి రెండుదినములు సూర్యపుటముబెట్టి సేవించవలయును.

అనుపానము.

తా॥ గంగరేగుఫలములు చింతపండు కషాయముగాచి బిసికి వడియగట్టి దీనిలో గుల్కందగలపి పుచ్చుకొనవలయును.

మధుగుల్కంద.

గీ॥ పూని రోజాసుమంబుల ♦ తేనెరెట్టి
గలపి నలుబదిదినములు ♦ నిలుపనెండ
జెల్లునిది మధుగుల్కంద ♦ త్రుళ్లడంచు
పైత్య మందాగ్నులను బట్టి ♦ ఫాలనేత్ర॥

తా॥ రోజాపువ్వులు ౧ తేనె ౨ ఇవిగలపి నలుబదిదినములు సూర్యపుటముబెట్ట వలయును. మందాగ్నులు పైత్యములు మొదలయినవి నివారణయగును.

పెట్లుప్పు ద్రావకము.

గీ॥ అల్లపురసంబు కల్లుప్పు ♦ నమలపాత్ర
వైచి సూర్యపుటంబున ♦ పదిదినములు

బెట్టి నళికను మూసి గ ♦ న్పట్టివండ
ద్రిగును కల్లుప్పు ద్రావక ♦ మగుచు రుద్ర॥

తా॥ మట్టిముంతలో కల్లుప్పు అల్లపురసముబోసి పదిదినములు యెండలోబెట్టి
పైన భట్టి గొట్టముబెట్టి చీలమన్నిచ్చి వండిన ద్రావకముదిగును. అజీర్ణములబోగొట్టును.

ఓమద్రావకము.

సీ॥ పానీయమును నూరు ఫలము లోమంబును, జేరిచి కుండలో నూరబెట్టి
దివసపంచకముంచి దినమునుగల్పుచు, మూసి నళికయంత్ర మునను బాగ
చీలమన్నునుగూర్చి సెగపైనబెట్టుచు, గొట్టముమూతిన గూర్చి గాజు
పాత్ర దానిలో జేరు పరిశుభ్రజలమును, వల్కుడు రోమ ద్రా వకము దాని
గీ॥ కొద్దినీరంబులోజేర్చి, గొనిన యుష్ణ। వాయువు లజీర్ణ భేదులు, జ్వరములణచు
కడుపు నొప్పులు జలుబులు, గతు లబావు। జీర్ణ మొసగును బెజవాడ, శ్రీయుమేశ॥

అర్థము సులభము.

శంఖద్రావకము.

సీ॥ సైంధవమా నవా సాగరములు మూడు, కాచలవణము టంకణము సింధు
లవణము సౌవర్చ లవణము మేల్బిడా, లవణము సర్జకా యవకలు పదు
నాలుగుతులములు జాలు సబ్బొకట్టి, పటికె ముప్పదిగాను బౌరజూచి
సగము సురాకార మగు పటికికి వీని, పొడినిభాండంబున బోసిపైన
గొని నళికాయంత్ర మునుమూసి పిండిని, సందులేకుండగ బొందుపరచి
గీ॥ గదలకుండగ ప్రొయ్యిడి, గాజుబుడ్డి। బెట్టి నళికాముఖంబున, కట్టైలనిడి
కమల దీప్తాగ్ని గాఢాగ్ను, లమరవండ। విమలముగను శంఖద్రావ, కము బరంగు॥

తా॥ సైంధలవణము ౧౹ నవాసాగరము ౧౹ కాచలవణము ౨ వెలిగారము ౨
ఉప్పు ౨ సౌవర్చలవణము ౨ బిడాలవణము ౨ సర్జక్షారము ౨ యవక్షారము ౨ సబ్బు
౧ పటికె ౩౦ సురాకారము ౧౧ ఇవి నలియగొట్టి మట్టిముంతలోజేర్చి పైనభట్టీనిమూసి
చీలను పిండి మెత్తి గుడ్డజుట్టి మట్టీబూసి ముందుసన్నని సెగచే కొంతవడి పిమ్మట
నొక్కింత మంటవేయుచు చివర బాగుగామంటబెట్టుచు వండవలయును. భట్టీయొక్క
మూతికి గాజుసీసా దగిలించి భట్టిపైన తడిగుడ్డవేయుచు నీరుపిండుచు వేయుచుండవల
యును.

నిర్విచారజీవనము (నారికేళాహారము)

ఉ॥ వానరముల్ఫలంబులను ♦ భక్షణజేయుచు దృప్తిమీరగా
కాననవృక్షసంతతుల ♦ గంతులువైచుచు వేడ్కనుండు నో

మానవు లట్లమెక్కగను ♦ మానుచు పాకములన్ని శాకముల్
పూనిక నారికేలముల ♦ బోషణజేయగవచ్చు దేహముల్॥
గీ॥ నరునిశారీర మానస ♦ నైతికాభి
వృద్ధికావశ్యకంబని ♦ వివరమరసి
దెలుపవచ్చును వేడ్క సం ♦ దియమువిడచి
నారికేళఫలంబునే ♦ నందివాహ॥
చ॥ అవయవ నిర్మితంబుగని ♦ యాత్మవిచారణ జేయుబూన మా
నవుడిల మాంసపాకముల ♦ నంజడు గోవులరీతి పచ్చికన్
చవిగొనువాడుగాడు దల ♦ చ న్పతగంబులబోలి ధాన్యముల్
భువిగొనడెంచ వానరము ♦ బోలిఫలంబుల మెక్కు జాతియా॥
ఉ॥ కొబ్బరికాయయే నతని ♦ కూడగు నెంతయు దానివీడ మే
లబ్బ దనర్థదాయకమ ♦ టంచని బల్కగవచ్చు నెంతయున్
నబ్బురమేల జీవనమ ♦ హాసలుపంగను సంశయంబె యే
సెబ్బరలేదు సూర్యఘృణి ♦ సిద్ధముగాబడు దానిమెక్కుటల్॥
గీ॥ కూడనటువంటి వస్తువు ♦ ల్గొనినవాడు
పాపముల జేయుచుండును ♦ బలము పుష్టి
నందు స్వాభావికాహార ♦ మరయువాడు
విమల సుజ్ఞానబోధ శ్రీ ♦ విశ్వనాథ॥
గీ॥ వానరము సృష్టిలోపల ♦ మానవు నరి
బోలి యున్నటు లానారి ♦ కేళఫలము
నరుని శిరమును బోలియు ♦ న్నది దలంచ
కనులు జుట్టును మెదడును ♦ గలిగినోరు॥
గీ॥ ప్రియమగును దేవతలకు ని ♦ వేదనమున
విగ్రహంబులు లేనిచో ♦ వెలయసిల్పి
బూజసేయుదు రార్యులు ♦ భూరిభక్తి
గాన నారికేళఫలంబు ♦ ఘనతగాంచు॥
సీ॥ రక్తవృద్ధినొనర్చి శక్తిబుద్ధికొసంగు, బుష్టినిచ్చును నర ములకుబాగ
సమమార్గమున ధాతు చయమును నడపును, కడుపుమంటలను నివ్వాకలణచు

జ్వరములబోదోలి సౌమ్యంబుగానుంచు, శారీరమునకు మేలు సల్పునెందు
జీర్ణకోశము మంచి స్థితియందు వెలయించు, గానక్షయాదులు గలుగబోవు
గీ॥ వీర్యవృద్ధినిజేసి జీ, వితముబెంచు। నీరుబట్టగనివదు శో, ణితమునందు
గలవెయాహారములు సరి, గాంచనెందు। కొబ్బరి కిమించి మేలగు, గుణములందు॥

కొబ్బరి యుపయోగము.

సీ॥ కొబ్బరిచిప్పలగొని గాల్చిదీసిన, చమురు తీటలగజ్జి సమయజేయు
కొబ్బరి పువ్వులు గొట్టును పైత్యర, క్తాతిసారముల మే హములనన్ని
కొబ్బరితైలము గురుబలమిచ్చును, వాతపిత్తక్షయ వ్యాధులణచు
కొబ్బరికల్లు చేకూర్చు పైత్యానిల, ములమేహశాంతిని గలుగజేయు
గీ॥ కొబ్బరి హరించుశోషల, గూల్చుశ్లేష్మ। పైత్యములమాన్పు వ్రణముల, బట్టుశ్రమల
కొబ్బరి ఫలంబులోనీరు, గొనినదాహ। మార్చి దోషత్రయంబుల, దీర్చునభవ॥

ఉ॥ కొబ్బరిపాలు ద్రావ నౌన ♦ గూర్చుగురుత్వము పైత్యకాకలన్
కొబ్బరికాయపువ్వు దిన ♦ గొట్టును మేహమురక్తపైత్యముల్
కొబ్బరిజాతిలో కురుడి ♦ గూల్చు క్షయల్దగ వాత రుగ్మతల్
కొబ్బరిలో రసాయనిక ♦ కోటిగనన్ చనుబాలబోల్పనా॥

ఉ॥ తైలమొసంగు? నాయితర ♦ ద్రవ్యములందున చేరదేయెడన్
బోలిచిజూడ కొబ్బిటుల ♦ పూర్ణతరంబుగ మాంసకృత్తులన్
చాలకొరంత సాగరజ ♦ సారము లెక్కువ నీరుతోడ నే
లీలను సృష్టిద్రవ్యముల ♦ లేశముతక్కువగాక నుంచెడిన్॥

సీ॥ రవి మయూఖప్రసా రము లేనిచోటుల, తృణమైన బ్రతుకదు తేజమలర
క్షితిలోసమస్తము జీవవంతముగాను, సల్పును సూర్యుడు సామజాది
మృగములకు నలమా మిడి నారికేళాది, ఫలములకును మత్తిపాదపముల
కును హంస శారిక కోకిల మొదలైన, పక్షులకును నాలవాలమైన
గీ॥ విగన యుష్ణదేశంబులే, వేరుగావు। మానవులబోలినట్టియా, వానరములు
చలినియుండవు యుష్ణదే, శమున తిరుగు ।మనుజుడుష్ణనివాసి హి, మంబుగనడు॥
సీ॥ అలరగాస్వాభావి కాహారియగునారి, కేళభక్షకుడు యేవేళనైన
దైవముమీద నా ధారపడి తనయా, హార వస్త్రాదుల నందుసూర్య
భగవానుచేతనే బనిలేదుపోషణ, కితరులకడనాశ్ర యింపనేమి
వ్యవహారమందు గౌ రవముకుదుస్తుల, తో బనిగలుగదు దుర్వ్యయంబు

గీ॥ లేదుబీడింప డితరుల, లేమిగనడు। సల్పుచుండును నాత్మవి, చారణంబు
నిష్టదైవము భాస్కరు, డెంచగాను। రుగ్మతల బొందడెప్పుడు, రుద్రమూర్తి॥
గీ॥ ప్రస్తుత స్థితిగతులను ♦ బారజూడ
రాక్షసత్వమెగాని న ♦ రత్వమెచట
గానుపించదు మేలగు ♦ కార్యములను
వచ్చునెచ్చట నీశ్వర ♦ త్వము దలంప॥

గ్రంధాంతరే.

చ॥ ఫలములు జాలుజీవికకు ♦ బానముసేయ జలంబు జాలు వ
ల్కలములుచాలు గట్టుటకి ♦ లాతలముల్శయనింప జాలు ని
ష్కలనవవిత్తసీధురస ♦ పానవిజృంభణ మోహలీన చి
త్తులగు నికృష్టభూపతుల ♦ దుర్ణయమించుకయున్ సహింతునే॥
గీ॥ భక్షణంబుకు ఫలములు ♦ పానమునకు
వారి ధరియించుటకు మేలు ♦ వల్కలముల
పవ్వళించనుభూమి స్వా ♦ భావికమగు
జీవనంబుకు మరలిన ♦ శ్రేష్ఠజనులు
ధనముకై క్లేశములనేల ♦ ననుభవింప
పలసివచ్చును గాంచిన ♦ వాస్తవముగ॥
గీ॥ నారికేళము మనల కా ♦ హారముగను
సృష్టి భగవంతు డొనరించె ♦ స్పష్టముగను
సర్వకాలంబులను ఫల ♦ సమితినిచ్చి
సత్వగుణముల బెంపొంద ♦ సల్పుటకును॥
సీ॥ బహుళపరియాస ల భ్యమగుమాయాహార, భక్షణవలన నేర్పడినరోగ ౹
ముల కతిత్రయకష్ట ములనొంది నారికే, ళమునుండియారేడి యమునదీయ
వలె పవిత్రంబగు ఫలమునేస్వీకరిం, చినయెడ నష్టము చెందబోరు
ఆహారవస్త్ర గృ హాది విధానము, లన్నియు సులభము లౌచునరుల
గీ॥ కాదిభౌతిక యధ్యాత్మి, కాదిశక్తు । లవని విజృంభణంబగు, వ్యాధులన్ని
బాపగనురేడియంశాల, ప్రాపదేల । నారికేళవనంబుల, నాటరాదె॥

సీ॥ మాంసకృత్తులుగల మాంసము పాల్గుడ్లు, సీమబాదముల భక్షింపరాదు
బరగునధికంబుగా బడినమాంసపుకృత్తు, లిల విషతుల్యమౌ నెద్దియైన
పిండివస్తువులను బెంపొందుచక్కెర, మధురపదార్థము ల్మానవలెను
కాయధాన్యము కూర గాయలు దుంపలు, మధురామ్లఫలముల త్యధికము నగు

గీ॥ పిండిచక్కెర చక్కెరల్, విషములగును । క్రొవ్వువస్తువలెక్కువ, గూడియుండి
తక్కువగ మాంసకృత్తులు, దనరియున్న । ఘనపదార్థములను మెక్క, గానుమేలు॥

చ॥ తిలలును జీడిమామిడి గ, ♦ తి న్దగ బాదమ చార వేరుశ
నలు మొదలైనవస్తువుల ♦ గడ్డల దుంపల శాక రాసిలో
గలిగిన క్రొవ్వుమిక్కిలిగ ♦ గావవియోగ్యము లెంచ మాంసకృ
త్తుల నధికంబుగాగలిగి ♦ దోషములొప్పుటచేతనోహరా॥

సీ॥ అలరగకృత్రిమ మా హారావలంబుల, మైయున్నకతమున శ్రేయమగును
క్రమముగానభ్యాస మమరసల్పగనగు, కొబ్బరిమెక్కిన కొందరికిల
గలుగజేయు నజీర్ణ కాసలమిక్కిలి, వేడిమిజనముల వివిధగతుల
కేవలమందరికిని గిట్టకుండును, భిన్నభావంబుల బెదరుచుండ్రు

గీ॥ గుణముల బరీక్షజేసిన, కొబ్బరరసి । చెడుపదార్థములనుసెట్టి, శీఘ్రగతిని
దివ్యతరముగ నూపిరి, తిత్తుల దగ । బాగుజేయును పార్వతీ, ప్రాణనాథ॥

ఉ॥ ఒప్పుగ బాగొనర్చదగ ♦ నూపిరితిత్తులకాస వీటిలో
తప్పకగల్గునెక్కువగ ♦ తగ్గుసమంబులజేసి బైటికి
నప్పుడెనెట్టెడిన్ చెడు ప ♦ దార్థము లన్నిటి దానివల్లనే
తిప్పలుబెట్టు కొబ్బరిని ♦ దిన్న రయంబున దగ్గు గల్గెడిన్॥

చ॥ గనుపడలక్షణంబులిల ♦ కాస బయల్పడజేయుచున్నటుల్
మనసుకుగోచరించెడిని ♦ మానకబుట్టినదగ్గునప్పుడే
యొనరగ బాగుచేయునటు ♦ లూపిరితిత్తులు గుర్తెరుంగగా
జనుసరిపోవు వారముల ♦ సల్పుచువేడిని శాంతినిచ్చెడిన్॥

మ॥ ఇతరాహారములందు కొబ్బరిని భ ♦ క్షింపంగ రాదేయడన్
వెతలన్బెట్టు నజీర్ణరుగ్మతలనా ♦ వెంటన్దగన్గూర్చెడిన్
ధృతిబ్రత్యేకముగాను బుచ్చుకొనినన్ ♦ దేహంబునన్ వ్యాధులన్
గతులన్దప్పకజేసి శుభ్రముగ ర ♦ క్తంబిమ్మహిన్ గూర్చెడిన్॥

చ॥ గురుతర నారికేళమును ♦ గొట్టుచు నీళ్ళన కర్పణంబుగా
నిరతముజేయుచున్ సగము ♦ నిండుగ సాదమునందుమెక్కినన్
సరిపడెడిన్ క్రమంబుగను ♦ చక్కగకూరల పిండివంటలన్
తురుముచు గల్పిదిన్న దధి ♦ తోడను బచ్చడిజేయ బట్టెడిన్॥

సీ॥ పటుతరాభ్యాసమై బరగినమీదట, మాపటివేళను మానివైచి
యన్నము కొబ్బరి నలవాటుగాజేయ, వలె నవసరమైన తలప నరటి
ఫలములగైకొని భక్షింపగానగు, నితరపదార్థము లెంచరాదు
యలవాటు మూడునె లలనొనర్చుచుమీద, రెండుపూటలుగొను చుండవలెను

గీ॥ విడువదగు నరటిపండ్లను, వీలు గాంచి । వత్సరంబునసలుప కేవలము నారి
కేళ భక్షణవల్లనే, కాలముగడు । పంగవచ్చును రాక్షస, భంగలింగ॥

అభ్యాసకులు గమనించవలసిన విధులు.

గీ॥ గలుగునభ్యాసమొనరించు ♦ కాలమందు
వాంతి భేది విరేచన ♦ బద్ధకములు
జ్వరము కాస వికారముల్ ♦ శిరమునొప్పి
కనులు మూత్రము లరుణంబు ♦ కడుపునొప్పి
దుర్బలము గౌరిచిత్తేశ ♦ దోషనాశ॥

గీ॥ తత్వమునుబట్టి గుణములు ♦ దనరునొకటి
రెండు ప్రతివానికన్నియు ♦ నుండబోవు
సకలమొకదానివెంట వే ♦ రొకటిగల్గు
కొందరికి భీతినొందగా ♦ గూడ దభవ॥

చ॥ క్రమముగ నభ్యసించునెడ ♦ కాస వికార విరేచనాలు నే
త్రము లరుణంబుజెందుటయు ♦ దక్కిన రుగ్మత లన్నిబోయి శు
ద్ధమగు శరీరమెంతయు ని ♦ దానముగా మునుజీర్ణమైన రో
గములను బైటవేయుచును ♦ కాయముశుద్ధినొనర్చు నెంతయున్॥

గీ నారికేళమునిత్యమా ♦ హారముగను
గొనుచుయోగము నభ్యాస ♦ మునొనరించ
నితరములకన్ననీయోగ ♦ మతిశయిల్లు
తామస రజోగుణంబులు ♦ దగ్ధమగును॥

గీ॥ కృత్రిమాహారపద్ధతుల్ ♦ గాత్రమందు
నిలువనటువంటి విషవస్తు ♦ వులనుబట్టి
నారికేళము వేబలా ♦ త్కారముగను
లాగు స్వాభావికాహార ♦ మాగిరీశ॥

గీ॥ ఇట్టిసంఘర్షణంబుచే ♦ బుట్టుచుండు
దేహతాపాదిరుగ్మతు ♦ లూహనెంచ
వీనిఢీకొనిసాధకు ♦ ల్మానిభయము
పొందుదురుగాక నారోగ్య ♦ మెందుప్రజలు
పక్వమైనట్టిఫలములు ♦ బనికివచ్చు
కొబ్బరినిచిన్నముక్కలు ♦ గోసినముల
వలెను మెత్తగ నటుసల్ప ♦ బండ్లులేని
వారు తురుముక దినవచ్చు ♦ నేరుపలర॥

ఉ॥ కొట్టుచునారికేళమును ♦ గ్రోలవలెన్ పరిశుద్ధవారి న
ప్పట్టున నప్పుడప్పుడగు ♦ పానముజేయగ గంగబొండముల్
బట్టిననీరుహృద్యమగు ♦ భక్షణజేయగరాదుశర్కరన్
పట్టవలెన్ మనంబితర ♦ పక్వములన్ గొనకుండు నెప్పుడున్॥

శిశుఆహారము.

చ॥ గొనుచునుబొండమందుగల ♦ గుజ్జును మెత్తది బిడ్డకిచ్చుచున్
దినమునుదానినీరములె ♦ దృప్తిగ ద్రాపిన చన్నుబాలుగా
దనరు నిరోగమైమిగుల ♦ దార్ఢ్యతగూర్చుచు మేలునిచ్చు సా
ధనమగు బెంచగాత్రమును ♦ తప్పనిజెప్పగనొప్పదెప్పుడున్ ॥

☞ ఫానిగుదీవిలో కొబ్బరిగుజ్జు నొసగి తన్నీరముల ద్రాపి బిడ్డల బెంచుదురు. ఇటీవల పాశ్చాత్యవైద్యులు పరిశోధనజేసి చనుబాలలో గల సుగుణములన్నియు గలవని సిద్ధాంతీకరించియున్నారు. ఆకలియైనప్పుడు కొబ్బరిగుజ్జును దాహముగావలసినపుడు లేతకొబ్బరినీరును ద్రాపుటమంచిది, చనుబాలలో చక్కెర ౧౦౦ కి ౮-౭ వంతులుండును కొబ్బరిగుజ్జులో ౧౦౦ కి ౩ వంతులును కొబ్బరి నీళ్ళలో (ఎడనీరు) ౧౦౦ కి ౫ వంతులుండును

లఘుఆహారము.

గీ॥ జ్వరము మొదలైన వ్యాధులు ♦ సంభవించె
నేని యాగంగబొండము ♦ లోనినీరు
త్రాగవలె నందుగల్గెడి ♦ మీగడట్టి
లేతకొబ్బరి దినవలె ♦ నాతరి సుల
భముగ జీర్ణంబుగూర్చును ♦ పాలుజావ
మొదలగు పదార్థముల గొన ♦ వదలవలెను॥

సీ॥ తొలుత నభ్యాసము వలన జనించు రు, గ్మతుల తాపంబున మందుల నుప
యోగించకూడదు ద్వేగమడంగును, వానంతనవి యెక్క మంబుగాను
ఆహారమును గొన నాశలేకుండిన, లేతకొబ్బరినీరు బ్రీతిదాగ
వచ్చును కలవర పడి జీర్ణకరములౌ, వస్తువుల్మందుల వాడరాదు

గీ॥ దలపసందర్భమును బట్టి, దత్వములకు । వారి వారి స్వభావము, ల్బట్టి తగిన
మార్పులను జేయగావచ్చు, మరియునను స । రించగావలె స్థితిగతు, లెంచిచూలి॥

అరటిపండుకూడా ఫలములలో శ్రేష్ఠమైనదని నిర్ణయించియున్నారు. నిమ్మ సీమరేగుఫలములకంటె అరటిపండు త్వరలో జీర్ణమగును, దీనివలన అజీర్ణముదొలంగును.

24-12-16
ఆంధ్రపత్రిక.

అరటిపండులో గల జీర్ణగుణమును ఆయుర్వేదవైద్యులు మున్నే గనిపెట్టియున్నారు లేనియెడ గ్రహణ్యాదులందు దాని వినియోగము జెప్పియుండరు. గ్రహణ్యాదులందు జఠరదీప్తినిచ్చునట్టి పదార్థములనే పథ్యకారులుగా వివరించియుండుటేగాక అజీర్ణమును జాగరూకతగా కాపాడవలసినదిగా సూచనలిచ్చియున్నారు. అరటిఫలములు బిడ్డలకు కూడా మంచియాహారమని పాశ్చాత్యవైద్యులు నిర్ణయించియున్నారు. బిడ్డలను బోషించుటలో కారపుబూంది పకోడీలు మొదలగు అజీర్ణపదార్థములు అలవాటుజేయుటకంటె అరటిఫలములు లేతకొబ్బరిగుజ్జు నిమ్మరసము సీమరేగు నారింజఫలములు వాడుట మిగుల శ్రేష్ఠము.

గీ॥ నారికేళము రోగముల్ ♦ నయమొనర్చు
నారికేళము లౌషధా ♦ న్నముగ దినము
గొనిన మాసములారిట ♦ గుదురుసర్వ
రుగ్మతులు ప్రీతియుండిన ♦ రూఢిదగును॥

సీ॥ చనుబాలు లేనట్టి చంటిబిడ్డలకావు, పాలడబ్బాలను వాడదగదు
పశువులపాలటు పశుధర్మముల బెంచు, బాలులకును రోగజాలములకు
నారికేళము గల క్షీరంబు లేనుప, యోగించనౌను సముచితముగను
జీర్ణమౌ చక్కగా శిశువులకును బుష్టి, గలిగించు నారోగ్య కారియగుచు
గీ॥ బాల్యమున మంచికొబ్బరి, పాలతోను । మీద నారికేళములను, మెక్కునట్టి
బొట్టెలకు జేయనాధర్మ, బోధయానవ । సరము స్వాభావికంబుగా, సరణిగల్గు॥

కొబ్బరిపాలు దీయువిధానము.

క॥ కొబ్బరినిదీసి బాగుగ
కొబ్బరికాయలజలంబు ♦ గొనిశీఘ్రముగన్
రుబ్బుచు బిండిన సారమె
కొబ్బరి పాలగును దేవ ♦ గుణ హితభావా॥

సీ॥ ఈశ్వరుచే బ్రసా దింప బడిన నీస్వ, భావిక జీవన మేవిధమున
నైన నడపు డమ్మూల్య మైపవిత్రంబగు, మీజ్ఞానమెల్లను మృషలు వల్క
రతి రుచి కాంక్షల గతికుపయోగించకుడు కాలమంతయు గడపుడాత్మ
సద్విచారణ యందు సరవి నాత్మాన్వేషణ మున దిప్పుడు జీవి తమునుబూని
గీ॥ దానమీరుతరింతురు, వైనలోక । మును తరింపగ జేతురు, ముఖ్యసిద్ధు
లెల్ల సమకూరు శాపము, లెల్లగలవు । విషయ చింతల నాశల, విడచి యన్య
చింతలును వీడి యీశ్వర సేవమనుడి॥

గీ॥ దనర సాత్వికాహార సే ♦ వనమువలన
యంగమందున గల్గు స ♦ ర్వావయవము
లును పదార్థమొకింతచే ♦ ఘనబలమును
శ్రమలగాంచక బొందును ♦ శమనవైరి॥
గీ॥ కరము కృత్రిమయస్వాభావి ♦ కములు తామ
సాది యాహారములవల్ల ♦ తనువుమించు

శ్రమతో సత్వ శూన్యములగు ♦ సర్వవస్తు
తతిని బచనము జేయుచు ♦ తక్కువైన
బలము రోగవికారము ♦ ల్బడయునునది॥

ప్రకృతి శాస్త్రపరిశోధన.

సీ॥ క్షితినత్రజనము స హింస మాంస కృత్తులు, యదిలేని కర్బను హైడ్రజములు
మూడు క్రొవ్వుపదార్థ ములు ముఖ్యములు నరా, హారవిధానము నందుగాంచ
పిండి వస్తువులెల్ల బెరిగిన మనుజుండొ, క్కటి రెండు దినములు నిక్కముగను
బైటకు వదలును వదలుటవల్లనీ, తనువృద్ధికిని నత్ర జనమ దేల
గీ॥ గాత్రమునకును విష తుల్య, కారియగుట । వలన వెంటనె బైటికి వదలుచుండె
మనము దినువస్తువులనుండి, గొనునుకొద్ది । కొవ్వుచక్కెర విభజించి, కుజనదూర॥
సీ॥ కొంచమౌ చక్కెర క్రొవ్వుకై హిత నత్ర, జనమాంస కృత్తుల నల్పపక్వ
భారము తనువుపై బడవయిచుటకంటె, భక్షణజేయ కే వలమునత్ర
జనర హితంబగు చక్కెర కొవ్వుల, వేయి మడుంగులు మేలుమూడ
దీనిచే కష్టము దేహమునకు గల్గ, కుండ జేయగవచ్చు ఖండితముగ
గీ॥ గాని బెంపొంద వలసిన, కూనలకును । యవయవంబులు బెరుగుట, కవసరంబు
మాంస కృత్తులు బెరిగిన, మానవునకు । గాత్రవృద్ధి కనావశ్య, కము గిరీశ॥
సీ॥ రక్తోష్ణమునకు శర్కర గొంచమక్కర, ప్రత్యేకము గతిండి వస్తువులతొ
తినుట చేహాని గల్గును రక్తమయ్యది, పాడొనరించును బంచదార
గనకొంత భాగము గలదు గ్లిజోబను, యనుపదార్థము మార్పు గనేవసరము
గలిగినప్పుడొసంగ నిలువ యుంచును గాత్రి, ముపయోగ పరచును నిపుణతమరి
గీ॥ మిగత భాగము క్రొవ్వుగా, నగుచునుండు। నివ్వ బ్రత్యేకముగ క్రొవ్వు, నెట్టిమార్పు
గల్గకనె దాని గైకొని, కణములందు । నిలవ యుంచును వ్యతిరేక, మిలను శూలి॥
సీ॥ ఇట్లు క్రొవ్వుపదార్థమిచ్చును నరముల, కునుబుష్టి వేనత్ర జనసమేత
మాంస కృత్తులు పిండి వస్తువుల్కణసంహ, తులకు రక్తంబుకు బలమొసంగు
గానమాంసముమొద లైన యాహారము, లసుబుచ్చుకొనువారు మనసుకోరు
చున్ననుబలహీన మున్నదటంచును, । జెప్పకారణమైన దొప్పుగాను
గీ॥ వారునరములు కెల్లను, బలముసరిగ । గూర్చలేకుండుటేగాక, గురుశరీర
మునకు బానిసలౌదురు, మనసునింద్రి । యములు స్వాధీనములుగావు, క్రమముగాను॥
సీ॥ క్రొవ్వుపదార్థము ల్గానువారలేమార్పు, నలుపనక్కరలేదు నిలువజేయ
గలుగుచుండెను వేడి గలిగియుండుటవల్ల, తనువు కెక్కువబల దాయకమగు

నిధినిచ్చుచున్నారు విధిమాంసకృత్తులు, మొదలైనవాటిని వదలియందు
గలనైత్ర జనుహిత కరపదార్థంబుల, వదలనావశ్యక ము దలపదిల
4 తన యందుప్రాణవా తజలంబులుమిగుల, తక్కువగానుండి దనరుకతన
పాణివాయువునంప వలయుమార్పునుబొంద ర్, ననవసరమునాడు లందుజొచ్చి
గీ॥ పూర్తిగాబల మొసంగును,బొగ్గుగాక(కార్బను) హైడ్రజనునుకూడమిగుల,నధికముగను
గలిగియున్నది బెజవాడ, కనకదుర్గ । హృదయకమల భృంగ శివ యా, మదనభంగ॥
సీ॥ మాంసకృత్తులయందు మరిసత్రజనమధి, కముగల్గియుండుట వలనమత్తు
బుద్ధిమాంద్యము పైత్య ములను బుట్టించును, సత్రజనముక్రొవ్వ ననుగలుంగ
కుండుటచేయొన గూడి శీతోష్ణము, సమమౌచు దేహము క్రమముగాను
వ్యాపనమైబుద్ధి బరగుచునుండును, దానిలోగల్గు నైత్రజనముమరి
గీ॥ దగ్ధమందుటచేతను, దనరుమాన । సికశరీరక శక్తులు, స్థితులుమించి
పిండిమొదలగు వానికి, పృధ్విమించు । క్రొవ్వునాధ్యాత్మికము బెంచు, కుధరనిలయ॥
మ॥ తగశారీరము బోషణంబుసలుపన్ ♦ ధన్యత్వ మొందించవా
శిగనాధ్యాత్మిక శక్తులేయెడను ♦ విజృంభింపగా జేయునం
దగయుష్ణంబును గాత్రమంగములు స ♦ త్వంబై చలించన్మొన
ర్చగ మేలౌను సమస్తవస్తువుల నెం ♦ చంక్రొవ్వునిక్కంబగున్॥
క॥ త్రిభువనరక్షక వరదా। శుభదాయక నందివాహ ♦ సుందరగేహా
నభకేశావ్యయ హిమసన్నిభదేహా భూతనాధ ♦ నిగమవిచారా॥

బింబవృత్తము.

భూరిదయా । వారధిగా । రీరమణా । సారగుణా॥

పంక్తివృత్తము.

శ్రీగిరిజాసతి చిత్తనివా । సా ? గణనాయక సన్నుత స
ద్భోగివిభూషణ భూరిగుణా । సాగరభక్తవిచార శివా॥

గద్య. ఇయ్యది వైశ్యకుల క్షీరసాగర సుధాకర శత్రువర్గ భీకర
కౌండిన్యసగోత్రపవిత్ర బసవయ సుబ్బమాంబా
ప్రియపుత్ర కంకిపాటి తాతయార్య సరమాంబా
దుహిత్ర సుజనమిత్ర బంధుజనాప్త
వేంకటసుబ్బరాయ గుప్త ప్రణీత
ధన్వంత్రి వైద్యలహరి
పంచమ వీచి.



ఓమ్
శ్రీమద్ధన్వంత్ర్యై నమః

ధన్వంత్రి వైద్యలహరి.

షష్ఠమ వీచి.

రసాయనాది ప్రకరణము.

శ్రీ విశ్వాధిపనిర్జర
సేవితగంగోత్తమాంగ ♦ సింధునిషంగా
పావక రవిశశినేత్రా
దేవా బెజవాడవాస ♦ దివ్యవిలాసా॥

1. విశ్వతాపహారణ రసాయనము.

సీ॥ తామ్రభస్మంబుగంధకము రసంబును, విషముష్టివిత్తులు విమలమైన
కటుకరోహిణి కణ కరకఫలంబులు, శుద్ధనేపాళముల్ శుక్లకేశి
సమములు చూర్ణించి సల్పి దుత్తూర ర, సంబున మర్దన సరసులెన్న
బరగును విశ్వతాపహారణరసముగా, నల్లపురసముచే నవనిగొనిన
గీ॥ జ్వరములెల్లనుగట్టును, సర్వరోగ । చయము హరియించునొకనిము, షంబులోన
పెసరకట్టునుసాదము, బెట్టవలయు । విజయవాడపురీఖేల, విశ్వపాల॥

తా॥ తామ్రభస్మము ౧ గంధకము ౧ రసము ౧ విషముష్టివిత్తులు ౧ కటుకరోణి ౧ పిప్పళ్ళు ౧ కరకపిందెలు ౧ నేపాళములు ౧ తెల్లతెగడ ౧ యివి ఉమ్మెత్తాకు రసముతో మర్దించి గురిగింజగాని రెండుగురిగింజలెత్తుగాని మాత్రిలగట్టవలయును. గుణములు పద్యములలో చూచుకొనవలయును.

2. శీతారి రసాయనము.

చ॥ బలివస నాభి శుద్ధములు ♦ పారదతాళక శుల్బభస్మముల్
బలువగు టంకణంబు సమ ♦ పాళ్ళుగజేరిచి నూరి కాకరా
కులరసముల్ ఘటించి దగ ♦ గ్రోలగజేసిన మాను నాహికం
బులు నిది శతవైరిరస ♦ ముఖ్యము సర్పకులేంద్రభూషణా॥

తా॥ గంధకము వస నాభి పాలశుద్ధము మైలశుద్ధము పాదరసము తాళకము తామ్రభస్మము వెలిగారము యివి సమభాగములు కల్వమందుజేరిచి కాకరాకురసముతో మర్దించి గురిగింజలంతమాత్రలగట్టి పుల్లమాదీఫలసారము జాజిపూలు చక్కెర అనుపానములతో నొసంగిన యేకాహికాది జ్వరములు హరించును.

3. కనకసుందర రసము.

చ॥ బలివిషటంకణంబులును ♦ పారజ పిప్పలి స్వర్ణబీజముల్
గలపి మరీచముల్ కరక ♦ కాయలనీటనునూర బాగ భూ
స్థలిని సువర్ణసుందర ర ♦ సంబుగ నొప్పును నగ్నిమాంద్యముల్
దొలగు నవజ్వరంబులతి ♦ దుష్ట్యతిసారము లెల్లమానెడిన్॥

తా॥ గంధకము నాభి వెలిగారము యింగిలీకము పిప్పళ్ళు ఉమ్మెత్తవిత్తులు మిరియాలు యివి కరక్కాయలరసముతో మర్దించవలయును.

4. పంచామృతపర్పటీ రసాయనము.

సీ॥ బలిరెండునభ్రక భస్మమురసతీక్ష్ణ, భస్మముల్ రక్తక భస్మములివి
నొక్కొక్కభాగము నిక్కముగాజేర్చి, చూర్ణముగావించి జూచి యినుప
బాణలిలోజేర్చి బదరీంధనంబుల, మందాగ్నితోవండి పొందుగాను
గోమయమునపాది గూరిచి యరిటాకు, పరచి మందునుపైచి పైనకదళి
పత్రంబుపైచియు బాగుగాజల్లార్చ, బరగు పంచామృత పర్పటిర
గీ॥ సంబుగాగొనపాండువుల్, క్షయలుదొల్గు। నామ్లపిత్తంబులారును, యగ్నిమాంద్య
ములు హరించును గ్రహణులు, మూలకరుగు। సూతికా రోగములుదీరు, భూతనాథ॥

తా॥ గంధకము ౨ అభ్రకభస్మము ౧ లోహభస్మము ౧ రసభస్మము ౧ తామ్రభస్మము ౧ యివి చూర్ణము జేసి యినుప భాండిలోజేర్చి రేగు కట్టెలతో వండి ఆవుపేడ గురిగిజేసి దానిపై ఆరటియాకు బరచి దానిపై మందువేసి మరియొక ఆకుగప్పి చల్లారిన పిమ్మట పటుకములు జేయవలయును. ఇవి ఇంగువ సైంధవలవణము జీలకర్ర చూర్ణముతో సేవించిన గ్రహణులు జీలకర్ర చూర్ణముతో గొనిన పాండువు

కృత్రిమజన్య విషరోగములు హరించును. పాలు పెరుగు నెయ్యి చేపలు నూనె సంభోగము యివి వర్జింపవలయును.

5. ఆదిత్యవటుక రసాయనము.

చ॥ వస వసనాభి నాగర ల ♦ వంగపుపట్టలు హింగుజీరకల్
వెసఫలితాగ్ని భాగములు ♦ వేసి రయంబున నూరి భృంగిస
ద్రసమున మాత్ర లివ్వగను ♦ దారుణశూలలు నగ్నిమాంద్యముల్
శ్వాసనములారు భాస్కరర ♦ సాయన సద్వటుకంబు లెంతయున్॥

తా॥ వస వసనాభి శొంఠి లవంగపట్ట యింగువ జీలకర్ర మిర్యాలు చిత్రమూలము యివి సమములు గుంటకల్గర రసముచే మర్దించి మాత్రలు గట్టవలయును.

6. విలాసినీవల్లభ రసాయనము.

గీ॥ బలిరసంబులు భాగముల్ ♦ భర్మబీజ
ములు సమంబుగ జేరిచి ♦ గలపి హేమ
బీజతైలముతోనూరి ♦ పెద్దమాత్ర
లనువుగా జేసి యొసగిన ♦ దనరు వీర్య
స్తంభనంబిల నియ్యది ♦ చక్కగాను
రహివిలాసినీ వల్లభ ♦ రసము దనరు॥

తా॥ గంధకము ౧ పాదరసము ౧ ఉమ్మెత్తవిత్తులు ౨ ఇవి శుద్ధిజేసి ఉమ్మెత్తవిత్తుల తైలముతో మర్దించి మాత్రలొనరించవలయును.

7. విజయగుళికలు.

సీ॥ పాదరసంబును బలిశుద్ధ వసనాభి, విమలమౌలోహ భస్మములగూర్చి
తామ్రభస్మము గ్రంధి తగరము రేణుకల్, త్రికటుకంబులు వహ్నిత్రి ఫలములును
యేలకులివియు నేపాళముల్ముస్తలు, నాగకేసరములు నాణ్యమైన
వాయువిడంగము లాయాకుపత్రియు, సమములు చూర్ణించి చక్కగాను
దానికి ద్వితయము దగబెల్లమునజేర్చి, మర్దించి దివసము మంచిశనగ
లంతటిమాత్రల ననువుగా నొనరించ, విజయగుళికలుగా వెలయుచుండు
దినమున కొక్కటి దినిన శూలాదులు, పాండురోగంబులు శ్వాసగదలు
గీ॥ క్షయలు సర్వాంగశుష్కుల, క్రిములు దొల్గు। ఛర్దిదురదలపస్మార, సన్నిపాత
చయము మందాగ్నులెల్లను, చక్కబడును। సర్పకులభూష పరితోష, సాధుపోష॥

తా॥ పాదరసం గంధకము వసనాభి లోహభస్మము తామ్రభస్మము గ్రంధి తగరము రేణుకలు శొంఠి పిప్పళ్ళు మిరియాలు చిత్రమూలము కరక్కాయ తాడికాయ ఉసిరకపప్పు యేలకులు నేపాళములు తుంగగడ్డలు నాగకేసరములు వాయువిడంగములు ఆకుపత్రి యివిసమములు చూర్ణించి రెండింతలు బెల్లముజేర్చి మర్దించి శనగలంత మాత్ర లొనరించవలయును.

8. చిత్రకాదిగుళికలు.

సీ॥ లవణపంచకము జీరక కటుత్రికములు, మోడి ధాన్యక చిత్ర మూలములును
విష బొద్దిఁయోమము వెలయు జటామాంసి, సమములు జంబీర సారమునను
మర్దనగావించి మాత్రలగట్టియు, మనుజులు భక్షించ మానురుజలు
యగ్నిమాంద్యంబులు భగ్నమై యరుచులు, బోయును వైద్యులు బోరజూడ
గీ॥ కడుపు నొప్పులు హరియించు, గాంచనవని । పైత్యవాతంబులెల్లను, బాసి చనును
చిత్రకాది గుటికలు వి, చిత్రి మెంచ । గనుబృహస్పతికైన, నగ్గలముదలప॥

తా॥ సౌవర్చలవణము సైంధవలవణము బిడాలవణము సముద్రలవణము జీలకర్ర శొంఠి పిప్పళ్ళు మిర్యాలు మోడి ధనియాలు చిత్రమూలము అగరుశొంఠి ఓమము జటామాంసి యివి సమములు నిమ్మపులుసుతో మర్దించి మాత్రల గట్టవలయును.

9. రాజమణి రసము.

గీ॥ తాళకము గంధకంబు నే ♦ పాళములను
దివ్య వెలిగార రసములు ♦ త్రికటుకములు
కటుకసారంబునను మంచి ♦ కాకరాకు
రసముచే రెండుదినములు ♦ వెస మథించి
గొనిన దోషంబులణచును ♦ గురుతరముగ
రాజమణి రసమానిది ♦ తేజమలరు॥

తా॥ తాళకము గంధకము నేపాళములు వెలిగారము పాదరసము శొంఠి పిప్పళ్ళు మిర్యాలు యివి సమములు అల్లము కాకర వీనిరసములచే రెండు దినములు మర్దించి మాత్రలొనరించవలయును.

10. జ్వరఫణిగరుడం.

చ॥ నాలుగు దారదంబు బలి ♦ నాభిరసంబులు మూడుపాళ్లు నే
పాళములేడుగూర్చి దగ ♦ మర్దన భృంగిరసంబుచేతనే

దూలకజేసి మాత్రకటు ♦ తోయమునన్ యొసగంగ నాహికల్
యేలవమాత్రముండవు ఖ ♦ గేశ్వరమా జ్వరసర్పజాతికిన్॥

తా॥ యింగిలీకం ౪ గంధకం ౧ నాభి ౧ పాదరసం ౧ నేపాళములు ౨ యివి గుంటగల్గర రసముచే మర్దించి మాత్రల గట్టవలయును.

11. శ్వాసకుఠారము.

గీ॥ గంధకము వత్సనాభి టం ♦ కణరసములు
మణిశిల సమానభాగముల్ ♦ మరిచము లెని
మిది కటుత్రికములు రెండు ♦ మెదపి చూర
గారమణజెల్లు శ్వాసకు ♦ ఠారమాచు॥

తా॥ గంధకము ౧ నాభి ౧ వెలిగారము ౧ పాదరసం ౧ మణిశిల ౧ మిరియములు ౮ త్రికటుకములు ౨ వీటిని చూర్ణమొనరించ వలయును.

12. లవంగాది గుళికలు.

క॥ ఫలవల్కలు మరిచంబులు
బలయుతమా తుమ్మ చెక్క ♦ క్వాథముతోడన్
నిల బావనమర్దనముల
సలుప లవంగాదిగుళిక ♦ సాధుసుపోషా॥

తా॥ త్రిఫలములు లవంగములు మిరియాలు యివి తుమ్మచెక్క కషాయముతో మర్దించవలయును.

13. శంఖచూళరసము.

గీ॥ సమము కనకాభ్రకరస భ ♦ స్మములు వీని
సమము వైక్రాంత భస్మము ♦ శంఖభస్మ
మిలను దగు నయిదింతలు ♦ గలపి తేనె
గొనిన హిక్కలు హరియించు ♦ గుణమువిచ్చు
శంఖచూళ రసంబిది ♦ శమనవైరి॥

తా॥ బంగారుభస్మము ౧ అభ్రభస్మకము ౧ రసభస్మము ౧ వైక్రాంత భస్మము 3 శంఖభస్మము ౯ యివి తేనెతో మర్దించవలయును.

14. లఘుచంద్రోదయము.

గీ॥ పాదరస మేలకులు వంగ ♦ భస్మ గంధ
మభ్రకమ్ము శిలాజతు ♦ నమరు కదళి

సారమునసూరి శేవించ ♦ మీరునట్టి
మేహజాతులు హరియించు ♦ మేలుగల్గు
నరయ వరలఘుచంద్రోదయ ♦ రసమోనరు॥

తా॥ పాదరసము యేలకులు తగరభస్మము గంధకము అభ్రకభస్మము శిలాజతు యివి సమములు అరటిగడ్డ రసముతో మర్దించవలెను.

15. సూర్యప్రభావటుకలు.

గీ॥ రామఠము మోడి వసయు జీ ♦ రద్వయంబు
త్రికటుకంబులు నాభియూ ♦ ర్ద్రికరసంబు
నిమ్మపులుసునసూర వి ♦ నిర్మలముగు
వేడినీటనుగొన శూల ♦ పీడదొల్గు
విమల సూర్యప్రభావటు ♦ కములు దేవ॥

తా॥ యింగువ మోడి వస నల్లజీలకర్ర తెల్లజీలకర్ర త్రికటుకములు నాభి యివి సమములు అల్లపురసము నిమ్మకాయల రసముతో మర్దించవలయును.

16 చంద్రోదయ రసము.

ఉ॥ పాదరసంబు గంధకము ♦ పార్వతవంగనభంబు లేలకుల్
కాదనకెంతయుఙ్ కదలి ♦ కందరసంబునువైచి నూరుచుఙ్
ఖాదనసల్ప మేహములు ♦ కామిలపైత్యము లెల్లదొల్గు చం
ద్రోదయ సద్రసంబు కరు ♦ ణోదధిహేమగిరీంద్రకార్ముకా॥

తా॥ పాదరసము గంధకము శిలాజతు వంగభస్మము అభ్రకము ఏలకులు యివి అరటిగడ్డ రసముతో మర్దించవలయును.

17. భువనేశ్వర రసము.

గీ॥ గౌరిపాషాణ నేపాళ ♦ గగనములను
రసము వస నాభి మణిశిల ♦ వసుధకాక
రాకురసమున మర్దించి ♦ వీకకుక్కు
టపుటమిడి తద్రసముజేర్చి ♦ విపులగతిని
నూరిగైకొన జ్వరములు ♦ దూరమగును
ధరణి భువనేశ్వర రసము ♦ దనుజభంగ॥

తా॥ గౌరీపాషాణము నేపాళములు అభ్రకభస్మము పాదరసము వస నాభి మణిశిల యివి కాకరాకు రసముతో నూరి కుక్కుటపుటమిడి మరల కాకరాకుతో నూరవలయును.

18. రామబాణ రసము.

ఉ॥ పారదమైలతుద్ధములు ♦ పారజముఙ్ సమపాళ్లుగూర్చి దు
త్తూరరసంబుతో దగకు ♦ తూహాలమెప్పగనూరి మాత్ర గో
క్షీరములందుగ్రోలగ న ♦ శేషచలిజ్వరజాతి దొలగెడిఙ్
మీరును రామబాణమిల ♦ మేరుశరాసన దేవవందితా॥

తా॥ పాదరసము మైలతుద్ధము యింగిలీకము ఉమ్మెత్తాకురసముతో నూరి మాత్రలు గట్టవలయును.

19. జయవిక్రమ రసము

చ॥ మణిశిల తాళకంబు బలి ♦ మంచి విషంబును టంకణంబులఙ్
గొనదగు నిమ్మపుల్సు నొన ♦ గూర్చిమథించియు తద్రసంబునఙ్
యనలముపైన డోలనొక ♦ యామము పక్వముజేసి మీను చే
దున నెకరోజు నూరి దిన ♦ దుష్టతరంబగు సన్నిపాతముల్
జను జయవిక్రమంబగును ♦ చంద్రకిరీటఫణీంద్రభూషణా॥

తా॥ మణిశిల తాళకము గంధకము నాభి వెలిగారము యివి నిమ్మపులుసుతో నూరి ఆ పులుసుచేతనే డోలాయంత్రమున ఒక ఝాము వండి చేపచేదుజేర్చి ఒక దినము మర్దించవలయును.

20. వసంతతిలక రసము.

సీ॥ పాళ్ళులోహము మూడు పగడముత్యంబుల, భస్మముల్ నాల్గేసి పాళ్ళుజూచి
నాల్గు పారదమును నాగరముస్తలు, రెండు లవంగముల్ రెండుగూర్చి
స్వర్ణమొక్కటిగను సమకూరి వాసార,సంబుచే యిక్షుసా రంబుచేత
నూరి ఖల్వముపైన యేరుపిడకలనేడు, పుటములబెట్టి పిమ్మట మృగమద
మును పచ్చకర్పూర మునుజేర్చి మర్దించ, సారమైనట్టి వసంతతిలక
గీ॥ రసము దనరును మేహజ్వ, రముల బాపు। గ్రహణిశూలక్షయాదుల, కరముమాన్పి
వీర్యపుష్టినొసంగును, వేగ హృదయ। రోగములమాన్పు నెందుల, రుద్రమూర్తి॥

తా॥ లోహభస్మము 3 పగడము ౪ ముత్యభస్మము ౪ పాదరసము ౪ నాగరముస్తలు ౨ లవంగములు ౨ బంగారభస్మము ౧ అడ్డసరము చెరకురసములచేత మర్దించి

యేరుపిడకలచేత యేడుసార్లు పుటముబెట్టి పిమ్మట కస్తూరి పచ్చకర్పూరము వీటినిచేర్చి మర్దించవలయును.

21. శ్వాసచింతామణి.

సీ॥ అభ్రకంబొకటి లోహమురెండు శశిబలి, స్వర్ణమాక్షికముత్య భస్మములను
పావుతులము లర పారదంబలకాంచ,నము శాణమెత్తును కల్వమందు
జేరిచి వాకుడు తారక రసముల, మేకదుగ్ధంబుల మెదపి పైన
సారాతిమధురము సారంబుచేనూర, శ్వాసచింతామణి సరవినొప్పు
గీ॥ బూని గుంజా చతుష్కము, తానికాయ। చూర్ణమొక్కింతగొని గల్పి, సొబగుమీర
భక్షణమొనర్చ కాసలు, శ్వాస లణగు। రజితభూధరవాస భూ, రధ గిరీశ॥

తా॥ అభ్రకము ౧ లోహభస్మము ౨ గంధకం ౧ స్వర్ణమాక్షికము ౦౹ ముత్య భస్మము ౦౹ పాదరసం ౦౺ బంగారము శా ౧ యివి వాకుడురసము మేకపాలు అల్లము రసము అతిమధుర రసము వీటిచే మర్దించవలయును.

22. జ్వరానందభైరవము.

గీ॥ దరదకణ వస నాభముల్ ♦ మరిచ టంక
ణములు పిచుమందచర్మ సా ♦ రమునసూర
ఫాలనేత్రజ్వరానంద ♦ భైరవంబు
నయనముల కంజనంబిడ న ♦ యముగావె
సన్నిపాతంబులెల్ల ను ♦ చక్కగాను॥

తా॥ యింగిలీకము పిప్పళ్ళు వసనాభి మిరియాలు వెలిగారము యివి అయిదు వేపచక్కరసముతో మర్దించవలయును.

23. రాజభూతాంజనము.

గీ॥ రామఠ కటుత్రికంబులు ♦ రామకములు
సమముగూరిచి వేపాకు ♦ సారమునను
తుమ్మిరసమున మర్దించి ♦ నెమ్మదిగను
కన్నులందిడ దోషముల్ ♦ కడకుదొల్గు
నవనియందిది రాజభూ ♦ తాంజనంబు॥

తా॥ యింగువ త్రికటుకములు లవంగములు యివిసమములుగా జేర్చి వేపాకు రసము తుమ్మిరసములతో మర్దించి కణికలుగట్టవలయును.

24. జ్వరచింతామణి.

మ॥ వరతామ్రంబురసంబు గంధకము న ♦ భ్రింబుల్ ఫలంబుల్సనా
గరనేపాళకణమ్ము మిర్యములు భా ♦ గంబుల్ దగన్ తుమ్మిపూ
లరసంబొప్పగ సల్ప మర్దనముల్ ♦ రంజిల్లు నీధాత్రిన్
జ్వరచింతామణి బట్టుశూలల గిరీ ♦ శా భక్తసంరక్షణా॥

తా॥ తామ్రభస్మము పాదరసము గంధకము అభ్రకభస్మము త్రిఫలములు శొంఠి నేపాళములు పిప్పళ్ళు మిర్యాలు యివి తుమ్మిపూలరసముతో మర్దించి యొసంగిన జ్వరములు శూలలు హరించును.

25. సన్నిపాతభైరవి.

చ॥ ప్రవిమల టంకణంబు బలి ♦ పారద శైలజ తాళకంబు లెం
చ విషముమూడు దారదము ♦ సప్తతులంబులు నిమ్మపుల్సునన్
భువి శిఖిశృంగిసారముల ♦ బోసి మధించిన సన్నిపాతభై
రవి దనరారు వాతముల ♦ రంజిల మాన్పును సన్నిపాతముల్॥

తా॥ వెలిగారము ౧ గంధకము ౧ పాదరసం ౧ మణిశిల ౧ తాళకం ౧ నాభి 3 యింగ్లీకము 2 యివి నిమ్మపులుసు చిత్రమూలరసములతో మర్దించవలయును.

26. శీతాంశు రసము.

క॥ మణిశిల తాళకములుసరి
గని కటుకత్రయముచూర ♦ కల్వమునిడి మ
ర్దనజేయ వేపరసమున
దనరును శీతాంశురసము ♦ దండధరారీ॥

తా॥ మణిశిల ౧ తాళకము ౧ త్రికటుకములు ౨ యివి వేపచక్క రసముతో మర్దించవలయును. సమస్తవ్యాధుల హరింపజేయును.

27. మకరధ్వజ రసము.

చ॥ ఘన ఘనసారవల్కలును ♦ కస్తురి జాజిఫలంబులెంచనా
వని రససింధురంబులును ♦ బంగరు వీనిసమానభాగముల్
దనరగగూర్చి కల్వమున ♦ తమ్మలపాకుల నీటితోడ మ
ర్దనమొనరించగాను మక ♦ రధ్వజమా నిదిమేకపాలతో

గొనిన నపుంసకత్వమును ♦ గూల్చువిషజ్వరకాస మేహముల్
పనివడి ధాతునష్టముల ♦ బాపును పార్వతిచిత్తరంజనా॥

తా॥ లోహభస్మము ౧ పచ్చకర్పూరము ౧ లవంగాలు ౧ కస్తూరి ౧ జాజికాయలు ౧ రససింధూరము ౧ బంగారము ౧ యివి తమలపాకుల రసముతో మర్దించవలయును.

28. వసంతకుసుమాకరము.

సీ॥ వంగభస్మముమూడు వైక్రాంత మొక్కటి, స్వర్ణము రెండున భ్రకము రెండు
విద్రుమమౌక్తిక విమలభస్మంబులు, రెండేసి రసబూది రెండురెండ్లు
వాసారసంబున వట్టివేళ్ళరసంబు, యిక్షుసారంబున పేకునిమ్మ
పులుసావుపాలును బోసి బావన మర్ద, నముల నేడేసిగా క్రమమొనర్చ
గురుతరసువసంత కుసుమాకరరసము, గుంజెత్తు నేతితో గొనినబ్రీతి

గీ॥ అశ్మరు లజీర్ణమేహము, లరుగు నెందు । జెందు నతిమూత్రజాతుల, శీఘ్రగతిని
బలము పుష్టినొసంగును, ప్రబలగతిని । భూతనాథమహేశ్వర, బురవిదారి॥

తా॥ తగరభస్మము 3 వైక్రాంతభస్మము ౧ బంగారము ౨ అభ్రకము ౨ పగడభస్మము ౨ ముత్యభస్మము ౨ రసభస్మము ౪ యివి అడ్డసరము వట్టివేళ్ళు చెఱకు రసములతోను నిమ్మపులుసు ఆవుపాలతోను మర్దన బావనలు జేయవలయును.

29. చంద్రశేఖర రసము.

చ॥ బలివెలిగార మిర్యములు ♦ పాదరసంబు సమానభాగముల్
గలుపుచు వృశ్చికంద సరి ♦ గాగను వాటికి చేపచేదునన్
సలలితమొప్ప నూరి కటు ♦ సారముచేతను ద్రాప నుర్వియం
దలరును చంద్రశేఖరర ♦ సంబుగ వైద్యులుమెచ్చ శంకరా॥

తా॥ గంధకము ౧ వెలిగారము ౧ మిరియాలు ౧ పాదరసము ౧ నేలతాడిగడ్డలు ౪ యివి చేపచేదుజేర్చినూరి అల్లపురసముతో నివ్వవలయును. చల్లనినీరు ద్రాపవలయును. ఆవుచల్ల ఉస్తికాయవరుగు పథ్యము.

30. పంచవక్త్రి రసము.

చ॥ బలివెలిగార మిర్యములు ♦ పారదనాభము లొప్పగూర్చి మా
తులదళవారి నూరుచును ♦ దోడిడియార్ద్రి రసంబునివ్వగా

నలరును పంచవక్త్రి రస ♦ మాచును దోషములార్చు నెంతయున్
జలనిధితూణ భూరథభు ♦ జంగవిభూషణ వైరిభీషణా॥

తా॥ గంధకము వెలిగారము మిర్యములు పాదరసము నాభి యివి ఉమ్మెత్తాకు రసముతో నూరి అల్లపురసముతో నొసంగవలయును.

31. శీతభంజీ రసము.

గీ॥ దరద నేపాళరసముల ♦ దంతివేళ్ల
సారముననూర శీతభం ♦ జీరసమగు
నల్లపురసంబునిచ్చి ద ♦ ధ్యాన్నమిడిన
హరణమౌశీఘ్రగతి శీత ♦ జ్వరములెల్ల॥

తా॥ యింగిలీకము నేపాళములు రసము యివి దంతివేళ్ళరసముతో నూరవలయును.

32. భస్మేశ్వర రసము.

గీ॥ అడవియేరు పిడకల బూ ♦ డిడిపదారు
పాళ్ళు మిరియాలు మూడునా ♦ భము నొకటిగ
జేర్చి యల్లపురసమును ♦ తేర్చినూరి
యొసగ భస్మేశ్వరంబగు ♦ నసమనేత్ర
సన్నిపాతంబులనుబట్టి ♦ సాగనంపు॥

తా॥ అడవియేరు పిడకలభస్మము ౧౬ మిరియాలు 3 నాభి ౧ యివి అల్లపురసముతో మర్దించవలయును. ౫ గురిగింజలయెత్తు నల్లపురసముతో నివ్వవలయును.

33. స్వల్పకస్తూరిభైరవము.

చ॥ కణవిస జాతిపత్రి వెలి ♦ గారములున్ దరదంబు మిర్యముల్
ఘనమృగనాభి కోలకని ♦ కాయను శృంగిరసంబువైచి మ
ర్దనమొనరించి మాత్రలను ♦ దప్పకజేసిన భైరవంబగున్
దనరిన సన్నిపాతముల ♦ దర్పమణంచుచు వాతమార్చెడిన్.

తా॥ పిప్పళ్ళు నాభి జాపత్రి వెలిగారము యింగిలీకము మిర్యాలు కస్తూరి తక్కోలములు యివి అల్లపురసముతోనూరి మాత్రలు గట్టవలయును.

34. జ్వరమురారి.

చ॥ రసబలి నాభి త్రివృతము ♦ రంగములర్ సమపాళ్లు వైచుచుర్
వసువులు హేమ బీజములు ♦ వార్ధులు వక్కలు మిర్యముల్ ధరర్
నసిగల దంతి మూలముల ♦ సారముచే దగనూర రోగముల్
యసుఖమునొందవే జ్వరము ♦ రారిరసంబున కాళికాధవా॥

తా॥ రసము ౧ గంధకము ౧ నాభి ౧ తెల్లతెగడ ౧ ఇంగిలీకము ౧ ఉమ్మెత్త విత్తులు ౭ లవంగములు ౮ మిర్యములు ౮ ఇవి దంతివేళ్ళరసముతో మర్దించవలయును.

35. విశ్వేశ్వర రసము.

గీ॥ రసము బలి దారదంబులు ♦ రావిచెక్క
రసము వాకుడువేళ్లసా ♦ రమునరేగు
వేళ్లు కామంచియాకుల ♦ విమల రసము
లమర నూరగ విశ్వేశ్వ ♦ రాఖ్యరసము
యావుపాలతొ గ్రోలగా ♦ నవనిరాత్రి
జ్వరములెల్లను హరియించు ♦ చంద్రమకుట॥

తా॥ పాదరసము గంధకము యింగిలీకము వీనిని రావిచెక్క వాకుడువేళ్ళు రేగువేళ్ళు కామంచిఆకు వీని రసములచే మర్దించి రెండు గురిగింజలెత్తు ఆవుపాలతో భక్షించిన రాత్రి జ్వరములు హరించును.

36. పర్ణఖండేశ్వర రసము.

గీ॥ రసము గంధక మణిశిలల్ ♦ విసము సమము
లార్ద్రికరసంబుతో ♦ వావిలాకుసార
మునను నూరుచు గుంజెత్తు ♦ గను గుళికల
జేసి తమ్మలపాకులో ♦ జేర్చి దినిన
జ్వరములెల్లను హరియించు ♦ చక్కగాను
పర్ణఖండేశ్వరంబిది ♦ ఫాలనేత్ర॥

తా॥ పాదరసము గంధకము మణిశిల నాభి యివి సమముగాజేర్చి అల్లపురసము వావిలాకురసములతో మర్దించి గురిగింజయెత్తు మాత్ర తమలపాకుతో దినవలయును.

37. స్వల్పగ్రహణీకవాటము.

గీ॥ గవ్యభస్మము జేగురు ♦ గంధకంబు
దరద మాభీను త్వక్క్షీరి ♦ తతులనావు
పాలతో మర్దనము సల్ప ♦ బరగుచుండు
స్వల్పగ్రహణీకవాటము ♦ సరసగతిని
గ్రోల రక్తాతిసారముల్ ♦ గూలుటరుదే॥

తా॥ గవ్యభస్మము జేగురురాయి గంధకము యింగిలీకము నల్లమందు తవాక్షీరి యివి ఆవుపాలతో నూరవలయును.

38. శ్రీరామబాణ రసము.

గీ॥ రసము వక్కలు గంధక ♦ విసములు సమ
పాళ్ళు మిరియాలు రెం ♦ డగు పాళ్ళుజాతి
ఫలము లర్ధము తింత్రిణి ♦ ఫలరసమున
బట్టినూరగ శ్రీరామ ♦ బాణరసము
దీప్తినొనరించు జఠరాగ్ని ♦ దేవ దేవ॥

తా॥ పాదరసము ౧ లవంగములు ౧ గంధకము ౧ నాభి ౧ మిరియాలు ౨ జాజికాయలు ౦౪ యివి చింతపండు రసముతో మర్దించవలయును.

39. అమృతవటి.

గీ॥ సాయకద్వయ మౌక్తిక ♦ సమము లరసి
గవ్యభస్మము నాభము ♦ కాలమరిచ
ములను శృంగిరసంబున ♦ మొనసి నూర
బరగు నమృతవటిగాను ♦ పైత్యశ్లేష్మ
మగ్నిమాంద్యంబులను బాపు ♦ నసమనేత్ర॥

తా॥ గవ్యభస్మము ౯ నాభి ౨ మిరియాలు ౬ యివి అల్లపురసముతో నూరవలయును.

40. క్షుదాసాగరము.

గీ॥ త్రిఫల త్రిక్షారవితతులు ♦ త్రికటుకములు
పాదరస గంధకంబులు ♦ పంచలవణ

ములు సమంబులు నాభిని ♦ గలపి రెండు
పాళ్ళు నల్లపు రసమున ♦ బట్టినూర
విమలభూమి క్షుధాసాగ ♦ రము జెలంగు
గల్గు నాకలి భక్షింప ♦ కాలకంఠ॥

తా॥ కరకచెక్కలు తాడికాయలు ఉసిరకపప్పు సర్జక్షారము యవక్షారము టంకణక్షారము త్రికటుకములు పాదరసము గంధకము పంచలవణములు యివి సమములు నాభి రెండుపాళ్ళు గలపి అల్లపురసముతో నూరవలయును.

41. కీటారి రసము.

ఉ॥ పాదరసంబు గంధకము ♦ బర్బరకౌటజ శైలజంబులజ
మోదుగవిత్తనంబులును ♦ బూసికదారురసంబునూర వై
ద్యాదులు కీటమర్దన ర ♦ సంబు శతావరిసారమానుచుజ
పాదుగ పంచదారదగు ♦ పానకమెంతయు గ్రోల జంతువుల్
వేదగజచ్చు వాస్తవము ♦ వేదతురంగ ఫణీంద్రభూషణా॥

తా॥ పాదరసము గంధకము అజామోదము కొడిశపాల మణిశిల మోదుగమాడలు యివి దేవదారుకషాయముచే మర్దించ పిల్లిపిసర రసముచే బుచ్చుకొని పిమ్మట పంచదార పానకము త్రాగవలయును.

42. కర్పూర రసము.

గీ॥ గూర్చినాగరముస్థలు ♦ కొడిశపాల
దారదంబును పచ్చక ♦ ర్పూరమిలను
జాజికాయలు నాభీను ♦ సమము జలము
వైచి నూరగ నతిసార ♦ వ్యాధులణచు
గ్రహణులణగును కర్పూర ♦ రసము దేవ॥

తా॥ నాగముస్థలు కొడిశపాల యింగిలీకము పచ్చకర్పూరము జాజికాయలు నల్లమందు యివి సమములు నీటితో మర్దించవలయును.

43. చిత్రకగులికలు.

సీ॥ చెవ్యము మిర్యాలు చిత్రమూలము శొంఠి, పంచలవణముల సెంచగూర్చి
మోడికట్టెయు నజామోదము పిప్పలి, ద్విక్షారములు పైన దృష్టిరామ

ఠంబు సమంబులు జంబీర రసమేని, మాతులుంగరసంబు చేత నేని
మర్దనగావించి మాత్రలగట్టిన, చిత్రకగులికలు జెల్లుచుండు
గీ॥ జఠరదీప్తినిగావించు, చక్కగాను । పక్వమొనరించు నామము, బట్టు శూల
జాతి సంహారమొనరించు, భూతలమున । కాంచనాద్రిశరాసన, కాలకంఠ॥

తా॥ చెవ్యము మిరియాలు చిత్రమూలము శొంఠి పంచలవణములు మోడి అజామోదము పిప్పళ్ళు సర్జక్షారము యవక్షారము యింగువ యివి నిమ్మపులుసు మాజీఫల రసములతో మర్దించవలయును.

44. అగ్నికుమారము.

చ॥ త్రికటుక తుంగి టంకణము ♦ దీపితపారద లోహభస్మ గం
ధకములు నల్లమందు సము ♦ దాయముగూర్చి సమంబు వేడ్కన
భ్రకమును ఖల్వమందిడుచు ♦ వహ్నికషాయముచేత నూర బా
యక పదిర్ఘామ్ములెంచనగు ♦ నగ్నికుమారరసంబు శూలి సా
రెకు నతిసార సంగ్రహణి ♦ వృద్ధినిజంపి యజీర్ణమార్చెడిజ॥

తా॥ శొంఠి పిప్పళ్ళు మిరియాలు అజామోదము వెలిగారము పాదరసము లోహభస్మము గంధకము నల్లమందు అభ్రకభస్మము యివి చిత్రమూలకషాయముతో నూరవలయును.

45. గ్రహణీశార్దూలవటి.

గీ॥ భర్మబీజములు బిడల ♦ వంగపట్ట
జీరక లవంగములు ♦ వెలిగార మేల
కులును జాజిఫలంబులు ♦ కోష్టు నల్ల
మందు గొంతెమగోరుతో ♦ మహిసినూర
గ్రహణిశార్దూలవటి ♦ గాను కాలకంఠ॥

తా॥ ఉమ్మెత్తవిత్తులు బిడాలవణము లవంగపట్ట జీలకర్ర లవంగములు వెలిగారము ఏలకులు జాజికాయలు చెంగల్వకోష్టు నల్లమందు యివి గొంతెమగోరు రసముతో మర్దించవలయును.

46. వసంతమాలతీ రసము.

చ॥ పసిమి సువర్ణముత్యములు ♦ పారజవల్లిజ పాలతుత్థముల్
వెసనిడి భాగముల్వరుస ♦ వేములచక్కరసంబు జేర్చి సం

తసమున నూరి మాత్రనిడ ♦ దగ్గులు మాను వసంత మాలతీ
రసము విషజ్వరంబులును ♦ రంగడగించు కణాదిచూర్ణముల్
కుసుమరసంబుతో నిడిన ♦ గూర్చుసుఖంబు హిమాంశుశేఖరా॥

తా॥ బంగారభస్మము ౧ ముత్యభస్మము ౨ యింగిలీకము 3 మిరియాలు ౪ పాలతుత్థము ౫ యివి వేపచక్కరసముతో నూరి పిప్పళ్ళ పొడుము తేనె యనుపానముతో నొసంగిన దగ్గులు విషజ్వరాదులు హరించును.

47. కనకప్రభావటి.

చ॥ కణ విష గంధకంబులును ♦ కాంచనబీజసువృత్తమేలుటం
కణములు భాగముల్గలపి ♦ గైకొని దాడిమవేరుచర్మముల్
దనరగ మర్దనంబులను ♦ తక్కలిసారముచేత జేయగన్
ఘన కనకప్రభావటి వి ♦ కాసము జెందెడి యగ్నిమాంద్యముల్
జెనునతిసారసంగ్రహణి ♦ వేకులబట్టుచు రూక్షులార్చెడిన్॥

తా॥ పిప్పళ్ళు నాభి గంధకము ఉమ్మెత్తవిత్తులు మిరియాలు వెలిగారము దానిమ్మవేరుచక్క యివి తక్కలిరసముతో మర్దించవలయును.

48. జాతీఫల రసము.

సీ॥ కాంచన బీజటం కణజాజిఫలములు, గగనభస్మంబును గంధకంబు
మిరియాలు ముస్తలు కరకఫలంబులు, దానిమ్మచక్క పాద రసములను
మారేడుగుజ్జును మామిడివిత్తులు, చక్కని పిప్పళ్ళు సర్జరసము
జీరనాగరముల జేర్చి సమంబులు, కొడిశవిత్తనముల గూర్చి బంగి
గీ॥ యాకురసమున మర్దించి, వీకగుంజ । సరిగ మాత్రల నొసరించ, జాతిఫలర
సము ధరిత్రిని యనుపాన, సమితితోడ । నొసగనతిసారగ్రహణులు, భసితమగును॥

తా॥ ఉమ్మెత్తవిత్తులు వెలిగారము జాజికాయలు అభ్రకభస్మము గంధకము మిరియాలు తుంగగడ్డలు కరక్కాయలు దానిమ్మచక్క పాదరసము మారేడు గుజ్జు మామిడివిత్తులు పిప్పళ్ళు ఏపిబంక జీలకర్ర శొంఠి కొడిశపాల యివి బంగిఆకు రసముతో మర్దించవలయును.

49. అమృతార్ణవ రసము.

చ॥ ప్రవిమల నాభి గంధకము ♦ పారద లోహ నభంబులన్నిటన్
భువిహుతభుక్ రసానముని ♦ పుంగవసంఖ్యను భావనంబులన్

దవిలి మెనర్చ మర్దనలు ♦ ధారుణివైద్యులు గాంచ నమృతా
ర్ణవరసమౌచు నొప్పుగొని ♦ నన్ విషమజ్వరకోటి నార్చెడిన్॥

తా॥ నాభి గంధకము పాదరసము లోహము అభ్రకభస్మము యివి చిత్రమూల రసముతో నేడుసార్లు భావన మర్దనలు జేయవలయును.

50. శశిశేఖరరసము.

చ॥ వరనభ ముత్యవిద్రుమ సు ♦ వర్ణపు భస్మతతుల్ ప్రదీప్తమౌ
పురహర వీర్యగంధకలు ♦ పూర్ణముగా కలుబందగుజ్జుచే
స్థిరతనునూర జెల్లు శశి ♦ శేఖరమౌచును క్లోమరోగముల్
హరణము జెందు పైత్యము స ♦ దాగతి శ్లేష్మ ఋజల్గలంగుచున్॥

తా॥ అభ్రకభస్మము ముత్యభస్మము పగడభస్మము బంగారుభస్మము పాదరసము గంధకము యివి కలుబంద గుజ్జుచే నూరవలయును.

51. సప్తాంగగుగ్గులు.

గీ॥ త్రిఫలములు తండులంబులు ♦ త్రికటుకముల
సమము గుగ్గిలమునుగొని ♦ సర్పినూర
జెల్లు సప్తాంగగుగ్గులు ♦ క్షితితలమున
వ్రణవితతి కుష్ఠమపచులు ♦ హరణమగును॥

తా॥ త్రిఫలములు వాయువిళంగములు త్రికటుకములు యివి సమము వీని సమము గుగ్గిలము యివి నేతితో మర్దించవలయును.

52. లాక్షాదిగుగ్గులు.

గీ॥ మాలుకంగిణివిత్తులు ♦ మద్దిపట్ట
లలితపెన్నేరు ముత్తువ ♦ పులగ లక్క
లకు సమంబుగ మేలు గు ♦ గ్గిలము వైచి
నూర లాక్షాదిగుగ్గులు ♦ జారి విరిగి
నట్టిశల్యంబులను బాగు ♦ నంద జేయు॥

తా॥ మాలుకంగిణి విత్తులు మద్దిచెక్క పెన్నేరుగడ్డ ముత్తువపులగము లక్క వీని సమము గుగ్గిలము జేర్చవలయును.

53. గుడాది గుళికలు.

గీ॥ తుంగగడ్డలు కరకలు ◆ శృంగిబేర
మును సమంబుగగొని చూర్ణ ◆ మొనరసల్పి
చూరకిబ్బడి బెల్లము ◆ జొనపి నూరి
గుళిక పుక్కిట బెట్టిన ◆ గుదురు శ్వాస
కాసలెల్లదొలంగును ◆ కాలకంఠ
క్షితి గుడాదిగుళికలుగ ◆ జెల్లుచుండి॥

తా॥ తుంగగడ్డలు కరకపిందెలు శొంఠి యివి చూర్ణముజేసి దానికిబ్బడి బెల్లముచేర్చి గుళికలు మర్దించవలయును.

54. ఇంద్రవల్లభరసము.

సీ॥ రజితాభ్రలోహముల్ రసగంధకంబులు, తేనె స్వర్ణంబులు శాణములివి
తులము తవాక్షీరి గలపి మూడుగబంగి, విత్తులచూర్ణము విమలమైన
కల్వమందునజేర్చి కరముబంగీయాకు, రసముజేర్చుచును మర్దనముసల్పి
మినుములంతటిమాత్రి లొనరించి భక్షించి, కొద్దిగా క్షీరముల్ గ్రోలిరేని

గీ॥ గలుగుసద్వీర్యపుష్టి సు, కరముగాను । స్తంభనంబగుశుక్లము, చక్కగాను
సత్యమనుచునువైద్యులు, సలుపమేలు । యింద్రవల్లభరసమాచు, నిలనుదనరు॥

తా॥ రజితభస్మము లోహము అభ్రకభస్మము పాదరసము గంధకము బంగారు భస్మము తేనె యివిశాణములు తవాక్షీరి తు ౧ బంగివిత్తులచూర్ణము 3 యివిబంగీ యాకు రసముతోనూరవలయును.

55. అగ్నికుమారరసం.

సీ॥ పరిశుద్ధవెలిగార బలిపారదంబులు, సమమువీటికి నాభి సమము గవ్వ
భస్మము విమమెత్తు భాగముల్ తొమ్మిది, శంఖమెన్మిది మరి చములు నిమ్మ
పులుసుతో మర్దన సలపి మాత్రిలగట్టు, ధారుణి నగ్నికు మారరసము
గాఢవాతంబులు గ్రిహణులదల్చును, శూలలడంచుచు మేలునిచ్చు

గీ॥ అగ్నిమాంద్యవిషూచుల, నణచివైచు । బాధబెట్టుయజీర్ణము, బారదోలి
దీపనమొనర్చునెంతయు, దృష్టిమీర । సాగరనిమంగచంద్ర భా, స్కరరథాంగ॥

తా॥ వెలిగారము ౧ గంధకము ౧ పాదరసం ౧ నాభి 3 గవ్వభస్మము 3 శంఖభస్మము ౯ మిరియాలు ౮ యివి నిమ్మపులుసుతో నూరవలయును.

56. రామబాణగుళిక. (రెండవది)

చ॥ కరకఫలంబులున్ రసము ◆ గంధ లవంగములెల్ల భాగముల్
మిరియములక్షి సంఖ్యగని ◆ మేలగు జాజిఫలంబు లర్ధమున్
సరవిగ తింత్రిణీఫలర ◆ సంబున నూరిన రామబాణమా
స్థిరముగ నివ్వ రోగముల ◆ చెండుచు సౌఖ్యము నిచ్చునెల్లెడన్॥

తా॥ కరకకాయలు ౧ పాదరసము ౧ గంధకము ౧ లవంగములు ౧ మిరియాలు ౨ జాజికాయలు ౦౺ యివి చింతపండుపులుసుతో మర్దించవలెను.

57. మహోదధి.

గీ॥ పారదము నాభి నొక్కొక్క ◆ పాలు జాజి
ఫలము లాటంకణంబులు ◆ పాళ్ళు రెండు
మూడు పిప్పళ్ళు వల్కలు ◆ భూతములగు
గవ్వభస్మము శొంఠిమ ◆ ట్కముల మర్ద
నంబుజేయ మహోదధి ◆ యాచు నగ్ని
మాంద్యములదోలు ముక్త్యాల ◆ మందిరేశ॥

తా॥ పాదరసము ౧ నాభి ౧ జాజికాయలు ౨ వెలిగారము ౨ పిప్పళ్ళు 3 లవంగములు ౫ గవ్వభస్మము ౬ శొంఠి ౬ యివి అల్లపురసముతో మర్దించవలయును.

58. కఫకేతురసము.

చ॥ కణ రసనాభి శంఖ వెలి ◆ గారములన్ సమముఘ్లటించి మ
ర్దనము దినత్రయార్ద్రక వి ◆ ధాయక సారము చేత సల్పచ
య్యనఖువి శ్లేష్మకేతురస ◆ మాచు జెలంగుచు శీర్ష రోగముల్
ఘనతర శ్వాసకాసముల ◆ గండడగించును పార్వతీధవా॥

తా॥ పిప్పళ్ళు ౧ వసనాభి ౧ శంఖభస్మము ౧ వెలిగారము ౧ సత్తువేసిన అల్లపురసముచే మర్దించవలయును.

59. క్రిమిఘాతినీరసము.

సీ॥ పారదంబొక్కటి బలిరెండురొమము, మూడునాల్గువిడంగ ములు దలంచ
ఐదుమోదుగమాడ లారతుమికిగింజ, లివిజేసిచూర్ణము దవిలితేనె
తోడమర్దించంగ భూమినిక్రిమిఘాతి, నీగుళికగజెల్లి భోగిభూష
భక్షించిగుళికనా పైతుంగగడ్డల, సారముగ్రోలియు చక్కగాను

గీ॥ ఎలుకచెవిచెట్టు క్వాథంబు, నెలమిజేసి । కలపి శర్కరదానిలో, కరముద్రాగ
జంతుసంతతి జచ్చును, వింతగాను । పరమరోషధియానిది, ప్రాజ్ఞులెన్న॥

తా॥ పాదరసం ౧ గంధకము ౨ ఓమము 3 వాయువిళంగములు ౮ మోదుగ మాడలు ౯ తుమికిగింజలు ౭ యివి చూర్ణముజేసి తేనెతో మర్దించవలయును.

60. హుతాశనరసము.

చ॥ రస వెలిగార గంధకము ♦ లన్ నొకటొక్కటి పావకాష్టముల్
విసమరిచంబు లారయుచు ♦ వెజ్జులు పూనికమీర జంభస
ద్రసముననూర బాగుగను ♦ రమ్యహుతాశనమాచు ధాత్రిలో
మసలు నజీర్ణపుంజముల ♦ మాన్పును వాతముబట్టి దృంచెడిన్॥

తా॥ పాదరసం ౧ వెలిగారం ౧ గంధకము ౧ నాభి తు 3 మిరియాలు ౮ యివి నిమ్మపులుసుతో మర్దించవలయును.

61. అజీర్ణకంటకరసం.

చ॥ బలి రస పారదంబులకు ♦ వైచి సమంబుగ మంచి మిర్యముల్
ములకఫలంబులన్ గలుగు ♦ ముఖ్యరసంబున నిర్వదొక్కసా
రులు భువి భావనంబులును ♦ రూఢిగసల్ప నజీర్ణకంటకం
బిలగొనవే నజీర్ణముల ♦ దృంచును పన్నగభూషదీపితా॥

తా॥ గంధకము ౧ నాభి ౧ పాదరసము ౧ మిరియాలు 3 యివి ములకపండ్ల రసముచే యిరవదొక్కసారులు బావన మర్దనలుజేయవలయును.

62. అమృతగుళికలు.

చ॥ బలి కటుకత్రయంబులును ♦ పారదనాభ ఫలత్రియంబులున్
గలపి సమాన భాగములు ♦ గాగని భృంగిరసంబు జేర్చుచున్
బలుపుగ నూరి ముద్గరస ♦ మానపు మాత్ర లొనర్చగన్ సుధా
గుళికలు శ్లేష్మ వాతములు ♦ గూల్చు నజీర్ణపు బాధలన్నిటిన్॥

తా॥ గంధకము త్రికటుకము పాదరసము నాభి త్రిఫలములు యివి గుంటకల్లర రసముచే మర్దించవలయును.

63. జ్వరవైరి వటుకములు.

గీ॥ కనక బీజంబులును గంధ ♦ కము రసంబు
నాభిరెండేసి ఫలములు ♦ నాగరకణ

ములు ఫలంబులు మిరియాలు ♦ ఫలములైదు
గుడరసమున మర్దించి ♦ గ్రోలి తద్ర
సమున మాత్రను యుష్ణోద ♦ కమును ద్రాగ
జ్వరములెల్లను హరియించు ♦ చతురగతిని
వాసిజెందిన సజ్వర ♦ వైరివటుక
ములు వసుంధర ముక్త్యాల ♦ పురమహేశ॥

తా॥ఉమ్మెత్తవిత్తులు ౨ గంధకము ౨ రసము ౨ నాభి ౨ శొంఠి ౨ పిప్పళ్ళు ౧ ౧ మిరియాలు ౯ యివి బెల్లపురసముతో మర్దించి బెల్లపురసమున మాత్ర భక్షించి పిమ్మట వేడినీరు త్రాగవలయును.

64. మాలినీవసంతరసము.

గీ॥ కఫరి మిరియాలు రెండొంటి ♦ గలపి వేప
రసముచే మూడుఝాములు ♦ వెసమథించ
దేవజెల్లును ధర మాలి ♦ నీవసంత
రసము జీరక పిప్పళ్ళ ♦ రసముతోడ
గురిజలారెత్తుమాత్రను ♦ గ్రోల జీర్ణ
జ్వరములెల్ల పురాణముల్ ♦ హరణమగును॥

తా॥ శుద్ధిజేసిన కఫరి ౨ మిరియాలు ౧ యివి వేపచక్కరసముతోనూరి అరు గురిగింజలెత్తు మాత్రల నొనరించవలయును.

65. పంచానన రసము.

చ॥ కణ రస గంధ నాభి వెలి ♦ గారములన్ సమకూర్చి వేగ మ
ర్దన తపనీయమూలముల ♦ రంజిలజేయుచు మాత్రలిచ్చినన్
దనరిన సంతతజ్వరము ♦ దప్పక మానును వే జ్వరంబులున్
ఘనతర కేసరీరసము ♦ గాదె పురారి సురేశవందితా॥

తా॥ పిప్పళ్ళు ౧ పాదరసము ౧ గంధకము ౧ నాభి ౧ వెలిగారము ౧ యివి ఉమ్మెత్తవేళ్లరసములో మర్దించి గుంజాప్రమాణము మాత్రగట్టవలయును.

క॥ నిటలాక్ష పార్వతీధవ
కుటిలాసుర మదవిభంగ ♦ గోత్రనిలయసం
కటదూర శూలిపన్నగ
కటకాబ్జకిరీట దారు ♦ కవనవిహారా॥

శశివదనావృత్తము.

విషధరభూషా। విషగళదేవా! విషహరణావి। ద్విపమదభంగా॥

మేఘవిలసితము.

సారాచారవిషగళభవహరా। గౌరీనాయక గణపతి జనకా!
ధీరోదారవిధినుత పదపురా। రమ్యాంగ కరిదనుజహరణా॥

గద్య.

ఇయ్యాది వైశ్యకుల క్షీరసాగర సుధాకర శత్రువర్గభీకర కౌండిన్యస
గోత్ర పవిత్ర బసవయ సుబ్బమాంబా ప్రియపుత్ర కంకిపాటి
తాతయార్య సరమాంబా దుహిత్ర సుజనమిత్ర బంధు
జనాప్త వేంకటసుబ్బరాయగుప్త ప్రణీత
ధన్వంత్రి వైద్యలహరి
షష్ఠమవీచి.

ఓమ్.

శ్రీమద్ధన్వంతర్యై నమః.

ధన్వంత్రి వైద్యలహరి.

సప్తమ వీచి.

శ్రీ దుర్గాసతిలోలా
పాదోధినిషంగ మౌని ♦ పాలధురీణా
మోదాత్మసవవిభంగా
ఖేదరహిత నిర్విచార ♦ కిల్బిషదూరా॥

66. వైష్ణవీరసము.

గీ॥ కటుకరోహిణి నాభి త్రి ♦ కటుక దరద
ముల శిఖికమును వైచి ♦ జలగినూరి
డోల తద్రసమున వండి ♦ గ్రోలగాను
జ్వరవితతులెల్ల హరియించు ♦ నరయ వైష్ణ
వీరసంబగు సుందరా ♦ కారదేవ॥

తా॥ కటుకరోహిణి నాభి త్రికటుకములు యింగిలీకము యివి సమములు చిత్రమూలకషాయముతో నూరి తత్కషాయముతో డోలాయంత్రమునవండి మరలాకషాయముతో నూరి మాత్రలగట్టవలయును.

67. స్వచ్ఛందభైరవము.

గీ॥ బలిరసంబులు నాభము ♦ తులము తులము
సగము జాజిఫలంబులు ♦ సర్వచూర్ణ
మునకు నర్ధము పిప్పళ్లు ♦ దనరు తమల

పాకురసమున మర్దించ ♦ లోకమునను
బాయుకాసలు స్వ ♦ చ్ఛందభైరవంబు॥

తా॥ గంధకము ౧ పాదరసము ౧ నాభి ౧ జాజికాయలు తు ౦౪ పిప్పళ్ల చూర్ణము ౨॥ యివి తమలపాకుల రసముతో మర్దించవలయును.

68. విషమజ్వరాంకుశము.

చ॥ బలిహరవీర్యముల్ బరగు ♦ భాగము భాగము నాగరంబు నా
హారిదళ నాభి టంకణము ♦ లర్ధముగాగను పాల్లు గుంటగ
ల్గరరసమందు నూరుచును ♦ గాంచియొసంగిన మాక్షికంబునగ్
ధర విషమజ్వరాంకుశము ♦ దండధరారి సురేశవందితా॥

తా॥ గంధకము ౧ పాదరసము ౧ శొంఠి ౪ హారిదళము ౪ నాభి ౪ వెలిగారము ౪ యివి గుంటకల్గర రసముతో మర్దించవలయును.

69. సిద్ధాగ్నికుమారము.

గీ॥ గంధకము పాదరసము టం ♦ కణము నాభి
నర్కదళ సారమున ♦ నూరి యమరవజ్ర
మూషలోనిడి భూధర ♦ పుటముగూర్చి
సైకతాయంత్రమున నిడి ♦ సాంగశీత
లమున గుంజెత్తు శేవించ ♦ విమలమగును
జ్వరవితతులెల్ల ముక్త్యాల ♦ సదననిలయ
మహిత విమలసిద్ధాగ్నికు ♦ మారరసము
దీనికే యౌషధంబులు ♦ దీటుగావు॥

తా॥ గంధకము పాదరసము వెలిగారము నాభి యివి జిల్లేడాకులరసముతో నూరి వజ్రమూషతో సైకతాయంత్రమున భూధర పుటము బెట్టవలయును.

70. సింహప్రతిపాలనము.

చ॥ గరళము నాభి పారదము ♦ గంధకముల్ సమకూర్చి హంసపా
దిరసమువైచి నూరి భువి ♦ దృష్టినొసంగ జ్వరంబులార్చెడిన్
పెరుగునగల్పి సాదమును ♦ బెట్టిన దోషముబాయకున్నె కే
సరిప్రతిపాలనంబిది య ♦ సాధ్యపురోగము లార్చివైచెడిన్॥

తా॥ సర్పవిషము నాభి పాదరసము గంధకము యివి హంసపాదియాకురసముతో మర్దించి మాత్రలగట్టవలయును.

71. కీటమర్దన రసము.

గీ॥ పాదరస గంధకంబులు ♦ బస్తగంధ
రక్త తండులములు మేలు ♦ బ్రహ్మదండి
విమల విషముష్టి వరుస భా ♦ గములుగూర్చి
చూరనొనరించి తేనెతో ♦ నూర కీట
మర్దనరసంబు మాత్రిల ♦ మహిని ముస్థ
క్వాథమునగ్రోల క్రిము లెల్ల ♦ గండడంగు॥

తా॥ పాదరసము ౧ గంధకము ౨ అజామోదము ౩ వాయువిళంగములు ౮ బ్రహ్మదండి ౯ విషముష్టివిత్తులు ౬ యివి చూర్ణించి తేనెతో మర్దించవలయును.

72. ఆనందోదయరసము.

సీ॥ పారద బలి లోహ భస్మాభ్రకంబులు, నాభిసమంబును నాణ్యమైన
వెలిగార మిర్యముల్ వేదవారణములు, గొనుచుకల్వంబున గూర్చినూర
దానిమ్మరసముచే తను మేలు గుంటగ, ల్గరరసంబున నేడు భావనముల
పొందుగా జేయనా నందోదయరసంబు, గుంజలు రెండుగా గూర్చి మాత్ర

గీ॥ లొసగ తమ్మలపాకుల, రసముతోడ । రాత్రిపూటగ్రహణులుజ్వ, రములునరుచి
పాండుమందాగ్ను లణగును, ఫాలనేత్ర । మానికుల యత్కురోణిమిత్ర, మారజైత్రి॥

తా॥ పాదరసము ౧ గంధకము ౧ లోహభస్మము ౧ అభ్రకభస్మము ౧ నాభి ౧ వెలిగారము ౮ మిర్యములు ౭ దానిమ్మగుంటగల్గర యీ రసములతో నేడుపాల్లు బావనమర్దనలు జేయవలయును.

73. రాజరాజేశ్వరరసము.

సీ॥ పాదరసంబును బలితాళకంబులు, త్రిక్షారరామఠ దీప్యకములు
హేమమాక్షికమివి వేమరుపావక, క్వాథంబుచేనూరి ఘట్టిగాను
దివసద్వయంబును ధీరతనాక్వాధ, మున వాలుకాయంత్ర మునను రెండు
ఝాములుపచియించి చక్కనొచేపచే, దునుజేర్చిమర్దించ దనరుచుండు

గీ॥ రాజరాజేశ్వరరసంబు, రాజితముగ । సన్నిపాతంబు లనుద్రుంచు, జ్వరములార్చు
మారుతబుజాదులనుబట్టి, పారగొట్టు । విమల ధవలాంగ భాస్కర, విధురధాంగ॥

తా॥ పాదరసము గంధకము తాళకము సజ్జక్షారము యవక్షారము టంకణక్షారము యింగువ ఓమము హేమమాక్షికము యివి చిత్రమూలకషాయముచేమర్దించి వాలుకా యంత్రమున నాకషాయముచేత రెండుఝాములువండి చేపచేదుజేర్చి నూరవలయును.

74. మృతసంజీవని.

మ॥ అతులంబౌ విషసూతగంధకలుచ ♦ కాంగంబు నింగ్లీకముల్
ధృతిమీర న్వరభృంగిసారమున మ ♦ ర్దించంగ నౌమందు నీ
క్షితిమాత్ర న్గొని శృంగిసారమున భ ♦ క్షింపన్ ప్రమాణంబుగా
సతతంబున్వాత బెట్టు సన్నులరుగున్ ♦ సంతోషము న్పొందగన్
మృతసంజీవరసంబు నెన్నఁగునా ♦ భీమేశలోకాధిపా॥

తా॥ నాభి పాదరసము గంధకము కటుకరోహిణి యింగ్లీకము యివి గుంటకల్లర రసముచే నూరి మాత్రలుగట్టి అల్లపురసముతో నొసంగవలయును.

75. సన్నిపాతకులాంతకము.

గీ॥ త్రికటుకంబులు నాభి గం ♦ ధకము రసము
సమములివి రెండు శంఖభ ♦ స్మమమును జేర్చి
నిమ్మపులుసున మర్దించి ♦ నియతినివ్వ
పేరు సార్థకమౌ ధాత్రి ♦ బేర్మిగాంచ
సన్నిపాతకుల్యాంతక ♦ మెన్నదరమె॥

తా॥ శొంఠి ౧ పిప్పళ్ళు ౧ మిరియాలు ౧ నాభి ౧ గంధకము ౧ పాదరసము ౧ శంఖభస్మము ౨ యివి నిమ్మపులుసుతో మర్దించవలయును.

76. నీలకంఠరసము.

గీ॥ వాకుడు కొడిశపట్టయు ♦ వట్టివేర్లు
పసపు నాభి సమంబులు ♦ భక్తినూరి
ధేనుదుగ్ధంబులతోగాని ♦ తేనెగాని
యొసగ హరియించు క్షయలెల్ల ♦ నుర్వియందు
నీలకంఠరసంబిది ♦ నిర్మలాత్మ॥

తా॥ వాకుడు కొడిశపట్ట వట్టివేర్లు పసపు నాభి యివి ఆవుపాలతోగాని తేనెతో గాని మర్దించవలయును.

77. రసభూపతి.

చ॥ ధర వసనాభి తీక్ష్ణములు ♦ తామ్రము పారద గంధకంబులన్
సరియగు హంసపాది దళ ♦ సారమునన్ మథియించి దృప్తిగా
సరవిని గాజుకుప్పెనిడి ♦ సైకతయంత్రము చేద్వి యామముల్
పురహర వండగాను రస ♦ భూపతి నంజుల కాసలార్చెడిన్॥

తా॥ వసనాభి ఉక్కుభస్మము తామ్రభస్మము పాదరసము గంధకము యివి హంసపాదియాకు రసముతో మర్దించి గాజుకుప్పెలో జేర్చి సైకతాయంత్రమున వండవలయును.

78. గ్రహణీకవాటము.

చ॥ రహి కటుకత్రయంబులును ♦ రాజితసూతము నాభిగంధముల్
మహి వరజాజికాయలును ♦ మామిడిపిందెల నీట నూరుచున్
సహరము లివ్వగా గ్రహణు ♦ లార్శలుదొల్గును శీఘ్రమే ధరన్
గ్రహణి కవాటసద్రసము ♦ గాదె మహేశ్వర పార్వతీధవా॥

తా॥ శొంఠి పిప్పళ్ళు మిరియాలు పాదరసము నాభి గంధకము జాజికాయలు యివి మామిడిపిందెలరసముతో మర్దించవలయును.

79. జాతిఫలాది వటుకములు.

గీ॥ సర్పఫేనము ఖర్జూరక ♦ జాజికాయ
లను తమలపాకురసము మ ♦ ర్దనమొనర్చ
నవని జెల్లును జాతీఫ ♦ లాదివటుక
ములు నొసంగిన నతిసార ♦ ములు హరించు॥

తా॥ అహిఫేనము ఖర్జూరకాయలు జాజికాయలు యివి తమలపాకుల రసముతో మర్దించవలయును.

80. కాసకేసరీరసము.

చ॥ లలి మిరియాలు పారద వ ♦ లాహకముల్ విస టంకణంబులున్
గలపి సమంబుగాను వర ♦ ఖల్వమునందున జేర్చి నిమ్మకా
యల రసమొప్పనూరుచును ♦ యల్లపునీటను గ్రోలకాస జా
తులు హరియించు శ్వాసములు ♦ దొల్గును హాయిగ నిద్రపట్టు శ్రీ
యులరగ కాసకేసర రసంబగు ♦ పార్వతిచిత్తరంజనా॥

తా॥ మిరియాలు పాదరసము తుంగగడ్డలు నాభి వెలిగారము యివి సమములు నిమ్మకాయల పులుసుతో మర్దించవలయును.

81. మరీచ్యాది ఘుటికలు.

గీ॥ విమలపిప్పళ్ళు మిర్యాల ♦ సమము దాడి
మఫలములచెక్క నర్ధము ♦ మరిచములకు
యవక జేరిచి సద్గుడ ♦ మష్టభాగ
ములను మర్దించియొసగిన ♦ దొలగుకాస
లిల మరిచ్యాదిఘుటికలు ♦ వెలయురుద్రి॥

తా॥ పిప్పళ్ళు ౧ మిరియాలు ౧ దానిమ్మకాయలచెక్క ౨ యవక్షారము ౪ బెల్లము ౮ యివి జేర్చి మర్దించి మాత్రలొసంగ వలయును.

82. పిప్పల్యాది ఘుటికలు.

గీ॥ కరకకాయలు పిప్పళ్ళు ♦ కచ్చురములు
శుంఠి పౌష్కరముస్థలు ♦ జూచిసమము
చూరమొనరించి గుడ మున ♦ నూరగాను
పటుతరంబు పిప్పల్యాది ♦ ఘుటికలెలమి
కాసలెల్లనుదొలగించు ♦ కాలకంఠ॥

తా॥ కరక్కాయలు పిప్పళ్ళు కచ్చురములు శుంఠి పుష్కరమూలము తుంగగడ్డలు యివి బెల్లముతో మర్దించవలయును.

83. సవానివారణి.

చ॥ బలికణశొంఠి మిర్యములు ♦ పారజ మక్కలకర్ర నాభముల్
బలువగు నాగవల్లి కల ♦ బందరసంబులు తిక్తరోహిణీ
తులసిదళంబులన్ గలుగు ♦ తోయములన్ మధియించి వేడ్కమా
త్రలగొన వాతరోగముల ♦ దగ్ధమొనర్చు సవాల జాతులన్
జలగు సవానివారణి న ♦ జస్రము సంధులనొప్పిమాన్పగన్॥

తా॥ గంధకము పిప్పళ్ళు శొంఠి మిరియాలు పాదరసము అకలకర్ర నాభి యివి తమలపాకులు కలుబంద కటుకరోహిణి తులసి వీని రసములతో మర్దించవలయును.

84. ప్రతాపలంకేశ్వరం. (గ్రంధాంతరే.)

సీ॥ పారద గంధకా భ్రకము లొక్కొకపాలు, నాలుగులోహ భస్మంబు నొసగి
తుడుపులే గలపేడ గూర్చి భస్మము జేసి, హారనేత్ర సమమేసి యంతమెదపి

వెసనెనిమిదిపాళ్ళు విషమేసియయ్యష్ట, భాగముల్ శంఖభస్మంబు గూర్చి
నిర్గుండి చేనూరి నీడను యెండించి, పూటకు గుంజెత్తు బుచ్చుకొనిన
గీ॥ సూతికావాత సర్వాంగ, శుష్కవాత । కంపవాతంబులెల్లను, కడునణంచు
దనరు పదమూడు సన్నిపాతముల ద్రుంచు । విశ్వమునను ప్రతాపలం, కేశ్వరంబు॥

తా॥ పాదరసం ౧ గంధకం ౧ అభ్రక భస్మం ౧ లోహభస్మం ౮ ఆవుదూడ పేడభస్మము 3 నాభి ౮ యివి వావిలాకు రసముతో మర్దించవలయును.

85. ఆనందభైరవము. (శ. రా.)

క॥ కణమరిచ నాభి బలుటం
కణ హింగుళములుసమంబు ♦ గాగను మూడౌ
దినములు జంబీరరసం
బునసగు నానందభైరవో ♦ జ్వాలమగుచున్॥

తా॥ పిప్పళ్ళు మిరియాలు నాభి వెలిగారం యింగిలీకం యివి నిమ్మపులుసుతో మర్దించ వలయును.

86. ప్రళేయానల రసము. (శ. రా.)

సీ॥ పారదమొక్కటి బలిరెండు హారిదళ, మైదును వెలిగార మమరరెండు
పాలతుత్థంబారు పటుమణిశిలమూడు, నేపాళమొక్కటి ని విషంబుగూర్చి
రెండింగిలీకము రెండు లోహంబొక, టియు తామ్రమొక్కటి నయముగాను
పాళ్ళుగా జిల్లేడు బాలను వావిలి, దుత్తూర జంబీర చిత్రమూల
కారవేల్లంబుల సారంబుచే నూరి, రాగిపాత్రంబున రమణనుంచి
రెండు యామంబులు మెండైన వాలుకా, యంత్రానసుంచి గాఢాగ్నినొండి
దించితొల్లిటను మర్దించి యెండించిన, రహిప్రళేయానల రౌద్రరసము
గీ॥ వెసను గుంజెత్తు యల్లపు, రసముతోడ । నొసగ త్రిదోషములను మహోగ్రమైన
సన్నిపాతంబులాహిక, జ్వరములస్తి । గతములైనను మాను ని, క్కముగ నవని॥

తా॥ పాదరసం ౧ గంధకం ౨ హారిదళం ౫ వెలిగారం ౨ పాలతుత్థం ౬ మణిశిల 3 నేపాళములు ౨ నాభి ౨ యింగిలీకం ౨ లోహభస్మం ౧ తామ్రభస్మం ౧ యివి జిల్లేడుబాలు వావిలి ఉమ్మెత్త నిమ్మపులుసు చిత్రమూలము కాకరాకు వీటిరసములతో నూరి మాత్రలుజేసి ఆరనిచ్చి రాగిపాత్రలో బెట్టి వాలుకా యంత్రమున రెండు ఝాములు పక్వముజేసి సాంగశీతలమున మరల పైరసములతో మర్దించి కణికలు గట్టవలయును.

87. సంజీవరసము (శ. రా.)

మ॥ హరవీర్యంబు విషంబు గంధకము చ ♦ క్రాంగంబు నింగిల్కముల్
తిరమౌ గుంటగరాకుసారమున మ ♦ ర్దింపంగనౌ మందు దా
గురిగింజంత యొసంగినన్ జ్వరముల ♦ న్నాల్బుక్ త్రిదోషారి యౌ
వరసంజీవరసంబు దీనిమహిమల్ ♦ వర్ణింపగా శక్యమే॥

తా॥ పాదరసం నాభి గంధకం కటుకరోహిణి యింగిలీకం యివి గుంటగల్గర రసముతో మర్దించి గుంజెత్తు మాత్రలొసంగవలయును.

88. కాలకూటరసము. (శ. రా.)

సీ॥ బలి రస విష శుల్బ శిల టంక హారిదళ, త్రికటు వైశ్వానర త్రిఫలహింగు
వచములు శరలోశ వామదేవాంబుధి, ఋతుస ప్తచతురాస్య పతగనిధుల
దశచంద్రభూముల తగపాళ్ళుగావించి, అల్లము వెల్లుల్లి జిల్లెడగ్ని
జంబీరనిర్గుండి తాంబూల మూడుగ, హంసపాదియు మున గాకురసము
గీ॥ నీరు పిప్పలి రసముల, నూరి శృంగి । బేరిరసమున నొసగిన, ఘోరసన్ని
పాతముల్ సర్వరోగముల్, బాయు కాల।కూటరస మిది భైషజ్య, గురువు దెలియ॥

తా॥ గంధకం ౫ రసం 3 నాభి ౧౧ తామ్రము ౪ మణిశిల ౬ వెలిగారం ౭ హారిదళం ౯ త్రికటుకములు ౧౨ చిత్రమూలం ౯ త్రిఫలములు ౧౦ యింగిలీకం ౧ వస 3 యివి అల్లము వెల్లుల్లి జిల్లేడుపాలు చిత్రమూలము నిమ్మపులుసు వావిలి తమల పాకు ఊడుగ హంసపాది మునగాకు నీరుపిప్పలి యీరసములతో మర్దించి అల్లపు రసానుపానముతో నొసంగవలెను.

89. వాతరాక్షసం. (శ. రా.)

మ॥ హరవీర్యాభ్రక కాంతభస్మములు స ♦ మ్యగ్గంధకంబున్ సమాం
శరహింగూర్చిపునర్నవామృతత్రి వృ ♦ త్సారంబునన్ మూడునా
ళ్ళురవొప్పన్మథియించుచున్ లఘుపుటం ♦ బింపారగా బెట్టినన్
సరసంబై తగు వాతరాక్షసముగున్ ♦ సర్వామయధ్వంసియై॥

తా॥ పాదరసం అభ్రకభస్మము కాంతభస్మం గంధకము యివి సమములు గలిజేరు తిప్పతీగె తెల్లతెగడ యీ రసములతోనూరి లఘుపుటము బెట్టవలయును.

90. శూలకుఠారము. (శ. రా.)

సీ॥ త్రిఫలత్రికటుకముల్ త్రిక్షారములు పంచ, లవణముల్వాయువిళంగసూత
దరదంబు నాభి గంధకములు మణిశిల, రవితామ్రలోహముల్ రామఠంబు

చింతపండును నోమమంతయుసరిగూర్చి, చిత్రమూలంబున చేరిదిసము
మర్దించిగుంజెత్తు మానవావళికిని, వేనీళ్లగుడమున వేగమివ్వ
గీ॥ పదియునెనిమిదిశూలలు, పంచగుల్మ । ములు మహోదరములు, ఘోరమూలరోగ
ములును శోభలు మాంద్యము, ల్డొలగజేయు । చారుతరమైన శూలకు, ఠారరసము॥

తా॥ కరక్కాయలు తాడికాయలు ఊసిరకపప్పు శొంఠి పిప్పళ్ళు మిర్యాలు సజ్జక్షారము యవక్షారము టంకణక్షారము సౌవర్చలవణము సైంధలవణము బిడాలవణము కాచలవణము సముద్రలవణము వాయువిడంగములు పాదరసము యింగిలీకము నాభి గంధకము మణిశిల తామ్రభస్మము లోహభస్మము యింగువ చింతపండు ఓమము యివి సమములు చిత్రమూలరసముచే మర్దించవలయును.

91. పూర్ణచంద్రోదయము.

సీ॥ ఫలముబంగారము పారదంబెనిమిది, బలిపదహారు కల్వమునజేర్చి
పమిడిపత్తిరసంబు బాగైనకలుబంద, రసములచేనూరి రావిచిగురు
సారంబుజేరిచి చక్కగామర్దించి, గాజుకుప్పెనుజేర్చి గట్టిగుడ్డ
జుట్టిమన్నునబూసి సుముహూర్తమందున, సైకతమునవండి సాంగశీత
లమున చంద్రమును ఫలములునాలుగుజేర్చి, కస్తూరి మరిచనా గరలవంగ
ములు కణజాజికాయలు శాణములవైచి, మరలరసంబుల మర్దనంబు
గీ॥ జేసియనుపానగతులచే, క్షితితలమున । వాడవైద్యులు క్షయలెల్ల, బాసిచనను
బలమొసంగును శుక్లము, బాగుపడును । పూర్ణచంద్రోదయంబిది, బురవిదార॥

తా॥ బంగారము ప ౧ పాదరసం ప ౮ గంధకం ప ౧౬ యివి పై రసములచే నూరి వండిన పిమ్మట పచ్చకర్పూరము ప ౪ కస్తూరి శా ౧ మిరియాలు శా ౧ శొంఠి శా ౧ లవంగములు శా ౧ పిప్పళ్ళు శా ౧ జాజికాయలు శా ౧ వీటిచూర్ణముజేర్చి మర్దించి కణికలు గట్టవలయును.

92. మేహాంతకము.

ఉ॥ కాంతము వంగ మభ్రములు ♦ గైకొని యొక్కటిరెండు మూడుగా
నంతసమంబుగా గిరిజ ♦ నారసి జేరిచి వేపచక్క నీ
రెంతయు బోయుచున్ మిగుల ♦ హెచ్చుగ మర్దనజేయగాను మే
హాంతకమౌను శోఫల న ♦ మాంతము బాపును పార్వతీధవా॥

తా॥ కాంతభస్మము ౧ వంగభస్మము ౨ అభ్రకము 3 శిలాజతుభస్మము ౬ యివి వేపచక్కరసముతో మర్దించవలయును.

93. జోగినీరసము. (శ. రా.)

చ॥ రస బలి టంకణ త్రిఫల ◆ రాసికటుత్రిక తాళకంబులన్
విసమును దంతిబీజములు ◆ వేసి సమంబులు ఖల్వమందునన్
మసలక భృంగిసారమున ◆ మర్దనజేసిన మందు జోగినీ
రసము విరేచనంబగు జ్వ ◆ రంబుల గెల్చునుపాన యుక్తిచేన్॥

తా॥ పాదరసము గంధకము వెలిగారము త్రిఫలములు త్రికటుకములు తాళకము నాభి శుద్ధిజేసిన నేపాళవిత్తులపప్పు యివిసమములు గుంటగల్గరరసముచే మర్దించవలయును.

94. విషామృతము.

గీ॥ ఒండునాభము మరిచముల్ ◆ రెండు జేర్చి
కల్వమందున తేనెతో ◆ కరము నూర
ధరవిషామృతమగునెందు ◆ దానిమాత్ర
లొసగి దధ్యాన్నమును బెట్ట ◆ నొప్పదేవ॥

తా॥ నాభి ౧ మిరియాలు ౨ యివి తేనెతో మర్దించలయును.

95. సూర్యావర్తి.

గీ॥ మౌక్తికాభ్రకములు హేమ ◆ మాక్షికంబు
కనక కార్పాస బీజముల్ ◆ కాకిదొండ
విత్తులు లవంగములు తిప్ప ◆ సత్తు టంక
ణముల సమముగ నింగిలీ ◆ కమును జేర్చి
నిమ్మ పులుసుతో మర్దించ ◆ నెమ్మదిగను
బరగు రవివర్తనంబయి ◆ ఫాలనేత్ర॥

తా॥ ముత్యభస్మము అభ్రకభస్మము హేమమాక్షికము పమిడిప్రత్తివిత్తులు కాకిదొండవిత్తులు లవంగములు తిప్పసత్తు వెలిగారము వీని సమము యింగిలీకము యివి నిమ్మపులుసుతో మర్దించవలయును.

96. మూలికాప్రభావతీరసము. (భి. సు.)

సీ॥ పసపు పిప్పలివేప పత్రిమిర్యంబులు, భద్రముస్థవిళంగ పాఠ కరక
సింధు శొంఠియు కోష్ట చిత్రికంబును నాభి, మేకమూత్రమునందు మెదగనూరి
శనగలట్టులగను సలిపినారగజేసి, త్రాగనొక్కటిసర్వ రోగహారము
వృద్ధిగర్భిణిశాల్య విత్తులకానంద, కరముసేయునుదీవ గలగుణంబు

గీ॥ పాలపాప తెవులు, పాముమందుల దుప్పి । కొమ్మ పిల్లిగడ్డ, గోరజంబు
యెద్దునాల్కవేళ్ళు, నిచ్చినమేలిచ్చు । మూలికాప్రభావ, తీరసంబు॥

తా॥ పసపు పిప్పళ్ళు వేపాకు మిర్యాలు భద్రిముస్థలు వాయువిడంగములు చిరుబొద్ది కరక్కాయలు సైంధలవణము శొంఠి చెంగల్వకోష్టు చిత్రమూలము నాభి యివి మేకపంచితముతో నూరవలయును.

97. పైత్యాంతకరసము.

చ॥ దరద కటుత్రయంబులును ◆ తాళిసపత్రము నల్లజీర కే
సర వెలిగార కుష్ఠములు ◆ సైంధవ మక్కలకర్ర యేలకుల్
ధర విష జీర యష్టికలు ◆ దాచినచెక్క సమంబు లెంచుచున్
స్థిరతర నిమ్మసారమున ◆ జీరక యల్లపునీట దాడిమీ
వర చణ కామ్రి తోయముల ◆ బాగుగనూరియొసంగ పైత్యముల్
బరువడి మాన్పి జిహ్వారుచి ◆ వర్ధిలజేయుచు నగ్నిమాంద్యముల్
నిరతము బాపి వాకరల ◆ నెమ్మది జేయును మంచి రుచ్యమా
నరయగ పిత్తనాశనర ◆ సాఖ్యము సామజచర్మదీపితా॥

తా॥ యింగిలీకము త్రికటుకములు తాళిసపత్రి నల్లజీలకర్ర నాగకేసరములు వెలిగారము చెంగల్వకోష్టు సైంధలవణము అక్కలకర్ర ఏలకులు ఉసిరకపప్పు నాభి జీలకర్రి యష్టిమధుకము దాచినచక్క యివి సమములుజేర్చి నిమ్మపులుసు జీలకర్ర అల్లము దానిమ్మపండు శనగపులుసు ఉసిరకకాయలరసములతో మర్దించవలయును.

98. విళంగాదిరసాయనము.

సీ॥ వాయువిడంగముల్ వహ్నికోష్టు లవంగ, ములు నిశి దారులు గలపిసమము
జీడివిత్తులనారు జేర్చి ఖురాసాని, యోమనంతియెవైచి నీమమలర
చూర్ణమంతకుసరి జూచి గుడంబును, పారదమిరుపాళ్ళు భల్లిమిశ్ర
మముజేసి నూరి బెల్లముగల్పి మర్దించి, చూర్ణంబు జేరిచి శుభ్రముగను
మాత్రలొసంగిన మానుసహాజాతు, లెల్లను దురదలు చల్లబడును
గీ॥ మెక్కగావచ్చు చాపలు, మొక్కజొన్న । లన్నమునునూనె వంకాయ, లవనిగోగు
కూర మామిడిఫలములు, గుమ్మడియును । ధరవిళంగాదిరసముగా, బరిఢవిల్లు॥

తా॥ వాయువిడంగములు చిత్రిమూలము చెంగల్వకోష్టు లవంగాలు పసపు దేవదారు యివి సమములు జీడివిత్తులు ౬ ఖురాసాని యోమము ౬ వీని అన్నిటియెత్తు బెల్లము ముందు పాదరసం పా౨ జీడివిత్తులు మెత్తగామర్దించి పిమ్మటచూర్ణముజేసి నూరవలయును.

99. బాలరోగనాశనరసము.

గీ॥ గనియు చిన్నసదాప భా ♦ గములు రెండు
నల్లతులసిదళంబులు ♦ నాల్గుపాళ్ళు
నొకటి సురభి హీరాయింగు ♦ నొకటి ఖల్వ
మందు జేరిచి మర్దించ ♦ మహిత బాల
రోగనాశనరసమగు ♦ రూఢిగాను
చిన్నబిడ్డల నొప్పులు ♦ క్షితిని మాన్పు॥

తా॥ చిన్నసదాప ౨ నల్లతులసియాకులు ౪ లవంగములు ౧ హీరాయింగువ ౧ యివి మర్దించి మాత్రలగట్టవలయును.

100. కామవృద్ధిరసము.

సీ॥ మోచనిర్యాసంబు మోదుగజిగురును, గోరింటవిత్తులు కుంకుమంబు
జాపత్రివల్కలు జాజిఫలంబులు, నకలకర్రలసమ మరసిమేలు
పన్నీరుతోనూరి బాగైనశనగల, మాడ్కి నిగట్టుచు మాత్రిలెలమి
గుళికభోజనముపై గొనిగాని ముందట, గొనిగానిపాలను గ్రోలిరేని
గీ॥ స్తంభనంబగు వీర్యము, చక్కగాను । శక్తిగల్గునుసంభోగ, సమయమునను
నిమ్మఫలములు విరుగుడు, సమ్మతియగు । కామవృద్ధిరసంబగు, కాలకంఠ॥

తా॥ బూరుగబంక మోదుగబంక గోరింటవిత్తులు కుంకుమపువ్వు జాపత్రి లవంగములు జాజికాయలు అక్కలకర్ర యివి సమభాగములు పన్నీరుతో మర్దించవలయును.

101. వీర్యస్తంభనరసము.

గీ॥ కుంకుమసుమంబు నాభీను ♦ గూర్చి జాజి
కాయల లవంగములు సరి ♦ గనుచు మాక్షి
కమున మర్దించి గుళికలు ♦ గానొనర్చి
రేయి భోజనమును జేసి ♦ హాయిమీరార
నొక్క మాత్రను భక్షించి ♦ చక్కనైన
పాలుకొంచము ద్రావి యా ♦ పైనఝాము
గడపి సంపర్క మొనరించె ♦ గట్టిపడుచు
స్తంభనంబగు వీర్యము ♦ సాధుపోష॥

తా॥ కుంకుమపువ్వు నల్లమందు జాజికాయలు లవంగములు యివి సమములు తేనెతో మర్దించవలయును.

102. షడ్గుణసింధూరము.

గీ॥ ఇంగిలీకంబులోనుండి ♦ యెత్తినట్టి
పాదరస మొకభాగము ♦ బలిషడాంశ
ములను గూరిచి కాచకు ♦ ప్పెలను జేర్చి
ఝాము లిరువది నాలుగు ♦ సైకతమున
వండ వింశతి క్షయలను ♦ జ్వరములణచు
కష్టమౌ కాకలను వీర్య ♦ నష్టములను
పాండు రోగంబులను బట్టి ♦ బారదోలు
నిలను షడ్గుణసింధూర ♦ మిందుమకుట॥

తా॥ యింగిలీకములోనుండి తీసిన పాదరసము ౧ గంధకం ౬ యివి కాచకుప్పెలో జేర్చి సైకతాయంత్రమున ౨౪ యామములు వండవలయును. వీలుపడనియెడ పాదరసమునైనా బెట్టుకొనవచ్చును.

103. ఉశీరాసవము.

సీ॥ వట్టివేరులుమేడి పట్టలొద్దుగదూల, గోవెలమంజిష్టి గుమ్మడులను
కచ్చూరములు నల్ల కల్వగడ్డలుపద్మ, కాష్ఠమగరుశొంఠి గనుచునెట్టి
తామరపువ్వులు సీమభూనింబల, దేవకాంచనపట్ట తెల్లతామ
ర సుమము లుక్కురువేరు రాజిలుబూరుగ, బంకపర్పాటక ప్రేంకణముల
వటుజంబుచర్మముల్ పాలు పాలుగగూర్చి, షదహారు మారెపు ప్పిప్పలులుద్రాక్ష
పండ్లిరువదివీని బాగుగా చూర్ణించి, ద్రోణద్వయముహారి తేనెపంచ
దారతులంబులుజేరిచి భాండము, నందు మూతినిమూసి పొందుగాను
మన్నునమెత్తుచు మాసంబునుంచ ను, శీరాసవంబగు మేరుచాప
గీ॥ దీనిసేవించ శోమల, దీర్ఘరక్త । పిత్తములనెల్ల కుష్ఠుల, బెరికివైచు
పాండుమూల ప్రమేహాళి, బాధలణచు । కడుపునెట్టును జంతువి, కారములను॥

సీమభూనింబ=సీమనేలవేము వటుజంబుచర్మములు=మఱ్ఱి నేరేడుపట్టలు ద్రోణద్వయమువారి=రెండుద్రోణములనీరు

ఆసవారిష్ట వివరము పుట 149 పంచమవీచి.

104. లోహాసవము.

సీ॥ లోహము త్రిఫలము లు త్రికటుకములు, వాయువిడంగము ల్వాహ్నె తుంగ
ముస్థలజామోద ములునాల్గునాల్గేసి, వరయారెపూలు యిర్వది ఘటించి

చూర్ణమొనర్చియు సుమరసమరువది, తులములు బెల్లము ద్రోణయుగము
నీరంబులనుజేర్చి నెయ్యివాడిన కుండ, లోనిడిసర్వము పూనిమూత
మట్టినిమెత్తుచు మాసమొక్కటినుంచ, నమరులోహాసవ మగుచుమద్ర

గీ॥ వాపు గుల్మోదరంబు లు, బ్బసములార్చు । మూలకుష్ఠభగందర, ములనుబాపు
గ్రహణి హృద్రోగపాండు, రోగములదృంచు । తీటదగ్గులణంచును, త్రిపురనాశ॥

తా॥ లోహభస్మము కరకతాడి యుసిరకలు శొంఠి పిప్పలి మిరియాలు వాయు విడంగములు చిత్రమూలము తుంగగడ్డలు అజామోదము యివినాల్గేసిపాళ్ళు ఆరెపువ్వులు యిరువదిభాగములు యివి చూర్ణమొనర్చి తేనె తు ౬౦ బెల్లము-౨ నీళ్ళు ౨ ద్రోణములు యివి నెయ్యి వాడినకుండలోజేర్చి మూతమూసి చీలమన్నిచ్చి ఒకమాసముంచవలయును.

105. ద్రాక్షారిష్టము.

సీ॥ భాగార్ధమౌ ద్రాక్ష ఫలములుద్రోణద్వ, యమువారినిడికషా యముగ గాచి
సాంగశీతలమున చక్కగావడెబోసి, దూచిబెల్లమురెండు తులములుగను
మేలుయాలకులు మి ర్యాలు పిప్పళ్ళు కొ, త్తులునాగకేసర ములు విడంగ
ములు లవంగపుపత్రి పలములుదాచిన, చెక్కపలంబును జేర్చిభాండ
మునను మూతినిమూసి గనిమట్టిబూయుచు, మాసముంచిన నది దోసరహిత

గీ॥ మగుచు నుబ్బసములబాపు, నణచుకాస । క్షయలురక్షతములనెల్ల, కాయమునకు
బలముగలిగించు వెడలించు, మలముబాగ । గలుగజేయును సంతస, మిలనుదేవ॥

క॥ ద్రాక్షారిష్టంబిదియా
దాక్షాయణి పతిని దలచి ◆ ద్రాగిన వేడ్కన్
సాక్షిగ గన్పడి రుగ్మత
లాక్షణమున బాపమొదలు ◆ నట్టెయొనర్చున్॥

106. సుగంధిపాలషర్బతు.

సీ॥ భాగములన్నూరగు పాలసుగంధిరో, జాసుమములన్పది సారసారి
సంఖ్యలునాగకే సరము లేలకులును, దగు లవంగపుపత్రి తాళిసములు
జాపత్రిభాగములన్చల్ల గడ్డలురెండు, నలుగగొట్టియువీని జలమునందు
నానబెట్టుచు మరునాడు గాయుచుపడి, గానుచక్కెరమూడు దానవైచి
పక్వముగాగాచి భాండముదించిన, పాలసుగంధిషర్బతుదలంచ

గీ॥ తులముపైనర్ధభాగము, దుగ్ధములను । గల్పిద్రాగినతాపోష్ణ, గతులుదొల్గు
చర్మరోగంబులను మాన్పి, శక్తినిచ్చు । పైత్యమేహములణచును, ఫాలనేత్ర॥

తా॥ సుంగధిపాలపొట్టు తెల్లనిదిపాళ్ళు ౧౦౦ రోజాపువ్వులు పా ౧౦ నాగకేసరములు పా ౧౨ ఏలకులు ౧౨ లవంగపత్రి ౧ తాళిసపత్రి ౧ జాపత్రి ౧ చల్లగడ్డలు ౨ వీనిచూర్ణమునీటిలోవైచి నానబెట్టి పడికాదిగునట్లుగాచి చక్కెర పా 3 వైచి పక్వముజేసి దించికొనవలయును. ఇదిపాలలోగాని నీళ్లలోగాని తు ౧౪ గలపి త్రాగవలయును.

107. పన్నీరుషర్బతు.

గీ॥ ఫలము లిరువది కలకండ ◆ బారజూచి
దానినంతయె పన్నీట ◆ పూనికరుగ
నేసి వడెబోసి పాకము ◆ జేసి దింప
నగును పన్నీరుషర్బతు ◆ నగనివాస
సుఖముగా భేదినొనరించు ◆ జూడమేలు॥

108. తామరషర్బతు.

గీ॥ ఫలము లేబది నీటిలో ◆ పద్మములను
వైచి పదమూడు దానిలో ◆ బంచదార
నిరువదిగ జేర్చి పచియించి ◆ సరిగ ద్రాగ
దగ్గు తలనొప్పి వాపులు ◆ తల్లడిల్లు
ధరణి తామరషర్బతు ◆ తాపసహిత॥

తా॥ ౮౦ పలములనీటిలో ౧3 పలముల తామరపువ్వుజేర్చి కషాయముగాచి ౨౦ పలములు పంచదారవైచి పక్వమొనర్చవలయును.

109. తింత్రిణీ షర్బతు.

గీ॥ ఫలములైదుగ నాచింత ◆ పండుగొనుచు
నీరుపడిజేర్చి యొకజాము ◆ యూరబెట్టి
వంచుకొని మంచి కలకండ ◆ పాళ్ళు పదిగ
జేర్చి పక్వమొనర్చిన ◆ జెల్లు చింత
పండు షర్బతుగా కాక ◆ పైత్యమణచు॥

తా॥ చింతపండు ప ౯ పడి నీటిలోజేర్చి కరిగించితేరబెట్టి వంచుకొని కలకండ ప ౧౦ మెత్తగానూరిజేర్చి పక్వముజేయవలయును.

110. యింగిలీకమైనము.

గీ॥ భూరి సాంబ్రాణి నార్త్రైక ♦ ర్పూర మింగి
లీకములు సమముల జేర్చి ♦ వీకనూరి
యొసగ వాంతులు నుష్ణ వా ♦ యువులు భేదు
లణగు సంగ్రహణులు కన ♦ కాద్రిచాప॥

తా॥ గవ్వపలుకు సాంబ్రాణి ౧ ఆర్ద్రకర్పూరము ౧ యింగిలీకము ౧ యివి మైనపాకముగా మర్దించవలయును.

111. కొయినామాత్రలు.

క॥ అతిమధురపాలు కొయినా
క్షితి పిప్పరమెంటు పువ్వు ♦ జేరిచి సమముల్
ధృతినూరి గుళిక లిచ్చిన
యతులిత శీతజ్వరంబు ♦ లణచు మహేశా॥

తా॥ అతిమధురం పాలు కొయినా పిప్పరమెంటుపువ్వు యివి సమములు నూరి మాత్రలుగట్టవలయును.　　మరియొకవిధము.

గీ॥ శొంఠి కొయినా సమంబుల ♦ జొనిపి నిమ్మ
పులుసునను మర్దనము జేసి ♦ గుళికలివ్వ
బాయు శీతజ్వరంబుల ♦ బాధలెల్ల
శీతభూధరపుత్రికా ♦ చిత్తవాస॥

112. మాడుపట్టు.

గీ॥ నాభి యింగువ సాంబ్రాణి ♦ నల్లమందు
కటుకరోహిణి పావుల ♦ గలపిమాడ
గను ముసాంబరమును వైచి ♦ గలపి రెండు
తులములావాలు వెల్లి పా ♦ యలును వైచి
నిమ్మపులుసున మర్దించి ♦ నేర్పుమీర
మాడుపై పట్టువేసిన ♦ మానుసర్వ
దోషజాలములెల్లను ♦ దుష్టనాశ
శైలసుతలోల బెజవాడ ♦ సదనఖేల॥

తా॥ యీదినుసులు మైనపాకమునకు కావలసినన్ని వెల్లుల్లిరెబ్బల జేర్చి మర్దించవలయును. లేక కొంచము నిమ్మపులుసుకూడా చేర్చుకొని మర్దించవలయును.

113. ముస్తాదిధూపం.

గీ॥ దారునిర్యాస ముస్థలు ♦ దూలగొండి
సర్షపంబులు జీడిగిం ♦ జలు రవిఫల
ములరజంబున ధూపము ♦ మొనసివేయ
మశకమత్కుణ మూషిక ♦ మాక్షికముల
పీడదొలుగును గృహములు ♦ బెంపుజెందు
దోషహరమైనముస్తాది ♦ ధూపమలరు॥

తా॥ దేవదారుబంక తుంగగడ్డలు దూలగొండి ఆవాలు జీడివిత్తులు జిల్లేడుగాయలు వీనిచూర్ణముతో ధూపము వేయవలయును.

114. ఏలాది చూర్ణము.

సీ॥ ద్రావిడీసురభి ము స్థలు భద్రముస్థలు, పాషాణభేదిక పార్వతములు
తక్కోలములునుగంధము జీలకర్రయు, హారిద్ర ధాత్రిశ తావరియును
తంగేడువిత్తులు దనర నొక్కటి రెండు, వరుససంఖ్య జెలంగ వైచిచూర
గావించి సమముగా గల్పిగుళూచి సా, రము నంతకెత్తు శర్కర ఘటించి

గీ॥ కర్ష మాత్రము సేవించ, గ్రహణిచయము । సర్వమేహంబులును పైత్య,జాలములను
మూత్ర రోగంబులనుబట్టి, మూలకంపు । శుక్రమభివృద్ధి జేసియు, సుతులనిచ్చు
శోభ జెందును యేలాది చూర్ణమగుచు॥

తా॥ ఏలకులు ౧ లవంగములు ౨ తుంగగడ్డలు ౩ భద్రముస్థలు ౪ కొండపిండి వేళ్ళు ౫ శిలాజతు ౬ తక్కోలములు ౭ మంచిగంధం ౮ జీలకర్ర ౯ పసపు ౧౦ ఉసిరికవరుగు ౧౧ పిల్లిపీచర ౧౨ తంగేడు విత్తులు ౧౩ తిప్పసత్తు ౯౧ పంచదారగ౧౯౨

115. నింబాది చూర్ణము.

సీ॥ పారి భద్రకమును భావంచివిత్తులు, పథ్య ధాత్రీమధు పర్ణిచయము
భాగముల్ నాల్గుగా బారజూచియు చండ్రి, కణ యవక్షారముల్ కటుకమేలు
వస విడంగంబులు పసపు యోమము జీర, తగిరిశవిత్తులు దారుకోష్ఠ
నాగరముస్థలు నాగర దారు రజ, నిసైంధవంబుల సమముగాను
పాలుపాలుగ వైచి బట్టిచూర్ణమొనర్చి, నాలుగు మాషల గోళిల తిప్ప

రసముచేతను మాను వ్రణములు కుష్ఠులు, వాతరక్తము పాండు వ్యాధులెల్ల
కోఠరోగంబులు గుల్మముల్ బాయును, తెల్లని కుష్ఠులు తెలివిదప్పు
గీ॥ కామిలా ప్లీహ దద్రులు, గజ్జి దురద । లామవాతము సిధ్మము, లణగు నంజు
బాయు సర్వోదరంబులు, ఫాలనేత్ర । శోభమీరిన నింబాది, చూర్ణమెంచ॥

తా॥ వేపచక్క ౪ భావంచి విత్తులు ౪ కరక్కాయలు ౪ ఉసిరక పప్పు ౪ తిప్పతీగె ౪ చంద్ర ౧ పిప్పళ్ళు ౧ యవక్షారం ౧ కటుకరోహిణి ౧ వస ౧ వాయువిడంగములు ౧ పసపు ౧ ఓమము ౧ జీలకర్ర ౧ తగిరిశవిత్తులు దేవదారు ౧ చెంగల్వకోష్టు ౧ నాగర ముస్తలు ౧ శొంఠి ౧ మ్రాని పసపు ౧ సైంధలవణం ౧ వీనిని చూర్ణించవలయును. వేపచెక్క యెండువేపాకును జేర్చవచ్చును.

116. లవంగాది చూర్ణము.

సీ॥ వక్కలు వెదురుప్పు వట్టివేరులు పచ్చ, కర్పూర మేలకుల్ గ్రంధి తగర
మును లవంగముపట్ట కణ జటామాంసియు, కురువేరు మేలుకం కోలకములు
జాజిఫలంబులు సహ జీర గంధము, నాగకేసరములు నల్లకల్వ
పువ్వు లగరు సమం బుల చూర్ణమొనరించి, శర్కరార్థము జేర్చి సరవిగొన్న
గీ॥ కాకహిక్కలు పీనస, క్షయలుదొల్గు । కంఠహృద్రోగచయములు, కఫములార్చు
గుల్మమరుచి ప్రమేహముల్, గుదురు పడును । వరలవంగాది చూర్ణము, వామదేవ॥

తా॥ లవంగములు వెదురుప్పు వట్టివేళ్ళు పచ్చకర్పూరము ఏలకులు గ్రంధి తగరము లవంగపట్ట పిప్పళ్ళు జటామాంసి కురువేరు తక్కోలములు జాజికాయలు సహజీర తెల్లచందనము నాగకేసరములు నల్లకల్వపువ్వులు యివి చూర్ణముజేసి చూర్ణములో సగము పంచదార కలుపవలయును.

117. నారాయణచూర్ణము.

సీ॥ చిత్రకఫలములు శృంగిబేరము మిరి, యాలు పిప్పళ్ళును జీలకర్ర
రాస్నము వసబర్బ రామోడి పెదసోపు, కాననతులసి యవాని కచ్చు
ర్రములు ధాన్యకవిడం గములు నల్లనిజీర, పథ్యా సుమంబులు పాత సర్జ
క్షారమును యవకయు సైంధలవణంబు, సౌవర్చలము బిడ సాగరంబు
శ్యామలవణంబును చంగల్వ కోష్టును, వరుసగా భాగముల్ వైచివేగ
చూర్ణముగాజేసి శుద్ధనేపాళముల్, జ్యోతిష్మతీబీజ చూరవెర్రి
పుచ్చదారుహరిద్ర మూడేసి భాగముల్, గలపిన ధారుణి గ్రాలుచుండు
గీ॥ విమలనారాయణాఖ్య చూర్ణముగ దేవ । దేహతత్వంబు బాగుగా, దెలసిమదిని
శేగుబండంత యనుపాన, రీతినివ్వ । వ్యాధులెల్లను దీరును, బాధలణగు॥

తా॥ చిత్రమూలము ౧ త్రిఫలములు ౨ శొంఠి ౩ మిరియాలు ౪ పిప్పళ్ళు ౫ జీలకర్ర ౬ సన్నరాస్నము ౭ వస ౮ అజామోదము ౯ మోడి ౧౦ పెద్దసోపు ౧౧ అడవితులసి ౧౨ ఓమము ౧౩ కచ్చూరములు ౧౪ ధనియాలు ౧౫ వాయువిడంగములు ౧౬ నల్లజీలకర్ర ౧౭ కరకపువ్వులు ౧౮ చిరుబొద్ది ౧౯ సర్జక్షారము ౨౦ యవక్షారము ౨౧ సైంధలవణము ౨౨ సౌవర్చలవణము ౨౩ బిడాలవణము ౨౪ సముద్రలవణము ౨౫ నల్లఉప్పు ౨౬ చంగల్వకోష్టు ౨౭ వీనిచూర్ణముజేసి అందు నేపాళములు ౩ జ్యోతిష్మతివిత్తులు ౩ వెర్రిపుచ్చకాయల చూర్ణము ౩ మ్రానిపసపు ౩ యివి గలుపవలయును.

నారాయణచూర్ణాను పానములు.

సీ॥ తేనెతో భక్షింప దీరుహృద్రోగముల్, గుల్మబుజలకు రేగుఫలరసము
మలబద్ధముకు దంతి దళరసంబిడనగు, వేడినీటునజీర్ణ తేలికగును
చింతచెక్కకషాయ మింతయావ్రణముల, తక్రము దరముల ద్రావనగును
తాళగుడంబు వాతములజేర్చగనగు, దానిమ్మరసము వి ద్రధులకమరు
గీ॥ వాయుపీడితములను సా, రాయిజెలగు । మద్యవాతంబులకు కల్లు, మంచిదగును
కడమరోగంబులను వైద్య, ఘనులుబార । జూచి క్వాథంబులను బెట్టసుఖముగల్గు॥

118. తాళీసాది చూర్ణము.

గీ॥ పత్రవల్లిజ శొంఠి పి ◆ ప్పళ్ళు ధవళ
శశికర త్రిచతుర్థ పంచ ◆ మముజూచి
బరగు కర్షంబుగాను ల ◆ వంగపట్ట
యేలకులు వీని చూర్ణము ◆ నేర్పరించి
తామ్రవంగంబులను పంచ ◆ దారగల్పి
గొనిన శ్వాస జ్వరంబుల ◆ గుల్మములను
వాంతి జ్వరముల గ్రహణుల ◆ బాగుపరచు
పాండువ్యాధుల శోషల ◆ బారదోలు
భవ్యతాళిస చూర్ణము ◆ బరగుదేవ॥

తా॥ తాళిసపత్రి ౧ మిర్యాలు ౨ శొంఠి ౩ పిప్పళ్ళు ౪ తవాక్షీరి ౫ లవంగపట్ట కర్షము ౦౹ ఏలకులు కర్ష౦౹ యివి చూర్ణముజేసి అందు తామ్రభస్మము వెంగభస్మములజేర్చి పంచదార గలుపవలయును.

119. అజామోదాదిచూర్ణము.

గీ॥ దీప్యరాస్నము పిప్పళ్ళు ◆ తిప్పతీగె
శొంఠి పెన్నేరుదుంపలు ◆ సోపు చల్ల
గడ్డలను చూర్ణమొనరించి ◆ గవిఘృతమున
గొనిన హృద్గత గళగత ◆ కోష్ఠగతము
లైనవాతంబులను బట్టు ◆ నవనియందు
గన నజామోద చూర్ణము ◆ కాలకంఠ॥

తా॥ ఓమము సన్న రాస్నము పిప్పళ్ళు తిప్పతీగె శొంఠి పెన్నేరుగడ్డలు సోపు చల్లగడ్డలు వీటిని చూర్ణముజేసి ఆవునేతితో భక్షించవలయును.

120. భావనమరిచము.

గీ॥ సైంధలవణము నల్లపు ◆ సారముననుు
గలపి దానిమ్మ నిమ్మయు ◆ ప్పులను కొద్ది
గాను మిరియాలు భావన ◆ లూని సల్ప
పైత్యవాయువజీర్ణాది ◆ బాధలణచు
చూడ భావనమరిచంబు ◆ శూలపాణి॥

121. భావనకరక్కాయ (గ్రంథాంతరే.)

సీ॥ కరకకాయలునూరు కలిబదిదినములు, నాననిచ్చివడిచి నారబోసి
దగనెండించియు దాన నాలవపాలు, నుప్పుతోపులిచల్ల నుడకనిచ్చి
పిప్పలిచవ్యంబు పిప్పలిమూలంబు, చిత్రిమూలము నేబు చేర్చియెత్తు
సొంపుయోమము మిర్య శొంఠిజీరక సింధు, లవణంబుఫలములను వడిదంచి

గీ॥ కలియనిమ్మపులుసు, కడునార్ద్రిజలమున । దడపినూర బెట్టి, తరినిదిన్న
కాసమందవహ్ని, గలజఠరామయ । సర్వములనుమాన్పు, సత్యమిద్ది॥

తా॥ ౧౦౦ కరకలు చెక్కలుగావించి జొన్నకుడితిలోనానబెట్టి వడియబోసి యెండించి చెక్కలకు ౪ పాలు ఉప్పుజేర్చి పులిచల్లబోసి యుడకబెట్టి పిప్పళ్ళు చవ్యము మోడి చిత్రమూలము ఓమము మిర్యములు శొంఠి జీలకర్ర ఉప్పు పలములవంతున చూర్ణించి గలపి నిమ్మపులుసు అల్లపురసము వీటితో నూరబెట్టవలయును. కొందరు కొద్దిగా గుంటగల్గర రసముకూడా చేర్చుటకలదు.

122. భావనజీలకర్ర.

గీ॥ జీలకర్రకు నాల్గవ ◆ పాలు సైంధ
వమును జేరిచి యల్లపు ◆ వారి నిమ్మ
పులుసులను భావనలుసల్ప ◆ భూమియందు
బరగు భావన జీరగా ◆ పైత్యమార్చు॥

123. భావనయోమము.

గీ॥ కొద్దిగా సైంధలవణము ◆ గూర్చియోమ
ములను యాగుంటగల్గర ◆ జలముతోడ
భావనలు సల్పి కొంచము ◆ భక్షణంబు
జేయ రేచనమా బాగ ◆ జెరచుకడుపు
నొప్పి భావన యోమము ◆ జెప్పనేల॥

124. భావనఖర్జూరము.

గీ॥ కరము ఖర్జూరపండ్లు చె ◆ క్కలుగజేసి
కొద్దిగా సైంధలవణము ◆ గూర్చి నిమ్మ
పులుసు నల్లపురసముల ◆ పోసగ భావ
నముల జేసిన యుష్ణపై ◆ త్యములనార్చు
నిలను భావన ఖర్జూర ◆ మింపుదనరు॥

125. కర్పూరాది తైలం.

క॥ ఆరతికర్పూరము మేల్
సారాయముతోడ నూరి ◆ చక్కగదానిఁ
జేరిచి తైలమునందున
వారక బూయంగ దొల్గు ◆ వాతగుణంబుల్॥

126. పిండతైలము.

గీ॥ పాలు నాముదమును నాల్గు ◆ పాళ్ళ నీరు
మైనమును జేర్చి మంజిష్టి ◆ మధుకయందు
గుజిగురుసుగంధి పాలను ◆ గూర్చిఫలము

భావనలందు దానిమ్మ యుప్పుకూడా చేర్చుటమంచిది.

లెంచి మెత్తగా చూర గా ♦ వించిజేర్చి
తైలముగగాచి గాత్ర మ ♦ ర్దన మొనర్చ
వాతరక్తాది దోషముల్ ♦ బాయకున్నె
పోట్లు నొప్పులు హరియించు ♦ పూర్ణముగను
పిండతైలంబు ధాత్రి ♦ నఖండ తేజ॥

127. భృంగామలక తైలము.

సీ॥ రహి గుంటకల్గర రసముతైలంబును, కలుబంద, నెల్లికాయల రసంబు
ప్రస్థంబులుగమట్టి పాత్రలో జేరిచి, శ్రీగంధమునుమంచి జీలకర్ర
కటుకరోహిణి మధు కము వట్టివేరులు, చంగల్వకోష్టును తుంగగడ్డ
విలకాలు ప్రస్థముల్ గలపి చూర్ణంబును, పచియించి బాగ నభ్యంజనాది
నస్యంబులనుజేయ నయమగువ్యాధులు, కర్ణాక్షిశీర్ష రో గములబాపు

గీ॥ శ్లేష్మపైత్యంబు లున్మాద, చయముబట్టు । కురులనల్లగజేయును, కొసలబెంచు
దేహకాంతినిగలిగించు, దివ్యముగను । దనరునిలను భృంగామల్క, తైలమిాళ॥
స్పష్టార్థము.

128. కేతకీతైలము.

సీ॥ మొగలిచండ్లరసంబు మొదవు పాలును తైల, ములను సమంబుగా గలపి పైన
అతిమధురంబు కృష్ణాగరు పెన్నేరు, దేవదారుసరళ దేవదారు
గ్రంథితగరము శ్రీ గంధమురేణుకల్, కస్తూరియగరు సు గంధిపాల
కోష్టు జటామాంసి కురువేరు నాగకే, సరములు మంజిష్టి సక్కివేరు
వస కచోరమ్ములు వట్టివేరులు నల్ల, కలువగడ్డలు యేలకులు లవంగ
పట్ట చిట్టాముట్టి పత్రిసదాప వి, త్తులు నీలివేరులు గలపి సమము
పొడుముగాజేసియు బోసిరసంబున, తైలపక్వంబుగా దగపచించి

గీ॥ జేయ నభ్యంజనంబుల, శ్లేష్మపిత్త । వాతశోణితములుదీరి, జ్వరములణగు
తనువుతల మంటలెల్లను, తల్లడిల్లు । కేతకీతైలమొప్పారు, భూతనాథ॥

తా॥ పత్రి=సముద్రపచ్చ తక్కినది స్పష్టార్థము.

129. నారాయణతైలము.

సీ॥ హేరండమూలముల్ మారేడుపిండెలు, విమబొద్దిములకలు వేపతురక
వేపచక్కలుబలా ద్వితయంబుగజ్జేరు, వేరులుపల్లేరు వేరులక్వ
గంధి మైనపుతీగె గైకొని నలుబది, తులములు నాలుగు ద్రోణములను

పానీయములబోసి పాతికభాగము, పావకమునగాచి బడసిప్రస్థ
ములుపది తిలతైలమును పిల్లిపీచర, వానిసమంబును ధేనుదుగ్ధ
ములు వింశతిప్రస్థములుజేర్చి పెదసోపు, చంగల్వకోష్టును సైంధవంబు
తగిరిసవిత్తులు దర్భవేరులు వస, తెల్లచందనమును దేవదారు
అడవిమావలు పెసలడవి బంగీయాకు, శనగలు పెన్నేరు సన్నరాస్న
ములు బలామాంసియు ముత్తువపుల, గంబు యేలకులివిజూచి యెనిమిదితుల
ముల వంతునను చూర్ణ ములగొని కల్కంబు, గాని మిశ్రముజేసి మైనపక్వ
ముగ చిన్నసెగగాచి దగధాన్యపుటమిడీ, గావించి పూజలు గైకొనిదగ
స్నానసస్యంబుల పానమర్దనముల వాడిన, మారుతవ్యాధులణగు
పక్షఘాతంబులు పాదముల్మంటలు, కడుపునొప్పులుదొల్గు కాళ్ళచేతి
మంటలుహరించు మానుహాను స్తంభ, వాతంబులెల్లను జ్వరములారు
పార్శ్వశూలలు క్షయ పంగువాతం, బులు బాధలణంగును బాగుమిార

గీ॥ దంతమ స్తకవ్యాధులు, దగ్గు క్షయము । బుద్ధిమాంద్యమువృద్ధులు, బుడ్డలరుగు
విమలనారాయణాఖ్య, తైలముధరిత్రి । దనరు బెజవాడపట్టణ, ధామలింగ॥

తా॥ ఆముదపువేళ్ళు మారేడుపిందెలు అగరుశొంఠి నేలములక పెద్దములకవేళ్లు వేప తురకవేపచక్కలు ముత్తువపులగము పెద్దముత్తువపులగము గజ్జెరువేళ్ళు పల్లేరు పెన్నేరు గడ్డ మైనపుతీగె వీనిని ౪౦ తులములు గైకొని నలుగదంచి ౪ ద్రోణములనీళ్ళలో వైచి నాలుగవ భాగము మిగులనట్లుగాచి అందు ౧౦ ప్రస్థములునూనె పిల్లిపీచరరసము ౧౦ ప్రస్థములు ఆవుపాలు ౨౦ ప్రస్థములుగలపి అందు పెద్దసోపు, చంగల్వకోష్టు, సైంధలవణము, తగిరిసవిత్తులు దర్భవేళ్ళు, తెల్లచందనము, దేవదారు, అడవిమినుములు, పెసలు, అడవిగంజాయాకు, శనగలు, పెన్నేరుగడ్డ, సన్నరాస్నము, ముత్తువపులగముజటామాంసి పెద్దముత్తువపులగము ఏలకులు యివి ౧ తులములవంతునకూర్చి చూర్ణముచేసి పైదానిలో గల్పివిధియుక్తముగా గాచవలయును.

130. నాగరాది తైలము.

గీ॥ తుంగగడ్డలు వెల్లుల్లి ♦ యింగువ వస
శొంఠి సైంధవ బిప్పళుల్ ♦ జూచిసమము
కల్క మొనరించి నూనెలో ♦ గలపి దాన
పండుజిల్లేడు మోదుగ ♦ పట్టరసము
లను పచించియు చెవులలో ♦ దనరబోయ
బధిరశూలలు హరియించు ♦ ఫాలనేత్ర॥

తా॥ తుంగముస్థలు వెల్లుల్లిరెబ్బలు యింగువ వస శొంఠి సైంధలవణము పిప్పళ్ళు వీని కల్కము నూనెలోగలపి పండుజిల్లేడాకులరసము మోదుగచెక్కసారము జేర్చి తైల పక్వముగా గాయవలయును.

131. స్వదేసి సోడా.

మ॥ పరిశుభ్రంబగు గాజుపాత్ర నమర ♦ న్పానీయములోబ్బసి భా
సురమౌ శర్కర నారుభాగముల నా ♦ సోడాసగం బెంచి యి
ద్ధరజంబీర రసంబు జేర్చి యపుడే ♦ ద్రాగన్మహాదాహముల్
సరిగా దీర్చుచు కాకలార్చును సదా ♦ సంతోషమిచ్చుం హరా॥

తా॥ సీసాలోనీరుజేర్చి భా ౬ పంచదారజేర్చి కరుగనిచ్చి భా ౦౪ సోడా వుప్పువైచి ఒకటిగాని రెండుగాని నిమ్మకాయలపులుసుగలపి త్రాగవలయును.

132. నిమ్మమజ్జిగ.

మ॥ సరిగా తేరిన చల్లయందిడుచు నా ♦ జంబిరసారంబు నా
గర చూర్ణంబును యుప్పు కొద్దిగను స ♦ ద్గంధంబునుగ్గూర్చగా
కరివేపాకును నల్పివైచిగొన కా ♦ కల్దీర్చి దాహంబు స
త్వర నాపు న్దగనెండదెబ్బలను సం ♦ భావింపనో శంకరా॥

తా॥ మజ్జిగ తేట గ్లాసులోజేర్చి వుప్పుజేర్చి కరిగించి నిమ్మపులుసు శొంఠిపొడి కరివేపాకు యివిజేర్చి త్రాగవలయును.

133. భారతక్షీరము.

గీ॥ ధాన్యకంబును, శొంఠి, ము ♦ స్థలు, సుగంధ
పాల, పెన్నేరుగడ్డల ♦ బట్టిజేర్చి
క్వాథమును గాచి వడబోసి ♦ గలపి పాలు
పంచదారల గ్రోలిన ♦ బలము గలుగు
వృద్ధియగు వీర్యమెంతయు ♦ విశ్వనాధ॥

తా॥ ధనియాలు శొంఠి తుంగగడ్డలు సుగంధపాల పెన్నేరుగడ్డ యివి దంచి నీటిలోజేర్చిగాచి దింపి వడియబోసి పాలుపంచదార గలపి త్రాగవలయును.

చ॥ రవి శశిలోచనా భుజగ ♦ రాజవిభూషణ రమ్యభాషసా
రవిబుధ పాలనా సుగుణ ♦ రాజితమేరుశరాసనా సుధీ

రవిధుకిరీట లోకహిత ♦ రాఘవపూజిత దేవ పాపదూ
ర విజయవాడ ఖేలన హ ♦ రా సురపాలిత మల్లికార్జునా॥

ఖణవవృత్తము.

కారుణ్యాబ్ధిసు ♦ ఖకరానందా
తారాద్రీశసు ♦ త సురజ్యేష్టా
తారానాయక ♦ ధరశంభో, పా
పారణ్యాగ్నిమ శు ♦ భకరార్యేశా॥

మత్తమయూరము.

శ్రీగౌరీప్రాణేశ్వర ♦ శీతాద్రినివాసా
నాగేశాదిస్తుత్యవి ♦ నాశాంతకశూలీ
భోగీంద్రాంచత్కంకణ ♦ భూతాధిప దేవా
యోగిధ్యేయా? పూర్ణమ ♦ హోదార మహేశా॥

గద్య.

ఇయ్యది వైశ్యకుల క్షీరసాగర సుధాకర శత్రువర్గభీకర కౌండిన్యస
గోత్ర పవిత్ర బసవయ సుబ్బమ్మాంబా ప్రియపుత్ర కంకిపాటి
తాతయార్య సరమాంబా దుహిత్ర సుజనమిత్ర బంధు
జనాప్త వేంకటసుబ్బరాయగుప్త ప్రణీత
దన్వంత్రి వైద్యలహరి
సప్తమ వీచి.
సర్వము సమాప్తము.

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

కన్యకా ముద్రాక్షరశాల, గుంటూరు.

యజమానులు:- పెండేల చక్రపాణి సోదరులు, గుంటూరు.

1925.

వ్యయమునకు చాలకున్నయది. సాలుసకు షుమారు రు 500-0-0 లు
ానముగ వ్యయమగుచున్నవి. నికేతనమునకు కనీసము రు 10000 లు
ూలనిధియున్ననే గాని తన యుద్దేశ్యముల నన్నిటిని స్వయంపోష
త్వమువలన సాగించుకొనజాలదు గాన నో విద్వజ్జనులారా! లక్ష్మీ
ుత్రులారా! నావిన్నపమును సాకల్యముగ జిత్తగించి యీసుప్రతిష్ఠ
ారస్వతనికేతనమున కుదారభావముతో భూరి విరాళముల నొసంగి
ాజపోషకులుగను, పోషకులుగను, అభిమానులుగను చేరి యిమ్మ
ాపవిత్రకార్యనిర్వహణసౌకర్యమున కుచితరీతిని తోడ్పడెదరు గాక
ని మనఃపూర్వకముగ విశ్వసించుచున్నాడను. పరమేశ్వరుడు తన
ాకటాక్షవీక్షణముల ప్రసరింపజేయు గాక.

విరాళపు వివరములు.

రు 500 లు గాని ఆవిలువగల గ్రంథములనుగాని యొకేతూరి యిచ్చువారు "రాజపోషకులు"

ు 250 లు గాని ఆవిలువగల గ్రంథములనుగాని యొకేతూరి యిచ్చువారు "పోషకులు"

రు 116 లు గాని ఆవిలువగల గ్రంథములను గాని యొకేతూరి యిచ్చువారు "అభిమానులు"

25 లొసంగువారిపేరుతో సంవత్సరమున కొకసారి వార
ekly) భజనకాలక్షేపము జరుపబడును.

పైన వివరింపబడిన విరాళములనొసంగు వారి దివ్యసువర్ణనా
క్షరములు జిత్రింపజేసిన ఫలకములు నికేతనమునం దలంకరింప
ను

మూలనిధికి ద్రవ్యసహాయకులు.

ప్రధానపోషకులు.

మ. రా. రా. శ్రీ ఊ. వేం. శ్రేష్ఠిగారు F. A. R. U., భూస్వామి, ప్రతిష్ఠాపకాధ్యక్షులు. వేటపాలెము	రు. 3000

పోషకులు.

మ. రా. శ్రీ ఊటుకూరు లక్ష్మీనృసింహదాసుగారు, భూస్వామి, వేటపాలెము.	రు 250

అభిమానులు.

మ॥ రా॥ శ్రీ మొనిశెట్టి పేరయ్య శ్రేష్ఠిగారు, భూస్వామి, వేటపాలెము.	రు 116
" మొనిశెట్టి చిం. కృ. ద. కు. పాపయ్య శ్రేష్ఠిగారు, భూస్వామి, వేటపాలెము.	రు 116
" శాకరపర్తి సుబ్బయ్య శ్రేష్ఠిగారు, భూస్వామి, కనపర్తి, ఒంగోలు తాలూకా.	రు 116

జ్ఞాపకార్థవిరాళము.

" కీర్తిశేషులైన ఊటుకూరు తాతయ్య శ్రేష్ఠిగారి జ్ఞాపకార్థము పాలకపుత్రుడు ఊ. వెం. శ్రేష్ఠిగారు, భూస్వామి, వేటపాలెము.	రు 116

శాశ్వతభవనము.

మ. రా. శ్రీ ఊ. వేం. శ్రేష్ఠిగారొసగిన "సుబ్రాయమహాల్" విలువ	రు 3200

సుబ్రాయమహాల్,
వేటపాలెము.

ఇట్లు విన్నవించు విధేయుడు,
ఊ. వెం. శ్రేష్ఠి,
ప్రతిష్ఠాపకాధ్యక్షుడు.

కన్యకా ముద్రాక్షరశాల, గుంటూరు.

9469

9469

9469

9469

END OF
TITLE